# శిష్యులను తయారుచేయు శిష్యులు

విషయ సూచిక

ఉపోద్ఘాతము : - శిష్యుల హృదయం

## సెక్షన్ - 1

మొదటి బాగము - శిష్యులు

1. స్వాతంత్ర్యము
2. అభిషేకింపబడిన శిష్యులు
3. పరిశుద్ధమైన శిష్యులు
4. విధేయత కల్గిన శిష్యులు



# శిష్యులను తయారుచేయు శిష్యులు

విషయ సూచిక

ఉపోద్ఘాతము : - శిష్యుల హృదయం

## సెక్షన్ - 2

రెండవ బాగము - శిష్యులు కలిగి ఉండవలసినవి

5. ఆశీర్వాదకరమైన గృహం కలిగిన శిష్యులు
6. సమతుల్య జీవితం కలిగిన శిష్యులు
7. ఆధ్యాత్మిక జీవితం కలిగిన శిష్యులు
8. దాతృత్వ శైలి కలిగిన శిష్యులు

# శిష్యులను తయారుచేయు శిష్యులు

## విషయ సూచిక

ఉపోద్ఘాతము : - శిష్యుల హృదయం

**సెక్షన్ - 3**

మూడవ భాగము - శిష్యులు చేయవలసినవి.

9. స్థానిక సంఘమును నిర్మించు శిష్యులు

10. పరివశుద్ధాత్మ వరములతో పనిచేయుట

11. విశ్వాసమును కాపాడుకొను శిష్యులు

12. శిష్యులు ఇతర శిష్యులను తయారుచేయుదురు.



# ఉపోద్ఘాతము

లోకమును మార్చుటకు ఇదియే సమయం!



విప్లవమునకు స్వాగతం! ఇచ్చట మాకు మేముగా ప్రాతినిధ్యం వహించుచున్నాము. మన దేశ స్వాతంత్ర్యం కొరకు మనం పోరాడవలసిన సమయం!!

యేసు క్రీస్తు శిష్యునిగా మరియు ఆయన అనుచరునిగ ఏ విధంగా ఉండవలెన్న విషయాలన ఈ చిన్ని పుస్తకం విశదపరచును. నీ యొక్క సంపూర్ణ జీవితమంతయు యేసుకు ఏ విధంగా ఇవ్వవలెనో బోధించుటకు రూపొందించబడినది. నీ జీవితమంతయు యేసుకు సమర్పించుట ద్వారా, నీవు నా పూర్ణ హృదయముతో ఇప్పుడు, ఎల్లప్పుడూ "నేనున్నాను ప్రభువా, నన్ను వాడుకొనుము!! జీవమైనను, మరణమైనను నేను నిన్ను మహిమపరచెదను!! అని చెప్పుటకు సమర్ధమంతుడగుదువు.

చాలా ఇక చాలు!!


నేడు అమెరికాలో చీకటి సైన్యం (దండు) క్రైస్తవ సంఘమునకు మరణమును తెచ్చును, సత్యమును ప్రదర్శించు పరిశుద్ధ గ్రంథము యొక్క గుర్తింపును నాశనము, చేయుటను చూచుచున్నాము. కళాశాలలో ప్రార్థనలు తొలగించి ఆ చోటును కనిపెట్టు లోహపు యంత్రములతో భర్తీ చేయుటను మనము చూచుచున్నాము. దేవుని యందు భయములేని గర్వపు ఫలితమనే మరణం అక్షరాలా లక్షల మంది ఇంకా జన్మించని పిల్లలకు గర్భస్రావపు చికిత్సాశాలలో సంభవిస్తుంది.

ప్రస్తుతం విస్తార సమాచార సాధనములు మూలాధారమైన క్రైస్తవ్యమును అసహ్యకరమైన ప్రసంగం, సంహింపరానితనంగా వృద్ధి చేయుచున్నారు. "ఈ లోకపు జ్ఞానం" నిరాశకు, మరిన్ని ఆత్మహత్యలకు, మరిన్ని అల్లర్లకు మరియు విరిగిన జీవితాలు, కుటుంబాలు ఈ రీతిగా ఇంతకు ముందెన్నడూ ఎరుగని విధంగా దారి తీస్తున్నది.

మన సమాజములను, మన పట్టణములను మరియు మన దేశమును మార్చుటకు

దేవుడు అవసరం. దేవుని పద్ధతిలో మార్పు ఏదనగా ప్రజలను నీవలె, నా వలె అభివృద్ధి నొంది, ఆయన శిష్యులముగా ఉండి, లోకములోనికి వెళ్ళి ఆయన సందేశమును ప్రకటించు నిమిత్తం వాడుకొనవలెనని ఆయన ఉద్దేశం.

## శిష్యునిగా ఉండుము



శిష్యునిగా ఉండుట అనగా యేసువలె నుండుట. యేసు నందు విశ్వాముంచుట మాత్రమే గాక, ఆయన వలె తప్పక జీవించవలెను. బైబిలులో"క్రైస్తవుడు" అను పదం 3× సార్లు మాత్రమే ప్రస్తావించబడింది. "విశ్వాసి" అన్న పదం 2× సార్లు. కాని, "శిష్యుడు" అనునది 250× కంటే ఎక్కువ సార్లు కనుగొనబడింది. యేసు మనలను ఏ విధంగా కోరుకుంటున్నాడో స్పష్టంగా చెప్పబడింది. ఆయన మనలను తన "శిష్యులుగా" ఉండవలెనని కోరుచున్నాడు.

యేసు తన పరిచర్యను ప్రారంభించినప్పటి నుండి ఆయన వలె జీవించి, ఆయన బోధలన్నిటిని అనుసరించు పండ్రెండు మంది శిష్యులను ఏర్పరచుకొని నియమించెను. మూడు సంవత్సరముల తీవ్ర శిక్షణ తరువాత తాను వారితో కలసి ఇతరులకు చేసినదే, వారికిని చేయడని చెప్పెను. యేసు తన శిష్యులకు - బయటకు వెళ్ళి క్రొత్త శిష్యులను తయారు చేయమని చెప్పెను.

మత్తయి 28:16-20

16. పదునొకండు మంది శిష్యులు యేసు తమకు నిర్ణయించిన గలిలయలోని కొండకు వెళ్ళిరి

17. వారు ఆయనను చూచి ఆయనకు మ్రొక్కిరిగాని, కొందరు సందేహించిరి.

18. అయితే యేసు వారియొద్దకువచ్చి - పరలోకమందును, భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది.

19. కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులుగా చేయుడి; తండ్రి యొక్కయు,



కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు,

20. నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను.

"మీరు వెళ్ళి క్రైస్తవులను చేయుడి" లేదా "వెళ్ళి విశ్వాసులను చేయుడి" అని యేసు చెప్పలేదు గాని, "వెళ్ళి శిష్యులను చేయుడి" అని చెప్పెను. దీనిని ఆలోచించుడి. మనము విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షించబడియున్నాము. కాబట్టి "విశ్వాసులుగా" పిలువబడుచున్నాము. నమ్మకపు పద్ధతులను (అభిషేకించబడిన) క్రీస్తు బోధనలతో గుర్తించబడినప్పుడు మనము నిజముగా క్రైస్తవులని పిలువబడుదుము. కాని, మనము యేసు వలె జీవించి, ఆయన విద్యార్ధులమైనప్పుడు సరియైన యేసు "శిష్యులగుదుము"!

యేసునందు "విశ్వశించుట" మరియు యేసు వలె "జీవించుట"కు గల వ్యత్యాసమును తెలియజేయు వివరణలు ఇచ్చుట ఇవ్వబడినవి. ఇవి నీకు సహాయకరంగా ఉండునని నమ్ముచున్నాను.

1. యేసు తన దినములను పరిచర్య కొరకు, రాత్రులను ప్రార్ధనకు ఇచ్చి యుండగా (ఇచ్చు సమయమందు) మనము మన ఖాళీ సమయమును క్రీడలకు మరియు వినోదమునకు ఇచ్చుదుము.

2. యేసు లోకమును మార్చుటకు దేవుని శక్తిని కోరియుండగా, మనము అమెరికా కలను కోరుకొంటిమి.

3. తరచుగా వచ్చు పోరాటములతో యేసు జీవించియుండగా, మనము మన జీవితాలలో సుఖమును కోరుచున్నాము.

4. యేసు లోకముచే వెలివేయబడి, తిరస్కరించబడినప్పుడు, మనము లోకముచేత స్వీకరించబడుటకు కోరుచున్నాము.

ఈ దినం ఈ చిన్ని పుస్తకమును చదివి యేసుక్రీస్తు యొక్క నిజ శిష్యునిగా ఉండుమని సవాలు చేస్తున్నాను. సాకులు చెప్పుట, ఇతరులతో సరిపోల్చుకొనుట మాని

యేసు వలె మాట్లాడుట, ప్రవర్తించుట ప్రారంభించి యేసువలె జీవించుము!! యేసు తాను కోరుకొనిన శిష్యునివలె ఉండుటకు నీ జీవితము ఆయన ఆధీనములో నుండుటకు నేడే తీర్మానించుకొనుము. సంఘమునకు వెళ్ళుట మరియు సంఘములో ఉండుటకు మధ్య ఉన్న గీతను తుడిచివేయుము. “కొంత మంది మాత్రమే ప్రసంగిస్తారు” లేదా “సూపర్ క్రైస్తవులు మాత్రమే సాక్ష్యమిస్తారు” లేదా “శిష్యులు మాత్రమే అద్భుతాలు చేస్తారు”. అన్న ఆలోచనలు మాని యేసు నందు విశ్వాసముంచుట ప్రారంభించి “నీవు చేయగలవు” అన్న యేసు మాటలను ఆరంభించి, ఆయన కోరినట్లు ఉండుము.

యేసు 2000 సం॥ల క్రితం మొదట శిష్యులను ఎన్నుకొనినట్లే నీవును ఎన్నుకొనబడితివి. వారు నీకంటే ప్రత్యేకమైనవారు కారు. తమంతట తామే ఈ కార్యక్రమములను చేయలేదు. వీరు సంపూర్ణముగా దేవుని శక్తిపై అనుకొనిరి. గనుక నీవును అట్లే అనుకొనవలెను. నీవు ఖచ్చితముగా పేతురు, యాకోబు, యోహానులు చేసినట్లు తప్పులు చేయుదువు. కాని వారు నేర్చుకొనినట్లే నీవును నేర్చుకొందువు. కానీ యేసు విమోచించుటకును, రూపాంతరం చెందించుటకును శక్తిమంతుడు.

నీవు దేవుని శక్తిచేత రక్షించబడితివని, ఆయన శక్తిచే శిష్యునిగా చేయబడితివని మరియు దేవుని శక్తిచేత నీ జీవితములో ఉద్దేశ్యము కలిగి జీవించదవని జ్ఞాపకముంచుకొనుము. ఇదంతయు దేవుడు ఏమి చేయుచున్నాడో, ఏమి చేయనున్నాడో, ఆయన చెప్పునది చేయునని నమ్మికయుంచి విశ్వశించవలెను.

నీవు ప్రార్థన చేయు.



# పాఠం -1

## నిర్భంధము లేని (స్వేచ్ఛగానున్న) శిష్యులు

స్వాతంత్ర్యము!



శిష్యులు ఇతరులకు స్వాతంత్ర్యము తెచ్చు నిమిత్తము స్వతంత్రత కలిగియుండవలెను. నీవు యేసును అనుసరించుటకు ఒక వేళ సాతానుడు ఆపనట్లయితే వెంటనే వాడు చేయు కార్యం - నీ ఉద్దేశ్యమును దొంగిలిటకు ప్రయత్నించును. మరియు నీ లక్ష్యమును నాశనము చేయుటకు వాడు ఉపయోగించు పద్ధతులలో ఒకటి. నీలో ఏదో ఒక రకమైన పాపమును, భావావేశం, నిరాశ, అలవాట్లకు బానిసగుట, భయం, చేదు లేదా కఠినం లేదా గతంలో నీవు కలిగియున్న వాటిని వాడుకొని నాశనము చేయ యత్నించును(యోహాను 10:10).

పాపము లేదా బలహీనతకు సంకెళ్ళు వేయుట ద్వారా సాతానుడు నిన్ను పోరాటము నుండి మరియు ఇతరులకు సహాయము చేయుట నుండి దూరముగా ఉంచును. నీవెలాంటి వాడనైనప్పటికీ, జాగ్రత్తగా లేని యెడల సాతానుడు నిన్ను బంధకములోఉంచును. పోలీసు అధికారి ఎవరైనా ఒకరిని ఎటూ వెళ్ళనివ్వకుండ నిలిపివేయుటకు చేతికి సంకెళ్ళు వేయునట్లు సాతానుడు వచ్చి, శిష్యులను వారి పిలుపునుండి మరియు దేవుని రాజ్యవ్యాప్తి కొరకు పాటు పడనీయకుండా వారిని నిర్భంధించును.

అందుచేతనే, తాను అభిషేకించబడెనని యేసు చెప్పెను. చెరలోనున్న వారిని విడుదల చేయుటకు యేసు వచ్చెను. ఒకని జీవితములో ఎంత పెద్ద పాపమున్నప్పటికీ లేదా ఎంత కాలం నుండి దానికి బానిసయై యున్నారనేది అవసరమైన విషయం. కానీ యేసు వచ్చినప్పుడు, వారిని పూర్తి విముక్తులనుగా చేయును!!

## లూకా 4:18-19

18. ప్రభువు ఆత్మ నామీద ఉన్నది. బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను. చెరలో నున్నవారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని), ప్రకటించుటకును నలిగిన వారిని విడిపించుటకును,

19. ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు. నిజాయితీగా ఉండుము.

దయచేసి, సమయం తీసుకొని, నీ జీవితమును నిజముగా పరీక్ష చేసుకొనుము. సాతానుడు నీకు విరోధముగా, కాలు ఉంచుటకు స్థలముగా నిన్ను వాడుకొనుటకు నీ జీవితంలో ఏదైనా నున్నదా? (ఎఫెసీ 4:27)

దేవుని నుండి నిన్ను దూరముగా తొలగించు ఏదైనను యున్నట్లయితే, నీ హృదయమును చూపి దానిని బయలుపరచుమని దేవునినడుగుము. నిన్ను నీవే ప్రశ్నించుకొను కొన్ని సహాకరమైన ప్రశ్నలు ఇచ్చుట ఇవ్వబడినవి.

1. చేసిన పాపమునే మరలా, మరలా చేస్తూ పశ్చాత్తాపపడి, నీ హృదయములో మరియు మనస్సులో రూపాంతరమును అనుభవింపకయుంటివా?
2. నిన్ను బాధించువారిని క్షమించకుండా వారంటే గిట్టకయున్నావా?
3. నీ జీవితంలో ఎన్నిసార్లు ప్రయత్నించినప్పటికీ విడిచిపెట్టలేని చెడు అలవాటు ఏదైనా ఉన్నదా?
4. నిన్ను శక్తిహీనునిగా చేసి, నిన్ను ముంచివేయు మరలా మరలా సంభవించు భయం ఏదైనా ఉన్నదా?
5. ప్రస్తుతం నిన్ను పట్టి వెనక్కి లాగు గత సంఘటనలు ఏమైనా ఉన్నాయా?

   (చెడు సహవాసాల నుండి అగౌరము నొందుట, తల్లిదండ్రుల దూషణము వలన అపనమ్మకం మొదలగునవి)


పై ప్రశ్నలలో దేనికైనను అవును అని సమాధానమిచ్చిన యెడల పై ప్రశ్నలు పరిగణలోనికి తీసుకొనబడును. దేవుని శక్తి చేత నీవు విడుదలనొంది, ఈ దినమే పూర్తి



స్వాతంత్ర్యమును నీ జీవితములో అనుభవించుము!! యేసు క్రీస్తు ద్వారా మన తండ్రియైన దేవునికి స్తుతి కలుగుగాక! ఎందుకనగా, ఆయన ఇప్పుడే విడుదల చేయనుద్దేశించియున్నాడు!!

## యేసూ, ఈ సంకెళ్ళు తెంపుము!!

"నేను విడుదల పొందగోరుచున్నావా"?



నీకు నీవే ఈ ప్రశ్నను ప్రశ్నించుకొనుము. నీయంతట నీవే నిజాయితీగా ఉండి, నీ మనస్సును సరిదిద్దుకొనుము. నీ జీవితములో ఈ విషయములో సాతాను యెదుట నుండి పరుగెడుతూ అలసిపోవుచున్నావా? సాతాను యొక్క అబద్ధములు మరియు మోసపూరితముతో సంతుష్టి నొందితివా? మరలా మరలా వచ్చు పాత సన్నివేశాలలో విసిగితివా? నీవు సిద్ధముగా ఉన్న యెడల ఇదియే సమయం!! ఈ దినము యేసు నిన్ను విడుదల పొందించనైయున్నాడు!!

సమయం తీసుకొని ఈ లేఖనం చదివి, నీకు నీవుగా సాతానుతో పోరాడి, జయమొందునట్లు సిద్ధపడుము!!

## 2 కొరంథి 10:3-4

3. మేము శరీరాధారులమై నడుచుకొనుచున్న శరీరప్రకారము యుద్ధము చేయుము.

4. మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి కావుగాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలముగలవైయున్నవి.

సాతానుకు విరోధముగా నీవు ఉపయోగించు యుద్ధోపకరణములు దేవుని శక్తిగలవై నీవు ఎదుర్కొను బలమైన దుర్గములను పడద్రోయును. నీ ఆయుధములు, ప్రార్థన, దేవుని వాక్యం మరియు పరిశుద్ధాత్మ. ఇప్పుడే నీ ఆయుధములను ఉపయోగించుటకు ప్రారంభించుము. నేను మీ కొరకు సిద్ధము చేసిన ప్రార్థనను, కొంత సమయం తీసుకొని, చదివి, ప్రార్థన చేసికొనుము. కావలసినంత సమయం ప్రార్థనలో గడిపి, సాతాను దుర్గములను నాశనం చేయుటకు శక్తిగల దేవుని వాక్యమును ఉపయోగించుము!!

తండ్రీ, యేసు నామములో నీ చెంతకు వచ్చి, నన్ను స్వతంత్రునిగా చేయమని అడుగుచున్నాను. నేను ఒక వేళ ఏ పాపమైనను చేసి, అది బయటకు వచ్చిన యెడల


శిష్యులను తయారుచేయు శిష్యులు

వాటిని గూర్చి పశ్చాత్తాపపడుచున్నాను. (ప్రత్యేకముగా ఆ పాపమును గూర్చి స్పష్టముగా ప్రార్థించుము).

"క్రీస్తునందు నేను నూతన సృష్టి" అను చెప్పు నీ వాక్యంపై ఆధారపడియున్నాను. కుమారుడు నన్ను స్వతంత్రునిగా చేయునని నమ్మితిని. నాకు విరోధముగా వచ్చు సాతాను అధికారమును గద్దించి అతడి బంధకము నుండి నేను విడుదల నొందితినని తీర్మానించి (ప్రత్యేకముగా నీవు ఏ విషయములో సాతానుని యొద్ద బంధింపబడితివో, ఆ విషయములో గద్దించుము).

ఈ దినం నూతన దినముగా తీర్మానించితిని, నేను నూతన సృష్టి, నేనిక స్వతంత్రముతో జీవించెదను!! నేను విజయశీలుడను!! దేవునిచే ఆశీర్వదించబడిన బిడ్డను, సాతాను నీవు ఓడింపబడితివి మరియు యేసు నామములో నిన్ను నా కాళ్ళక్రింద ఉంచితిని!! వెళ్ళి, ఎన్నడూ తిరిగి రాకుము!!

## స్వతంత్రముగ జీవించుట



స్వతంత్రముగ ఉండి, జీవించుటకు ఈ దినం నుండి ''మనస్సుతో యుద్ధం'' అనే పాఠమును బోధించనైయున్నాను. నీ మనస్సు, నీవు ప్రతి దినం పోరాడు యుద్ధభూమి.

నీవు మూడు బాగములు గల వ్యక్తివి. అవి; శరీరం, ప్రాణం మరియు ఆత్మ (1 థెస్సలోని 5:23). నీ ప్రాణం మూడు భాగములను కలిగియున్నది. అవి ; మనస్సు, చిత్తము మరియు నీ భావావేశములు.

పరిశుద్ధాత్మ ద్వారా నా ఆత్మ తిరిగి జన్మించినప్పటి నుండి అందులో నిన్ను ఓడించలేడని సాతానుకు తెలుసు. కాబట్టి అతడు నీ ప్రాణమును ఎదుర్కొన ప్రయత్నించును. నీ ప్రాణమునకు కేంద్రమైన మనస్సు నొద్ద వెళ్ళును. వాడు నీ ఆలోచనలను ఎదుర్కొనయత్నించును.

ప్రతీ క్రైస్తవుడు తమ మనస్సులో పోరాటము ననుభవించుచున్నారు. ఈ



విషయములో యేసును కూడా సాతానుడు ఎదిరించెను. మనకు మాదిరిగా ఉన్న యేసువైపు చూచి, సాతానుడు మన మనస్సులపై చేయు దాడులను ఏ విధముగా ఓడించవలెనో తెలుసుకొందుము.

## లూకా 4 : 1-12



1. యేసు పరిశుద్ధాత్మపూర్ణుడై యొర్దాను నదినుండి తిరిగి వచ్చి, నలువది దినములు ఆత్మచేత అరణ్యములో నడిపింపబడి,
2. అపవాదిచేత శోధించబడుచుండెను. ఆ దినములలో ఆయన ఏమియు తినలేదు. అవి తీరిన తరువాత ఆయన ఆకలిగొనగా,
3. అపవాది - నీవు దేవుని కుమారుడవైతే, రొట్టె అగునట్లు ఈ రాతిలో చెప్పుమని ఆయనతో చెప్పెను.
4. అందుకు యేసు మనష్యుడు రొట్టెవలన మాత్రమే జీవించడుఅని వ్రాయబడి యున్నదని వానికి ప్రత్యుత్తరమిచ్చెను.
5. అప్పుడు అపవాది ఆయనను తీసుకొనిపోయి, భూలోక రాజ్యములన్నిటని ఒక నిమిషములో ఆయనకు చూపించి,
6. ఈ అధికారమంతయు, ఈ రాజ్యముల మహిమయు నీకిత్తును; అది నాకప్పగింపబడియున్నది. అదెవనికి నేను ఇయ్యగోరుదునో వానికిత్తును,
7. కాబట్టి నీవు నాకు మ్రొక్కితివా యిదంతయు నీదగునని ఆయనతో చెప్పెను.
8. అందుకు యేసు - నీ దేవుడైన ప్రభువునకు మ్రొక్కి, ఆయనను మాత్రమే సేవింపవలెను అని వ్రాయబడియున్నదని వానికి ప్రత్యుత్తరమిచ్చెను.
9. పిమ్మట ఆయనను యెరూషలేమునకు తీసుకొనిపోయి, దేవాలయ శిఖరమున ఆయననునిలువబెట్టి నీవు దేవుని కుమారుడవైతే ఇక్కడ నుండి క్రిందకి దుముకుము.
10. నిన్ను కాపాడుటకు నిన్ను గూర్చి తమ దుతలకు ఆజ్ఞాపించును.

11. నీ పాదమెప్పుడైనను రాతికి తగులకుండ వారు నిన్ను చేతులతో ఎత్తికొందురు. అని వ్రాయబడియున్నదని ఆయనతో చెప్పెను.

12. అందుకు యేసు - నీ దేవుడైన ప్రభువును శోధింపవలదు అని చెప్పబడియున్నదని వానికి ప్రత్యుత్తరమిచ్చెను.

యేసు లేఖనములను దృష్టాంతములుగా చూపి సాతాను ఓడించెను. సాతానుని దాడులన్నిటిని ఎదుర్కొనుటకు అతడిపై దేవుని వాక్యమును ఆయుధముగా ఉపయోగించి ఓడించవచ్చును. మన జీవితంలో ప్రతీదినం మన మనస్సుకు యుద్ధం జరుగుచున్నది. కాని మనము యేసుని మనస్సు కలిగి యుండుటకు ఎన్నుకొనినట్లయితే మనము గెలుచుదుము. నీ మనస్సును దేవుని విషయాలపై నిలుపుటకై నిన్ను ప్రోత్సాహపరచు కొన్ని వచనముల జాబితా ఇక్కడ ఇయ్యబడినవి. వాటి ఆధారంగా క్రీస్తు యేసునకు కలిగిన మనస్సును మీరును కలిగియుండుడి. ఎఫెసి 4:23, ఫిలిప్పీ 2:5, కొలస్సీ 3:2, 1 కొరింథి 2:16 మరియు రోమా 8:5 & 12:1-2.

సాతానుడు వచ్చి మనలను బంధకముతో ఉంచునట్లు నీవు అనుమతించినయెడల వాడు బలమైన దుర్గములను మన జీవితములో స్థాపించును. పాపమును నీ జీవితము మీద ఆధిపత్యము చేయనీయకుము. నీ మనస్సునందుండు శోధనను దేవుని వాక్యముతో పోరాడుము. భయమును నీ జీవితము మీద ఏలుబడి చేయనియ్యకుము. దేవుని వాక్యముతో భయమును ఎదురించుము. దేవుని వాక్యముతో నీ ఆలోచనలను మరియు శోధనలను పోరాడుటకు నేర్చుకొనుము. అప్పుడు నీవు ప్రతీదినం స్వతంత్రముగ జీవించెదవు.

## ఫిలిప్పీ 4:8

మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతైనను, మెప్పెనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటి మీద ధ్యానముంచుకొనుడి.

**ప్రశ్నలు :**

1. నీ జీవితములో ఏ యే విషయాలలో స్వాతంత్ర్యము పొందుకొనవలసియున్నది?

2. చెరలోనున్నవారిని విడిపించుటకు యేసు ఎందుకు వచ్చెనో వివరించుము.



3. సాతాను దుర్గములకు విరోధముగా మనము కలిగియున్న మూడు ఆయుధములేవి?


4. నీ బంధకముల నుండి స్వాతంత్ర్యమును ఏ విధంగా పొందుకున్నావు?

5. బంధకము నుండి విముక్తునిగా నుండుటకు పరిశుద్ధ గ్రంథము మనకు ఏమి బోధించుచున్నది?

6. క్రింద ఇవ్వబడిన దృష్టాంతములను పరీక్షించి, "మనస్సుతో పోరాటం'' అను అంశం ప్రకారముగా ఒక్కొక్కటి వివరించుము.

విశ్వాసి పరలోకము చేరునంతవరకు దేవుని ఆత్మకును మరియు ప్రాచీన పాప స్వభావమును ఎల్లప్పుడు పోరాటము జరుగుతూనే ఉంటుంది.

గలతీ 5:17 శరీరము ఆత్మకును, ఆత్మ శరీరముకును విరోధముగా ఆపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి. గనుక మీరేవిచేయ నిశ్చయింతురో వాటిని చేయకుందురు.



ప్రాచీన పాపపుమనస్సు, యేసుని మనస్సుగా మార్పు చెందుటకు పరిశుద్ధాత్మ మరియు దేవుని వాక్యము చేత ప్రతి దినం నూతనపరచబడాలి.

రోమా 12:2 - మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి.

# పాఠం - 2
# అభిషేకింపబడిన శిష్యులు

**నీవు కప్పబడితివి.**



పాత నిబంధన గ్రంధములో యాజకులు ప్రత్యక్షగుడారములో పరిచారము చేయుటకు వారి తలలపై నూనె (తైలము) పోసి, అది వారి గడ్డము మీదుగా మరియు వారి వస్త్రముల మీదుగా కారునట్లు అభిషేకించుమని దేవుడు మోషేకు సెలవిచ్చెను.

'అభిషేకం' అన్న పదమునకు "కప్పుట లేక పూయుట" అని అర్ధం. యాజకులు దేవుని పరిచర్యకై ప్రత్యేకింపబడిరని ప్రజలందరికి గుర్తుగా వారికి తైలముతో కప్పుమని మోషే ఆజ్ఞాపించబడెను.

యాజకులను తైలముతో కప్పుటకు దేవుని హేతువేమనగా – ఆయన ఆత్మ వారిపై ఉండి ప్రత్యక్షగూడారములో పరిచర్య జరిగించుటకు వారికి సామర్థ్యత నిచ్చునని తెలియజేయుటకు శారీరక సూచనగా ఇవ్వబడినది.

యేసు ఈ లోకమునకు వచ్చినపుడు ఆయన క్రీస్తు మరియు మెస్సియ గా పిలువబడెను. "క్రీస్తు" అనునది గ్రీకు మరియు "మెస్సియ" అనునది హెబ్రీ పదములు, కానీ రెండింటికీ అర్ధమేమనగా "అభిషేకెంచబడినవాడు". యేసు అభిషేకింపబడినవాడు!! యూదులు చాలాకాలంగా దేవుని శక్తిని భూమిమీద ప్రదర్శించు అభిషేకింపబడినవానికొరకు ఎదురుచూచిరి.

యేసు బాప్తీస్మం పొందినపుడు పరిశుద్ధాత్మ పావురము వలె ఆయనమీదికి దిగి వచ్చినదని పరిశుద్ధ గ్రంధము సెలవిస్తున్నది. ఆ సమయములో యేసు కొలత లేకుండా పరిశు ద్ధాత్మ యివ్వబడినదని యోహాను తన సువార్తలో వివరించెను (యోహాను 3:34).

పరిశుద్ధాత్మ యేసులో నివాసముండెను గనుక దేవుని సేవించుటకు పరిశుద్ధాత్మ ఇయ్యబడెను. యేసు అభిషేకించబడడం మాత్రం కాదు గానీ ఆయనే అభిషేకించువాడు. అనగా ఆయనను అనుసరించువారికి దేవుని శక్తిని ఇవ్వగలడు. కాబట్టి యేసు పునరుత్థానం తరువాత తనవలె వారును అభిషేకించబడాలని వారికి పరిశుద్ధాత్మనిచ్చెను. ఆయనకు కలిగిన శక్తి మరియు అధికారం తన శిష్యులందరును కలిగియుండాలని యేసుని వాంఛయైయున్నది.



### యోహాను 14:12-14

12. నేను తండ్రియొద్దకు వెళ్ళుచున్నాను గనుక నేను చేయు క్రియలు నా యందు విశ్వాసముంచువాడును చేయును. వాటికంటే మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

13. మీరు నా నామమున దేనినడుగుదురో తండ్రి కుమారుని యందు మహిమపరచబడుటకై దానిని చేతును.

14. నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును.

ఆయన జరిగించిన పరిచర్యను తన శిష్యులు కొనసాగించువలెనని యేసు కోరెను. ఆయన వలె అధికారముతో బోధించి, రోగులను స్వస్థపరచి, చనిపోయినవారిని లేపి, దయ్యములపై అధికారం కలిగి, వాటిని వెళ్ళగొట్టవలెనని కోరెను. (అపో॥కా॥ 1:8)

పరిశుద్ధాత్మను నీవు పొందినపుడు, యేసు మరియు మొదటి శిష్యులు ఎటువంటి శక్తిని కలిగియుండిరో అదే శక్తితో నీవు అభిషేకించబడుదువు. నీవు బోధించడానికి మరియు దేవుని పరిచర్యను జరిగించుటకు వెళ్ళునప్పుడు నీ స్వశక్తితో కాదు గానీ దేవుని శక్తిచే జరిగించుదువు. అభిసేకం నీ జీవితంలో ఒంటరిగా చేయలేని కార్యమును దేవుని సామర్థ్యము వలన జరిగించును. కాబట్టి, దేవుడు నీ పక్షమున ఉండగా, నీకు విరోధముగా ఎవరు నిలబడగలరు? నీలో ఉన్నవాడు లోకములో ఉన్నవానికంటే గొప్పవాడు!

## అభిషేకం చేయుటకు ఉపయోగించు మూడు పద్ధతులు

**1. యేసు మాట్లాడినట్లు మాటాలాడుము.**



యేసు భూమిమీద నడిచినప్పుడు రోగమును వదలమని అడగలేదు గానీ వదలి పొమ్మని ఆజ్ఞాపించెను. యేసు దయ్యములను వెళ్ళిగొట్టినప్పుడు వాటితో సంప్రదింపులు జరుపలేదు కానీ సులువుగా అవి ఎగిరిపోవుటకు వదిలిపొమ్మని చెప్పెను. యేసుకు తనెవరో, తన తండ్రి ఎవరో తెలుసు. యేసుకు తను అభిషేకించబడెనని మరియు తనలో ఉన్న దేవుని శక్తి ఆపలేదు కాబట్టి ఆయన మాట్టాడుచున్నదంతయు జరుగుచున్నదని తెలుసు!

అది యేసుతో ఆగిపోలేదు కానీ వాస్తవ ప్రకారం మనలనూ వెళ్ళి, అదే పనిని జరిగింపుమని యేసు ఆజ్ఞాపించెను. యేసువలె మాట్లాడటం కేవలం సేవకులకు లేదా సువార్తికులకు అనుకోవడం 100% వంద శాతం తప్పు. విశ్వసించువారందరు దేవుని శక్తిని చూచి, ఆయన బోధను అనుసరించుదురని యేసు చెప్పెను.

**మార్కు 16:15-20**

15. మరియు-మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి.

16. నమ్మి, బాప్తీస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును.

17. నమ్మినవారి వలన ఈ సూచక క్రియలు కనబడును; ఏమనగా, నా నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు; క్రొత్త భాషలు మాటలాడుదురు.

18. పాములను ఎత్తి పట్టుకొందురు. మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు, రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను.

19. ఈలాగు ప్రభువైన యేసు వారితో మాటలాడిన తరువాత పరలోకమునకు చేర్చుకొనబడి, దేవుని కుడి పార్శ్వమున ఆసీనుడయ్యెను.

20. వారు బయలుదేరి వాక్యమంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడై యుండి, వెనువెంట జరుగుచువచ్చిన సూచక క్రియలవలన వాక్యమును స్థిరపరచుచుండెను.

కాబట్టి, మొదట నీవు యేసు వలె మాటలాడుట ప్రారంభించినయెడల అభిషేకమును యంత్రింపజేయుదువు. దేవుని వాక్యమును నమ్మి, అధికారముతో మాట్లాడుము. మిగతా కార్యం దేవుడు జరిగించును.

## 2. యేసు నడచినట్లు నడువుము



యేసు ఎల్లప్పుడు చలించుచూ (నడచుచు) ఉండెనని పరిశుద్ధ గ్రంథము తెలియజేయుచున్నది. నీవు అద్భుతములు చూడాలి అనుకుంటే అద్భుతములు జరుగు లేదా జరగబోయే స్థలములో నీవు ఉండాలి. నీ మంచముపై నీవు కూర్చుని, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు స్వస్థతనొందుట చూచుదునని ఆశించవద్దు. నీవు లేచి వారుండే చోట్లకు వెళ్ళాలి. వీధులలోనికి వెళ్ళి మాదక ద్రవ్యాలకు అలవాటుపడినవారిని మరియు వ్యభిచారులను కనుగొనాలి. అప్పుడే దేవుని శక్తి ప్రదర్శించబడుట చూచెదవు.



నాకింకా గుర్తు నేను ప్రసంగించుట ప్రారంభించినప్పుడు సంఘం ముందు లేదా యౌవనస్థుల సమావేశం ముందు ప్రసంగించితిని, నిర్మాణపు పనులనుండి నాకు వచ్చిన ధనములో కొంత తీసికొని కావలసినవన్ని చిల్లర సామానులు కొని, అవసరతలో ఉన్న కుటుంబాలకు ఆహారమిచ్చి, వారికి క్రీస్తు యేసును గూర్చిన సువార్త ప్రకటించితిని. ఆ సమయంలో మొదట ప్రజలు మాదక ద్రవ్యపు అలవాట్లనుండి విడుదల పొందిన వారై, ఆత్మలో కోయబడి మరియు దేవుని శక్తిచే సంధింపబడి భయంకరమై ఉపద్రవములనుండి రక్షించబడిరి.

యేసు చూచినవాటిని చూచుటకు నీవు లేచి యేసువలె నడువుము. యేసు వెళ్ళినచోట్లకు వెళ్ళుము. యేసు వ్యభిచారులు, కుష్ఠరోగులు, దొంగలు, దీనులు మరియు నిరాశలో ఉన్నవారి చుట్టూ ఉండిడివాడు. గొప్ప అవసరత ఉన్న చోటకు వెళ్ళుటకు ఆయన ఎన్నడూ భయపడలేదు. దేవుని శక్తిని ప్రదర్శించుటకు వచ్చిన అవకాశమునుండి ఆయన వెనుకాడలేదు.

**యోహాను 5:1-9**



1. అటుతరువాత యూదుల పండుగ యొకటి వచ్చెను, గనుక యేసు యెరూషలేమునకు వెళ్ళెను.

2. యెరూషలేములో గొఱ్ఱెల ద్వారము దగ్గర, హెబ్రీ భాషలో బేతెస్ద అనబడిన యొక కోనేరు కలదు, దానికి అయిదు మంటపములు కలవు.

3. ఆయా సమయములకు దేవదూత కోనేటిలో దిగి నీళ్ళ కదలించుట కలదు.

4. నీరు కదలింపబడిన పిమ్మట, మొదట ఎవడు దిగునో వాడు ఎట్టి వ్యాధిగలవాడైనను బాగుపడును, గనుక ఆ మంటపములలో రోగులు, గ్రుడ్డివారు, కుంటివారు, ఊచకాలు చేతులు గలవారు, గుంపులుగా పడియుండిరి.

5. అక్కడ ముప్పది యెనిమిది ఏండ్లనుండి వ్యాధిగల యొక మనుష్యుడుండెను.

6. యేసు, వాడు పడియుండుట చూచి, వాడప్పటికి బహుకాలమునుండి ఆ స్థితిలోనునాన్నడని యెరిగి స్వస్థపడగోరుచున్నావా అని వాని నడుగగా.

7. ఆ రోగి - అయ్యా నీళ్ళు కదలింపబడినప్పుడు నన్ను కోనేటిలోనికి దించుటకు నాకు ఎవడును లేడు గనుక నేను వచ్చునంతలో... మరియొకడు నాకంటే ముందుగా దిగునని

ఆయనకు ఉత్తరమిచ్చెను.

8. యేసు - నీవు లేచి నీ పరుపెత్తికొని నడువుమని వారితో చెప్పగా

9. వెంటనే వాడు స్వస్థత నొంది తన పరుపెత్తికొని నడిచెను.

యేసు జాతి వివక్ష అడ్డంకులను అధిగమించెను, ఎవ్వరూ వెళ్ళని చోటికి వెళ్ళెను. ఇతరులు అసహ్యించుకొనువారితో మాటలాడెను, వెలివేయబడినవారితో ఉండుటకు భయపడలేదు. అవసరత ఎక్కువగా ఉన్నచోట ఉండెను. నిజమైన యేసు శిష్యునిగా ఉ ండుటకు నీవు లేచి లోతుగా బాధింపబడిన వారి యొద్దకు వెళ్ళి దేవుని స్వస్థతా శక్తిని తీసుకురావాలి. అవసరతలో ఉన్న వారియొద్దకు వెళ్ళి "యేసే-సమాధానం" అని తెలియజేయవలెను. నీవు అభిషేకించబడితివి గనుక నీవు చేయగలవు!

## 3. యేసు నింపబడినట్లు నింపబడుము.

యేసు పరిశుద్ధాత్మతో సన్నిహిత సంబంధం కలిగియుండెను. యేసుకు ఏ విధంగా నింపబడాలో, దేవుని శక్తితో పొంగి పొర్లుట తెలుసు. మనమును అదే రీతిగా నింపబడాలని ఆయన చెప్పెను.

### యోహాను 7:37-39

37. ఆ పండుగలో మహాదినమైన అంత్యదినమున యేసు నిలిచి - ఎవడైనను దప్పిగొనినయెడల నా యొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను.

38. నా యందు విశ్వాసముంచువాడెవడో లేఖనము చెప్పినట్టు వాని కడుపులో నుండి జీవజలనదులు పారునని బిగ్గరగా చెప్పెను.

39. తనయందు విశ్వాసముంచువారు పొందబోవు ఆత్మను గూర్చి ఆయన ఈ మాట చెప్పెను.



పౌలు కూడా ఎఫెసీ 5:18 లో ఎల్లప్పుడూ ఆత్మపూర్ణులై యుండుడని చెప్పెను. మనం నిన్న నింపబడిన శక్తితో పని జరిగించలేము. ప్రతీ దినం దేవుని శక్తితో నింపబడాలి. దేవుని శక్తితో నింపబడుటకు తండ్రితో సమయం వెచ్చించాలి అన్న విషయం యేసు యెరిగెను.



రాత్రిపూట ప్రార్థనలో గడుపు అలవాటును యేసు కలిగియుండెను. యేసే ప్రార్థనా అవశ్యకతను తెలుసుకుంటే, మనం ఎంతవరకు తెలుసుకోవాలి? మనము దేవుని ప్రార్థించి, ఆరాధించు సమయములో ఆయన తన ఆత్మతో మనలను నింపుటకు సమర్థుడు (లూకా 6:12).

ప్రార్థనతో, ఉపవాసంలో దేవుని యొద్ద గడుపుటకు నీ సమయాన్ని వెచ్చించవలెను. ఈ దినాలలో ఒంటరిగా దేవునితో గడుపుట వాల పరిశుద్ధాత్మ దేవుడు నీ ద్వారా ఆత్మనదులను నీ చుట్టూ ఉన్న లోకములోనికి ప్రవహింపజేయును. పరలోకమును తాకి, భూమిని మార్చుట నీవు నేర్చుకొనవలెను. దేవుని సన్నిధిలో సమయం గడుపుట మరియు ఆయన ప్రశస్త తైలముతో నింపు మట్టి పాత్రలముగా ఉండుట ఎంత గౌరవం? ప్రభువు పంటను మరియు ఆయన పనిలో పాలిపంపులు పొందుట ఎంతటి ఆనందం? (మత్తయి 17:21)

పెంతుకోస్తు దినమున శిష్యులందరు ఆత్మతో నింపబడిరి. కానీ అనేక దినముల తరువాత వారు ప్రార్థించుటకు కూడుకొనినపుడు మరలా ఆత్మతో నింపబడిరి.

### అపో॥కా॥ 4:29-37

29. ప్రభువా, ఈ సమయమునందు వారి బెదిరింపులు చూచి

30. రోగులను స్వస్థపరచుటకును, నీ పరిశుద్ధ సేవకుడైన యేసు నామము ద్వారా సూచక క్రియలను, మహాత్కార్యములను, చేయుటకును నీ చెయ్యి చాచియుండగా, నీ దాసులు బహు ధైర్యముగా నీ వాక్యమును బోధించునట్లు అనుగ్రహించుము.

31. వారు ప్రార్థన చేయగానే వారు కూడియున్న చోటు కంపించెను; అప్పుడు వారందరు పరిశుద్ధాత్మతో నిండినవారై దేవుని వాక్యమును ధైర్యముగా బోధించిరి.

దేవుని కొరకు నీవు వాడబడాలి అన్న వాంఛను కలిగియున్నయెడల ఆయన తన బలమైన శక్తితో నింపును. దేవుడు ఎల్లప్పుడూ తన ఆత్మను తన ప్రజలపై కుమ్మరింపవలెనని కోరుచున్నాడు. లేఖనముల ద్వారా తనను స్వీకరించువారికొరకు మరియు ఆయన మహిమకొరకు వాబడుటకు తనను అనుమతించువారికొరకు దేవుడు చూచుచున్నాడు. (2 దినవృత్తాతములు. 16:9)

### ఈ ప్రార్థనను ప్రార్థించుము :

తండ్రీ! యేసు నామములో మీ చెంతకు వచ్చుచున్నాను మరియు నా హృదయమును నీ కొరకు మండించుమని అడుగుచున్నాను. నీ శక్తితో మరియు నీ అధికారముతో నింపుము.

నీ రాజ్యమహిమ నిమిత్తం నన్ను వాడుకొనుము.

పరిశుద్ధాత్మా, నిన్ను నా హృదయములోనికి ఆహ్వానిస్తున్నాను. మరియు అద్భుతములు, సూచనలతో సువార్తను ప్రకటించుటకుగానూ, నీ వరములతో నింపుము. పరిశుద్ధాత్మా మునుపటి కంటే అధికముగా నీ వాక్యముతో నా ఆత్మను నింపి, చెరలోనున్న వారిని విడుదల చేయుటకును, అంధులకు దృష్టిని, రోగులకు స్వస్థతనిచ్చుటకు మరియు బలహీనులను బలపరుచుటకును నన్ను పంపుము.

దేవుని నదులనుండి నవీన అభిషేకమును నాలో పొందుకొంటిని! శిష్యునిగా ఉండుటకు నేను అభిషేకించబడి మరియు నియమించబడితినినని, నా ప్రభువును, రక్షకుడునైన యేసు వలె పరిచర్య జరిగించుటకు తీర్మానించుకొంటిని. యేసు అను నీ నామములో నేను నీవలె నడిచెదను, మాట్లాడెదను, మరియు నీవలె జీవించెదను!! హల్లెలూయా!!

వెళ్ళు !! లోకము వేచియున్నది !!

లేఖనము ద్వారా యేసును స్వీకరించి, నీ జీవితములో ఆయన చెప్పునదెల్ల చేయునని విశ్వసించుము. యేసువలె నడచి, యేసువలె దేవుని శక్తితో నింపబడుటకు ఆరంభించుము. లోకమును మార్చువానిగా నీవు ఎన్నుకొనబడితివి. నీవు ఒంటరివి కావు. దేవుడు నీతో ఉన్నాడు. తైలము యాజకుల వస్త్రములను కప్పినట్లు ఆయన అభిషేకము నిన్ను కప్పును.

సర్పములను, తేళ్లను త్రోక్కుటకు నీకు అధికారమియ్యబడెను. రోగులను స్వస్థపరచుటకును, చనిపోయినవారిని, లేవనెత్తుటకు నీవు దయ్యములను వెళ్ళగొట్టుదువు, గ్రుడ్డివారి నేత్రములు తెరువబడుట చూచెదవు, మాదక ద్రవ్యములకు అలవాటు పడిన వారు విడుదల నొందెదరు, బందీలుగా ఉన్నవారికి స్వతంత్ర్యము తెచ్చదవు !! క్రీస్తు ప్రకాశించుటకు ఇదియే నీ సమయం!!

**లూకా10:17-19**

17. ఆ డెబ్బది మంది శిష్యులు సంతోషముతో తిరిగి వచ్చి – ప్రభువా, దయ్యములు కూడా నీ నామమువలన మాకు లోబడుచున్నవని చెప్పగా.

18. ఆయన – సాతాను మెరుపువలె ఆకాశము నుండి పడుట చూచితివి.

19. ఇదిగో పాములను తేళ్ళను త్రొక్కుటకును, శత్రువు బలమంతటి మీదను మీకు అధికారము అనుగ్రహించియున్నాను. ఏదియు మీకెంత మాత్రమును హాని చేయదు.



**ప్రశ్నలు :**


1. మోషే కాలములో 'అభిషేకం" దేనికి వాడబడినది ?
2. యేసు ఎప్పుడు అభిషేకింపబడెను ?
3. నీవు ఏ విధముగా అభిషేకించబడితివి ?
4. అభిషేకములో నీవు తప్పక జరిగించు మూడు విషయములను పేర్కొని వివరింపుము ?
5. నీవు వెళ్ళి దేవుని శక్తిని స్థలములను వ్రాయుము.

ఈ క్రింది వాటిని చూచుటకు దేవుడు నిన్ను ఏ విధంగా వాడుకొనెనో దినచర్య పుస్తకము ద్వారా తెలుపుము.

1) రోగులు స్వస్థత నొందుట 2) ప్రజలు రక్షింపబడుట
3) దయ్యములు వదలి వెళ్ళుట మరియు 4) బందీలకు స్వతంత్రము కలుగుట.

# పాఠం-3
# పరిశుద్ధులైన శిష్యులు

పరిశుద్ధముగా ఉండుడి.



'పరిశుద్ధత' అను పదమునకు అర్ధము "ప్రత్యేకింపబడుట లేక స్వచ్ఛత." దేవుడు పరిశుద్ధుడని పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన బోధించుచున్నవి. దేవదూతలు దేవుని సింహాసనము చుట్టూ ఎగురుచు, ఆయన పరిశుద్ధతను ప్రచురపరచుచున్నవని ప్రకటన గ్రంధము సెలవిచ్చుచున్నది.

## ప్రకటన 4:8-11

8. ఈ నాలుగు జీవులలో ప్రతి జీవికి ఆరేసి రెక్కలుండెను, అవి చుట్టును, రెక్కల లోపటను కన్నులతో నిండియున్నవి. అవి-భూతవర్తమాన భవిష్యత్కాలములో ఉండు సర్వాధికారియు దేవుడునగు ప్రభువు పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు అని మానక రాత్రింబగళ్ళు చెప్పుచుండును.

9. ఆ సింహాసనమునందు ఆసీనుడైయుండి, యుగయుగములు జీవించుచున్న వానికి మహిమయు, ఘనతయు, కృతజ్ఞతాస్తుతులును కలుగును గాకని ఆ జీవులు కీర్తించుచుండగా.

10. ఆ యిరువది నలుగురు పెద్దలు సింహాసనమునందు ఆసీనుడైయుండువాని యెదుట సాగిలపడి, యుగయుగములు జీవించుచున్న వానికి నమస్కారము చేయుచు.

11. ప్రభువా, మా దేవా, నీవు సమస్తమును సృష్టించితివి; నీ చిత్తమును బట్టి అవి యుండెను: దానిని బట్టియే సృష్టింపబడెను గనుక నీవే మహిమ ఘనత ప్రభావములు పొంద నర్హుడవని చెప్పుచు, తమ కిరీటములను ఆ సింహాసనము ఎదుట వేసిరి.

యేసు లోకమునకు వచ్చినప్పుడు పరిశుద్ధతతో నడిచెను. లోకమునకు వేరుగా జీవితమును జీవించెను. లోకములో నుండి బయటకు వచ్చి, తనవలె జీవించమని యేసు తన శిష్యులకు బోధించెను. యేసు కోరు నిజ శిష్యునిగా జీవించాలని, ఆయన వలె పరిశుద్ధునిగా ఉండనాశించాలని యేసు కోరుచున్నాడు. (2 కొరింధీ 6:17)



పరిశుద్ధత అనునది "నియమాలు" పాటించుట కాదు. దేవుని ఆజ్ఞలన్నియు పాటించబడినప్పటికీ, హృదయ పరిశుద్ధత అనునది స్వభావములోను, ఆలోచనలోను మరియు కార్యములోను దేవుని వలె ఉండుటకు ఆశించవలెను. మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండుడి అని యేసు చెప్పెను. (మత్తయి 5:48)

ఎవ్వరూ పరిపూర్ణులు కారని దేవునికి తెలుసు గనుకనే మనుష్యులందరి పాపము కొరకు చనిపోవుటకు తన కుమారుడైన యేసును ఈ లోకమునకు పంపెను. కానీ మనం తండ్రియైన దేవుని వలె పరిపూర్ణులుగా ఉండవలెనని యేసు ఎందుకు చెప్పెను? ఎందుకనగా మనం పాపముల నుండి రక్షించబడుట మాత్రమే కాదు గానీ మన పాపమునుండి పరిశుద్ధపరచబడాలన్నది దేవుని ప్రణాళిక! యేసు మనలను పరిపూర్ణులుగా ఉంగుమని చెప్పెను. ఎందుచేతననగా - ఆయన రక్షణనిచ్చుటకు మాత్రమే రాలేదు గానీ పరిశుద్ధతనిచ్చుటకును వచ్చెను. "పరిశుద్ధత" అనగా "పవిత్రులనుగా చేయుట."

## 1 కొరింధీ 6:9-11

9. అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి; జారులైనను, విగ్రహారాధికులైనను, వ్యభిచారులైనను, ఆడంగితనముగలవారైనను, పురుష సంయోగులైనను.

10. దొంగలైనను, లోభులైనను, త్రాగుబోతులైనను, దూషకులైనను, దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు.

11. మీలో కొందరు అట్టివారైయుంటిరి గాని, ప్రభువైన యేసు క్రీస్తు నామమునను, మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి.

యేసును నీ పాపములు క్షమించుమని ఎప్పుడు అడిగితివో బహుశా నీకు తెలియక ఉండవచ్చు. అయితే నీ పాపము క్షమించబడుట మాత్రమే కాదు గానీ పాపపు అధికారము నుండి స్వతంత్రుడవైతివి. నీ జీవితములో పాపపు అధికారము విరిచివేయబడి, దాని ఉనికి పూర్తిగా తుడిచివేయబడినది. కాబట్టి, నీవు యేసునందుండుట చేత, దేవుడు నీ పాపములను దృష్టించును. మరియు ఆయన నీతి వలన పాపము నుండి విడుదల నొంది, పరిశుద్ధ జీవితము జీవించుటకు సామర్థ్యముగలవాడనైతివి. ఇప్పుడు ఇది శుభవార్త!!

## 2 కొరింధీ 5:21

21. ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను.

**పరిశుద్ధత యొక్క అలంకరణ.**

దేవుడు పరిశుద్ధుడని మరియు సిలువలో యేసుని మరణం ద్వారా పరిశుద్ధునిగా తీర్చబడితివని ఇప్పుడు నేర్చుకొంటిని. రెండు వాక్య సముదాయముల పిదప పరిశుద్ధముగ ఎలా జీవించాలో బోధించెదను. దేవుని యెదుట పరిశుద్ధ జీవితం జీవించుట ఆయనను ఆరాధించుటయే! దావీదు కీర్తన 29:2 లో "ఆయన పరిశుద్ధాలంకారములో ఆయనను స్తుతించుడి" అని చెప్పెను.



గుర్తుంచుకోండి! పరిశుద్ధముగ నుండుట నీ మంచి పనులకు వర్తించదు. నిన్ను నీవు పరిశుద్ధునిగా చేసుకొనలేవు. పరిశుద్ధాత్మ శక్తి యేసురక్తము ద్వారా శుద్ధునిగా చేయును. నీవు రక్షించబడినప్పుడే పరిశుద్ధునిగా తీర్చబడితివి. నీవు చేయవలసిందల్లా ప్రతిదినము పరిశుద్ధముగా ఉండుటకు ఎంచుకొని మంచి కార్యములు జరిగించుటకు తగిన శక్తినిచ్చునట్లు దేవుని అనుమతించుము.

ప్రజలు అనేకమంది సాతాను వలయగు నాశనకూపములో పడిపోవుచున్నారు. నీవు దేవుని సంతోషపెట్టు స్థితిలో లేవని లేదా నీవు పాపము చేయునప్పుడెల్ల అర్హుడవు కావని మరియు ఇక నీలో మార్పు కలుగుట అసాధ్యమని సాతానుడు ప్రలోభ పెట్టుటకు ప్రయత్నించును. సాతానుడు అబద్ధికుడు!!

పరిశుద్ధత లేకుండా దేవుని శక్తితో కార్యములు జరిగించుట వలన విఫలమవుదుము. కానీ, మనకు కృప మరియు పాపములకు క్షమాపణ దొరుకును. పాపము చేయుటకు కృప ఒక సాకు కాదు. కానీ ఆదరణకరమైన విషయం ఏదనగా మనం పాపం చేసినట్లయితే దాచబడుదుము. కాబట్టి, నీ హృదయము ఎల్లప్పుడూ పరిశుద్ధముగా ఉండి దేవుని సంతోషపెట్టవలెను. గనుక నీవు పాపము చేయునప్పుడు యేసు రక్తము నిన్ను కడిగి, హిమము వలె తెల్లగా కడుగునని నిశ్చయతను కలిగియుండుము!!

**1 యోహాను 2:1-2**

1. నా చిన్నపిల్లలారా, మీరు పాపము చేయకుండుటకై యీ సంగతులను మీకు వ్రాయుచున్నాను. ఎవడైనను పాపము చేసినయెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రియొద్ద మనకున్నాడు.
2. ఆయనే మన పాపములకు శాంతికరమైయున్నాడు; మన పాపములకు మాత్రమే కాదు, సర్వలోకమునకు శాంతికరమైయున్నాడు.




## పరిశుద్ధత కలిగి జీవించుటకు మూడు మార్గములు.

### 1. పద్ధతులను మాత్రమే కాక వ్యక్తిని చూడుము.

ఎల్లప్పుడూ పరిశుద్ధముగా జీవించుటకు ముఖ్య సూత్రమేదనగా "పరిశుద్ధత అనునది పద్ధతులను లేదా నియమాలను పాటించుట కాదుగానీ, యేసువలె నిజమైన వ్యక్తిగా నుండుటయే!"

ఇది మంచి ఉదాహరణ: ఒకరోజు ఆదివారం సాయంత్రం సంఘమునకు హాజరు కాలేదని ఊహించుకోండి కానీ తెరపై ఈ విధముగా వ్రాసియున్న మాటలను జారవిడిచితిని. "పాస్టర్. జోయె చెప్పునదేమనగా, దయచేసి సాయంత్రం 7:30 ని॥లకు కూర్చుని, మాట్లావద్దు లేదా తిరగవద్దు". ప్రజలు ఏం చేస్తారని మీరు అనుకుంటున్నారు?




మా సంఘ కార్యక్రమము సాధారణముగా సాయంత్రం 7 గం॥లకు ప్రారంభమగును. కాబట్టి, వారు బహుశా కొద్దిసేపు మాట్లాడుకుని, దీని అర్థమేమని పెద్దల నడుగుదురు. కానీ సంఘపెద్దలకు నేను చేసినది తెలియకపోయినయెడల వారు ''సరే, మనమందరము 7 గం॥లకు కార్యక్రమమును ప్రారంభించుదుము మరియు అతడు 7:30 ని॥లు ఇక్కడ లేకుండిన యెడల ఇక్కడే కూర్చుని తెర చెప్పినట్లు వేచియుందుము'' అని చెప్పవచ్చును.

ఊహించండి, వారు ప్రార్ధనా మరియు ఆరాధనా సమయము కలిగి, సమయం 7:30 ని॥లు కావచ్చినా, నేను అక్కడ లేను. పెద్దలు చెప్పవచ్చు - "జరిగిన గందరగోళమునకు క్షమించుడి కానీ, తెరపై ఒక గుర్తు ఇవ్వబడినది. దాని ప్రకారం 7:30 ని॥లకు కూర్చుని, ఆయన వచ్చునంతవరకు ఆయన ఇచ్చిన (నియమాలను) సలహాలను పాటించుదుము".

నేను లేకుండా వారు ఎంతసేపు నిశ్శబ్దముగా కూర్చుందురని మీరనుకొందురు? 5 నిమిషములు లేదా ఎక్కువగా 10 నిమిషములు. ఎందుకని? సంఘము నా నిబంధనలను చూస్తున్నది కానీ వ్యక్తిగా నన్ను కాదు.

కానీ ఇప్పుడు ఆలోచించుము ప్రతి ఆదివారం సాయంత్రం నేను సంఘములో ఉన్నప్పుడు, స్తుతి ఆరాధన అయిన తరువాత ప్రసంగం మొదలుపెట్టి వారిని తిరగవద్దు లేదా మాట్లాడవద్దు అని అడిగితిని. ఎందుకు వారు 30-60 నిమిషములు వరకు ఎటువంటి

ఇబ్బంది లేకుండా కూర్చొనగలిగారు? ఎందుకనగా, రెండు దృశ్యముల మధ్య బేధమేమనగా వ్యక్తి హాజరుకావడం. అందుచేతనే వారు కూర్చుని, సూత్రములను పాటించగలిగారు.

ఇప్పుడు దీనినే పరిశుద్ధతకు ఉదాహరణగా అన్వయించుకొనుము. బైబిలులోని సూత్రములన్నీ నీవు చూచినట్లయితే, "దొంగిలవద్దు", "నరహత్య చేయవద్దు'' మొదలగునవి. అయితే ఒక విషయమును తప్పిపోవుచున్నాము. దేవుని చేత మోషేకు ఇవ్వబడిన సూత్రమని నేను దొంగిలుట మానలేదు గానీ ధర్మశాస్త్రము నిచ్చిన యేసును యెరుగుదును మరియు ఆయన నాతో నుండెను గనుక నేను దొంగిలించుట మానివేసితిని.



మొదట నేను యేసును ఆపై ఆయనిచ్చు సూత్రములను చూచితిని. సృష్టికర్తయైన దేవుడు ఎల్లవేళలా నాలో నివసించుచున్నాడని యెరుగుదును, ఆయనను అనుసరించుటకు నిశ్చయించుకొంటిని ఎందుకనగా – నేను పాపము చేయునప్పుడు ఆయన కట్టడలను బ్రద్దలు చేయుటలేదు గానీ ఆయన హృదయమును బ్రద్ధలు చేయదునని యెరుగుదును. కట్టడలను బట్టి కాక క్రీసు యేసునందు ప్రేమలో పడితిని. నా పరలోకపు తండ్రివలె ఉండగోరితిని. పరిశుద్ధత కలిగి జీవించుటలో ఆనందమును కనుగొనాలంటే, ధర్మశాస్త్రమును కాక ధర్మశాస్త్రమునిచ్చిన వానిని దృష్టించుము. ఆయనవలె నుండుటకు ఆశింపుము.

పరిశుద్ధత కలిగిన వ్యక్తి అనగా అబద్ధం ఆడకుండ, మోసము చేయకుండ లేదా దొంగిలించకుండ యుండుట కాదు. దేవునియందు ప్రేమ కలిగి, ఆయన స్వభావమును వారి జీవితములో ప్రతిబింబింపజేయువాడే! యేసు తన శిష్యులకు తనను ప్రేమించుమని, ఆయనను ప్రేమించుట ద్వారా, ఆయన ఆజ్ఞలను గైకొనవచ్చునని ఏ విధముగా చెప్పెనో (చదువుము) చదివి తెలుసుకొనుము.

## యోహాను 14:15

15. మీరు నన్ను ప్రేమించినయెడల నా ఆజ్ఞలను గైకొందురు.

ఈ సులువైన వచనము చెప్పునది ఉత్తమమైనది. నీవు యేసును నిజముగా ప్రేమించునప్పుడు ఆయన ఆజ్ఞలను గైకొందువు. నీవు ఆయన ప్రేమలో పడితివి గనుక ఆయన ఆజ్ఞలను మరియు కట్టడలను అర్ధం చేసుకొని ప్రేమించగలవు.

గుర్తుంచుకొనవలసిన విషయమేమనగా – నీవు ఆయన కట్టడలను అనుసరించకపోవడానికి సమస్య "ప్రేమ" గానీ "పాపము" కాదు ఎందుకనగా నిజముగా ఆయనను ప్రేమించువారు ఆయనను లోబడుదురు. నీవు ఇంకను పాపముతో పోరాడుచూ, దేవుని సేవించుటలో చెడు హృదయవైఖరిని కలిగియున్నయెడల, నీ హృదయమును



పరీక్షించుకొనుము. ఎందుకనగా, మొదట్లో నీకున్న ప్రేమను వదలి మతసంబంధమైన వాడవైతివి. "మతపరమైన" అనగా మతమునకు సంబంధించిన నమ్మకములు మరియు ఉపదేశములు. మతస్థునిగా ఉండుటవలన మతము నిన్ను పరిశుద్ధుని చేయలేదు కానీ పూర్ణహృదయముతో ఆయనను ప్రేమించుట వలన పరిశుద్ధుడవగుదువు.

## 1 యోహాను 2:3-6

3. మరియు మనమాయన ఆజ్ఞలను గైకొనినయెడల, దీనివలననే ఆయనను ఎరిగియున్నామని తెలిసికొందుము.



4. ఆయనను ఎరిగియున్నానని చెప్పుకొనుచు, ఆయన ఆజ్ఞలను గైకొననివాడు అబద్ధికుడు, వానిలో సత్యము లేదు.

5. ఆయన వాక్యము ఎవడు గైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమాయెను.

6. ఆయనయందు నిలిచియున్నవాడనని చెప్పుకొనువాడు ఆయన ఏలాగు నడుచుకొనెనో ఆలాగే తానును నడుచుకొన బద్ధుడైయున్నాడు. మనమాయనయందున్నామని దీనివలన తెలిసికొనుచున్నాము.

## 2. దేవుని భయము కలిగి జీవించుట.

పరిశుద్ధ గ్రంధములో సామెతలు 14:27 బోధించునదేమనగా – "యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట జీవపు ఊట. అది మరణపాశములలో నుండి విడిపించును." "దేవుని యందు భయభక్తులు" అనగా "భయం (భీతి) కలిగియుండుట మరియు దేవుని తీర్పును గూర్చిన భయంకలిగియుండుట." మరియొక మాటలో "తండ్రి వలె దేవుని (ప్రేమించుట) గౌరవించుట" లేదా "దేవుని గొప్ప శక్తిని గూర్చి మనస్సు కలిగియండుట".

ఈ రెండు నిర్వచనములు ఒకే సత్యమును బోధించినప్పటికీ, సామెతలు వ్రాసిన గ్రంధకర్త "క్రమశిక్షణతో దేవుని గూర్చి ఆలోచించుడి" అని చెప్పుట లేదు గానీ "నరకము అనునది నిజం!! నీవు సరిగా జీవించనియెడల తీర్పుదినమున దేవుని భయానకమును" గూర్చి తెలియజేసెను.


నేడు అమెరికాలో ఒక సంఘములో దేవుని గూర్చి ఆలోచించువారు అనేక మంది కలరు. వారిలో ఎక్కువ మంది లోకమున తన నీతితో తీర్పు తీర్చబోవు, సర్వ శక్తిమంతుడైన సృష్టికర్త కంటే మిస్టర్. రాడ్జర్స్ గురించి ఆలోచించుదురు.

అవును, "యేసు మనలను ప్రేమించుచున్నాడు". "దేవుడు ప్రేమయైయున్నాడని"

పరిశుద్ధ గ్రంధం బోధించుచున్నది. కానీ, దేవదేతలు సింహాసనము చుట్టూ ఎగురుచూ "దేవుడు అందరినీ ప్రేమించుచున్నాడు", "దేవుడు అందరినీ ప్రేమించుచున్నాడు" అని చెప్పవు. దేవదూతలు సింహాసనము చుట్టూ ఎగురుచూ, "సర్వాధికారియు దేవుడునగు ప్రభువు పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు!! అని చెప్పుచున్నవి.

పరిశుద్ధత దేవుని స్వభావమునకు పునాది. ఆయన ప్రేమ ఆయన యొక్క పరిశుద్ధతనుండే వచ్చుచున్నది. పరిశుద్ధత లేకుండా వచ్చు ప్రేమ అనుభూతి లేదా భావావేశం మాత్రమే! పరిశుద్ధత దేవుని ప్రేమకు సరిహద్దులనిచ్చును. తీర్పు దినమున దేవుని ప్రేమ పాపులను క్షమించదు. ఆయన పరిశుద్ధత తీర్పుకు నిత్యనరకాగ్నిలో శిక్షకు గురిచేయును.

దేవుని ప్రేమ సాతానును తన రాజ్యములోనికి ఆహ్వానించదు. ఆయన పరిశుద్ధత సాతాను మీదికి మరియు అతనితో పాటు పడిపోయిన దేవదూతల మీదికి పగను, నిత్య నాశనమును తెచ్చును. సహోదరీ, సహోదరులారా మన జీవితాలలో మరియు సంఘాలలో దేవుని యందు భయభక్తులు అవసరం. శిష్యులు తమ జీవితంలో లోకములోనికి వెనుదిరిగినప్పుడు, వారికి జ్ఞాపకం చేసి, మరలా ముందుకు నడిపించిన దేవుని భయమును వారు కలిగియున్నారు.



"భయముతోను, వణకుతోను ప్రభువును సేవించుడి" అని పరిశుద్ధ గ్రంధము బోధించుచున్నది. (ఫిలిప్పీ 2:12). మరియు ఇది "కావున మేము ప్రభువు విషయమైన భయమునెరిగి మనుష్యులను ప్రేరేపించుచున్నాము (2 కొరింథీ 5:11). అంతేగాక సామెతల గ్రంధమంతటిలో నిజముగా దేవుని యందు భయభక్తులు కలిగియుండుట వలన పొందు ప్రయోజనాలను పరిశుద్ధ గ్రంధము బోధించుచున్నది.

## సామెతల గ్రంథంలో నాకు ఇష్టమైన కొన్ని వచనములు :

1. సామెతలు 8:13, "యెహోవాయందు భయభక్తులు గలిగియుండుట చెడుతనము నసహ్యించుకొనుటయే. గర్వము, అహంకారము, దుర్మార్గత, కుటిలమైన మాటలు నాకు అసహ్యములు".

2. సామెతలు 9:10, "యెహోవాయందు భయభక్తులు గలిగియండుటయే జ్ఞానమునకు మూలము. పరిశుద్ధ దేవుని గూర్చిన తెలివియే వివేచనకు ఆధారము".



3. సామెతలు 10:27, "యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట దీర్ఘాయువునకు కారణము. భక్తిహీనుల ఆయుస్సు తక్కువైపోవును".

4. సామెతలు 14:26, "యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట బహు ధైర్యము పుట్టించును. అట్టివారి పిల్లలకు ఆశ్రయస్థానము కలదు".

5. సామెతలు 15:16, "నెమ్మది లేకుండా విస్తారమైన ధనముండుటకంటే, యెహోవా యందలి భయభక్తులతో కూడ కొంచెము కలిగియుండుట మేలు".

6. సామెతలు 19:23, "యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట జీవ సాధనము అది కలిగినవాడు తృప్తుడై అపాయము లేకుండా బ్రదుకును".

7. సామెతలు 23:17, "పాపులను చూచి నీ హృదయమునందు మత్సరపడకుము నిత్యము యెహోవాయందు భయభక్తులు కలిగియుండుము."

నేడు కొంత సమయం తీసుకొని, ప్రార్థించి ప్రభువును-పరిశుద్ధతను, ఆయనను గూర్చిన జ్ఞానమునిమ్మని ప్రార్థించుము. దేవుడు నీ తండ్రిగా నిన్ను ప్రేమించి అంగీకరించును. కానీ ఆయన నిన్ను సృజించినవాడును, ఉత్తమ జీవితమునకు 10 సలహాలను కాక, 10 ఆజ్ఞలను ఇచ్చినవాడైయున్నాడు. 10 ఆజ్ఞలు మరియు ఇతర కట్టడాలకు విధేయత చూపమని కోరుచున్నాడు!

## హెబ్రీ 10:26-31

26. మనము సత్యమును గూర్చి అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసినయెడల పాపములకు బలి యికను ఉండదు గాని.

27. న్యాయపు తీర్పునకు భయముతో ఎదురుచూచుటయు, విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును.

28. ఎవడైనను మోషే ధర్మశాస్త్రమును నిరాకరించినయెడల ఇద్దరు ముగ్గురు సాక్షుల మాటమీద, కనికరింపకుండ వాని చంపించుదురు.

29. ఇట్లుండగా దేవుని కుమారుని, పాదములతో త్రొక్కి, తాను పరిశుద్ధపరచబడుటకు సాధనమైన నిబంధన రక్తమును అపవిత్రమైనదిగా ఎంచి, కృపకు మూలమగు ఆత్మను తిరస్కరించినవాడు ఎంత ఎక్కువైన దండనకు పాత్రుడుగా ఎంచబడునని మీకు తోచును?

30. పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమిత్తుననియు మరియు - ప్రభువు తన ప్రజలకు తీర్పు తీర్చును అనియు చెప్పినవానిని ఎరుగుదుము గదా.

31. జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము.

3. ఆత్మఫలములు నీ జీవితంలో అభివృద్ధి పొందుటకు ప్రతీదినం దేవునినడుగుము.

నీ దినమును ప్రారంభించుటకు గొప్ప మార్గమేదనగా – నీలో ఆత్మఫలములు వృద్ధి పొందుట ద్వారా నీ జీవితమును రూపాంతరం పొందించుమని దేవుని నడుగుము. "ఆత్మ ఫలము" అనునది తొమ్మిది రకాలుగా విశదపరచబడిన దేవుని పరిపూర్ణ స్వభావం. నారింజ ఫలమును గూర్చి ఆలోచించుము. ఫలము ఒక్కటే కానీ దానిలోపల అనేక భాగములు గలది. ఆత్మఫలము అనునది ఒకరకమైన ఫలము కానీ వివిధ రకాలైన భాగములు కలవు. పరిశుద్ధ గ్రంధములోని ఒక వచనం ఫలము యొక్క తొమ్మిది భాగములేమిటో భోధించుచున్నది.

## అది –గలతీ 5:22-23

22. అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వీకము, ఆశానిగ్రహము.

23. ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు.

నేడే ప్రార్ధన ఆరంభించి, ప్రతీ గుణం నీ జీవితంలో వృద్ధి పొందించుమని దేవునినడుగుము. ఆయనను చూచి, ఆయనవలె జీవించుటకు, గుణ గణములను అనుభవించి, నీ జీవితములో మార్పు తెచ్చునదేదో బోధించుటకు దేవుని అనుమతించుము.

## దీనిని బయటకు బిగ్గరగా ప్రార్ధించుము.

ప్రేమ: దేవా, నీ పరిపూర్ణ ప్రేమ నా జీవితంలో వృద్ధి పొందించుమని ప్రార్ధించుచున్నాను. నా శత్రువులను ప్రేమించి, నన్ను బాధించువారిని క్షమించి, ప్రేమగల పాత్రగా ఉండుటకు సహాయం చేయండి. మిమ్ములను, మరియు నా తోటివారిని నా పూర్ణ హృదయముతోను, ఆత్మతోను, మనస్సు మరియు బలమంతటితో ప్రేమించుటకు నన్ను బలపరచండి. నేనెక్కడికి వెళ్ళినా, ప్రేమతో వెళ్ళి, ప్రేమతో వచ్చుటకు సహాయం చేయండి.

సంతోషం: దేవా, నేడు నీ సంతోషమును పొందుకొంటిని, మరియు నీవు నాతో ఉన్నప్పటి నుండి పూర్ణానందమును కలిగియుండి, ఎల్లప్పుడూ నీ యందు ఆనందించాలని తీర్మానించుకొంటిని!! నా జీవితములో నీవిచ్చిన సంతోషమును సాతానుడు, ఈ లోకం, నా సమస్యలు లేదా ఇతరులు తీసుకొని పోకుండా నీ ఆత్మసహాయమందించుము. నేను ఆనందముతో మరియు పూర్ణ సంతోషముతో ఉందునని





నిశ్చయించుకొంటిని. ఎందుకనగా – నీవు ఎల్లవేళలా మంచివాడవు మరియు నాతో ఉన్నావు!!

సమాధానము: తండ్రీ! నేడు శాంతికర్తయగు యేసుక్రీస్తు నామములో నీ సమాధానమును పొందుకొంటిని. నా జీవితం నీ స్వాధీనములో ఉంచుకొననిమ్ము. నా జీవితం కొరకు నీవు కలిగియున్న ప్రణాళికను నమ్మి, నీ సన్నిధిలో విశ్రమించుదును. నా మనస్సు నీపై ఉంచినప్పుడు, నీవు నా మనస్సుకు సమాధానమిచ్చుదువని యెరుగుదును. నిన్ను బట్టియే నేను అన్ని రకములైన బాధ, భయం మరియు చింతల నుండి విడుదల నొందితిని. నీ ప్రేమ హస్తాలలో నేను సురక్షితముగా నుందును.

దీర్ఘశాంతము (సహనము): దేవా, నా జీవితములో కష్టసమయము గుండా వెళ్ళుటకు సహనము దయచేయుము. సమస్తమును నీ ఆధీనములో ఉన్నవని యెరిగి, నీపై ఆనుకొనుటకు సహాయం చేయండి. నేను ఉత్తమమైన పని జరిగింపగలనని యోచించునపుడు మార్గములు నా మార్గముల వంటివి కావు, నీ సమయం నా అందుబాటులో లేదని జ్ఞాపకం చేయండి. నీ ప్రణాళికలో నేను ఎదుర్కొందును. మరియు నీవు నియమించిన సమయంలో నీవు నన్ను తప్పించుటకు మార్గమేర్పరచుదువు. నేడు నా కష్ట సమయములలో నీవు ముందుగానే జరిగించిన మంచి కార్యములను (బట్టి) జ్ఞాపకం చేసుకొని నిన్ను స్తుతించెదను!

దయాళుత్వము: తండ్రీ! ఇతరుల భావాలను అర్ధం చేసుకొని, వారి పట్ల దయ గలిగి యుండుటకు బోధించండి. నా స్వంత ఆశలను దృష్టించక ఇతరుల బాధలను అవసరతలను దృష్టించుటకు సహాయం చెయ్యండి. నశించుచున్నవారిపట్ల కనికరం, బలహీనులను అర్ధం చేసుకోవడం, దూషించువారిపట్ల సహనం, అందరి పట్ల ప్రేమ నీ ఆత్మ నాకిచ్చునట్లు ప్రార్ధించుచున్నాను. కఠినముగా లేదా అమర్యాదగా ఉండుటకు బదులు దయకలిగి ఉండుటకు నిశ్చయించుకొంటిని. నేడు ప్రజలు నాలో నిన్ను చూడనీ!

మంచితనము: దేవా, ఎల్లవేళలా నీవు మంచివాడవు గనుక నేనును మంచివానిగా ఉండగోరుతున్నాను. నేడు నేను మంచి కార్యములు చేయదలచియుంటిని గనుక నీ మంచితనమును బట్టి నడిపించుము. నీ మంచితనమును ఇతరులకు చూపుటకు నీ ఆత్మ నన్ను వాడుకొననిమ్ము. నా మాటలు వినినవారికందరికీ మంచివి గానూ, ఎవరికైతే కార్యములు చేయుచున్నానో వారికి మంచివిగానూ, నా గురించి ఆలోచించు వారికి నా ఆలోచనలు మంచివిగాను ఉండనిమ్ము. నీ ఆత్మ ద్వారా, నీ మంచితనములో నిలిచి, దానిలో నడచెదనని నేను తీర్మానించుకొంటిని.

**విశ్వాసము (నమ్మకత్వము) :** తండ్రీ, నేను విశ్వసనీయునిగా ఉండగోరుతున్నాను.

నీపై నాకున్న ప్రేమను ప్రకటించుట మాత్రమే గాక నీ పట్ల మరియు నీ ఆజ్ఞల పట్ల నమ్మకస్థునిగా జీవించి నీపై నాకున్న ప్రేమను ప్రదర్శించగోరుతున్నాను. నా స్నేహితులకు, నా సంఘానికి, నా ఉద్యోగానికి, నా సమాజమునకు మరియు అన్నింటికంటే ప్రాముఖ్యముగా నీకు నమ్మకస్థునిగా ఉండుటకు బలపరచుము. నా మాటలు వినువారు గంభీరముగా వాటిని తీసుకొనవలెను. నేడు నేను చేసిన వాగ్దానం మరియు తీర్మానం నెరవేర్చుటకు సహాయం చేయండి. నీ విశ్వాసమును నేను అంగీకరించుచున్నాను మరియు నా జీవితమంతటిలో విశ్వసనీయునిగా విశ్వాసం చేతనే బ్రతుకుటకు యెంచుకొంటిని.

**సాత్వీకము (సాధువైన, నమృతగల, మృధువైన):**



దేవా, యేసు వలె తగ్గించుకొనుటకు నేర్పుము. నీవు నన్ను పైకెత్తునట్లు నన్ను నేను తగ్గించుకొనడానికి సహాయం చేయండి. "మీలో గొప్పవాడు అందరికీ సేవకుడై ఉండును" అన్న మాట గుర్తుంచుకోవడానికి సహాయం చేయండి. నాకు పైగా ఉండటానికి ఇతరులకు ప్రాధాన్యతనిచ్చుటకు నీ ఆత్మ బలమును ప్రసాదించు. నా సిలువను మోయుటకు మరియు నా మార్గములను, నా కోరికలను మరియు నా అవసరతలను సిలువ వేసి, నీ మార్గముల ప్రకారం నీ మహిమ కొరకు జీవించి, ఇతరుల కోరికలు, అవసరతలు చూచుటకు సహాయం చేయండి. ఈ దినమే సాత్వీకం కలిగి మరియు నీ ఆత్మ ద్వారా సాధువై, యేసు పైకెత్తిబడునట్లు నన్ను నేను తగ్గించుకొందును.

ఆశానిగ్రహము: దేవా, నా జీవితమును నీ స్వాధీనమునకు అప్పగించు కొనుచున్నాను. గనుక చెడు అలవాట్లు, వ్యసనాలు, స్వఉద్దేశములు, హాని కలిగించు ఆలోచనలు, మరియు నాశనకరమైన ప్రవర్తన నుండి విడిపించుము. నా జీవితమంతటిలో నీ ఆత్మ నడిపింపుకై అప్పగించుకొనుచున్నాను. సమయం పాటించుటలోను, నా భోజనం నా సంబంధాలు, నా అలవాట్లు, నా ధనం, నా జీవిత ఆలోచనలు, నా ఆనందం మరియు నా కుటుంబం నీ స్వాధీనంలో ఉంచండి. యేసూ, నన్ను నీ ఆధీనంలో ఉంచుకొనండి. నా జీవితం నీది. అదుపులో లేనందుకు సాకులు చెప్పక నీ ఆధీనమునకు అప్పగించుకొని, నా జీవిత మార్గమంతటిలో నిన్ను ఘనపరచుదునని నీ ఆత్మ ద్వారా తీర్మానించుకొంటిరి!



## ప్రజలు నిన్ను గమనించుచున్నారు.

పరిశుద్ధాత్మ శక్తి చేత లోకములోనికి వెళ్లి, నిజ శిష్యుడు



ఏ విధంగా జీవిస్తాడో కనపరచుము, నీ జీవితమును వారికి చూపుము. నీవు తప్పిదములు చేసినప్పటికీ, నీ మార్గమంతటిలో యేసువలె ఉండగోరుచున్నావని చూపుము. పరలోకమందున్న దేవుని గొప్ప ప్రేమను, పరిశుద్ధతను ఈ లోకానికి ప్రదర్శించుము. దేవుడు మన న్యాయాధిపతి అని వారు ఆయనకు భయపడి, నిజముగా ఆయనను తెలుసుకొనునట్లు ఇతరులకు బోధించుము.

ప్రజలు నిన్ను గమనించుచున్నారు. ఒక వ్యక్తి నిజముగా మారినట్లాయిన వారు చూడగోరుదురు. దేవుని ఆత్మ చేత యేసు వలె జీవించుచున్నావని, నీలో, నీ జీవితములో ఆత్మ ఫలములున్నవని, ఆయన నీ ప్రతి చెడుతనమును మార్చి వేసెనని కనబరచుకొనుము. విశ్వాసులారా యేసు నందు విశ్వాసముంచుడి, కానీ శిష్యులు యేసువలె జీవించి, లోకములోనికి వెళ్ళి, యేసును చూపుడి!!

## యోహాను 8:31-32

31. కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతో – మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు.

32. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని చెప్పెను.

## ప్రశ్నలు :

1. పరిశుద్ధతగా నుండుట అనగా నేమి?
2. "దేవుడు పరిశుద్ధుడు" దీని అర్ధమేమి? వివరించుము.
3. "పరిశుద్ధాలంకారణలో ప్రభువును స్తుతించుడి" అనగా నేమి?
4. "పవిత్రపరచుట" అను పదమునకు అర్ధమేమి?
5. ఒక వ్యక్తి ఏ విధంగా పవిత్రపరచబడతాడు?
6. ఒక వ్యక్తి ఏ విధంగా నిజముగా దేవుని ప్రేమించి, ఆజ్ఞలను పాటించగలడు?
7. "దేవునియందు భయభక్తులు అనగా నేమి"?
8. "దేవునియందు భయభక్తులు" కలిగి జీవించుటవలన కలుగు ప్రయోజనాలను తెలుపు లేఖన భాగాలను తెలియజేయుము.
9. తొమ్మిది రకములైన ఆత్మ ఫలములేవి?
10. దేవుని యెదుట నీ పరిశుద్ధ నడతను ఈ పాఠం ఎంతవరకు ప్రభావితం చేసింది? నీ జీవితములో మార్పు చెందిన వాటిని గూర్చి స్పష్టముగా వివరింపుము.

# పాఠము - 4

# విధేయత కలిగిన శిష్యులు

**కెనోసిస్**

యేసు పరిపూర్ణముగా దేవుడు మరియు త్రిత్వములో రెండవ వ్యక్తిగా, ఎల్లవేళలా తండ్రితో సమానానుభవము గలవాడై యుండియు, తనను తాను తగ్గించుకొని మానవుడాయెను. ఆ విధముగా యేసు నూటికి నూరు శాతం దేవుడు మరియు నూటికి నూరు శాతం మానవుడయ్యెను అనగా దైవ మానవుడాయెను.

మన ప్రభువును రక్షకుడువైన యేసు విధేయుడాయెను మరియు తన్ను తాను తగ్గించుకొనెను అన్న పదమును గ్రీకులో "కెనోసిస్" అందురు. అనగా "కీర్తి ప్రసిద్ధి లేకయుండట" లేదా "తన్ను తాను రిక్తునిగా చేసికొనుట.


యేసు పరలోకమందున్న తన మహిమ మరియు స్థానమును విడిచి, మనుష్యాకారములో ఈ లోకమునకు వచ్చి లోకమునకు రక్షకుడాయెను. సమయం తీసుకొని అపో ॥ పౌలు "కెనోసిస్"గా తెలియపరచబడి యేసు జీవితములో జరిగిన శక్తివంతమైన గొప్ప సంఘటనను గూర్చిన వివరణను చదువుము.

## ఫిలిప్పీ : 2:5-11

5. క్రీస్తు యేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి.

6. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని

7. మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను (కెనోసిస్)



8. యరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందు నంతగా, అనగా సిలువ మరణము పొందు నంతగా విధేయత చూపినవాడై, తన్ను తాను తగ్గించుకొనెను.



9. అందుచేతను పరలోకమందున్న వారితో గాని, భూమిమీద ఉన్న వారితో గాని,

10. ప్రతి వాని మోకాలును యేసు నామమున వంగునట్టును,

11. ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను.

త్రిత్వములో రెండవ వ్యక్తి, ప్రకాశమైన వేకువ చుక్క, అల్ఫా మరియు ఓ మెగ అయిన యేసు లోక పాపముల కొరకు చనిపోవుటకు తన్నుతాను రిక్తునిగా చేసుకొని మానవుడైనప్పుడు, ఆయన శిష్యులమైన మనం జీవితంలో స్వార్ధపూరితమైన అవసరతలు మరియు ఆశలు లేకుండా విధేయత కలిగియుండుటకు నేర్చుకొనవలెను.

యేసు పరలోకములో దేవదూతల ఆరాధనను విడిచి, లోకపాపముల నిమిత్తం సిలువలో చనిపోవుటకు భూమి మీద మానవునిగా వచ్చి, సేవకునిగా గొప్ప మాదిరినిచ్చెను. ఆయన మానవుడై మానవ సహజ ధర్మములు ఆకలి, ఆలసట మరియు మరణమునకు కూడా లోబడి తన విధేయతను ప్రదర్శించెను.

యేసు భూమిమీద తన పరిచర్య కాలములో ప్రజలకు అధికంగా మంచిని చేయలేదు వారి అవసరతలలో వారికి సేవ చేయుటకు ఇష్టత చూపెను. తనకు శిష్యులతో ఉన్న సంబంధము ద్వారా గొప్ప విధేయతను చూపెను. యేసు గొప్ప సేవకుడిగా ఉండుట చేత గొప్ప నాయకుడాయెను.

## లూకా 22:24-27



24. తమలో ఎవడు గొప్పవాడుగా ఎంచబడునో అను వివాదము వారిలో పుట్టిగా

25. ఆయున వారితో ఇట్లనెను - అన్య జనములలో రాజులు వారి మీద ప్రభుత్వము చేయుదురు. వారి మీద అధికారము చేయువారి ఉపకారులనబడుదురు.

26. మీరైతే ఆలాగు ఉండరాదు : మీలో గొప్పవాడు చిన్నవానివలెను, అధిపతి పరిచారకునివలెను ఉండవలెను.

27. భోజన పంక్తిని కూర్చుండు వాడా పరిచర్య చేయువాడా ? పంక్తిని కూర్చుండు వాడే గదా ? అయినను నేను మీ మధ్య పరిచర్య చేయువానివలె ఉన్నాను.

## అధికారి ఎవరు ?

సంఘాలలో నేడు అనేకులు దేవుడు వారిపై నియమించిన సేవకులు మరియు అధికారులకు సేవ చేయుట క్లిష్టతరమని ఎంచుచున్నారు. 11 సం॥ల కంటె అధికమైన నా పరిచర్యలో ప్రజలు  సంఘములోనికి వచ్చి, రక్షించబడి, రెండు నెలలలోగా సంఘమును ఏ విధంగా నడిపించాలో సేవకునికే చెప్పడానికి ప్రయత్నిస్తారు. ప్రభువు కరుణగలవాడు !

ప్రజలలో నేను కనుగొనినదేమనగా, ప్రజలు నేర్చుకొను కష్టతరమైన పాఠములలో విధేయత ఒకటి. ఇది స్వీకరించుటకు నాకును కొంత సమయం పట్టెను. బైబిలు కళాశాలలో కష్టముగా నేర్చుకొనవలసి వచ్చెను.  మొదట బైబిలు కళాశాలకు వచ్చినప్పుడు నేనే "ఉత్తమమైన వాడిని" అను కొనెడివాడను. ప్రార్ధించుటకు, ప్రసంగించుటకు, సాక్ష్యమిచ్చుటకు, పరిశుద్ధ గ్రంధమును చదువుటకును, ఇష్టత చూపెడివాడను. నేను పరిపూర్ణ విద్యార్ధినని, నన్ను వారు కలిగియుండట వారికి గౌరవమని భావించెడివాడను.

గనుకనే, 25 సంవత్సరములకు పైగా పరిచర్యలో ఉన్న అధ్యాపకులకు వారు కర్తవ్యమును ఏ విధముగా నిర్వర్తించాలో చెప్పి, సరిచేయడం నా పని అనుకొనివాడను. ఈ విధంగా ఉండాగా – ఒకరోజు తర్వాత చెరసాల పరిచర్యకు అధ్యక్షులుగా ఉన్న అధ్యాపకుని నేను సరిజేసినపుడు వారు నన్ను సరిదిద్ది, క్రమశిక్షణకై విద్యార్ధుల ముఖ్య నిర్వాహకుని యొద్దకు తీసికొని వచ్చిరి. ఆ సభలో వారు నన్ను నేను పశ్చిత్తాపము నొంది వారి క్రమ శిక్షణను అంగీకరించని యెడల వారు నన్ను కళాశాల నుండి బహిష్కరించెదమని చెప్పిరి.



గనుక నేను వెనక్కు తగ్గి, నా గదికి వెళ్ళి, నా బట్టలన్నియు సర్ధుకుని నా కారులో ఇంటికి బయలు దేరితిని, సమస్యంతా కేవలం నా తల్లి, నన్ను 9 నెలలు క్రితం ప్రభువు నొద్దకు నడిపించి, ఇంటికి తిరిగి మధ్యలో రావద్దని, వచ్చినా ఉండనివ్వనని చెప్పను.

గనుక కారులో సర్ధుకున్న సామానులన్నింటితో ఎక్కడికి వెళ్ళాలో తెలియక గ్యాస్ స్టేషన్ వద్ద ఆగి ప్రభువు నా హృదయముతో మాట్లాడుట వింటిని, ఆయన ఎన్నో మారులు నాతో మాట్లాడుటకు ప్రయత్నించెను కానీ ఇప్పుడు వినుటకు సిద్దముగా ఉన్నాను. ప్రభువు నాతో ప్రధమముగా చెప్పినదేమనగా – ఆయనే నన్ను కళాశాలకు తోడ్కని వచ్చెనని మరియు అధికారుల క్రమశిక్షణ ఆయన ప్రణాళికలో భాగమని తెలియజేసెను.



నేను తిరిగి కళాశాలకు వెళ్ళి, యౌవ్వనుల నాయకుని పిలిచి, పశ్చాత్తాపపడి తిరిగి పాఠశాలలోనికి చేర్చుకొమ్మని ప్రాధేయపడెను. వారు తిరిగి మరియొక్క అవకాశమిచ్చి నన్ను చేర్చుకొనిరి. 11 సం॥ల తరువాత ఇప్పుడు యౌవ్వనుల అధికారి రెవ॥ ఆంతోనీ ఫ్రీమేన్ నాకు ఆత్మీయ తండ్రి మరియు ఉపదేశకుడాయెను. ఆయన ఇప్పుడు మా సంఘ సమితిలో ఉండెను. మరియు నేను ఎల్లవేళలా సలహాలకు, ఆలోచలకు ఆయనను సంప్రదించెదను.

1 కొరింధీ 4:15 లో పౌలు చెప్పునదేమనగా "క్రీస్తునందు మీకు ఉపదేశకులు పదివేల మంది యున్నను. తండ్రులు అనేకులు లేరు. క్రీస్తుయేసు నందు సువార్త ద్వారా నేను మీకు తండ్రినైయుంటిని "ఈ దినం నేను ఆత్మీయ తండ్రిని కలిగియుంటివి ఎందుకనగా నన్ను నేను తగ్గించుకొంటిని. ఈ చిన్ని పుస్తకమును చదువుచున్న నీవును తగ్గించుకోవలెను.



నేను వెనుకకు తిరిగి ఆ రోజును చూచునప్పుడెల్ల ఇప్పటికీ కన్నీళ్ళతో నన్ను ప్రేమంచి, నేను చెస్తున్నది తప్పు, నేను మారాలి అని తెలియజేసిన వారి నిమిత్తం దేవునికి వందనములు చెల్లించుచున్నాను. కళాశాలలో నా హృదయవైఖరిని మార్చుకున్నంత వరకు నాకు విధించిన శిక్ష ఏదనగా టాయిలెట్లు (మరుగుదొడ్లు) శుభ్రము చేయట, నాటి నుండి నేటి వరకు ఆ విధంగా ఉండలేదు.

నేడు ఓ సేవకునిగా అనేక మందిని నేను చేసినట్లే ఒక సంఘమును విడిచి, వేరొక సంఘమునకు వెళ్ళుట చూచితిని. మరియు వారు దేవుని నుండి వినుటకు సమయాన్ని వెచ్చించక ఆయనే వారినే సరిజేయువాడని గ్రహించలేకపోవుచున్నారు. నీవు ఈ క్రింది వచనములను చదివి, ప్రార్ధించి, విధేయునిగా చేయమని దేవుని ప్రార్ధించుమని అడుగుచున్నాను.

## 1. పేతురు 5:5-6

5. చిన్నలారా, మీరు పెద్దలకు లోబడియుండుడి: మీరందరు ఎదుటి వాని యెడల దీన మనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి, దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును.
6. దేవుడు తగిన సమయమందు మిమ్ములను హెచ్చించునట్లు ఆయన బలిష్టమైన చేతి

క్రింద దీనమనస్కులై యుండడి.

## అణకువ కొరకై ప్రార్ధన :

తండ్రీ ! నేను మీ చెంతకు వచ్చి, నీ కుమారుడైన యేసు వలె అణకువ గలవానిగా చేయుమని అడుగుచున్నాను. తండ్రి, ఇతరుల నుండి ఏ విధంగా వినవలెనో మరియు నీవు నా జీవితములో ఉంచిన నాయకత్వమును అనుసరించుటకు నేర్పుము. నా గర్వమును తొలగించి, సేవ చేయు నాయకునిగా చేయుదు. యేసు నామములో ఉన్న శక్తి ద్వారా నా జీవితమును రూపాంతరం పొందించుము.

## అణకువను బోదించు పది లేఖన భాగములు

వివిధ రకాలైన అణకువను గూర్చి బోధించు వచనముల పట్టీని ఇవ్వదలచియుంటిని. వాటిని చదివి అణకువతో యేసు క్రీస్తుని శిష్యునిగా ఏ విధంగా నడుచుకోవాలో అర్థం చేసుకొని వాటిని ఒక్కొక్కటిగా వాఖ్యానించుము.

## 1. నిర్గమకాండము 10:3

'కాబట్టి మోషే, ఆహరోనులు ఫరో యొద్దకు వెళ్ళి అతనిని చూచి యీలాగు చెప్పిరి. హెబ్రీయుల దేవుడగు యెహోవా సెలవిచ్చిన దేమనగా – నీవు ఎన్నాళ్ళ వరకు నాకు లొంగనొల్లక యుందువు ? నన్ను సేవించుటకు నా జనులను పోనిమ్ము'.

ప్రాముఖ్యముగా ఈ వచనం – ఇతరులు ప్రభువు నుండి మనకోరకు పొందిన వాక్కును వినవెలనని భోధించుచున్నది. ఫరో మోషే చెప్పిన మాట వినియుంటే తప్పించబడియుండేవాడు. కానీ గర్వముతో నుండట వలన, తనకు మొదట పుట్టిన కుమారుని, తనకున్న సైన్యమంతటినీ మరియు మరియు ఐగుప్తు సంపదను చివరిగా తన ప్రాణమును పొగొట్టుకొనెను.

## 2. ద్వితీయోపదేశ కాండము 8:2

"మరియు నీవు ఆయన ఆజ్ఞలను గైకొందువో లేదో నిన్ను శోధించి నీ హృదయుములోనున్నది తెలుసుకొనుటకు నిన్ను అణచు నిమిత్తమును అరణ్యములో ఈ నలువది సంవత్సరములు నీ దేవుడైన యెహోవా నిన్ను నడిపించిన మార్గమంతటిని జ్ఞాపకము చేసికొనుము".

కొన్ని సమయాలలో దేవుడు మనలను అణచుటకు మన జీవితములోనికి శ్రమలను,



శోధనలను అనుమతించును. కొన్నిసార్లు నీవు వాటి గుండా సాగి అణకువతో ఆయనను ఏ విధంగా సేవించాలో నేర్చుకొని మరియు ఆయన ఆజ్ఞలను గైకొనవలెనని దేవుడు కోరుచున్నాడు.

## 3.2 దివవృత్తాంతములు 7:14

"నా పేరు పెట్టబడిన నా జనులు తమ్మును తాము తగ్గించుకొని, ప్రార్ధన చేసి నన్ను వెదకి తమ చెడుమార్గములను విడిచినయెడల, ఆకాశము నుండి నేను వారి ప్రార్ధనను విని, వారి పాపమును క్షమించి, వారి దేశమును స్వస్థపరచుదును."

మొదటిగా దేవునియెదుట మనలను మనం తగ్గించుకొని, మన ప్రార్ధనలకు జవాబు పొందుట (ప్రథమముగా) తప్పక నేర్చుకొనవలెను. మనం ధరించిన ముసుగులను తొలగించి, నీవు లేనిదే మేము వ్యర్ధులం అని దేవునియెదుట ఒప్పుకొనవలెను. మరియు పాపమును గూర్చి నిజముగా పశ్చాత్తాప పడక ముందు మనం పాపం చేసితిమని సమ్మతించుటకు సిద్ధముగా ఉండాలి.

## 4.2. దినవృత్తాంతములు 34:27

"నీ మనస్సు మెత్తనిదై యీ స్థలము మీదను దాని కాపురస్థులమీదను దేవుడు పలికిన మాటలను నీవు వినిప్పుడు నా సన్నిధిని నిన్ను నీవు తగ్గించుకొని, నీ వస్త్రములు చింపుకొని, నా సన్నిధిని కన్నీరు విడిచితివి గనుక నీ మనవిని నేను ఆలకించితిని"

రాజైన యోషియ దేవుని న్యాయవిధులను కనుగొనినప్పుడు తనను తాను తగ్గించుకొని యూదా దేవుని సంతోషపరుచునట్లు తాను చేయగలిగినదంతము చేసెను – కాబట్టి, దేవుడు అతనిని, యూదా జాతి వారినందరినీ ఆశీర్వదించెను. మనము తప్పక మనలను మనం తగ్గించుకొని, దేవుని వాక్యం విని, తీవ్రవాంఛతో మరియు విధేయతతో ప్రతిస్పందించాలి.

## 5. సామెతలు 29:23,

"ఎవని గర్వము వానిని తగ్గించును, వినయమనస్కుడు ఘనత నొందును"

ఈ వచనము ప్రకటించునదేమనగా – గర్వము ప్రజలను తగ్గించును మరియు తుదకు మరణమునకు దారితీయును. కానీ వినయము గలవారు ఘనత నొందుదురు. ఘనతను దక్కించుకొను మార్గమేదనగా, సంఘములో మరియు నీవు పనిచేయు స్థలములో గర్వముతో నడువక నిన్ను నీవు తగ్గించుకొనుటకు నేర్చుకొనవలెను. శ్రద్ధగా విని, సూచనలు పాటించువారిని ఘనపరచుటకు సేవకులు మరియు యజమానులు ఇష్టపడుదురు.

## 6. యెషయా 57:15

"మహా ఘనుడును, మహోన్నతుడును, పరిశుద్ధుడును, నిత్యనివాసియునైనవాడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు – నేను మహోన్నతమైన పరిశుద్ధ స్థలములో నివసించువాడను – అయినను వినయముగలవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును, వినయము గలవారి యొద్దను, దీననునస్సు గల వారి యొద్దను నివసించుచున్నాను.

దేవుడు – వినయము గలవారి యొద్దను మరయు దీనమనస్సు గల వారి యొద్దను నివసించెదనని సెలవిచ్చుచున్నాడు – మరియు వారి ప్రాణమును ఉజ్జీవింపజేసి. వారి ఆత్మలను బలపరచెదనని వాగ్ధానం చేసెను. వినయము గలవారికి ఎంతటి గౌరవప్రదమైన వాగ్ధానం !!

## 7. మత్తయి 18:4

"కాగా ఈ బిడ్డవలె తన్ను తాను తగ్గించుకొనువాడెవడో వాడే పరలోక రాజ్యములో గొప్పవాడు"

పరలోక రాజ్యములో గొప్పవానిగా ఉండగోరువాడు చిన్న బిడ్డవలె తన్ను తాను తగ్గించుకొవలెనని యేసు ఇచ్చట బోధించెను. ప్రతి విషయము తనుకు తెలియదని చిన్న బిడ్డలు ఒప్పుకొందురు. ఒకరిచే నడిపించబడుటకు, సహాయం పొందుటకు సమ్మతించుదురు. మరియు వారు క్రొత్త విషయములను నేర్చుకొనుటకు ఇష్టతను చూపుదురు. ఈ దినం నీవు చంటిబిడ్డ వలె తగ్గించుకొని తండ్రిగా దేవుని ఆధారపడుటకు నేర్చుకొనుము మరియు అధికారముతో ఉన్న వారి నుండి నేర్చుకొనుటకు సిద్దముగా ఉండుము.

## 8. మత్తయి 23:12,

"తన్ను తాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడును. తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడును".

లోకములోనున్న పద్దతిలో వ్యతిరేకముగా పరలోకములో నుండునని యేసు బోధించెను. ఆయన రాజ్యములో మార్గము "పైకి" ఉండునది "క్రిందికి" మరియు "క్రిందికి" ఉండునది పైకి ఉండును. అనగా, ప్రజలు తమదైన శైలిలో కార్యములు చేయునప్పుడు దేవుడు వారిని శూన్యములోనికి తెచ్చును. కానీ ఎవరైతే తమ్మును తాము తగ్గించుకొని దేవుని నుండి మరియు అధికారములో ఉన్న ఇతరుల నుండి నేర్చుకొనదలచియుందురో వారు పైకి ఎత్తబడి ఘనపరచబడుదురు.



## 9. హెబ్రీ 13:17

"మీ పైని నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్పచెప్పవలసిన వారివలె మీ ఆత్మలను కాయుచున్నారు. వారు దు:ఖముతో ఆ పని చేసిన యెడల మీకు నిష్ ప్రయోజనము గనుక దు:ఖముతో కాక, ఆనందముతో చేయునట్లు వారి మాట విని, వారికి లోబడియుండుడి"

ఇక్కడ మనము నేర్చుకొనినదేమనగా, దేవుడు – సంఘములో మనకు బోధకులుగానూ మరియు ఉపదేశకులు గానూ ఉండుటకు నాయకులను నియమించెను. వారు ఆ పనిని దేవుని కొరకు సంతోషముతో చేయునట్లు ప్రతీ ఒక్కరు వారికి లోబడియుండవలెను. సంఘములో ఏ స్థానములో దేవుడు నిన్ను ఉంచియున్నాడో, ఆ స్థానములో ఆత్మతో కప్పబడి, ఆ కప్పబడిన స్థలములో (అధికారమునకు) నాయకత్వమునకు లోబడియుండుటకు చూచుకొనవలెను.

## 10. యాకోబు 4:6

"ఆయన ఎక్కుడ కృప నిచ్చును, అందుచేత – దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును అని లేఖనము చెప్పుచున్నది"

పరిశుద్ధ గ్రంధము ఇక్కడ బోధించునదేమనగా – తమ్ముతాము తగ్గించుకొను వారికి దేవుడు కృపను, దయను అనుగ్రహించును. కానీ గర్వించువారిని ఆశీర్వదించక వారిని ఎదురించును. దేవుడు నిన్ను ఎదిరించిన యెడల నిన్ను రక్షించువారు ఎవ్వరూ ఉండరు. కాబట్టి దీనత్వము కలిగి జీవించుము.

## విధేయత కలిగి జీవించుటకు 5 అభ్యాసములు :

శిష్యునిగా నీ జీవితమంతటిలో తప్పక విధేయత కలిగి నడుచుకొనుటకు నేర్చుకొనవలెను. సరిగా ఆదరించని యజమానుని నీవు కలిగియున్నప్పటికినీ, నీ సహనము పరీక్షింపబడునని యెరిగి, విధేయత కలిగి యుండుటకు ఎంచుకొనవలెను. సంఘములో ఒకరోజు నీవు కార్యములను (పనులను) ఉత్తమముగా చేయగలనని అనుకొనవచ్చు, అయినను తగ్గించుకొని, దేవుడు నీపై ఉంచిన అధికారులకు దానిని అప్పగించవలెను. నీ జీవితములో

పేదలకు సహాయము చేయు ఉత్తముడవని అనుకొనినయెడల సంఘములో నున్న మరుగుదొడ్డను కడుగుము, నీ భర్త లేదా భార్య సలహాను వినుము, చిన్న బిడ్డ వలె నిన్ను నీవు తగ్గించుకొని, దేవుని సంతోషపరచునట్లు దేనినైనను చేయుము.

దేవుడే ప్రపంచమునకు కేంద్రము గాని మనుష్యుడు కాదు. జీవితం నీ కొరకు కాదు, జీవం లేదా జీవితం మొదటి దేవునిది తరువాత ఇతరులది. మంచిగా అనిపించకపోయానా...విధేయతను నేర్చుకొనుట వలన దేవుని కొరకుజీవించగలవు. యేసు సిలువనొద్దకు వెళ్ళినప్పుడు "మంచిగా అనిపించలేదు". దానీదు సౌలు చేత తరుమబడినప్పుడు "మంచిగా అనిపించలేదు" 40 సం॥లు ఇశ్రాయేలీయులకు సేవ చేసినప్పుడు "మంచిది అనిపించలేదు".

## విధేయత తకలిగి జీవించుటకు 5 అభ్యాసములు :

1. దేవుని వాక్యమునకు లోబడియుండము : దేవుని వాక్యమును ఎల్లవేళలా చదివి, హృదయముతో అది చెప్పనది వినము. "దేవా, నీ మార్గములను నాకు బోధింపుము మరియు నీ యెదుట సరిగా లేనిది నాలో ఉన్న యెడల మార్చుము" (2 తిమోతి 3:16)

2. సంఘములో అధికారము క్రింది ఉండుము :- నీవు ఎవరైనప్పటికీ లేఖనములు బైబిలు అధికారము క్రింద నుండుమని దేవుడు కోరుచున్నాడు. దేవుని విషయాలలో శిక్షణ నిచ్చు సేవకుని లేదా నాయకుని కనుగొనుము, నీవు తప్పిదము చేయునపుడు ఎవరైనా హెచ్చరించిన యెడల ఎంతటి పరిస్థితిలోనైని అతనికి చెవియొగ్గుము (హెబ్రీ 13:17)

3. జవాబు దారియైన భాగస్వామిని కలిగియుండుము :- నీ జీవిత విషయములను పంచుకొను సమకాళికుని కలిగియుండుము మరియు అతని సలహాలను, సూచనలను స్వీకరించుము. (యాకోబు 5:16)

4. క్రైస్తవ కుటుంబం కొరకు ఉపదేశక్రమమును అనుసరింపుము :- దేవుడు కోరిన రీతిలో కుటుంబమును నడిపించి, ఆయన ఆశించిన రీతిలో సరిగా నుండుటకు



నేర్చుకొనుము. (పాఠం - 5)

5. సమాజ చట్టములను అనుసరింపుము :- మాదిరికరమైన నిజ క్రైస్తవునిగా మరియు నీ చుట్టా ఉన్న లోకమునకు నిజ శిష్యునిగా నుండుటకు ప్రభుత్వము విధించిన చట్టములకు లోబడి, నీ ఉద్యోగములో నున్న నియమ నిబంధనలకు మరియు సమాజములో నున్న సంస్కృతికి విలువనిచ్చి పాటించుము (రోమా 13:4)

## ప్రశ్నలు :

1. కెనోసిస్ అనగా నేమి ?
2. యేసువలె నీవు ఏ విధముగా తగ్గించుకొనగలవో వివరింపుము ?
3. నీ జీవితములో ఏ సమయాలలో అణకువ అనే కొరతను కలిగియున్నావు ? రెండు సందర్భాలను వివరింపుము ?
4. అణకువను బోధించు మూడు వచనములను వ్రాసి, వాటి నుండి నీవేమి నేర్చుకొంటివో తెలియజేయుము ?
5. సంఘములో, ఉద్యోగములో మరియు గృహములో విధేయత కలిగి ఏ విధముగా నడచుకొందువో మూడు ఉదాహరణలతో తెలుపుము.

# పాఠం - 5

# ఆశీర్వాదకరమైన గృహం కలిగిన శిష్యులు

## నీ కుటుంబం - దేవుని హృదయం

దేవుని గొప్ప ప్రేమ, స్వభావము నేడు సంతోషకరమైన మరియు ఆరోగ్యకరమైన కుటుంబాలలో చూడగలము. ఇందు కారణమున సాతానుడు కుటుంబమును నాశనం చేసి జీవమునకు బదులు మరణమును సంతోషమునకు బదులు హానిని, వేదనను కలుగజేయుచున్నాడు.



ప్రస్తుతం అమెరికాలో ప్రతి జంట వివాహములకు ఒకటి విడాకులతో ముగుస్తున్నది. మరియు విడాకులు అత్యధిక శాతం జారత్వము మరియు స్త్రీ, పురుష సంబంధమైన పాపము వలన కలిగినవే ! చాలా సమయాలలో వివాహములు అధికార పోరాటము మరియు స్వప్రయోజనముతో కూడా లోతైన బావావేశములతో ఇరువర్గాలను నొప్పించుటతో అంతమవుతున్నాయి. ఈ విధంగా ఎక్కువగా బాధించు వారిలో అధికశాతం పిల్లలు కూడా ఉన్నారు. ఒక్కటిగా ఉండవలసిన వీరి తల్లిదండ్రులు వేర్వేరుగా రెండు క్రొత్త జీవితాలు ప్రారంభించి, కుటుంబమును నాశనము చేయుటను నిస్సహాయతతో చూడవలసి వస్తుంది. మలాకీ 2:16

భార్యను పరిత్యజించుట నాకు అసహ్యమైన క్రియయని ఇశ్రాయేలీయుల దేవుడగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. నా పరిచర్యలో గత 11 సంవత్సరములుగా పిల్లలను నాశనము చేసి, హని కలిగించు విడాకులు చూడలేదు. ప్రతి విడాకులు విలక్షణమైన ఏర్పాట్లు కలిగియున్నప్పటికీ దైనందిన జీవితంలో అత్యధిక సమయాలలో తల్లి బిడ్డల పట్ల ముఖ్య శ్రద్ధ కలిగియుండి తండ్రి మాత్రం పిల్లల పట్ల పరిమితమైన పాత్రను కలిగి ఉంటాడు.


తండ్రి లేని గృహం శిధిలావస్థలో ఉండి, పిల్లలపై ప్రభావం చూపుతునట్లు నేటి అధ్యయనం వెల్లడి పరుస్తోంది. అట్టి గృహం హానికరం. తండ్రి లేక పెరిగిన కుమార్తెలు వివాహమునుకు ముందే గర్భవతులై విలువలేనివారై అగౌరవమునకు లోనగుచున్నారు. తండ్రి లేక పెరిగిన అబ్బాయిలు వివాహమునకు మునుపే అమ్మాయిలను గర్భవతుల్ని చేసి, చట్టబద్ధమైన ఇబ్బందులను ఎదుర్కొనుచున్నారు. స్త్రీ పురుషులిరువురు పాఠశాలలో



ఉన్నత శ్రేణులు కాలేక, ఆరోగ్యకరమైన వైవాహిక సంబంధములను కలిగియుండలేకపోవుచున్నారు.

కుటుంబములో నున్న ఇట్టి సంక్షోభ స్థితికి సమాధానం పరిశుద్ధ గ్రంథంలో ఆశీర్వాదకరమైన జీవితం కొరకు దేవుడిచ్చిన ఉపదేశము నుండి లభించును. కానీ చాలామంది అమెరికన్లు పరిశుద్ధ లేఖనం నుండి పూర్తిగా తొలగి, వారి కిష్టాను సారముగా కన్నులకు ఇంపైనవి జరిగించుచు, పరిశుద్ధ పునాది సిద్ధాంతములను పాపముతోను, దుష్టత్వముతోను కప్పి పుచ్చిరి.

నేడు అనేక మంది కుటుంబమును తిరిగి నిర్వహించుటకు మరియు పురుషులు పురుషులను, స్త్రీలు స్త్రీలను వివాహం చేసుకొని, పిల్లలను కలిగి "సాధారణ కుటుంబము"లకు



కలిగియుండుటకు అనుమతించుచున్నారు. ఇతరులు అటు ఇటు ఊగు అల్లాడు జీవితశైలిని కలిగియుండుటకు మరియు వారికి గాఢమైన కోరిక కలుగునప్పుడు వర్తక భాగస్వాములుగా జీవితమును జీవించుటకు కోరుచున్నారు. మరియు ఇంకొంతమంది అనేక మందితో సుదీర్ఘ కాలము కాక కొంత సమయం మాత్రమే శారీరక సంబంధము కలిగియుండుట ఉత్తమ సమాధానమని నమ్ముచున్నారు. ఈ సంక్షిప్త (నాటకం) లేఖనమంతటిలో సంపర్క సంబంధములు స్వీయవడ్డనకు భోజన బల్లపై సిద్ధముగా ఉన్న ఆహారము వలె ఉన్నవి. మౌళికముగా సమాజము "ఏది కావాలంటే అది, ఎంత కావాలంటే అంత తీసుకొనుము'' అని చెప్పుచున్నది. స్వీయవడ్డన ఉండునట్లే తరచుగా అదుపులేకుండా తమ మనస్సుకు వచ్చినట్లు నడుచువారు అతి స్థూలకాయ మరియు అనారోగ్యులగుచున్నారు. కావున నేడు అధిక శాతం అమెరికన్ల సంబంధములు అనారోగ్యకరముగాను, వారితోపాటు, వారితో ఏకీభవించి వారందరును స్వనాశనమును కొని తెచ్చుకొనుచున్నారు.

దయచేసి ఈ క్రింది భాగమును చదివి పౌలు ద్వారా దేవుడు తీవ్ర కామ వాంఛ కలిగిన మూర్ఖులను గూర్చి మరియు నాశనకరమైన కుటుంబములను గూర్చి చెప్పునది వినుడి.


రోమా 1:18-32

18. దుర్నీతి సత్యమును అడ్డగించు మనుష్యుల యొక్క సమస్త భక్తిహీనతమీదను, దుర్నీతిమీదను దేవుని కోపము పరలోకమునుండి బయలు పరచబడుతచున్నది.

19. ఎందుకనగా దేవుని గూర్చి తెలియ శక్యమైనదై అది వారి మధ్య విశదమైయున్నది. దేవుడు అది వారికి విశదపరచెను.

20. ఆయన అదృశ్య లక్షణములు అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులైయున్నారు.

21. మరియు వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచలేదు, కృతజ్ఞతా స్తుతులు చెల్లింపనులేదు గాని తమ వాదముల యందు వ్యర్థులైరి.



22. వారి అవివేక హృదయము అంధకారమయమాయెను, తాము జ్ఞానులమని చెప్పుకొనుచు బుద్ధిహీనులైరి.

23. వారు అక్షయుడగు దేవుని మహిమను క్షయమగు మనుష్యుల యొక్కయు, పక్షుల యొక్కయు, ప్రతిమా స్వరూపముగా మార్చిరి.

24. ఈ హేతువు చేత వారు తమ హృదయముల దురాశలను అనుసరించి, తమ శరీరములను పరస్పరము అవమానపరచుకొనట్లు దేవుడు వారిని అపవిత్రతకు అప్పగించెను.

25. అట్టి వారు దేవుని సత్యమును అసత్యమును మార్చి, సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి సేవించిరి. యుగముల వరకు ఆయన స్తోత్రార్హుడై యున్నాడు. ఆమెన్.

26. అందువలన దేవుడు తుచ్ఛమైన అభిలాషలకు వారిని అప్పగించెను. వారి స్త్రీలు సయితము స్వాభావికమైన ధర్మమును విడిచి స్వాభావిక విరుద్ధమైన ధర్మమును అనుసరించిరి.

27. అటువలె పురుషులు కూడా స్త్రీ యొక్క స్వాభావికమైన ధర్మమును విడివి, పురుషులతో పురుషులు అవాచ్యమైనది చేయుచు, తమ తప్పిదమునకు తగిన ప్రతి ఫలమును పొందుచు ఒకరియెడల ఒకరు కామతప్తులైరి.

28. మరియు వారు తమ మనస్సులో దేవునికి చోటియ్యనొల్లక పోయిరి గనుక చేయరాని కార్యములు చేయుటకు దేవుడు భ్రష్ట మనస్సుకు వారి నప్పగించెను.

29. అట్టి వారు సమస్తమైన ధర్నీతిచేతను, దుష్టత్వము చేతను, లోభము చేతను, ఈర్ష్య చేతను నిండుకొని, మత్సరము, నరహత్య, కలహము, కపటము, వైరమను వాటితో



నిండినవారై.

30. కొండె గాండ్రును, అపవాదకులును, దేవద్వేషులును, హింసకులును, అహంకారులును, బింకము లాడువారును, చెడ్డ వాటిని కల్పించువారును, తల్లిదండ్రుల కవిధేయులును, అవివేకులును.

31. మాట తప్పువారును, అనురాగ రహితులును, నిర్దయులునైరి.

32. ఇట్టి కార్యములను అభ్యసించువారు మరణమునకు తగిన వారు అను దేవుని న్యాయవిధిని వారు బాగుగ ఎరిగియుండియు, వాటిని చేయుచున్నారు. ఇది మాత్రమే గాక వాటిని అభ్యసించువారితో సంతోషముగా సమ్మతించుచున్నారు.

21వ శతాబ్దం తరువాత అమెరికా సంస్కృతి ఈ పాప మరియు దుష్ట అలవాట్లను మరింతగా అ ఆలింగనము చేసుకొన్నది. కుటుంబములో మరియు సమాజములో లోతుగా శారీరక సంపక్క పాపము మరియు స్వలాభముతో నింపబడిన ఫలితముగా దేవుని ప్రేమ మరియు స్వభావము నశించిపోవుచున్నది. కాబట్టి, దేవుని నడిపింపు లేని కుటుంబములు, ప్రజలు మరియు సమాజము మీద దేవుని ఉగ్రత కుమ్మరించబడుచున్నది.

## కుటుంబము దేవుని ప్రేమ యొక్క వ్యక్తీకరణ

దేవుడు తన సంపూర్ణ ప్రేమ మరియు స్వభావము కటుంబములో వివిధ రకాలుగా ప్రదర్శించుచున్నాడు. మొదటిగా తల్లి మరియు తండ్రి కలిసి, ఒకటిగా పని చేయు ఆరోగ్యకరమైన కుటుంబములో దేవుని స్వభావం చూపబడుచున్నది. ఈ కలసి పనిచేయుట అనునది త్రిత్వములో తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మలు వివిధ పాత్రలు కలిగియున్నప్పటికీ, ఏ విధముగా కలసి ఒకటిగా పని చేయుచున్నారో, ఆ రీతిగానే ఉండును.

కుటుంబములో పురుషుని పాత్ర భార్యపై అధికమని దేవుని వాక్యం చెప్పనప్పటికీ, అతడు ఆమెను సంతోషపరచుటకు మరియు భద్రత కలిగించు జీవితము జీవించుటకు ఆజ్ఞాపించబడెను. దైవత్వములో (దైవత్వము అనగా "(త్రిత్వము) తండ్రి తన పాత్రలో కుమారునికి పైగా ఉండెను కాని, తండ్రి కుమారుని ఆరాధనకు కేంద్రముగా పనిచేసి, తన వద్దనున్న సమస్తమును అప్పగించెను. ప్రతిగా కుమారుడు ఎల్లప్పుడును తండ్రి చిత్తము జరిగించుచు, నిరంతరము ఆయన జరిగించు కార్యములతో ఆయనను సంతోషపరచెను. మరియు పరిశుద్ధాత్మ తండ్రిని మరియు కుమారుని సేవించుటకు సమ్మతించెను.

కుటుంబము దేవుని వాక్యము ఒప్పందము కలిగి ఉన్నప్పుడు వ్యక్తి మధ్య సంపూర్ణ ఐక్యత మరియు సమాధానం ఉండును. కాబట్టి, భర్త మరియు భార్య పరిపూర్ణ వివిధ పాత్రలను కలిగి ఉన్నప్పటికీ, కలసి ఒక్కటిగా పనిచేసినప్పుడు, వారు తమ చుట్టూ ఉన్న లోకమునకు దేవుని సంపూర్ణ స్వభావమును ప్రదర్శించుచున్నారు.



రెండవదిగా, భూమిమీద ఎక్కడా చూపబడని విధంగా, కుటుంబములో దేవుని ప్రేమ స్పష్టముగా చూపబడుతుంది. లోకపాపముల కొరకు చనిపోవుటకు దేవుడు తన కుమారుని పంపెను. ఎందుకనగా, ఆయన లోకమును ప్రేమించెను, యేసు తన ప్రాణమునిచ్చె, చనిపోవుటకు సమ్మతించెను కనుక తండ్రియైన దేవుడు ఆయన నామమును పిలుచు వారందరికీ రక్షణను ఇచ్చుచున్నాడు. కాబట్టి దేవుడు యేసును ప్రేమ మరియు త్యాగము ద్వారా ఆత్మీయ కుమారుడు, కుమార్తెలున్న కుటుంబమును కలుగజేయుచున్నాడు.

వివాహములో కూడా ఇదే సత్యము, పురుషుడు మరియు స్త్రీ ఒక్కటై, వారి ప్రేమను కలసి పంచుకొనినప్పుడు కుమారులు మరియు కుమార్తెలు గల కుటుంబమును ఉత్పత్తి చేయుదురు. ఈ కుమారులు, కుమార్తెలు, పురుషుడు మరియు స్త్రీ ఒకరిపట్ల ఒకరికున్న లోతైన ప్రేమ,పిల్లలను కలిగియుండుటకు కలిసికట్టుగా సమ్మతించిన ఫలితమే!

తండ్రి మరియు తల్లి ఆరోగ్యకరమైన మరియు సంతోషకరమైన కుటుంబమును సృజించుటకు వారి పిల్లల కొరకు తమ జీవితములను త్యాగం చేయుదురు. కాబట్టి, మంచి తల్లి, తండ్రి తమ పిల్లల అవసరతలు, కోరికలు తీర్చినట్లే (దైవత్వము) దేవుడు ప్రతి విశ్వాసికి ఇప్పుడు మరియు నిరంతరం వారి అవసరతలను తీర్చును.

## ఎఫెసీ 3:14-15

ఈ హేతువు చేత పరలోకమునందును, భూమీమీదను ఉన్న ప్రతి కుటుంబము ఏ తండ్రిని బట్టి కుటుంబమని పిలువబడుచున్నదో ఆ తండ్రి యెదుట నేను మోకాళ్ళని....



ఇప్పుడు కుటుంబములో ప్రతీ సభ్యుని జాబితా మరియు వారి పాత్రలు, విధులను గూర్చి పరిశుద్ధ గ్రంథము ఏమి బోధించుచున్నదో వివరించెదను. ఈ తరువాత భాగములు నిన్ను కుటుంబములో ఉత్తమునిగా మరియు నీవు, దేవునిచే ఆశీర్వదించబడి, నీతో జీవితం పంచుకున్న ప్రతి ఒక్కరికి ఆశీర్వాదకరముగా ఉందువు.

## భర్తలు :

యేసు సంఘమును ప్రేమించిన రీతిగా భర్తలు తమ భార్యలను ప్రేమింపవలెను. భర్తగా నీవు నీ భార్యపై హెచ్చుగా ఉన్నప్పటికీ నీ జీవితంలో ఆమెను ప్రధాన కేంద్రముగా నుంచి ఆమెతో కలిసి నీవు ఒక బృందముగా పని చేయవలెను. ఈ లోకంలో దేవుని తరువాత నీ భార్య ప్రాముఖ్యమైన వ్యక్తి. అధికారిగా నీవు తీర్మానములు చేయవచ్చు. కానీ వాటిని చేయునపుడు ఆమె అవసరతలు, కోరికలు గుర్తుంచుకోవాలి.



ప్రాముఖ్యముగా నీ ప్రేమ, శ్రద్ధ నీ భార్యకివ్వాలి. ఆమె ప్రేమించి భాషను అనర్గళంగా మాట్లాడగలగాలి. ప్రత్యేకముగా కార్యకలాపాలలో సమయాన్ని పాటించుట ద్వారానో, లేదా బహుమతులు ఇచ్చుట ద్వారానో ఆమె సమ్మతిని మృధువుగా నందుకోవాలి. తన భార్యను ఏ సమయంలో ప్రేమించాలో తెలుసుకొని మంచి భర్త ఆమెను ప్రేమతో నింపి, ఆమె పట్ల కృతజ్ఞతా భావంతో ఉంటాడు.

రెండవదిగా, నీ భార్య నీతో ఉన్న సంబంధములో భద్రతతో కూడా శాంతిని ఆమె అనుబవించాలి. నీవు ఆమెకు ఎల్లప్పుడూ – అందుబాటలో ఉన్నట్లు కష్టదినాలలో ఉన్నా లేక ఆమెతో ఓ రాత్రి పట్టణంలో ఉండాలని ఉన్నా నమ్మగలగాలి. అనగా నీవు వేరే స్త్రీని మోహపు చూపు చూసి ఆమెతో ఏకాంతముగా గడపరాదు.

నీవు కేవలం భావావేశ సంబంధం ఆమెతో కలిగి మరి ఏ ఇతర స్త్రీని నీ హృదయములో లేదా నీ జీవితంలో భాగంగా చేసుకొనరాదు. 100% వంద శాతం నీ భావాలు, హృదయం ఎన్నటికీ ఆమెపైయండాలి.

దైవభయం కలిగిన మంచి భర్తగా పరిశుద్ధ గ్రంథము నుండి కొన్ని బలమైన వచనాలు ఈ క్రింది ఇవ్వబడ్డాయి. ప్రార్థనా పూర్వకంగా చదివి నమ్మి ఒప్పుకొనుచుండగా ప్రతిదినం నీ విశ్వాసం వృద్ధియగును.

## ఎఫెసీ 5:25-33

25. పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించండి. అటువలె క్రీస్తు కూడా సంఘమును ప్రేమించి,

ఇక్కడ ప్రేమకు "అగాపె" అను గ్రీకు పదం వాడబడింది. అగాపె అనగా షరతులు లేని ప్రేమ. మొదట నీవు చేయవలసింది ఏదనగా నీ భార్యపై షరతులు లేని ప్రేమ కలిగియుండాలి. సంఘము పట్ల క్రీస్తు కలిగియున్న ప్రేమను నీవును కలిగియుండాలి. ప్రేమకు సరియైన నిర్వచనం 1 కొరిందీ 13వ అధ్యాయములో ఇవ్వబడింది. దయచేసి పౌలు వివరణను చదివి, నీ భార్యను ఎల్లప్పుడూ అట్టి రీతిగా ప్రేమించునట్లు కృప కొరకు ప్రార్ధించు.

పిదప యేసు సంఘము కొరకు తనను తాను అప్పగించుకొనినట్లు చూస్తున్నాము. అనగా యేసు స్వంత స్వలాభమును చూచినవాడు కాదు. సంఘము కొరకు తన ప్రాణమును పెట్టెను. నీవును ఆమె కోరికలు, అవసరతలు నీవిగా గుర్తించి, ఆమె కొరకు ప్రాణము పెట్టునంతగా ప్రేమింపవలెను.

26. అది కళంకమైనను, ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనది గానూ

27. నిర్ధోషమైనదిగానూ, మహిమగల సంఘము గానూ ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానము చేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్ను తాను అప్పగించుకొనెను.

28. అటువలెనే పురుషులు కూడా తమ సొంత శరీరములనువలె తమ భార్యలను ప్రేమింపబద్దులైయున్నారు. తన భార్యను ప్రేమించువాడు తన్ను ప్రేమించు కొనచున్నాడు.

29. తన శరీరమును ద్వేషించినవాడెవడును లేడు గాని ప్రతివాడును దానిని పోషించి సంరక్షించుకొనును.

30. మనము క్రీస్తు శరీరమునకు అవయువములమైయున్నాము గనుక అలాగే క్రీస్తు కూడా సంఘమును పోషించి సంరక్షించుచున్నాడు.

యేసు సంఘమును ప్రకాశమానముగ, అందముగ, పరిశుద్ధముగ తీర్చిదిద్దెనని పౌలు తెలియజేయుచున్నాడు. క్రీస్తు సంఘమును ప్రేమించెను గనుక ఇదంతము జరిగించెను. అటువలె ఆమెపట్ల నీకున్న ప్రేమను క్రియలలో పెట్టి, దేవుడు ఆమెను ఏ విధంగా తయారు



చేసెనో ఆ విధంగా యుండుటకు నీవును దోహదపడవలెను.

నీ భార్య నీ యొక్క శరీరము వలె ప్రతి బింబమని పౌలు చెప్పెను. నీ శరీరంపై శ్రద్ద తీసుకొనునట్లు నీ భార్యపై శ్రద్ద చూపవలెను. చిరునవ్వుతో కూడిన ఆమె ముఖమును చూచువారందరు తన భర్తను గూర్చి గర్వపడుతుందని, తెలియజేస్తున్నదని గ్రహించవలయును.

ఈమె నీ యందు సంతృప్తి నొంది, వెళ్ళినచోటనెల్ల ఆమె ముఖం ప్రకాశవంతంగా ఉన్నదని ఆమెను చూచిన వారు చెప్పుకోవాలి.

31. క్రీస్తు కూడా సంఘమును పోషించి సంరక్షించుచున్నాడు. ఈ హేతువు చేత పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి భార్యను హత్తుకొనను, వారిద్దరును ఏకశరీమగుదురు.

32. ఈ మర్మము గొప్పది: అయితే నేను క్రీస్తును గూర్చియు సంఘమును గూర్చియు చెప్పుచున్నాను.

33. మెట్టుకు మీలో ప్రతి పురుషుడును తననువలె తన భార్యను ప్రేమించవలెను. భార్యయైతే తన భర్త యందు భయము కలిగియుండనట్లు చూచుకొనవలెను.

## తరువాత నేర్చుకోబోయే పాఠం

యేసు, సంఘం ఒక్కటి కనుక నీవు, నీ భార్య ఒక్కటిగా ఉండవలెను. ఆమె యొక్క తీర్మానములు మరియు ప్రణాళికలు నీతో పంచుకోనివ్వాలి. అది నీ జీవితంలో భాగమై యుండవలెను . ఇరువురు ఒకరినొకరు బలపరచుకొని, ప్రోత్సాహించుకోవాలి.

"మేము చేయదుము" అని ఇరువురు చెప్పిన రోజే జీవితాంతం బృందముగా ఉండగలరు. నీవు నీ బృందానికి నాయకుడవైనా నీ భార్యను పోగొట్టుకుంటే, బృందములో నీవు ఒక్కడివే మిగిలెదవు. ప్రార్ధనా పూర్వకంగా నీ భార్యను నడిపించి, దేవుడు మీ కుటుంబం కొరకు ఉంచిన ప్రణాళికలో నడువ జేయుము. మీరిద్దరూ దేవుని కొరకు గొప్ప అద్భుత కార్యములు చేయగలరు.

**భార్యలు :**

భార్యలు ప్రతీ గొప్ప వివాహమునకు వెన్నముక వంటివారు "ప్రతి బలమైన పురుషుని వెనుక మరింత బలమైన స్త్రీ ఉంటుంది. "అన్న సామెత సత్యం. భార్యగా నీ వివాహమును కట్టుకొనగలవు లేదా పడగొట్టుకొనగలవు. నాయకుడిగా పురుషుడు విజయవంతమవుటకు నీ సహాయం అతనికి ఎంతైనా అవసరం.

ఈ దినాలలో దీనత్వం కలిగిన స్త్రీ బలహీనురాలు అని లోకం నిన్ను నమ్మించవచ్చు కానీ దీనికి విరుద్ధమైనది సత్యం. మనలో అల్పుడైనవాడు గొప్పవాడు అని పరిశుద్ధ గ్రంథం సెలవిస్తున్నది. అందుకు యేసు " మీలో ఎవడైనను ప్రముఖుడై యుండగోరిన యెడల వాడు అందరికీ దాసుడై యుండవలెను". (మార్కు 10:44)

విధయుతకు గొప్ప ఉదాహరణ యేసులో (చూడగలము) కనుగొనగలము. ఆయన ఎల్లప్పుడూ 100% శాతం తండ్రితో సమానముగలవాడైయుండియు తనను తాను తగ్గించుకొని మనష్యుడై తండ్రిని సంతోషపరచు పరిచర్యను చేసెను. యేసు భూమిమీద చేసినదంతము తండ్రి నామమును గొప్ప చేయుటకును, సంతోషపెట్టుటకును జరిగించెను, గొప్ప అద్భుతములు చేయుట, ప్రజలకు సాయం చేయుట లేదా లోకానికి రక్షకుడిగా ఉండుట యేసు యొక్క లక్ష్యము కాదు గానీ ఆయన మొదట గొప్ప పని ఏదనగా తండ్రి నామమును గొప్ప చేయుటయు, భూమి మీద ఆయననకు మహిమ తెచ్చుటయు ముఖ్య లక్ష్యమైయున్నది.

ఇది చేయుట ద్వారానే యేసు అనేక అద్భుత కార్యములు జరిగించి, ప్రజల జీవితాలను మార్చి లోకానికి రక్షకుడాయెను. యేసు తండ్రిని ఆనందింపజేసెను గనుక తండ్రి యేసుని నామమును ప్రతి నామమునకు పైగా హెచ్చించి, ప్రతి మోకాలు ఆయన యెదుట వంగి. ఆయనే ప్రభువని ఒప్పుకొనునట్లు చేసెను.



ఇతర స్త్రీలు పరిశుద్ధ గ్రంధమును ఇది 4000 సం॥ల క్రితం ఉన్న పుస్తకం ఇచ్చు సూచనలను పాటించవద్దని సలహాలిచ్చెదరు. కానీ నీవు పురాతన కాలములో వ్రాయబడిన వాటిని అనుసరించుట లేదు గాని జీవము గల దేవుని కుమారుడైన క్రీస్తును అనుసరించుచున్నావు.

దేవుని యందు భయభక్తులు కలిగిన స్త్రీ గాను, భార్యగా పరమందున్న దేవుని సంతోషపరుచునట్లు ప్రార్ధనా పూర్వకముగా ఈ క్రింది వచనములను చదివి, బలము నొంది నీ జీవితములో అన్వయించుకొనుము.

ఎఫెసీయులకు 5:22-24

22. స్త్రీ లారా, ప్రభువునకు వలె మీ సొంతపురుషులకు లోబడియుండుడి.

"లోబడుట" అను గ్రీకు పదమునుకు అర్ధము" ఒకని అధికారము క్రింద నుండుట".



ఈ పదం రోమా సైన్యంలో సైనికాధికారుల క్రింద లోబడియుండుటను తెలియజేయుచున్నది. అపో॥పౌలు చెప్పునదేమనగా మీరు దేవుని ఆజ్ఞలకు లోబడియుండునట్లు మీ భర్తల అధికారమునకు లోబడియుండుడి.

లోబడియుండుటకు నీ శరీరము ఒప్పుకొనకపోయినను లోబడుట అనునది నీ కుటుంబమునకు శాంతి మరియు నీ ఆత్మకు ప్రయోజనకరం. రెండు అధికారముల క్రింద గృహమును నిర్మించుట అసాధ్యం. గనుక ఒక అధికారము క్రింద కొనసాగవలెను. స్త్రీ తన అధికారమును త్యజించి భర్తకు సమస్త అధికారమును అప్పగించుట దేవుని ప్రణాళిక మరియు శాంతికరమైన పొందికయైయున్నది.

భర్త పొందిన ఈ అధికారం వలన అతడు శారీరకంగా హింసించి, దుర్భాషలాడి భార్యను చిన్నపిల్లవలె చూచుట, అవసరతలను పట్టించుకొనకపోవుటకు కాదు. గానీ అన్నింటిని అధికారపూర్వకంగా తన ఆధీనములో నుంచుకొనవలెను.

23. క్రీస్తు సంఘమునకు శిరస్సైయున్నలాగున పురుషుడు భార్యకు శిరస్సైయున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడైయున్నాడు.

24. సంఘము క్రీస్తునకు లోబడినట్లుగా భార్యలు కూడా ప్రతి విషయములోను తన పురుషులకు లోబడవలెను.

అపో॥పౌలు మరియొకసాని భార్య యొక్క పాత్ర మనుష్యుని అభిప్రాయము నుండి కలిగినది కాక దేవుని ఆజ్ఞ నుండి వచ్చునదిగా చూడుమనెను. ఇది దేవుని నుండి వచ్చినది గనుక నీ ఈ ఆజ్ఞను చేయునపుడు దీవెనకరమైన గృహముతో ఆశీర్వదింపబడుదువని నమ్ముచున్నాను. దేవుడు ప్రతి ఒక్కరి అవసరతలు తీర్చునట్లు నీ అవసరతను తీర్చును మరియు యేసు సంఘమును ప్రేమించినట్లు నీ భర్త నిన్ను ప్రేమించును.

ప్రతి విషయములో మీ భర్తలకు లోబడియుండుదని పౌలు సెలవిచ్చుచున్నాడు. ప్రతి విషయం అనగా నీ వెంట్రుకలు కత్తిరించుటలో, ఎటువంటి వస్త్రాలు ధరించాలో, ఇంటిని ఏ విధంగా అలంకరించాలో... వీటన్నిటిపై భర్త అధికారము చూపుటకు నీవు అనుమతించవలెను. కానీ నా భార్యవలె దేవునియందు భయభక్తులు కలిగిన స్త్రీలు తమ భర్తలు ఏ కార్యమునైనా చేయుటకు అనుమతించుచున్నారని సంతోషముతో చెప్పుచున్నారు. అధికారము నీవు హాని చేయుటకు కాదు గానీ కుటుంబంలో విభిన్న బేదాలు కలిగి విడిపోయి విడాకులకు దారి తీయకుండా నిన్ను సంరక్షించుటకే ఇయ్యబడెను.

**తండ్రులు :**



కుటుంబములో తండ్రులకు అతి ప్రధానమైన పాత్ర ఇవ్వబడింది. ఎందుచేతననగా వారి బాధ్యతలు, దేవునికిచ్చు జవాబుదారితనం గొప్పది. దేవుడు తనను తాను లోకానికి తెలియపరచుకున్నప్పుడు ఆయన తల్లి, కుమారుడు, లేదా కుమార్తె నామమును ఎన్నుకొనలేదు గానీ తండ్రి అను నామమును ఎన్నుకొనెను.

"త్రిత్వము" ప్రకారం యేసు కుమారుడుగా పిలువబడినప్పటికీ లోకానికి మాత్రం "నిత్యుడగు తండ్రి"గా పిలువబడెను (యెషయా 9:6) దేవుని కుమరుడైన యేసు సమస్త మానవాళిని తన స్వరూపములో నిర్మించి, ఆత్మీయ కుమారులుగా, కుమార్తెలుగా తీర్చిదిద్దెను గనుకనే ఆయన నిత్యుడగు తండ్రిగా పిలువబడెను.

దేవుడు తన స్వభావమును, ఆధిపత్యమును వ్యక్తము చేయు "తండ్రి" అను నామమును ఎన్నుకొనెను. కాబట్టి ఆ నామముతో పిలువబడిన నీవును ఆయనవలె నడుచుకొని జీవించవలెను. తండ్రి అను పదం గుణం మరియు జీవిత శైలి నందు తండ్రియైన దేవుని స్వారూప్యమును సంతరించుకున్నది.

నీ పిల్లలు మొదటిగా గమనించు తండ్రివి నీవు గనుక తండ్రియైన దేవుని గూర్చి వారికి నీవు తెలియజెప్పక ముందే ఆ నామమునకు తగినట్లు వారియెదుట జీవించవలెను. తండ్రిగా నీ జీవితం వారికి దేవుని యొక్క మంచితనం లేదా చెడుతనానికి మాదిరికరంగా ఉండాలి.

"నేను పరిపూర్ణుడను కాను, నేను తప్పులు చేస్తున్నాను, నేనేవిధంగా దేవునిలా ఉ ండగలను ?" అని నీవనుకొనవచ్చును. అయ్యా ! జాగ్రత్తగా వినండి. దేవుని దృష్టిలో సాకులు పనికిరావు. (మత్తము 5:48) లో "మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు" అని యేసే స్వయముగా చెప్పను.

మనుష్యుడు పాపము చేయును కానీ నిజమైన తండ్రి పాపములో జీవించి పాపములో కొనసాగి, దేవుని కొరకు అర్ధ హృదయముతో జీవించడు. గృహదికారిగా నీవు సహించు పాపము నీ కుటుంబముపై ఆధిపత్యము చేయును. నీ పిల్లలకు, పిల్లల తరములకు నీలో దేవుని స్వభావం మరియు ప్రేమ నీ పిల్లలు చూచునట్లు ఈ రోజే సాతానును నీ గృహములో నుండి వెళ్ళగొట్టుము. నీవును నీ యింటివారును దేవుని సేవించుటకు ఈ రోజే తీర్మానించు.



దేవుడు శాపమునకు బదులు ఆశీర్వాదములు నీపై మరియు నీ పిల్లలపై కురిపించును.


సామెతలు 13:22 : మంచివాడు తన పిల్లల పిల్లలను ఆస్థికర్తలనుగా చేయును.

కీర్తనలు 103:17, 18 : యెహోవా యందు భయభక్తులు గలవారి మీద ఆయన కృప (ప్రేమ)

యుగయుగములు నిలుచును, ఆయన నీతి వారికి పిల్ల పిల్ల తరమున నిలుచును.

**తల్లులు :**

ఇదివరకు ఎవ్వరూ యెరుగని గొప్ప ప్రేమను దేవుని పిదప తల్లిగా నీవు కలిగియుందువు. బిడ్డలపై తల్లి చూపే ప్రేమ కంటే గొప్పప్రేమ ఈ లోకంలో మరొకటి లేదు. నా బాల్యంలో ఇతర యౌవ్వన నేరస్థులతో పాటు చెఱసాలలో ఉన్నప్పుడు ఎవరు వచ్చి సందర్శిస్తారు?త అని గమనించాను. అది కేవలం తల్లి మాత్రమే ! బిడ్డ మాదక ద్రవ్యాలతో సంబంధం కలవాడైనా, దొంగయినా మరియు ముఠా నాయకుడైనా ఓ తల్లికి బిడ్డే ! ఎందుకు ? ఎందుకనగా తల్లి బిడ్డను గర్భములో 9 నెలలు మోసి, ఎన్నటికీ నిలిచిపోవు ధృడమైన బంధం ఏర్పరచుకొన్నది గనుక ! దేవుడు తన శక్తి మరియు అధికారములకు ఉ దాహరణగా తండ్రిని ఎన్నుకొన్నప్పటికీ, తన ప్రేమ మరియు సంరక్షణలకు ఉదాహరణగా తల్లిని వాడుకొనెను.



మత్తయి 23:37

యెరూషలేమా, యెరూషలేమా, ప్రవక్తలను చంపుచును నీ యొద్దకు పంపబడిన వారిని రాళ్ళతో కొట్టుచును ఉండుదానా, కోడి తన పిల్లలను రెక్కల క్రింది కేలాగు చేర్చుకొనునో ఆలాగే నేనును నీ పిల్లలను ఎన్నో మారులు చేర్చుకొనవలెనని యుంటిని గాని మీరు లోబడనొల్లకపోతిరి.

నీవు నీ భర్త అధికారములో ఉన్నప్పటికీ, తల్లిగా పిల్లల పెంపకంలో ప్రాముఖ్యమైన పాత్రను కలిగియున్నావు. ఒకానొక దినం యౌవ్వన స్త్రీలను వివాహం చేసుకోబోయే యౌవ్వన పురుషులకు మాదిరికరంగా ఉండాలి. ఆలాగుననే బాలికలు ఎదిగి ఎటువంటి యౌవ్వన స్త్రీలుగా ఉండాలనుకుంటున్నావో ఆ రీతిలో వారికి మాదిరిగా ఉండాలి.

పరిశుద్ధ గ్రంథం తల్లి పాత్రకు గౌరవప్రదమైన స్థానమును ఇచ్చినది. కాబట్టి సమాజంలో నీ చర్యల వలన నిన్నెవరినీ కించపరచనీయుకము లేదా చిన్న చూపు చూడనీయుకుము. మంచి తల్లిగా ఉండుట మంచి వృత్తి మరియు నేడు అమెరికాలో అత్యవసర వృత్తి ఇదే ! నీ పిల్లలు వారి జీవితాలలో ప్రతిదినం నీ ప్రేమ మరియు మాదిరికరమైన క్రైస్తవ జీవితం చూడగలగాలి.

ప్రతిదినం ఓ క్రైస్తవ తల్లిగా నీ ద్వారా కార్యం జరిగించుమని ప్రార్ధించి, దేవుని అడగవలసిన విషయముల జాబితా.

--- దేవుని హస్తము నుండి బలమైన కార్యములను చూచిన పరిశుద్ధ గ్రంథములోని గొప్ప స్త్రీల వలె ప్రార్ధనా, ధ్యానమును కలిగియుండుము.

--- ఉన్నంతలో సంతుష్టి నొందిన భార్య మరియు తల్లి వలె జీవించాలి.

--- నీవును ప్రేమించబడవలెనన్న విషయం గుర్తుంచుకొని ఎల్లప్పుడూ నీ స్వంత అవసరతల కంటే, నీ బిడ్డల అవసరతను చూడాలి. ఆలాగునే దేవునితో మరియు నీ భర్తతో ఒంటరిగా గడపాలి.

--- నీ బిడ్డను జీవితాలలో దేవుని మాటలు చెప్పి. విశ్వాసిగా మరియు ప్రోత్సాహకురాలిగా ఉండాలి.

ఆ విధంగా ఉండడానికే దేవుడు నిన్ను పిలుచుకున్నాడని నమ్ముతున్నాను. నీ బలహీనతలోనూ బలం ఆయన నుండియే కలుగును. దేవుని శక్తి బలవంతులుగా చేయును. నీ కుటుంబము కొరకై ఆయనకు ముఖమును వెదకుము. గృహములో తల్లిగా నీవు దేవుని హృదయమైయున్నావు.

తిమోతి 2:15

"వారు స్వస్థబుద్ధి కలిగి, విశ్వాస ప్రేమ పరిశుద్ధతల యందు నిలుకడగా ఉండిన యెడల శిశుప్రసూతి ద్వారా ఆమె రక్షింపబడును."

తల్లిదండ్రులకు :

దేవుడు మిమ్ములను బలముగా వాడుకోవాలని ప్రణాళిక కలిగియున్నాడు. మీరు మీ గొప్ప బాధ్యతను గుర్తించి, తల్లిదండ్రులగా మీ పిల్లలకు మాదిరికరముగా ఉండాలని ప్రార్ధించుచున్నాను. మీరు ఈ లేఖనం చదివి, చదవబడిన లేఖనం ఎల్లప్పుడూ జ్ఞప్తికి తెచ్చుకొని, మీ పిల్లలపై ప్రభావం కలుగు విధముగా ఉండాలని అడుగుచున్నాను.

మత్తయి 18:5-6

5. మరియు ఈలాటి యొక్క బిడ్డను నా పేరట చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొనును.



6. నా యందు విశ్వాసముంచు ఈ చిన్నవారిలో ఒకనిని అభ్యంతర పరచువాడెవడో, వాడు మెడకు పెద్ద తిరుగటి రాయి కట్టబడిన వాడై మిక్కిలి లోతైన సముద్రములో ముంచి వేయబడుట వానికి మేలు !

దేవుడు మీతో ఉన్నాడు ! ఆయన నీ ప్రక్కనుండగా నీవు గొప్ప కార్యములు చేయగలవు. ఆయన – నీకు జ్ఞానము కావలసిన యెడల ఏ సమయములో నైనను నన్ను అడుగుము, నేను నీకిచ్చెదననెను. నీవు ఆయన రాజ్యమును, నీతిని మొదటి వెదికిన యెడల ఆయన నీ జీవితములో అవసరమైనవి. అన్నియు నీకిచ్చెదనని వాగ్దానము చేసెను. మరియు నీ జీవితములో ఆయనను ప్రధమముగా ఎంచి, ఆయన ఆజ్ఞలను గైకొనినయెడల నీవు ఆశీర్వదించబడుదువు మరియు నీ పిల్లలు దానియందు ఆనందించెదరు.

యెహోషువ 24:15

నేనును, నా ఇంటి వారును యెహోవాను సేవించెదము.

## ప్రశ్నలు

1. నేటి దినాలలో కుటుంబాలలో ఉన్న అధిక సాధారణ సమస్యలు ఏవి ?
2. "భార్యను పరిత్యజించుట దేవునికి అసహ్యం" దీని గూర్చి నీవేమి యోచించితివి ?
3. దేవుని స్వభావం కుటుంబములో ఏ విధంగా అగపడుచున్నది ?
4. దేవుని ప్రేమ కుటుంబములో ఏ రీతిగా కనబరచబడుచున్నది ?
5. భర్త యొక్క పాత్ర మరియు బాధ్యతలను క్లుప్తముగా వివరింపుము ?
6. భార్య యొక్క పాత్ర మరియు బాధ్యతలను క్లుప్తముగా వివరింపుము ?
7. ఒక మంచి తండ్రి తన కుటుంబం కొరకు ఏమి చేయును ?
8. ఏ విధముగా దేవుని ప్రేమ తల్లి ప్రేమలాంటిది ?
9. తల్లిదండ్రులు తమ పిల్లలను ఏ విధంగా పెంచాలి ?
10. ఈపాఠం నుండి నీవు నేర్చుకున్న విషయములేవి ?
11. నీవు ఏ రకమైన వ్యక్తిగా ఉండగోరుతున్నావో మరియు ఎటువంటి కుటుంబమును కలిగి యుండాలని కోరుచున్నావో, బైబిలులోని కనీసం మూడు వచనాలను ఉపయోగించి ప్రార్దనను వ్రాయుము.

# పాఠం -6

## సమతుల్య జీవితం కలిగిన శిష్యులు

**అమెరికా పీడకల**



అమెరికా వాసుల జీవితాలలో వారి గుర్తింపు నుండి అమెరికా కల తీసివేయబడింది. నేడు వారి సంస్కృతిని చూచినపుడు ఆరోగ్యకరమైన, ఆత్మీయ జీవితాలను ఎన్నడూ చూడలేదు. వీటికి బదులు అమెరికన్లు ఆర్థిక అప్పులలోను, అధిక బరువుతోను మరియు శారీరకంగా అనారోగ్యంగానూ, కుటుంబ సంబంధమైన ఇబ్బందులలోను, వారి వృత్తిరీత్యా విసిగి వేసారిన స్థితిలో ఉన్నారు.

ప్రజలు బాధనొంది విసిగి, వారి జీవితములలో నిష్ఫలులగుటకు నేను నమ్మే కారణం ఏమనగా - వారు లోకము చెప్పు 'విజయమే సంతోషకరము' అను దానిని నమ్మి వారి మనస్సును లోకంపై కేంద్రీకరించి, దానిలో నున్నవి పొందప్రయాసపడుచున్నారు. అమెరికా కలయొక్క అంతమును చూచుటకు ధనవంతుడును, జ్ఞానియైన సొలొమోను ఒకసారి ప్రసంగి **2:4-16**లో చెప్పినది చదువుము.

ప్రసంగి **2:4-16**

4. నేను గొప్ప పనులు చేయబూనుకొంటిని, నా కొరకు ఇండ్లు కట్టించుకొంటిని, ద్రాక్ష తోటలునాటించుకొంటిని.

5. నా కొరకు తోటలను శృంగారవనములను వేయించుకొని వాటిలో సకల విధములైన ఫలవృక్షములను నాటించితిని.

6. వృక్షముల నారుమళ్లకు నీరుపారుటకై నేను చెరువులు త్రవ్వించుకొంటిని.

7. పనివారిని, పనికత్తెలను సంపాదించుకొంటిని; నా యింట పుట్టిన దాసులు



నాకుండిరి; యెరూషలేము నందు నాకు ముందుండిన వారందరి కంటే ఎక్కువ పసుల మందలును, గొఱ్ఱె మేకల మందలును బహు విస్తారముగా సంపాదించుకొంటిని.

8. నా కొరకు నేను వెండి, బంగారములను, రాజులు సంపాదించు సంపదను, ఆయా దేశములలో దొరుకు సంపత్తును కూర్చుకొంటిని; నేను గాయకులను, గాయకురాండ్రను మనుష్యులిచ్ఛయించు సంపదలను సంపాదించుకొని బహుమంది ఉపపత్నులను ఉంచుకొంటిని.

9. నాకు ముందు యెరూషలేమునందున్న వారందరికంటెను నేను ఘనుడనై అభివృద్ధినొందితిని; నా జ్ఞానము నన్ను విడిచిపోలేదు.

10. నా కన్నులు ఆశించిన వాటిలో దేనిని అవి చూడకుండ నేను అభ్యంతరము చేయలేదు. మరియు నా హృదయము నా పనులన్నింటిని బట్టి సంతోషింపగా సంతోషకరమైనదేదియు అనుభవించకుండా నేను నా హృదయమును నిర్బంధింపలేదు. ఇదే నా పనులన్నిటి వలన నాకు దొరికిన భాగ్యము.

11. అప్పుడు నేను చేసిన పనులన్నియు, వాటికొరకై నేను పడిన ప్రయాసమంతయు నేను నిదానించి వివేచింపగా అవన్నియు వ్యర్థమైనవిగానూ, ఒకడు గాలికి ప్రయాసపడినట్టుగాను అగుపడెను, సూర్యుని క్రింద లాభకరమైనదేదియు లేనట్టు నాకు కనబడెను.

12. రాజు తరువాత రాబోవువాడు, ఇదివరకు జరిగినదాని విషయము సయితము ఏమి చేయునో అనుకొని, నేను జ్ఞానమును, వెఱ్ఱితనమును, మతిహీనతను పరిశీలించుటకై పూనుకొంటిని.

13. అంత చీకటికంటె వెలుగు ఎంత ప్రయోజనకరమో బుద్ధిహీనత కంటె జ్ఞానము అంత ప్రయోజనకరమని నేను తెలిసికొంటిని.

14. జ్ఞానికి కన్నులు తలలోనున్నవి, బుద్ధిహీనుడు చీకటియందు నడుచుచున్నాడు. అయినను అందరికినీ ఒక్కటే గతి సంభవించునని నేను గ్రహించితిని.

15. కావున బుద్ధిహీనునికి సంభవించునట్లే నాకును సంభవించును గనుక నేను అధిక

జ్ఞానము ఏల సంపాదించితినని నా హృదయమందనుకొంటిని ఇదియు వ్యర్థమే.

16. బుద్ధిహీనులను గూర్చినట్లుగానే జ్ఞానులను గూర్చియు జ్ఞాపకము ఎన్నటికినీ యెంచబడదు; రాబోవు దినములలో వారందరును మరువబడినవారై యుందురు; జ్ఞానులు మృతినొందు విధమెట్టిదో బుద్ధిహీనులు మృతినొందు విధమట్టిదే.

జీవితం ధనం సంపాదించి, జ్ఞానముగా నుండుటకు కాదు గానీ, జీవితం దేవుని గూర్చి అని సొలోమోను చెప్పుచున్నాడు. నీవు నీ జీవితములో చేయగల గొప్ప కార్యములు రెండు. అవి దేవుని ప్రేమించుట మరియు ప్రజలను తోటివారిని ప్రేమించుట. నీవు మరణించినప్పుడు నిత్యజీవం మరియు పరలోకపు బహుమతులు కలిగియుండగలవు. కానీ అనేకమంది నిరంతరముండు పరలోకపు ఆశీర్వాదాలను తాత్కాలిక లోకాశల కొరకు వినియోగించుచున్నారు.

సామాన్య కుటుంబం ఇళ్ళు, రెండు కార్లు, వారి పిల్లల నిమిత్తం ప్రైవేటు స్కూళ్ళు, గృహాభివృద్ధి కొరకు ఆధునిక వస్తువులు, సంవత్సరమునకు రెండు మారులు సెలవులు కలిగియుండుటకు వారు సంఘము, ప్రార్థన, ధ్యానం, పనిచేయుట మరియు ఆహారము శ్రేష్ఠమైన కుటుంబ సమయం మరియు విశ్రాంతి మొదలగునవి వర్తకము చేయవలెను.

మిలియన్ల మందిలో ఒకడిగా "ఎలుక పందెం88లో పట్టుబడితే, నీవు ఆ దారి నుండి మరలి మరియొక "క్రైస్తవ పందెం'' అనుదానిని ప్రారంభించవలెను. క్రైస్తవ పందెం అనునది దేవుడు నీకు చెప్పినవాటిని చేయడం. దేవుడు చెప్పిన విషయాలు ప్రాముఖ్యమైనవి గనుక నీ జీవితములో వాటికి ప్రాధాన్యతనివ్వుము. దేవుడు అవసరమని చెప్పినవాటిని కలిగియుండుము.



అమెరికా కలను ఛేదించుట నిన్ను ఏమియులేనివానిగానూ మరియు సంతృప్తినొందని వానిగానూ చేస్తుంది. నీకు నీవే ఆలోచించుము, "నేను ఉత్తమ ఉద్యోగమును సంపాదించిన యెడల సంతోషముగ నుందును'' లేదా "నేను పెద్ద ఇళ్ళు, చక్కని కారు కొనినయెడల సంతుష్టినొందుదును'' మరియు నేను డిస్నీ వరల్డ్ (యాత్ర) ప్రయాణమునకు కొంత సొమ్ము దాచిన



యెడల, నా కుటుంబము మరింత దగ్గరవును''.

అమెరికాకు గల అమెరికాకు పీడకలగా అయెను. మన జీవితంలో ప్రాముఖ్యమైనది విస్మరించితిమి గనుక మన మార్గములను మార్చుకొని, దేవుడు మనకిచ్చిన జీవితమును జీవించుటకు ప్రారంభించవలెను. ఆశీర్వాదమునకు, ఆరోగ్యమునకు మరియు ఆత్మయు పరిపూర్ణతకు నడుపు సమతుల్య జీవితమును జీవించుటకు నేర్చుకొనవలెను.

పరిశుద్ధ గ్రంథం 2 పేతురు 1:3-4 చెప్పునదేమనగా

3. తన మహిమను బట్టియు, గుణాతిశయమును బట్టియు, మనలను పిలిచిన వాని గూర్చిన అనుభవ జ్ఞాన మూలముగా ఆయన దైవశక్తి, జీవమునకు, భక్తికిని కావలసిన వాటన్నిటినీ మనకు దయచేయుచున్నందున, దేవుని గూర్చినట్టియునైన అనుభవ జ్ఞానము వలన మీకు కృపయు, సమాధానమును విస్తరించును గాక.

4. ఆ మహిమ గుణాతిశయములను బట్టి ఆయన మనకు అమూల్యములును, అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించియున్నాడు. దురాశను అనుసరింట వలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవ స్వభావము నందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను.

నీ జీవితములో అవసరమైనవన్నియు దేవుని జ్ఞానములో కనుగొనగలవు. మన జీవితాలు ఏ విధంగా ఉండాలని దేవుడు బోధించుచున్నాడో పరిశుద్ధ గ్రంథమును చూచి నేర్చుకొనుము. నీవు నేర్చుకొనుచుండగా, విజయవంతమైన సమతుల్య జీవితం కలిగియుండుటకు సూత్రములు "వినువాడు''గా కాక "చేయువాడు''గా ఉండవలెను. ఈ సూత్రములను వెంటనే కార్యాచరణలో పెట్టుము. దేవుడు సృజించిన విధముగా నీ జీవితం మార్పు చెందుట చూడగలవు!

పరిశుద్ధ గ్రంథ ప్రకారం విజయవంతమైన సమతుల్య జీవితమునకు ఏడు (7) సూత్రములు.

1. అన్ని విషయములలో ఎల్లప్పుడూ దేవుని మొదట ఉంచుము.

2. కుటుంబం కొరకు ప్రతీ దినం సమయం కేటాయించుము

3. సంఘములో సేవచేసి, ప్రతి దినం ధ్యాన సమయమును అభ్యాసం చేసుకొనుము.

4. నీ కొరకు పనిచేయు ఉద్యోగమును చేయుము.

5. తక్కువ తిని ఎక్కువ పనిచేయుము.

6. వారమునకు ఒకసారి విశ్రాంతిని తీసుకొనుము.

7. (ఆరోగ్యకరమైన) మంచి స్నేహము చేయవలెను.

## సమయము పాటించుము.

భూమి మీద ప్రతీ వ్యక్తి దినమునకు 24 గం॥ల సమయమును కలిగియున్నాడు. ఎక్కువ మంది ప్రజలు 8 గంటల నిద్రిస్తారు మరియొక 8 గంటలు పనిచేసి, మిగిలిన 8గంటలు వృథా చేస్తారు. ఆ 8 గంటలతో నీవేవి చేస్తున్నావు?



సమతుల్య జీవితమును విజయవంతముగా జీవించుటకు ఏడు సూత్రములను చదువుటక ముందు కూర్చుని రోజులో ప్రతి గంట (ఎటు వెళుతుందో) ఏమవుతుందో వ్రాయుము. రాత్రిపూట ఎన్నిగంటలు నిద్రించుచున్నావో వ్రాయుటతో ప్రారంభించుము. ప్రారంభించి, ఎన్ని గంటలు పని చేస్తున్నావో, ఎన్ని గంటలు తినడానికి కేటాయిస్తున్నావో, బట్టలు వేసుకోవడానికి ఎన్ని గంటలు కేటాయిస్తున్నావో, ట్రాఫిక్‌లో ఎంత సమయం గడుపుతున్నావో, సంఘంలో ఎన్ని గంటలు గడుపుతున్నావో, వ్యాయమ శాలలో ఎన్ని గంటలు గడుపుచున్నావో, దేవునితో ఎన్ని గంటలు గడుపుచున్నావో మరియు నీ కుటుంబముతో ఎన్ని గంటలు గడుపుచున్నావో వ్రాయుము.

నీ జీవితములో ప్రాధాన్యతలన్నింటినీ లిఖించిన తర్వాత నీవు లెక్కించిన వాటిలో 168 గంటలను (వారంలో మొత్తం గంటలు) తీసివేయుము. మిగిలిన గంటలు “ఖాళీ సమయం”. ఇప్పుడు ఆ ఖాళీ సమయములో మరింతగా వాస్తవమైన కార్యములు జగించుటకు ప్రణాళిక వేసుకొనుము. మరియు నీ జీవితంలో వృథా అయిన సమయమంతయు



బైబిలులోనున్న ప్రాధాన్యతల ప్రకారం తిరిగి కట్టబడుట చూడగలవు. ఇదియు గాక నిజముగా ప్రాముఖ్యమైనవాటిని చేయుటకు నీకు నీవే సమయము తీసుకొందువు.

జీవితము నిన్ను దాటిపోనీకుము, నీవు ఒకే జీవితమును కలిగియున్నావు. నీ జీవితములో ప్రతి క్షణం ఎక్కువ వెచ్చించి, దేవుని కొరకు పరిపూర్ణముగా జీవించుము. ఎఫెసీ 5:16

దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియక్యక సద్వినియోగము చేసుకొనుచు,”

1. ఎల్లప్పుడూ దేవుని మొదట ఉంచుము.

సాకులు చెప్పుటకు కారణములు వెదకక, ఏమి జరిగించినను, దేవుని మొదట ఉంచుటకు ఇప్పుడే ప్రారంభించుము. జీవితం కష్టభరితమైనదో దేవుని మొదటనుంచుము. నీవు పై స్థాయికి వెళ్ళి నీవు కలగన్నప్పటీ కంటే ఎక్కువ దనం సంపాదించినను దేవుని మొదటిగా నుంచుము. ప్రజలు నీవైపు ఉన్నప్పుడు దేవుని మొదట ఉంచుము. అందరు నిన్ను విడిచినను దేవుని మొదలు ఉంచుము. నీ కుటుంబమును ప్రారంభించినపుడు దేవుని మొదట ఉంచుము. సమస్తము నీదైనప్పటికీ దేవుని మొదట ఉంచుము.

జీవితములో బిజీగా ఉన్నప్పుడు దేవుని మొదట ఉంచుము. జీవితము విసుగు అనిపించి, మెల్లగా సాగినను దేవుని మొదట ఉంచుము. నీ చుట్టూ జరుగుతున్నవి అర్థం చేసుకొనినప్పుడు దేవుని మొదట ఉంచుము. వారు చేయు కార్యములో జరుగుచున్న సంగతులు నీకు అర్థం కానప్పుడు దేవుని మొదట ఉంచుము.

నీవు ఆరోగ్యముగా ఉన్నప్పుడు దేవుని మొదట ఉంచుము. నీవు అనారోగ్యముగా ఉన్నప్పుడు దేవుని మొదట ఉంచుము. నీవు ఓడినపుడు దేవుని మొదట ఉంచుము. నీవు గెలిచినపుడు దేవుని మొదట ఉంచుము. నీవు పనిలో ఉన్నప్పుడు దేవుని మొదట ఉంచుము. నీ సెలవు దినములో హాస్యముగా ఉన్నప్పుడు దేవుని మొదట ఉంచుము. దేవుని ఆజ్ఞలు సులభమైనపుడు దేవుని మొదట ఉంచుము. దేవుని మార్గములు కష్టతరమైనప్పుడు దేవుని మొదట ఉంచుము. నీవు చేయు ప్రతీ విషయములో, ఎల్లవేళలా, ప్రతి పరిస్థితిలోను “ఎల్లప్పుడూ దేవుని మొదట ఉంచుము”!

ఈ విధముగా దేవుని మొదట ఉంచుట ఆయన ఆజ్ఞలను పాటించుటయే!

పరిశుద్ధ గ్రంధములో పది ఆజ్ఞల కంటే, మరి ఎక్కువ ఆజ్ఞలు కలవు. అవి ప్రార్థించుటకు, నీ శత్రువులను ప్రేమించుటకు, దీనులకు సహాయము చేయుటకు, దేవుని శక్తితో నింపబడుటకు, దేవుని వాక్యం (బోధించుటకు) ప్రకటించుటకు, ఇలా అనేకమైన వాటికి ఆజ్ఞలు కలవు. నీ జీవితం విజయవంతమగునట్లు నీవు దేవుని ఆజ్ఞలను తప్పక ఎల్లవేళలా అనుసరించవలెను. ప్రాముఖ్యముగా చక్కని సమతుల్య జీవితము కలిగియుండుటకు దేవుని మొదట ఉంచుము!

1. యోహాను 5:3-5,

3. మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు.

4. దేవుని మూలముగా పుట్టినవారందరును లోకమును జయించుదురు. లోకమును జయించిన విజయము మన విశ్వాసమే!

5. యేసు దేవుని కుమారుడని నమ్మువాడు తప్పలోకమును జయించువాడు మరి ఎవడు?

రోమా 14:8,

మనము బ్రదికినను ప్రభువు కోసమే బ్రదుకుచున్నాము; చనిపోయినను ప్రభువు కోసమే చనిపోవుచున్నాము. కాబట్టి మనము బ్రదికినను, చనిపోయినను ప్రభువువారమై యున్నాము.

2.ప్రతిదినం కుటుంబం కొరకు సమయం కేటాయించుము.

నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు అని ఆదామునకు అవ్వనిచ్చి, అభివృద్ధి పొంది, విస్తరించుడని దేవుడు చెప్పెను. (ఆదికాండము 1:28)

దేవుడు స్థాపించిన మొదటి సంస్థ కుటుంబం, కుటుంబములు సంబంధ బాంధవ్యాలు మరియు భావావేశముల అవసరతలు ప్రతిదినం కూడుకొను స్థలముగా తీర్చదిద్దబడినవి. కుటుంబం దేవుని వాక్యము మీద కట్టబడినప్పుడు, అది భూమి మీద గొప్ప ప్రభావవంతముగా ఉండును. కానీ అది పాపమునకు లోనై శరీరము (శరీరేచ్ఛల) మీద కట్టబడినప్పుడు ఆ కుటుంబం వ్యక్తికి బాధను తెచ్చును.



నీవును, నీ యింటివారును కలసి ప్రభువును సేవించునట్లు తప్పక తీర్మానము చేసుకొనుము. కుటుంబములో నున్న ప్రతి వ్యక్తి, దేవుడు వారికా జ్ఞాపించినట్లుండుటకు మరియు గృహములో ఐకమత్యము ఉండుటకు ఎన్నుకొనుము. కుటుంబము దైవిక ఐక్యత మరియు నిర్మాణము కొనసాగించినప్పుడు దేవుడు తన ఆశీర్వాదములను ఇంటిపై మరియు ఇంటిలోనున్న వారందరిపై కుమ్మరించును.



కాబట్టి, ప్రతిదినం కలిసి ప్రార్థించుటకు, ఒకరికొకరు మాట్లాడుకొనుటకు సమయమును కేటాయించుము. కష్ట సమయములలో ప్రతి ఒక్కరినీ అతనియొక్క లేదా ఆమె యొక్క ప్రధాన అవసరతలను అడిగి తెలుసుకొని వారికి సహాయము చేయవలెను. ప్రత్యేక దినాలలో ఒంటిరిగా కుటుంబముతో నుండుటకు మరియు ప్రశస్తమైన సమయమును ప్రతీ ఒక్కరితో వెచ్చించుటకును ప్రయత్నించుము. ఈ లోకములో ఒంటరిగా నుండక ఒకరికొకరు ప్రేమాభావాలను స్పర్శించి, అనుభవించినట్లు దేవుడు మానవునికి కుటుంబమునిచ్చెను. కుటుంబ సమయం ప్రతీదినం కలిగియుండుటకు ఇప్పుడే తీర్మానించుకొనుము!

యెహోషువ 24:15


యెహోవాను సేవించుట మీ దృష్టికి కీడని తోచినయెడల మీరు ఎవని సేవించెదరో, నది అద్దరిని మీ పితరులు సేవించిన దేవతలను సేవించెదరో, అమోరీయుల దేశమున మీరు నివసించుచున్నారే వారి దేవతలను సేవించెదరో నేడు మీరు కోరుకొనుడి; మీరెవరిని సేవింప కోరుకొనినను నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము అనెను.

## 3. సంఘములో సేవ చేసి, ప్రతిదినం ధ్యాన సమయమును కలిగియుండుము.

సంఘము క్రీస్తు శరీరమని మరియు యేసే దానికి శిరస్సు అని పౌలు చెప్పెను. (1 కొరింధీ 12:27) క్రైస్తవ దైనందిన జీవితములో సంఘము మరియు రహస్య ధ్యాన

సమయం ప్రాముఖ్యమైనవని పరిశుద్ధ గ్రంథం స్పష్టముగా విశదపరచుచున్నది.

కొంతమంది దేవుడు అంతటా ఉన్నాడని మరియు వారి దేహమే పరిశుద్ధాత్మకు ఆలయమని చెప్పి (సాకులు చెప్పి), ఇంటిలోనే ఉండి, తమకు తామే ప్రార్థించుకొనుటకు కోరుచున్నారు. కానీ వారు అపోస్తలుల కార్యములో ఆదిక్రైస్తవులు ప్రతీదినం దేవాలయములోను, ఇంటిలోను కూడుకొనిరన్న విషయం జ్ఞాపకముంచుకొనుటలో విఫలులవుచున్నారు. మరియు అపోస్తలులు అన్నిచోట్లకు వెళ్ళి సంఘములను స్థాపించి, విశ్వాసులందరినీ కనిపెట్టి ప్రభుత్వము చేసిరి.



ప్రతీ క్రైస్తవుడు ప్రతీదినం ఏకాంతంగా బైబిలు చదువుటకు, ప్రార్థించుటకు సమయం కలిగియుండవలెను. మరియు వారములో అనేకమార్లు ఇతర విశ్వాసులను కలుసుకొనుటకు, వాక్యములను ఇతరులకు బోధించుటకును సమయం కలిగియుండవలెను. ఆలాగుననే యేసు యొక్క నిజ శిష్యుడు స్థానిక సంఘములో సేవ చేయుటకు, సహాయపడుటకు, పరిచర్య కార్యము జరిగింపబడునట్లు స్థలమును కనుగొనవలెను.

కేవలం ఆత్మీయ పరిపూర్ణతలో భాగంగా నీ జీవితం జీవించడం ఎన్నడూ దేవుని ఉద్దేశం కాదు. మీరందరూ సంఘమునకు మాత్రమే వెళ్ళి వ్యక్తిగత, ఏకాంత ప్రార్థనా సమయములు, భక్తి కలిగియుండని యెడల మీ విశ్వాసము బలహీనమైద్రై, ఇతరులు తమకు సహాయము చేయుదురని నమ్ముదురు.

మీరు ఇంటివద్దనే యుండి, ఏకాంత సమయమును, భక్తిని కలిగి ఎన్నడూ అధికారము క్రింద నుండనియెడల విశ్వాసములో బలహీనులగుదురు. ఎందుచేతననగా నీ కంటే దేవునితో నడచి, ఉన్నతస్థాయికి ఎత్తబడిన ఇతరుల వలె నుండుటకు బదులు నీవు వెళ్ళగలిగినంత దూరం మాత్రమే వెళ్ళగలవు.

కాబట్టి, నీవు రెంటినీ కలిగియుండవలెను. ఏకాంత ప్రార్థన మరియు ధ్యానములో ఉండుటకు ప్రతిదినం సమయం తీసుకొనుము. సంఘమునకు హాజరవుట, స్థానిక సంఘములో సేవా పరిచర్య చేయుట ప్రధాన ప్రాముఖ్యతగా నుండవలెను.



హెబ్రీ 10:25

కొందరు మానుకొనుచున్నట్టుగా సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి ఎక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును, సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతుము.

మత్తయి 6:6

నీవు ప్రార్థన చేయునప్పుడు, నీ గదిలోనికి వెళ్ళి, తలుపువేసి, రహస్యముందున్న నీ తండ్రికి ప్రార్థన చేయుము, అప్పుడు రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును.

**4.** నీ కొరకు పనిచేయు పనిని ఉద్యోగమును చేయుము.

దేవుడు మానవాళిని భూమిమీద అధికారము కలిగి, తాను సృష్టించిన వాటిని ఏలుటకు సృజించెను. దేవుడు మానవునికి జంతువులకు పేర్లు పెట్టుమనియు తోటను సరిగా చూచుటకును మొదటి పనిని (ఉద్యోగము) ఇచ్చెను. పని (శ్రమ) పాపము యొక్క ఫలితము మరియు మానవుని పతనము వలన వచ్చినది కాదు. మానవుడు ఎల్లప్పుడుతన సమయములో వృద్ధి పొంది ఫలించుట దేవుని ఉద్దేశమైయున్నది. (ఆదికాండము 1:28)

ఏదేమైనప్పటికీ భూమి మీదకు పాపము వచ్చినప్పుడు అది భూమిని శపించి, శ్రమతో కూడిన పనిని, వాడుకయైన పని నుదుటిపై చెమటను మానవునికి తెచ్చిపెట్టెను. కానీ, మానవుడు తిరిగి జన్మించిన యెడల అతడు శాపము క్రింద జీవించడు కానీ దేవుని ఆశీర్వాదము క్రింద ఉండును.

నీ జీవితములో దేవుని ఉద్దేశమును కనుగొనుట మొదటి పనియైయున్నది. ఈ లోకమును ఉత్తమ స్థలముగా నీ దినముతో చేయుటకు నీవేమి చేయవలెనని ఆయన కోరుచున్నాడు? దేవుడు నీకిచ్చిన వరములు, తలాంతులు, సామర్థ్యత, పిలుపు ఏవి? నీవు వృత్తిని ఎంచుకొనుటకు ముందుగా ఈ ప్రశ్నలకు సమాధానమీయుము. ఎందుకనగా నీవు ఏమి చేయుటకు సృజించబడితివో తెలుసుకొనినప్పుడు నీ పని నీకును మరియు ఇతరులకును, శాపముగానూ ఉండుటకు బదులు ఆశీర్వాదకరముగా ఉండును.

నా మట్టుకైతే, సేవకునిగా ఉండుట సంతోషమును, నా మనోవాంఛయై యున్నది. ప్రసగించుటకు మరియు శిష్యులను తయారుచేయుటకును ఇష్టపడుదును. నీవు చదువుచున్నటువంటి చిన్న పుస్తకములను వ్రాయుటను ఆనందించెదను. ఇది చేయుటకు దేవుడు నన్ను పిలిచెనని నాకు తెలుసు కాబట్టి, వాటిని చేయునపుడు వాటి యెడల మంచిగా ఉండును మరియు రోజులో ముగింపు సమయములో గొప్పదని భావించెదను ఎందుకనగా, నేను విజయవంతుడనైతినని నాకు తెలుసు.

దేవుడు నిన్ను ఏమిచేయుటకు పిలచుకొనెనో కనుగొనుము. నీ కొరకు పనిచేయు పనిని చేయుట ఆరంభించుము. జీవితం అనగా ఎక్కువ సొమ్ము చేసుకొనుటయు "అమెరికా కల"ను పొందుటకు ప్రయత్నించుటయు కాదని గుర్తుంచుకొనుము. జీవితం అనగా మంచి వస్తువులను కలిగి, సమతుల్య జీవితం జీవించుట కావున నీ కొరకు పనిచేయు పనిని చేయుము.

కొలస్సీ 3:17,

మరియు మాట చేతగాని, క్రియచేత గాని, మీరేమి చేసినను ప్రభువైన యేసుద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచూ, సమస్తమును ఆయన పేరట చేయుడి.



## 5. తక్కువ తిని, ఎక్కువ పని చేయుము.

నీవు ఎక్కువ కాలం జీవించాలని కోరిన యెడల ఈ నాలుగు సులభమైన పదములకు విధేయత చూపవలెను. దీనిని నేను నాలుగు పదముల హెల్త్ ప్రోగ్రామ్ అని పిలిచెదను. అది "తక్కువ తిని ఎక్కువ పనిచేయుము" అమెరికాలో మేము చాలా ఎక్కువగా తిని చాలా తక్కువగా వ్యాయమము చేయుదుము. అక్షరాల లక్షల కొద్దీ డాలర్లు వ్యర్థమైన ఆహారంపై ఖర్చు చేస్తున్నాము. ఎందుకనగా మేము అతిగా తిఇని, వ్యాయమశాలలలో సభ్యునిగా ఉండి, సామాగ్రిని ఉపయోగించుటకు లక్షలు చేసినప్పటికీ వాటికి వారు ఉపయోగించరు. ఆత్మఫలమైన "ఆశానిగ్రహం" మాకు అవసరమైయున్నది.

ఉత్తమమైన సాంకేతిక శాస్త్రములు, ఉత్తమముగా పనిచేయు కార్యక్రమములు,



అందుబాటులో ఉన్న ఉత్తమ ఆహారం, ఉత్తమ వైద్య కార్యక్రమములు మరియు ఇంకను ఇదివరకెన్నడూ జీవించని సంతతిలో ఆకృతి లేక అత్యధిక భారీకాయములమై యుంటిమి. ప్రభువా కరుణింపుము!!

నీవు తిను ఆహారము నీపై ఏలుబడి చేయకుండునట్లు ఈ రోజే తీర్మానం చేసికొనుము. దేవునిచే బలముగా ఉపయోగింపబడు జీవితమును ఎక్కవ కాలం జీవించుటకు నిశ్చయించుకొనుము.

చాలామంది నిపుణులు, మనం ఒక దినమునకు 2,000 కాలరీలు తినవలెనని భోదించుచున్నారు. మరియు మనం వారమునకు మూడురోజులు తప్పక వ్యాయమం చేయాలి. నీ యొక్క క్రయమును సరిగా చూచుకొని ఆరోగ్యవంతునిగా ఉండుటకు సమయం తీసుకొనుము. నీవు ఎల్లప్పుడు అలసి, అనారోగ్యముగా ఉన్నయెడల దేవుడు ఎలా వాడుకొనును? కాబట్టి, తక్కువ తిని ఎక్కువ పనిచేయుము.

1. కొరింథీ 6:19



మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి, మీలో నున్న పరిశుద్ధాత్మకు ఆలయమైయున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తే కాదు.

## 6. ప్రతి వారమునకు ఒకరోజు విశ్రాంతి తీసుకుని ఆనందింపుము.

నాలుగు ద్వారములు కలిగిన ఫ్యామిలీ కారును ఒకేసారి 210 కీచీనీ గంటలు మరియు రోజులు 500 ముల్లు చూపించునొద్ద నడుపలేము. ఫ్యామిలీ కారునకు పందెపు కారు యొక్క షరతులు విధించిన యెడల ఇంజిన్ మరియు ట్రాన్స్‌మిషన్‌ను పాడుగును. నీ జీవితం 100 కీచీనీ వేగంతో వారంలో ఏడు రోజులకు సంవత్సరంలో 365 రోజులు వెళ్ళుటకు తయారుచేయబడలేదు. అనేకమంది అమెరికా కలను దక్కించుకొనుటకు అయిదవ గేరులో వారమంతయు ప్రయాసపడి, చివరికి శారీరకముగానూ, మానసికముగానూ మండిపోవుచున్నారు.

జీవితంలో విరామము లేకుండా ఉండు కార్యముల వలన మండుట అనునది జరుగును. కాలక్రమేణా నీ శరీరములో ఉన్న భావావేశాలు ఒక్కసారిగా గ్యాస్ వలె బయటకు వచ్చును. నీవు మరలా సాధారణ స్థితికి వచ్చుటకు వారములు మరియు నెలలు పట్టును. నీ జీవితములో మండిపోవుట నుండి బయటకు తెచ్చుటకు దేవుడు సులభమైన పరిష్కారమును తయారుచేసెను. దానిని (డే ఆఫ్) సెలవు దినమును అందురు.

ఇది సలహా కాకా ఆజ్ఞయైయున్నది. ప్రతీ వారము ఒక దినము కారును పార్క్ చేసి, విశ్రాంతి తీసుకొనుము. నా సెల్‌ఫోన్‌లు స్విచ్ఛాఫ్ చేసి, బూట్లను విప్పి, టోపిని తీసివేయుము. ఎందుకనగా నీవు సూర్‌మాన్‌వి కావు. జోన్స్ నిన్ను దాటిపోయినను వారిని దాటిపోనియుము. అది యోగ్యమైనది కాదు. నీ చుట్టూ ఉన్నవారు నిన్ను గూర్చి ఏమి ఆలోచిస్తున్నారోరనని చింతించవద్దు. వారి అనుమతి నీకు అవసరం లేదు. దేవుడు నీకు జీవతము నిచ్చెను. కావలసినపుడు విశ్రాంతి తీసుకొనుటకు అధికారము కలదు. దేవుడే విశ్రాంతిని పలికి దాని స్థిరపరచెను. విశ్రాంతి పొందుము.

నేను, నా భార్య ప్రతి సోమవారం సెలవు తీసుకుంటాం. తీసుకుని నిద్రించి, ఇంటి చుట్టూ తిరిగి, దూరపు ప్రాంతములో నడకకు వెళ్తుంటాం. షాపింగ్‌కు వెళ్తుంటాం. మాకిష్టమైన కార్యములు చేయుదుము. మేమిరువురం ఒకరికొకరు మరియు దేవునికి తప్ప మరి ఎవనికి ఉత్తరమియ్యవలసినవసరం లేదు. మేము పిల్లలను కలగినపుడు శనివారం కుటుంబం నిమిత్తం మరియు సోమవారం వ్యక్తిగతమైన శెలవు కొరకు కలగియుండవలెనని ముందుగానే ప్రణాళిక వేసితిమి. సోమవారం విశ్రాంతి, తీసుకొని షికారుకు వెళ్ళి, ప్రభువుతో ఏకాంతంగా ఉండుటకు కేటాయించితిమి.

నీవు, నీ మనోభావాలు, భావావేశాలు విశ్రాంతి తీసుకొనవలెను. నీకు అవసరమని నేను నమ్ముచున్నాను. ఆ విధముగా చేసిన యెడల, దేవుడు నీవు ఊహించినంతటి కంటే నీ ఆరుదినములను ఆశీర్వదించును! ఆరు దినములలో నీవు జరిగించు పని అంతటికంటే ఏడవ దినమున ఎక్కువగా చేయగలవు!

నిర్గమకాండము 35:2

ఆరు దినములు పనిచేయవలెను, ఏడవది మీకు పరిశుద్ధ దినము. అది యెహోవా విశ్రాంతిదినము.


హెబ్రీ 4:9

కాబట్టి దేవుని ప్రజలకు విశ్రాంతి నిలిచియున్నది.



## 7. ఆరోగ్యకరమైన స్నేహం చేయుము.

దావీదు, యోనాతానులు సహోదరుల కంటే సన్నిహితము కలిగిన మంచి స్నేహితులు నీతో దగ్గర ఉన్నవారితో స్నేహం కలిగియుండుమని దేవుడు కోరుచున్నాడు. చాలామంది స్నేహితులు కేవలం పరిచయము మరియు సహచరులుగా ఉన్నప్పటికీ, కొంతమంది మాత్రమే దగ్గరగా, సన్నిహితముగా ఉండెదరు.



నిన్ను సహించువారికొరకు వెదుకుము. వారు నీయందు ఆనందించుదురు. నీ బలహీనతలలో నీవు బలము పొందునంతవరకు నీతో ఉండు దగ్గర నుండు మరియు సన్నిహితమైన స్నేహితులు నీకు కావలెను. నీ బలమునందు ఆనందించి, నీవు అభివృద్ధినొంది, ఫలించుటకు దోహదపడు స్నేహితులు కావలెను.

నీవు తప్పు చేయునప్పుడు మంచి స్నేహితులు నిన్ను హెచ్చరించును కానీ దానిని (సరిగా) సరిజేయుటకు వారు నీ ప్రక్కనుండి నీ కొరకు యుద్ధము జరిగించి, పోరాడుదురు. నిజమైన స్నేహితులు కేవలం నిన్ను ప్రేమించుచున్నామని చెప్పరు; వారి క్రియల ద్వారా, వారి ప్రేమను కనపరచెదరు.

సాతానుడు నిన్ను భాధించుటకు ప్రజలను వాడు కొనినట్లయితే, దేవుడు కూడా నిన్ను స్వస్థపరచుటకు ప్రజలను వాడుకొనును. జీవితంలో మంచి స్నేహితులను వెదకుట నుండి దూరముగా ఉంచు పాత బాధలు విరిగిన బాంధవ్యాలు దరిచేరనీయకుము. నీ విశ్వాసమును బలపరచి, ప్రోత్సాహపరచుచు (ఆరోగ్యపరమైన) మంచి స్నేహమునిమ్మని దేవుని ప్రార్థించి అడుగుము. మంచి స్నేహితుడిగా నుండి, స్నేహితులను తయారుచేసుకొనుట జ్ఞాపకముంచుకొనుము.

సామెతలు 17:17

నిజమైన స్నేహితుడు విడువక ప్రేమించును.

సామెతలు 18:24

బహుమంది చెలికాండ్రు గలవాడు నష్టపడును. సహోదరుని కంటెను ఎక్కువగా హత్తియుండు స్నేహితుడు కలడు.

సమతుల్య జీవితమును జీవించుము.

సమయమును తీసుకొనుటకు సమయమును వెచ్చింపుము. ఇప్పుడే నీ జీవితమును గుర్తించుట ప్రారంభించుము. అందునుబట్టి నీవు సమతుల్యమైన జీవితమును కలిగియుందువు. అమెరికా కల కంటే ఎక్కువగా దేవుడు నిన్ను చేసియున్నాడు. నీ జీవితమునకు అర్థమేదనగా దేవునికి మరియు మనుష్యులకు ఆశీర్వాదకరంగా ఉండాలి. దేవుడు నిన్ను ఉద్దేశించిన రీతిగా జీవించినట్లయితే, జీవితమును ప్రేమించగలవు. దేవుని దయా జీవితము కలిగి జీవింపుము.

యోహాను 10:10

దొంగ దొంగతనమును, హత్యను, నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు; గొర్రెలకు జీవము కలుగుటకు అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

ప్రశ్నలు :

1. అమెరికా కల ఎందుకు నాశనకరమైనది?
2. విజయమును దేవుడు ఏ విధముగా నిర్వచించెను? వచనము నీయుము.
3. ఆరోగ్యకరమైన సమతుల్య జీవితమును కలిగియుండుటకు గల ఏడు సూత్రములను తెలుపుము / సూత్రములేవి?
4. వివిధ రకాలైన ఏడు సూత్రములలోని భాగములుగా నీవు చేయగోరు విషయములను వ్రాయుము.



# పాఠం - 7

## ఆధ్యాత్మిక జీవితం కలిగిన శిష్యులు

దినమునకు ఒక గడియ మాత్రమే



ఒక గడియ మేల్కొని ప్రార్థించుమని యేసు తన శిష్యులనడిగెను. కానీ వారు చివరికి నిద్రించిరి. పరిశుద్ధ గ్రంథములో మార్కు 14:37 – "మరల ఆయన వచ్చి వారు నిద్రించుచుండుట చూచి – సీమోనూ, నీవు నిద్రించుచున్నావా? ఒక్క గడియయైనను మేలుకొనియుండలేవా?

యేసు ఇంకను ఆయన శిష్యులమైన మనలను "ఒక్క గడియ నాతో కలసి ప్రార్థించలేవా?" అని అడుగుచున్నాడు. కొంతసేపు ఉండి అంతలో మటుమాయమగు సినిమాను రెండు గంటల సేపు కూర్చుని చూస్తాం. మనకిష్టమైన క్రీడలను మూడుగంటల సేపు చూస్తాం. ఆ మూడు గంటలు నిమిషాలవలె గతించిపోతాయి. కానీ రహస్య ప్రార్థన దగ్గరకు వచ్చేసరికి ప్రభువుతో ఏ క్రైస్తవుడైనను ఒక గంట లేదా ఎక్కువగా దేవునితో ధ్యాన సమయం కలిగియుంటాడు.

సంఘముగా మనమందరం సిగ్గుపడి మరియు చింతిచాల్సిన విషయం ఏదనగా ప్రభువు తానే తనతో కలిసి ఒక గడియ ప్రార్థించుమని అడుగుచుండెను మరియు మన పనులన్నింటికీ ముందుగా ఒంటరిగా గడిపి మరియు దినములో ఉన్న ఆఖరి కొద్ది సెకండ్లను ఆయన అడుగుచున్నాడు. మనము సంతోషముగా ఉన్నప్పుడే ఆయన సన్నిధికి వచ్చెదము మరియు మన ప్రార్థన మనకు భారమైనట్లు ఎంత త్వరగా అయితే అంత త్వరగా ముగిస్తాం. ప్రభువా మమ్ములను దయతో క్షమించు!!

మన కుటుంబసభ్యులు రక్షించబడడం చూడకపోవడంలో ఆశ్చర్యమేమైనా ఉందా? పాఠశాలలు హింసాత్మక చర్యలతో నిండబడడంలో ఆశ్చర్యం ఉందా? మన సంఘం, సంఘ కార్యక్రమాలు బలహీనముగా మరియు శక్తిలేనివిగా ఉండుటలో ఆశ్చర్యమేమైనా ఉందా? మన వివాహములు విఫలమవడంలో అద్భుతమేదైనా ఉందా? మన దేశంలో స్వేచ్ఛా

జీవితం అధిగమించడంలో అద్భుతమేదైనా ఉందా? చాలా మంది క్రైస్తవులు బలహీనులై కొట్టబడడంలో అద్భుతమేదైనా ఉందా? మానవ రూపునిగా వచ్చిన దేవుడు గంటల కొలది ప్రార్థించడానికి సమయాన్ని వెచ్చించినపుడు, మనం ఎంతవరకు ప్రార్థించాలి? కనీసం గంటసేపు ప్రార్థించాలి.

ప్రార్థించుటను బట్టి:

నీ ఆత్మ పరిశుద్ధాత్మతో నింపబడుతుంది.

ప్రతీ ఆటంకమును ఎదిరించుటకు బలము ఇయ్యబడుతుంది.

పాపముచే మనస్థాపన పొంది, నూతన హృదయం ఇవ్వబడుతుంది.

తెలివి మరియు జ్ఞానం ఇవ్వబడుతుంది.

దేవుని శక్తి నీ జీవితము గుండా ప్రవహించును.

నశించుచున్నవారు పాపము వలన తీర్పు నొంది రక్షించబడిరి.

జనములు మార్పు చెంది దేవుని యొద్దకు వచ్చుదురు.

గాయమునకు స్వస్థత కలుగును.

నిరాశలో ఉన్నవారికి సంతోషము కలుగును.

ఇబ్బందులలో ఉన్నవారికి సమాధానము కలుగును.

నీ విశ్వాసము బలపడును.

నీ జీవితములోనికి, గృహములోనికి, సమాజములోనికి మరియు సంఘములోనికి దేవుని సన్నిధి వచ్చును.

## యేసూ, ప్రార్థించుట మాకు నేర్పుము.



ఒకనాడు శిష్యులు యేసును ప్రార్థించుట నేర్పుమని అడిగిరి. ఎందుకు? ఎందుకనగా వారు యేసు వేకుజామున లేచి ప్రార్థించుట కొన్నిసార్లు రాత్రంతయు ప్రార్థించుట చూచిరి. ఆయన తన పరిచర్యను ప్రారంభించుటకు ముందు 40 దినములు అరణ్యములో ఉపవాసముండి, ప్రార్థించెనని వారికి తెలుసు. వారును యేసువలె ప్రార్థించుటకు కోరిరి.



యేసువలె వారి జీవితాలలో దేవుని శక్తి కార్యం జరిగించాలని వారు కోరిరి. మృతులు తిరిగిలేచుట, దయ్యములు వెళ్ళగొట్టబడుట, సువార్త ధైర్యముతో ప్రకటించుట చూడవలెనని కోరిరి. యేసు ఎల్లప్పుడూ సమాధానముతో మరియు సంపూర్ణ సంతోషముతో నుండుటనూ చూచిరి. వారునూ యేసువలె కృతనిశ్చయత మరియు ఆశానిగ్రహము కలిగియుండవలెనని కోరిరి. యేసుని జీవిత రహస్యం అతని ప్రార్థనా జీవితమేనని శిష్యులు తెలుసుకొనిరి. యేసు ఎల్లప్పుడూ దేవుని వాక్యం చదివి, వ్యక్తిగత ప్రార్థనను కలిగియుండెడివాడు.

యేసుని భక్తిగల జీవితమును వివరించు ఈ వచనములను చదివి (భక్తి= దేవునికి అప్పగించుకొనుట) నిన్ను నీవు ప్రశ్నించుకొనుము: యేసువలె నేను ప్రార్థించుచున్నానా? లేదు అన్న యెడల మరలా నిన్ను నీవు ప్రశ్నించుకొనుము. నేను యేసు కంటే ఉత్తముడనని అనుకొనుచున్నానా? మరియు యేసుకంటే నేను ఎక్కువగా పనిలో నిమగ్నమై యుంటినా? యేసుకంటే ప్రాముఖ్యతను కలిగియుంటినా? అంతేగాక నా వ్యక్తిగత సమయమును ప్రార్థనా సమయముగా దేవునికిచ్చుట అంత అవసరమా?

నీవు నిజాయితీగా ఉండి, యేసు ఎల్లవేళలా పనిలో నిమగ్నమైయుండి, మనుష్యులందరి కంటే ఎక్కువ బాధ్యతను కలిగినప్పటికీ, ఎల్లవేళలా ప్రార్థించెనని జ్ఞాపకముంచుకొనుము!

మత్తయి 14:23

ఆయన ఆ జనసమూహములను పంపివేసి, ప్రార్థన చేయుటకు ఏకాంతముగా కొండయెక్కి పోయి, సాయంకాలమైనప్పుడు ఒంటరిగా ఉండెను.

మార్కు 1:35

ఆయన పెందలకడనే లేచి యింకను చాలా చీకటి యుండగానే బయలుదేరి, అరణ్యప్రదేశమునకు వెళ్ళి, అక్కడ ప్రార్థన చేయుచుండెను.

లూకా 9:28

ఈ మాటలు చెప్పినది మొదలుకొని రమారమి యెనిమిది దినములైన తరువాత, ఆయన పేతురును, యోహానును, యాకోబును వెంటబెట్టుకొని, ప్రార్థన చేయుటకు ఒక కొండ యెక్కెను.

మార్కు 9:29

అందుకాయన – ప్రార్థనవలననే గాని మరి దేనివలనైనను ఈ విధమైనది వదలిపోవుట అసాధ్యమని వారితో చెప్పెను.

(సరియైన ప్రార్థన చేయనందున శిష్యులు దయ్యమును వెళ్ళగొట్టలేకపోయినందుకు యేసు చెప్పిన కారణమిది)

ప్రతీదినం కనీసం ఒక గంట ప్రార్థించుటకు సమయం వెచ్చింతునని అనుకొనవద్దు. ప్రధాన ప్రాధాన్యతగా దేవునితో సమయం వెచ్చించు. ప్రార్థించడానికి సమయం లేదు బిజీగా ఉన్నానని నీవనుకొనుచున్నావు. కానీ ప్రార్థించకపోవడానికే బిజీగా ఉంటున్నావు. నీ జీవితమునకు మరియు సంతోషమునకు దేవుడు ఆధారమైయుండవలెను. నీ జీవితంలో నడిపింపునకు ఆయనపై ఆధారపడియుండవలెను. నీవు నిలబడుట లేదా పడిపోవుట అనునది నీ ప్రార్థనా జీవితంపై ఆధారపడి ఉంటుంది.

ఈ లేఖనభాగములను జాగ్రత్తగా శిష్యుల ప్రార్థనా జీవితమును చదివి, వారి దాహరణలను అనుసరింపుము. వారివలె ప్రార్థించకపోవడానికి వారికంటే ఉత్తముడివా? వారు ప్రార్థించినప్పుడు దేవుడు వారికి ఇతరులను అనుసరించుట మానమని కోరుచున్నాడు. జీవితంలో దేవుని శక్తి మరియు ప్రసన్నత అవసరం లేదని అనుకొనుచున్నావా? వారికంటే నీవు బిజీగా ఉన్నావా? అట్లనరాదు!! సహోదరీ, సహోదరులారా యేసు ప్రార్థించినట్లు ప్రార్థించుడి. ఆదిమక్రైస్తవులు, శిష్యులు ప్రార్థించునట్లు ప్రార్థించుడి!!

అపో॥కా॥ 1:13-14

13. వారు పట్టణములో ప్రవేశించి తాము బస చేయుచుండిన మేడగదిలోనికి ఎక్కిపోయిరి. వారెవరనగా పేతురు, యోహాను, యాకోబు, అంద్రెయ, ఫిలిప్పు, తోమా, బర్తొలొమయి మత్తయి, అల్ఫయి కుమారుడగు యాకోబు, జెలోతే అనబడిన సీమోను, యాకోబు కుమారుడగు యూదా అనువారు.

14. వీరందరును, వీరితో కూడా కొందరు స్త్రీలును, యేసు తల్లియైన మరియయు ఆయన సహోదరులును ఏకమనస్సుతో ఎడతెగక ప్రార్థన చేయుచుండిరి.

అపో॥కా॥ 2:42

వీరు అపొస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగకయుండిరి.

అపో॥కా॥ 3:1



పగలు మూడు గంటలకు ప్రార్థనాకాలమున పేతురును, యోహానును దేవాలయమునకు ఎక్కి వెళ్ళుచుండగా...

(సంఘము ప్రార్థించుటకు కూడుకొనడానికి వారికి సమయము కలదని గమనించగలము)

అపో॥కా॥ 10:30


అందుకు కొర్నేలి–నాలుగు దినముల క్రిందట పగలు మూడు గంటలు మొదలుకొని యీ వేళవరకు నేను ఇంట ప్రార్థన చయుచుండగా ప్రకాశమానమైన వస్త్రములు ధరించిన వాడొకడు నా యెదుట నిలిచి.

అపో॥కా॥ 14:23

మరియు ప్రతి సంఘములో వారికి పెద్దలను ఏర్పరచి, ఉపవాసముండి, ప్రార్థన చేసి, వారు నమ్మిన ప్రభువునకు వారిని అప్పగించిరి.

## ప్రతీదినం దేవునితో ఒక గంట గడుపుటకు మూడు మార్గములు:

దినమునకు ఒక గంట దేవునితో గడుపుటకు 'తీవ్రవాంచ' అనునది సూత్రమైయున్నది. దేవుని కొరకు నీ ప్రేమాగ్ని ప్రకాశంగా వెలగనివ్వాలి. నీ జీవితంలో బిజీగా ఉండి తీరిక లేనప్పటికీ, యేసుతో నీ సమయాన్ని తప్పక వెచ్చించాలి. ప్రభువుతో దినమునకు ఒక గంట సంతోషముతో కేటాయించుటకు మార్గములు మూడు.



**అవి:**

1. ప్రార్థనలలో నీ మనస్సును కేంద్రీకరించుము.
2. బైబిలు చదువుటకు కూర్చొనుము.
3. ఆరాధించుటకు సమయము తీసుకొనుము.

1 థెస్సలోని 5:17

"యెడతెగక ప్రార్థన చేయండి".

1. ప్రార్థనలో నీ మనస్సు కేంద్రీకరించుము.

అనేకమంది ప్రార్థనలో పడిపోవుటకు సాధారణ సమస్య ఏదనగా–వారు మనస్సు కేంద్రీకరించి ప్రార్థించకపోవుటయే! తప్పుచేసిన నీ ప్రియ సహోదరుని కొరకు న్యాయాధిపతి


యెదుట బ్రతిమాలుతున్నట్లు ఊహించుకోండి. అతని యెదుట నీవు వాతావరణము గూర్చి మరియు నిన్న రాత్రి నీవు తిన్న భోజనము గూర్చి మాటలాడవుగానీ కేసులోని సత్యములు తెలుసుకొని నీ ప్రియునికి న్యాయము వచ్చునట్లు బ్రతిమలాడుదువు.

దేవునితో నీవు గడుపు సమయం ఇదే రీతిగా కేంద్రీకరించబడాలి. ఒక వ్యక్తి ప్రార్థించునప్పుడు వారి మనస్సు ఆశ్చర్యమునకు గురవుట, అనేక విషయాలను గూర్చి ఆలోచించుట చేయరాదు. మనస్సు దేవుని వాక్యంపై మరియు వాగ్ధానాలపై లక్ష్యముంచాలి. ఆ విధముగా ప్రార్ధన నేరుగా మరియు స్పష్టముగా ఉండాలి. కొన్ని విషయాలను దేవుని సన్నిధిలో అడుగుటకు వచ్చినప్పుడు, ఆయన లేఖనానుసారముగా అడిగినయెడల ఆయన సమాధానమిచ్చును.

గనుక నీవు కొన్ని విషయాలకై ప్రత్యేకముగా ప్రార్థించునపుడు, దేవుని లేఖనం ఉపయోగించి ప్రార్థించుము.

నేను సంఘమును గూర్చి ప్రార్ధించునపుడు ప్రత్యేక విషయములు, ఆర్థిక అవసరతల కోసమై దేవుని వాక్యముతో ప్రార్ధన ఆరంభిస్తాను. నేను ఈ విధంగా ప్రార్థిస్తాను. – ప్రభువా, నీ లేఖనములో నీవు నీ మహిమైశ్వర్యముతో మా అవసరములు తీరుస్తానని చెప్పిన రీతిగా యేసు నామములో క్రొత్త సంఘ నిర్మాణానికి అవసరమయిన 10,425 డాలర్లు తెమ్మని ప్రార్ధించితిని.

ప్రార్ధనలో గడిపి, పరిశుద్ధ లేఖనాలను ఎత్తిపట్టుకొని ప్రత్యేక అవసరతలను గూర్చి అడుగుము. కొన్నిసార్లు నీ మనస్సు అనేక ఆలోచనలతో పరిగెడుతున్నప్పుడు నీవు కేంద్రీంపబడునంతవరకు ఒక గంట సమయం వెచ్చించు. ఒకసారి కేంద్రీకరించబడిన తరువాత శక్తితోను, విశ్వాసముతోను ప్రార్ధించుము. నీ ప్రార్థనలకు జవాబు వచ్చుట చూచెదవు. గనుక మనస్సు కేంద్రీకరించు ప్రార్ధనలు ప్రార్ధించు, ఆ లక్ష్యం ఒక గంట వరకు మాత్రమే కాదు. ఆ ప్రార్ధన విజయవంతమైనంతవరకు ప్రార్థించుము.



ఒక గంట వరకు ప్రార్ధనలో కేంద్రీకరింపబడుటకు అవసరమైన పరికరం ఇక్కడ ఇవ్వబడింది. దీనిని "ప్రత్యక్ష గుడారపు ప్రార్ధన" అందురు. పాత నిబంధనలో ప్రత్యక్షగుడారములోని ప్రతి వస్తువు ప్రార్ధనకు స్థానముగా ఉన్నది. ఈ విధముగా ప్రార్థించుట



వలన ఇది శరీరమును క్రమశిక్షణలో ఉంచి, దేవుని చిత్తానికి అప్పగించుకోవచ్చును.

1. ఇత్తడి బలిపీఠము(10 ని॥లు): సిలువపై ఆయన నీ కొరకు చేసిన త్యాగమును బట్టి వందనములు చెల్లించుము. అన్నింటినీ జరిగించిన సిలువ నీ జీవితములో కార్యములు జరిగించునని ప్రార్థించి, సమ్మతింపుము.

2. ఇత్తడి గంగాళము(10 ని॥లు): పరిశుద్ధాత్మ ద్వారా మరియు దేవుని వాక్యం ద్వారా నిన్ను నీవే పరీక్షించుకొనుము. దేవుని నీ తప్పులను, బలహీనతలను మరియు పాపములను చూపుమని అడుగుమ. ఆపై ఒక్కొక్క దాని విషయమై పశ్చాత్తాపడి, పరిశుభ్రముగా కడుగుమని దేవునినడుగుము.

3. దీప స్తంభము (10ని॥లు) : పరిశుద్ధాత్మ వచ్చి, నిన్ను కదిలించుటకు ఆయనను అనుమతించుము. తొమ్మిది రకాలైన ఆత్మ ఫలములను గూర్చి ప్రార్థించి, అవన్ని నీ జీవితములో వృద్ధి పొందుటకు ప్రార్థించుము. అవి నీ పరిచర్యలో ఉండుటకు ఆయన సహాయమును అడుగుము. మరియు బాషలతో మాట్లాడుము.

4. రొట్టెల బల్ల (10ని॥లు): నీ జీవితములో బలమును మరియు ఆశీర్వాదము ఉండునట్లు బైబిలు నుండి మూడు లేదా నాలుగు వచనములు చదివి, నీ జీవితంలో వాటిని అన్వయించుకొని ప్రతీ వాగ్ధానమును ఒప్పుకొనుము. "విశ్వాసపు ఒప్పుకోలు"గా ప్రార్థించుటకు ఇది గొప్ప అవకాశం.

5. ధూప వేదిక (10ని॥లు): వివిధ రకాలైన స్తుతుల ద్వారా (తౌదా, యదా, బారాక్ మొదలగునవి) ఆయనను కొనియాడి, అనేక పేర్లు మరియు (టైటిల్స్) ముఖ్య పేర్లు ఉపయోగించి ఆయనకు మహిమ చెల్లించుడి.

6. దేవుని నిబంధన మందసము (10ని॥లు) : ప్రతీ ప్రార్ధనా విన్నపమునకు వాక్యమును అనుసంధానించి, ప్రత్యేక అవసరతల నిమిత్తం స్పష్టముగా అడుగవలెను. ప్రతి పరిస్థితి నందు దేవుని స్తుతించుటకు సిద్ధముగా నుండుము.

యాకోబు 5:16-18

16. నీతిమంతుని విజ్ఞాపన మన:పూర్వకమైనదై బహుబలము గలదై యుండును.

17. ఏలియా మనవంటి స్వభావము గల మనుష్యుడే; వర్షింపకుండునట్లు అతడు ఆసక్తితో ప్రార్ధన చేయగా మూడున్నర సంవత్సరముల వరకు భూమిమీద వర్షింపలేదు.

18. అతడు మరల ప్రార్ధన చేయగా ఆకాశము వర్షమిచ్చెను, భూమి తన ఫలము ఇచ్చెను.

## బైబిలు చదువుటకు కూర్చొనుము



దేవుని సన్నిధిలో వేర్వేరు పద్ధతులలో ఒక గంట గడుపుటకు, ఆయన సన్నిధిలో ఆనందించు వివిధ రకాల ప్రార్ధనలు బైబిలునందు కనుగొనగలము. లిఖితముగా పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనలలో వందల కొలది ప్రార్ధనలు ఇమిడియున్నవి.

మరియు నీవు సమయమును వెచ్చించి, దేవుడు నీతో మాటలాడిన లేఖన భాగములను ధ్యానించి, దేవుని వాక్యపులోతులోనికి వెళ్ళుము. నేను ప్రసంగించుటకు ముందు ప్రార్ధనలో సమయం గడిపి, దేవుని వాక్యమును ధ్యానించుటకు ఇష్టపడతాను. ఈ వాక్యం నాకు ఏమని బోధిస్తుంది? లేదా "దేవా, నీ జ్ఞానమును నాకు ప్రత్యక్షపరుచుము, నిన్ను గూర్చి ఇంకా ఎక్కువగా తెలుసుకోవాలని ఉంది". అని ప్రభువును అడుగుతాను. గుర్తుంచుకొనవలసిన విషయం ఏదనగా–బైబిలు చదవడం నీ స్వంత సమయములో జరుగవచ్చు. కానీ, లేఖనాలతో ప్రార్ధించడం మరియు దేవుని వాక్యం ప్రసంగించడం ఎక్కువసేపు జరిగించినచో విజయాలను రెట్టింపుజేసి, ప్రార్ధనలకు జవాబులను తీసుకుని వచ్చును.

ఎఫెసీ 6:17-18

17. మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గమును ధరించుకొనుడి.

18. ఆత్మవలన ప్రతి సమయమునందును, ప్రతి విధమైన ప్రార్ధనను, విజ్ఞాపనను చేయుచు, ఆ విషయమై సమస్త పరిశుద్ధుల నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపన చేయుచు మెలకువగా ఉండుడి. రోమా 10:17

"కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును". హెబ్రీ 4:12

"ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై, బలముగలదై, రెండంచులు గల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళను, మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను, ఆలోచనలను శోధించుచున్నది".



3. ఆరాధించుటకు సమయము తీసుకొనుము

ఆరాధన అనునది దేవుని కొరకు నీకున్న ప్రేమాగ్నిని బలపరచి ఉంచు ప్రార్ధన వంటిది. దేవునికొరకు నీ హృదయమును వ్యక్తపరచు సంగీతమును ఎంచుకొని, నీ హృదయాంతరంగము నుండి దేవునికొరకు పాడుము. దేవుని ప్రసన్నత మునుపు నీ సంఘములో ఉన్నప్పటి కంటే ఎక్కువగా, నీ గదిని నింపుట ఆరంభించును. సంగీతముతో ఆరాధనతో ప్రార్ధనను ప్రారంభించుట ద్వారా నీ హృదయము ప్రభువుపై కేంద్రీకరించబడుటకు మార్గము కలుగును.

నీ హృదయముతో ఆత్మలో పాడి, దేవుడు నీ ద్వారా మాట్లాడుటకు ఆయనను అనుమతించుము.

మరియు, ప్రవచించుట మొదలుపెట్టుము లేక ఆత్మ నిన్ను నడిపించునంతగా తెలివి మరియు జ్ఞానపు మాటలు మాటలాడుము. నీ ఆరాధన సమయములలో నిన్ను ఆశీర్వదించాలని దేవుడు ఆశించుచున్నాడు. నీవు సంఘములో సేవకునితో, ఆరాధన నడిపించు వ్యక్తితో ఉన్నట్లు నిన్ను నీవే ప్రోత్సాహపరచుకొనుము. నీ జీవితములో భాషలు మాట్లాడి, ఆశీర్వదించబడుటకు దేవుడు నిన్ను వాడుకొనును.



యోహాను 4:23-24

23. అయితే యథార్థముగా ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను, తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చేయున్నది; తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు.


24. దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాదింపవలెను.

## నిన్ను నీవే దేవునికి కనుపరుచుకొనుము.

ధ్యాన సమయమును ఎక్కువగా కలిగియుండుటకు ప్రాముఖ్యమైన భాగమేదనగా దేవుని వాక్యమును చదువుట. 2 తిమోతి 2:15లో పరిశుద్ధ గ్రంథము "దేవునియెదుట యోగ్యునిగానూ, సిగ్గుపడనక్కరలేని పనివానిగానూ, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగానూ నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడుము". ప్రతీ విశ్వాసి మరియు నిజమైన శిష్యుడు ప్రతీదినం దేవుని వాక్యం చదివి, ధ్యానించు సమయం తప్పక కలిగియుండవలెను.

నీ పరిశుద్ధ గ్రంథమును పూర్తిగా తెలుసుకొనుటకు గొప్ప మార్గమేదనగా బైబిల్ రీడింగ్ ప్రోగ్రామ్‌ను అనుసరించుటయే! సంవత్సరములో బైబిలును పూర్తిగా ముగించు ప్రణాళికను కలిగియుండుట మంచిది. ప్రతీదినం పాత మరియు క్రొత్త నిబంధన నుండి కొంత భాగమును చదువుము. ఆలాగు చేసిన యెడల సంవత్సరములో బైబిలును పూర్తిగా ముగించుదువు.

బైబిలు రీడింగ్ ప్రోగ్రామ్‌ను నీవు సరిగా అనుసరించనియెడల, నీవు ఒకేసారి పుస్తకమును పూర్తిగా ముగించాలని ఆశించినయెడల, దానిని ముగించు సామర్థ్యత కలిగియున్న యెడల పరిచయమున్న వచనములను చదివి, సంధర్భము లేకుండా ఒక పుస్తకంలో నుండి మరియొక్క పుస్తకములోనికి దాటివేయుటకంటే ఒక పుస్తకమును పూర్తిగా ముగించుట మంచిది.



బైబిలు ధ్యానించుటలో ఉన్న సంతోషమును అనుభవించుటకు మరియొక్క గొప్ప మార్గమేదనగా - నీవు చదువుచుండగనే వాటి సంక్షిప్త సారాంశమును ఒకచోట వ్రాసిపెట్టుకొనుము. ఇందువలన ఇది నీవు సేకరించిన సమాచారమును క్రమములో పెట్టుటకు, మరియు జ్ఞాపకముంచుకొనుటకు వీలుగా ఉండును. మరియు దేవుని వాక్యమును ఇతరులతో పంచుకొనునప్పుడు ఈ సంక్షిప్త వివరణ నీకు సహాయకరముగా ఉండును.

మరియు బైబిలు వాంగ్మూల పరికరముల ద్వారా బైబిలు చదువుటకు ఇష్టపడుము. అవి బైబిలు వాఖ్యానములు, నిఘంటువులు మరియు (లెక్సికన్) అకారాది పట్టికలు. బైబిలును చదువుటకు ముందు వీటిని చదువవుగానీ, ఓ అధ్యాయం చదివిన తరువాత ఈ పరికరములు వాక్యభాగములో ఉన్న జ్ఞానమంతటినీ బయటికి తెచ్చుటకు ఉపయోగపడును.

నిఘంటువు పదమును నిర్వచించుటకును మరియు ఆ పదము ఎన్ని రకాలుగా ఉపయోగించబడునో బోధించును. వాఖ్యానములు బైబిల్ పండితులకు ఆ అధ్యాయంపై ఇచ్చిన వాఖ్యానం మరియు వివరణలను ఇచ్చును. బైబిలు బాషల నుండి, ప్రపంచ చరిత్ర మరియు బైబిలు కాలములో ఉన్న సంస్కృతి మొదలగు వాటిని చదివి, వాటినుండి సేకరిస్తారు. అకారాది పట్టికలు అనునవి బైబిలు మూలభాషలకు నిఘంటువులు. గ్రీకు మరియు హిబ్రూ పదములను వివరించుటకు కొన్ని ఇంగ్లీషు పదములను ఎందుకు వాడిరో తెలియజేయుటకు సరియైన సాధనములుగా లెక్సికన్లు ఉపయోగపడును. దేవుని వాక్యమును మాట్లాడిన మూలభాషలు హిబ్రూ మరియు గ్రీకు యొక్క సాటిలేని వర్ణాలంకారమును నీవు చూచెదవు.

గనుక ప్రతీరోజు ఒంటరిగా దేవుని ప్రార్థించుటకు గంట సమయం గడిపి, దానికి



మరో 30 నుండి 60 నిమిషాలు బైబిలు చదువుటకు కేటాయించుము. నీ జీవితం మునుపు ఉండినట్లు ఇక ఉండదు.

2 తిమోతి 3:16,17

దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది.

ప్రశ్నలు:


1. క్రైస్తవుడు ప్రతీదినం ప్రార్థనలో ఒక గంట ప్రభువుతో ఎందుకు గడపవలెను?
2. ప్రజలు సినిమా చూచుటకు సుళువుగా రెండు గంటల సేపు గడిపి, ప్రార్థనలో ఒక గంట గడుపుటకు ఎందుకు కష్టపడుతున్నారో కొన్ని కారణములు తెలుపుము.
3. సుళువుగా మరియు ప్రభావవంతముగా ప్రార్థనలో ఒక గంట గడుపుటకు మూడు పద్ధతులు లేదా మార్గములను పేర్కొని, వివరించుము.
4. దినమునకు ప్రార్థనలో ఎంత సమయమును గడుపుదువు? నీ సమయమును వెచ్చించుటకు నీవు చేయబోవు మార్పులను వివరించుము.
5. ప్రతీదినం బైబిలు చదువుట ఎందుకు ప్రాముఖ్యమైనది?
6. బైబిలును మరింత సమాచారవంతంగా చదువుటకు నీవు ఉపయోగించు పరికరములేవి?
7. నీవు ఎంత తరచుగా బైబిలు చదువుదువు? ఉపయోగించు పరికరములేవి?
8. కొలమానముపై 1 నుండి 10 వరకు ఉన్నవి. 10 ఉత్తమమైనదియు, 1 పనికిరానిదైయున్నది. నీ ధ్యానసమయమును ఏ విధముగా కొలిచెదవు? దానిని 10 వ సంఖ్యకు తెచ్చుటకు నీవు చేయు మార్పులేవి?

# పాఠం -8

## దాతృత్వ శైలి కలిగిన శిష్యులు

### తండ్రియైన దేవుడు ఇచ్చువాడు

దేవుని గుణగణములలో దేవుని ప్రేమను ఎన్నుకొనిన యెడల, అది భూమిమీద సులభముగా దృష్టించునదైయున్నది. నేను దాతృత్వ గుణమును ఎన్నుకొనెదను ఎందుకనగా దేవుడు ఇచ్చువాడైయున్నాడు (దయచేయువాడైయున్నాడు).



దేవుడు భూమిని సృజించి మానవునికిచ్చెను. ఆయన అవ్వను సృజించి ఆదాముకిచ్చెను. జంతువులను మరియు తోటను సృజించి మానవునికిచ్చెను. ఆయన మానవునికి ఐదు జ్ఞానేంద్రియములనిచ్చెను. అవి: స్పర్శ, రుచి, వాసన, వినుట మరియు చూచుట ఆయన మానవునికి స్వచిత్తమునిచ్చెను మరియు ప్రాణాత్మలనిచ్చెను. చివరికి మానవుడు ఆయనకు విరుద్ధముగా పాపము చేసినప్పటికీ వారికి వస్త్రములనిచ్చి వారికొరకు బలినిచ్చెను (రక్తము చిందించెను).

పాతనిబంధన అంతటిలోనూ దేవుడు ఇచ్చువాడైయుండెను ఆయన కయీనుకు జీవితములో రెండు అవకాశములనిచ్చెను. ఆయన తన తీర్పును గూర్చిన హెచ్చరిక మరియు ఓడను నిర్మించుటకు గల సామర్థ్యము నోవాహునకిచ్చెను. మరియు నూతన ప్రపంచమును నోవహు పిల్లలకు ఇచ్చెను.

దేవుడు అబ్రహామును పిలచి కుమారునికి మరియు"అనేక జనములకు తండ్రి'' అని బిరుదునిచ్చెను. దేవుడు ఇశ్రాయేలు దేశం పండ్రెండు గోత్రములను కలిగియుండునట్లు, యాకోబునకు పండ్రెండు మంది కుమారులనిచ్చెను. ఐగుప్తులో అధికారియగుటకు కలల భావమును చెప్పు సామర్థ్యమును ఆయన యోసేపుకిచ్చెను. అద్భుతములు జరిగించి,



ఇశ్రాయేలు జనాంగమును స్వతంత్ర దేశమునకు నడిపించు సామర్థ్యమును ఆయన మోషేకు ఇచ్చెను. ఆయన ఇశ్రాయేలీయులకు ఐగుప్తు సంపదను, మరణపు దూత నుండి సంరక్షణను ఇచ్చెను. ఆయన వారికి బండనుండి నీరు, అరణ్యంలో మన్నా, పగలు మేఘ స్తంభం, రాత్రి అగ్ని స్థంబమును ఇచ్చెను. ఆయన ప్రసన్నత ప్రత్యక్షగుడారములో నివసించునట్లు, ఆయన ధర్మశాస్త్రమును వారికిచ్చెను. ఆయన వారి పాపములన్నిటికీ క్షమాపణను, శత్రువులందరిపై విజయమును కలుగజేసెను.

ఆయన ఇశ్రాయేలీయులకు పాలు, తేనెలు ప్రవహించు వాగ్ధాన దేశమును మరియు వారి శత్రువులందరి యొద్ద నుండి సంరక్షణను ఇచ్చెను. ఇశ్రాయేలీయులు పాపము చేసి, దేవుని నిబంధనలను మీరినప్పటికీ, ఆయన వారిని నడిపించుటకు ప్రవక్తలను మరియు దేవుని భయం కలిగిన రాజులనిచ్చెను. వారు పశ్చాత్తాపపడినప్పుడు వారిని క్షమించెను. వారు ఇంకనూ ఎక్కువగా పాపము చేసినప్పుడు, వారి విమోచకునిగా మరియు లోకరక్షకునిగా ఉండుటకు తన కుమారుని పంపెను.

యాకోబు 1:17


శ్రేష్ఠమైన ప్రతి యీవియు, సంపూర్ణమైన ప్రతి వరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రియొద్దనుండి వచ్చును. ఆయనయందు ఏ చంచలత్వమైను, గమనాగమనముల వలన కలుగు ఏ ఛాయయైనను లేదు.

దేవుని కుమారుడైన యేసు దయచేయువాడు / ఇచ్చువాడు.

యేసు భూమిమీదకు వచ్చి, నడచినప్పుడు ఆయన తండ్రివలె ఇచ్చువాడైయున్నాడు. పెండ్లి విందులో అతిథులు ఉత్సాహించునట్లు యేసు ద్రాక్షారసమునిచ్చెను. ఆయన 5000 మంది సొమ్మసిల్లిపోకుండునట్లు వారికి తినుటకు రొట్టె, చేపలనిచ్చెను. ఆయన తన మూడు సంవత్సరముల జీవిత కాలమును, మానవాళికై వారి అవసరతలో అన్ని రకాలుగా వారికి సేవ చేయుటకిచ్చెను.

ఆయన, అనారోగ్యముగా ఉండి, సహాయము కోరువారినందరినీ, స్వస్థపరచెను. గ్రుడ్డివాడైన బర్తిమయినకు చూపునిచ్చెను, పదిమంది కుష్ఠురోగులకు స్వస్థతనిచ్చెను, అడుక్కునే వ్యక్తికి శారీరక ఆరోగ్యమునిచ్చెను, లాజరు జీవించుటక ఆయన మరియొక అవకాశమునిచ్చెను, 12 సం॥ల నుండి రక్తస్రావము కలిగిన స్త్రీకి విడుదలనిచ్చెను.

యేసు - దయ్యములచే బాధింపబడు వారికందరికీ విడుదలనొసగెను. సేన అను దయ్యములు పట్టిన వ్యక్తికి విడుదలను, నిమ్మళమైన మనస్సును ఇచ్చెను. దుర్మాత వలన కలిగిన వృద్ధురాలి వెన్నునొప్పికి స్వస్థతనిచ్చెను. తనంతట తాను అగ్నిలో పడజేయు దయ్యము పట్టిన యౌవనస్థునికి ఆరోగ్యకరమైన ఆత్మనిచ్చెను. దయ్యముచే బాధింపడు వారికి స్వతంత్రము నిచ్చుటకు యేసు ఇష్టపడెను.



యేసు ఎవ్వరూ, ఎన్నడూ చేయని కార్యము చేసెను. ఆయన లోకపాపముల కొరకు, పాపము లేని, పరిపూర్ణమైన తన జీవితమును బలిగా అర్పించెను. కొరడాలతో కొట్టబడుటకు తన శరీరమునిచ్చెను. గ్రుద్దబడుటకు ఉమ్మివేయుటకు తన ముఖమును, మేకులు కొట్టుటకు తన కాళ్ళు, చేతులును, ముళ్ళతో దిగగొట్టబడుటకు తన నుదురును (తలను) సర్వమానవాళి పాపముల క్షమాపణ నిమిత్తం భూమిపై తన రక్తమును ధారపోసెను. అందరును నిత్యజీవము పొందవలెనని యేసు తన జీవితమును అర్పించెను.

యేసు లోకమునకు పండ్రెండు మంది అపోస్తలుల మీద కట్టబడిన సంఘమునిచ్చెను. ఆయన సంఘమునకు 2000 సం॥ల కంటే ఎక్కువ కాలం, వ్యతిరేకతలు లేకుండా నశించిపోకుండా భద్రపరచబడిన పరిశుద్ధ గ్రంధమును ఇచ్చెను. దైవత్వములో మూడవ వ్యక్తి అయిన పరిశుద్ధాత్ముని దయచేసెను.

రోమా 5:15-17

15. అయితే అపరాధము కలిగినట్లు కృపావరము కలుగలేదు. ఎట్లనగా, ఒకని అపరాధము వలన అనేకులు చనిపోయిన యెడల మరి యెక్కువగా దేవుని కృపయు, యేసుక్రీస్తను ఒక మనుష్యుని కృపచేతనైన దానమును, అనేకులకు విస్తరించెను.

16. మరియు పాపము చేసిన యొకని వలన శిక్షావిధి కలిగినట్లు ఆ దానము కలుగలేదు. ఏలయనగా తీర్పు ఒక్క అపరాధమూలగా వచ్చినదై మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుటకు కారణమాయెను.



17. మరణము ఒకని అపరాధమూలమున వచ్చినదై, ఆ యొకని ద్వారానే యేలిన యెడల కృపాబాహుళ్యమును నీతిదానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తను ఒకని ద్వారానే యేలుదురు.

## పరిశుద్ధాత్మ దేవుడు దయచేయువాడు.

మనుష్యులందరికీ యీవులు (వరములు) నిచ్చుటకు పరిశుద్ధాత్మ భూమి మీదకి వచ్చెను. పాపులు పాపమును గూర్చి పశ్చాత్తమునంది రక్షింపబడునట్లు పరిశుద్ధాత్మ ఒప్పుకోలును దయచేయును, యేసు నామమున మొఱపెట్టు వారికందరికీ, నూతన ఆత్మ జననమును దయ చేయును మరియు విశ్వాసులందరు మనస్సునందు మార్పు నొంది, నూతన మనస్సు గలిగి, దేవుని దయా జీవితం కలిగి జీవించినట్లు, ప్రతిదినం రూపాంతరమును, పవిత్రతను ఇచ్చును. అదియేగాక ఆయన ప్రతి విశ్వాసికి సంపూర్ణ ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళత్వము, మంచితనము, విశ్వాసము సాత్వీకము మరియు ఆశానిగ్రహము నిచ్చును.



ఆయన - తన వాక్యమును, వ్రాయుటకు, అనేకుల చేత చదువబడుటకు ఆదిసంఘమునకు తన వాక్కునిచ్చెను. మరియు ఆయన - 2000 సం॥ల నుండి దేవుని వాక్యం అందరికీ అందుబాటులో ఉండుటకు గానూ వారు సరిగా ఉపయోగించి, భద్రపరచుటకు వారికి సామర్థ్యమునిచ్చెను.

అపోస్తలులు అధికారముతో సువార్త ప్రకటించుటకును, రోగులను స్వస్థపరచుటకు, చనిపోయినవారిని లేపుటకు, మరియు దయ్యములను వెళ్ళగొట్టుటకు యేసు మీద ఉన్న అభిషేకమునే అపోస్తలులకిచ్చెను. ఆయన తొమ్మిది ఆత్మీయ వరములను, అన్య భాషలు మాట్లాడే నిదర్శనము (ఋజువు)తో సహా సంఘమునకిచ్చెను. మరియు పెంతకొస్తు దినము మొదలుకొని, ఇంకనూ యేసుని శక్తి మరియు ఆత్మీయ వరములనందు విశ్వాసముంచు వారికందరికీ ఆయన ఇచ్చుచున్నాడు.

బాధింపబడిన హృదయం గల ప్రతి విశ్వాసికి ఆయన ఆదరణను తెచ్చును. దేవుని జ్ఞానం అడుగువారికందరికీ, ఆయన జ్ఞానమును తెచ్చును. మరియు తండ్రి కుమారుడు ఎల్లప్పుడూ తమతోనే ఉన్నారని వారు తెలుసుకొనునట్లు దేవుని సన్నిధిని ప్రజలకిచ్చును.

1 కొరింథీ 12:7-11

7. అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది.

8. ఏలాగనగా, ఒకనికి ఆత్మ మూలముగా బుద్ధి వాక్యమును, మరియొకనికి ఆ ఆత్మననుసరించిన జ్ఞాన వాక్యమును.

9. మరియొకనికి ఆ ఆత్మవలననే విశ్వాసమును మరియొకనికి ఆ ఒక్క ఆత్మ వలననే స్వస్థపరచు వరములను

10. మరియొకనికి అద్భుత కార్యములను చేయు శక్తియు, మరియొకనికి ప్రవచన వరమును, మరియొకనికి ఆత్మల వివేచనయు, మరియొకనికి నానావిధ భాషలును, మరియొకనికి భాష అర్థము చెప్పు శక్తియు అనుగ్రహింపబడియున్నవి.

11. అయినను వీటన్నిటినీ ఆ ఆత్మయొకడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా పంచి యిచ్చుచూ కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు.

## నీవు ఇచ్చువాడవా లేక తీసుకొనువాడవా?



దేవుని గొప్ప దాతృత్వ ప్రసిద్ధి నీకు జ్ఞాపకము చేయబడినది కావున సమాధానం చెప్పవలసిన ప్రశ్న ఏదనగా - నీవు ఇచ్చువాడవా లేక తీసుకొనువాడవా? దయచేసి నీయంతట నీవే నిజాయితీగా సమాధానమీయుము. సమాధానం నీ "కల్పితములు" లేదా నీ "ఉద్దేశము"ల మీద ఆధారపడి ఉండక "ప్రస్తుత క్రియలు" మరియు "గతంలో నమోదు చేసిన క్రియలు" పై ఆధారపడియుండవలెను.



నీవు దశమభాగం ఇచ్చువాడవా? నీకు వచ్చు సంపాదనంతటలోపదిశాతం దేవునికి ఇవ్వనియెడల, నీవు తీసుకొనువాడవు మాత్రమే! దేవుని యొద్ద దొంగిలు నీవు ఇచ్చువాడవని నీకు నీవే ఏల తీర్మానించుకొందువు? ఇచ్చువానిగా ఉండుటకు, నీవు తప్పక దశమభాగము ఇచ్చువాడవై యుండవలెను.

మలాకీ 3:8-12

8. మానవుడు దేవునియొద్ద దొంగిలునా? అయితే మీరు నా యొద్ద దొంగిలితిరి; దేని విషయములో మేము నీ యొద్ద దొంగిలితిమని మీరందురు. పదియవ భాగమును ప్రతిష్ఠితార్పణలను ఇయ్యక దొంగిలితిరి.

9. ఈ జనులందరును నా యొద్ద దొంగిలుచునేయున్నారు, మీరు శాపగ్రస్తులైయున్నారు.

10. నా మందిరములో ఆహారముండునట్లు పదియవ భాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీని చేసి, మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు.

11. మీ పంటను తినివేయు పురుగులను నేను గద్దించెదను. అది మీ భూమి పంటను నాశనము చేయవు, మీ ద్రాక్ష చెట్లు అకాల ఫలములను రాల్పకయుండునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు.

12. అప్పుడు ఆనందకరమైన దేశములో మీరు నివసింతురు గనుక అన్యజనులందరును మిమ్మును ధన్యులందురని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు.

ఇచ్చువానిగా నీ మొదటి బాధ్యత ఏదనగా, నీ దశమభాగములు, కానుకలు, దేవునికి ఇచ్చువానిగా ఉండవలెను. నీ దశమ భాగములను చిరునవ్వుతో కూడిన ముఖముతో దేవునికి ఇవ్వవలెను. ఎందుకనగా, ఆయన నీకు చేసినదంతయు సరిపోల్చుకొని, అర్థం చేసుకొనినదేమనగా, నీ జీవితములో దేవున్ని సముద్రమంత ఆశీర్వాదములతో పోల్చినపుడు దశమభాగం నీటి చుక్కవంటిది.

నీవు కానుకలు ఇస్తున్నావా? నీవు దాతృత్వముగా కానుకలను మిషనరీలకు, సువార్తికులకు, బయటకు వెళ్ళి సువార్త ప్రకటించువారికి, పేదలకు నీ చుట్టూ బాధింపబడియున్నవారికి ఇచ్చినయెడల నీవు చర్య తీసుకొనువాడవు. ఆర్థిక అవసరతలలో నున్నవారితో చురుకుగా నీవు పంచుకొనినయెడల, నీక నీవే ఇచ్చువానిగా ఎలా పిలచుకొందువు?

దశమభాగములను, కానుకలను ఇవ్వలేనని నీవనుకొనవచ్చును కానీ, నిజ సత్యమేమనగా, ఇవ్వకుండా ఉండుటకు సిద్దపడుదువు. తమ దశమబాగములు మరియు కానుకలు ఇవ్వని వారిని గూర్చి దేవుడు ఎంత చింతించెనో పరిశుద్ధ గ్రంథము స్పష్టముగా విశదపరచుచున్నది.

సంఘమునకు నీ దశమభాగములను, కానుకలను ఇవ్వవలెనని బోధించు వివిధ లేఖనముల జాబితా ఇక్కడ ఇవ్వబడినది దయచేసి ప్రార్థనాపూర్వకముగా ఈ లేఖనములు చదివి, దేవుడు తన మార్గములను బోధించునట్లు ఆయనను అనమతించుము. ఈ మాటలు “అత్యాశగల పరిచారకుల'' మాటలుగా కాక దాతృత్వము కలిగిన గొప్ప దేవుని మాటలని జ్ఞాపకముంచుకొనుము.

నీ దశమ భాగమంతయు ఇచ్చుటకు గల లేఖనములు

1. మలాకీ 3:8-12

10. నా మందిరములోని ఆహారముండునట్లు పదియవభాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొని రండి; దీని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు.

పాత నిబంధన గ్రంథములోని లేఖనములు, దశమ భాగమంతయు దేవునికే ఇవ్వాలని సరళముగా బోధించుచున్నవి. ఒక వ్యక్తి తన దశమభాగమును అన్ని కోతలు కోసిన తరువాత వచ్చు (మిగిలిన) సొమ్ము కాక మొత్తమును ఇవ్వవలెనని నమ్ముచున్నాను. అనగా పన్నులు కట్టిన తరువాత మిగిలిన సొమ్మును కాక, పన్నులు చెల్లించక ముందు ఉండిన దానిలో నుండి దశమభాగమును తీయవలెను.

ప్రభుత్వం ''మొదటి కోత''గా కొంత తీసుకుంటుంది గనుకనే దశమ



భాగమంతయు దేవుడు తీసుకొనుటలేదు. నీ రాబడి అంతటిలో 10% దశమభాగం అనునది ఆయన నుండి మరిన్ని ఆశీర్వాదములు పొందుటకు, ప్రభువుకు విధేయత చూపుటయైయున్నది.

2. ఆదికాండము 14:18-20

18. మరియు షాలేము రాజైన మెల్కీసెదెకు రొట్టెను, ద్రాక్షారసమును తీసుకొనివచ్చెను. అతడు సర్వోన్నతుడగు దేవునికి యాజకుడు.

19. అప్పుడతడు అబ్రహామును ఆశీర్వదించి - ఆకాశమునకు భూమికిని సృష్టికర్తయును సర్వోన్నతుడునైన దేవుని వలన అబ్రాము ఆశీర్వదింపబడును గాక అనియు.

20. నీ శత్రువులను నీ చేతికప్పగించిన సర్వోన్నతుడగు దేవుడు స్తుతింపబడును గాక అనియు చెప్పెను. అప్పుడతడు అన్నిటిలో ఇతనికి పదియవవంతు ఇచ్చెను.

తరువాతి కాలములో అబ్రాహాముగా పిలువబడిన అబ్రాహాము తన సంపద అంతటిలో పదియవ వంతును మెల్కీసెదకుకు ఇచ్చినట్లు మనము చూచుచున్నాము. మొదటిగా, దశమభాగం మోషే ధర్మశాస్త్రము కంటే ముందుగా ఉండెనని బోధించుచున్నది. ఆ విధంగా మోషే ధర్మశాస్త్రము తరువాతనూ నిలిచెను. రెండవదిగా దశమభాగము సంఘము లేదా సేవకుని వలె దేవుని ప్రతినిధులుగా నుండు ప్రజలకు ఇవ్వబడినది.

3.1 కొరింధీ 16:1-2

1. పరిశుద్ధులకొరకైన చందా విషయమైతే నేను గలతీయ సంఘములకు నియమించిన ప్రకారము మీరును చేయుడి.

2. నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండా ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తనయొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను.

దేవుని పరిచర్య కొనసాగి, రోమా సామ్రాజ్యము దాటి విస్తరించునట్లు, విశ్వాసులు తమ ఆదాయములో వారి దశమభాగమును ప్రక్కన ఉంచవలెనని పౌలు బోధించెను. కాబట్టి ప్రతీ విశ్వాసి, ప్రతీ సంఘములో పరిచర్య కొనసాగునట్లు అతడు లేక ఆమె సంఘమునకు దశమభాగమియ్యవలెను.

4. అపో॥కా॥ 5:1-11

1. అననీయ అను ఒక మనుష్యుడు తన భార్యయైన సప్పీరాతో ఏకమై పొలమమ్మెను.

2. భార్య యెరుకనే వాడు దాని వెలలో కొంత దాచుకొని కొంత తెచ్చి అపోస్తలుల పాదముల యొద్ద పెట్టెను.



3. అప్పుడు పేతురు - అననీయా, నీ భూమి వెలలో కొంత దాచుకొని పరిశుద్ధాత్మను మోసపుచ్చుటకు సాతాను ఎందుకు నీ హృదయమును ప్రేరేపించెను?

4. అది నీయొద్ద నున్నప్పుడు నీదే గదా? అమ్మిన పిమ్మట అది నీ వశమై యుండలేదా? ఎందుకు ఈ సంగతి నీ హృదయములో ఉద్దేశించుకొన్నావు? నీవు మనుష్యులతో కాదు దేవునితోనే అబద్ధమాడితివని వానితో చెప్పెను.

5. అననీయ యీ మాటలు వినుచునే పడి ప్రాణము విడువగా వినినవారికందరికినీ మిగుల భయము కలిగెను.

6. అప్పుడు పడుచువారు లేచి, వానిని బట్టతో చుట్టి, మోసుకొనిపోయి పాతిపెట్టిరి.

7. ఇంచుమించు మూడు గంటల సేపటికి వాని భార్య జరిగినది యెరుగక లోపలికి వచ్చెను.

8. అప్పుడు పేతురు - మీరు ఆ భూమిని ఇంతకే అమ్మితిరా నాతో చెప్పుమని ఆమెను అడిగెను. అందుకామె - అవును ఇంతకే అని చెప్పెను.

9. అందుకు పేతురు - ప్రభువు యొక్క ఆత్మను శోధించుటకు మీరెందుకు ఏకీభవించితిరి? ఇదిగో నీ పెనిమిటిని పాతిపెట్టినవారి పాదములు వాకిటనేయున్నవి; వారు నిన్నును మోసుకొని పోవుదురని ఆమెతో చెప్పెను.

10. వెంటనే ఆమె అతని పాదముల యొద్ద పడి ప్రాణము విడిచెను. ఆ పడుచువారు, లోపలికి వచ్చి, ఆమె చనిపోయినది చూచి, ఆమెను మోసుకొనిపోయి, ఆమె పెనిమిటి యొద్ద పాతిపెట్టిరి.



11. సంఘమంతటికినీ, ఈ సంగతులు వినినవారికందరికిని మిగుల భయము కలిగెను.

నూతన నిబంధనలో దంపతులు ఏవిధంగా పడి మరణించితిరో ఈ వాస్తవ గాధ తెలియజేస్తున్నది. ఎందుకనగా, వారు దేవునికి వాగ్దానము చేసిన ధనములో భాగమును పేతురుకు ఇచ్చుటలో విఫలమైరి. దేవుడు వెక్కిరించబడడు. మన దశమభాగమంతయు ఆయనకిచ్చుటలో నమ్మకముగా ఉండవలెను.

## నీ కానుకలను ఇచ్చుటకు గల లేఖనములు

దేవునికి నీ కానుకలను అర్పించుటకు నానా విధములైన మార్గములు కలవు. నీ కానుకలను మిషెనరీలకు, బయటకు వెళ్ళి సువార్త ప్రకటించువారికి, నీ సమాజములో అవసరతలో ఉన్న కుటుంబమునకు అతిథిగా వచ్చు ప్రసంగీకునికి లేదా నీ సేవకునికి మరియు సేవకులకు ఇచ్చుటకు వివిధ మార్గములతో కూడిన ఇచిన్న జాబితా ఇక్కడ ఇవ్వబడినది. కానుకలను ఇచ్చుటలో వివిధ రూపములకు అన్వయించు కొన్ని సూత్రములు ఇక్కడ ఇవ్వబడినవి.



మొదటిగా, ఎల్లప్పుడూ నీ దశమభాగమును నీ స్థానిక సంఘమునకీయుము. ఆపై నా కానుక లీయుము. వేరొకరి పరిచర్యకు స్థానమీయకుము లేదా స్థానిక సంఘము కంటే ఎక్కువగా ఇతరుల అవసరతలను చూడకుము. నీవు పోషించబడి మరియు శిష్యత్వం నేర్చుకొనిన స్థలము నీ సంఘము మరియు నీ ఆత్మీయ ఆహారము కోయు స్థలమైన నీ సంఘమునకు నీ దశమ భాగమును తప్పక ఇయ్యవలెను.

రెండవదిగా, ఒత్తిడితో లేదా చమత్కారముతో దేవునికి ఇవ్వవద్దు. నీవు ఇచ్చుటకు అక్షరాలా వేలకొలది సంస్థలు కలవు. కానీ, ప్రభువు నిన్ను అడుగువారికి మాత్రమే ఇవ్వవలెను.

ఉదాహరణకు, మా సంఘములో కానుకలు ఇచ్చుటకు మూడు పద్ధతులను కలిగియుంటిమి. మొదట మెషినరీ కొరకు, రెండవదీ బయటకు వెళ్ళి సువార్త ప్రకటించు పరిచర్యకు, మరియు మూడవది సంఘ నిర్మాణం కొరకు ఇచ్చెదము. ఒక వ్యక్తి సంఘ సభ్యునిగా కేవలం దేవుడు వారి హృదయములో ఉంచిన పరిచర్యకు మాత్రమే ఇవ్వవలెను.

దాతృత్వము కలిగియుండుట మంచిది కానీ ప్రభువు నిన్ను నడిపించు రీతిగా ఇయ్యుము. ఎన్నడూ ఒత్తిడి లేక నిర్బంధముతో నీయకుము దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ఎంతో ప్రేమించును!

మూడవదిగా తోటమాలి విత్తనములను విత్తినట్లు నీ కానుకలనియ్యుము. నీ కానుకలు "బహుమతి" అని తక్కువగా పెట్టుబడి అని ఎక్కువగా యోచించుము. నీవు ఇచ్చుటలోను మరియు నీ దైనందిన జీవితములోను ధనికునిగా నుండుటకై ప్రార్థనలో దేవుడు తన ఆశీర్వాదపు పంటను ఇచ్చునట్లు అడుగుము.

నీవు ఆశీర్వదింపబడి, గొప్ప సంపదను కలిగియుండాలని దేవుడు ఆశించుచున్నాడు. కానీ, నిన్ను ధనికునిగా చేయుటలో ఆయన ముఖ్య ఉద్దేశ్యమేదనగా - నీవు ఆయన రాజ్యములో దీవెనకరముగా కొనసాగాలి. రెండవదిగా, నీ అవసరతలు మరియు నీ కుటుంబ అవసరతల నిమిత్తం చాలినంత ధనము కలిగియుండాలి.

నీవు ఈ క్రింది లేఖన భాగములను చదవబోవుచుండగా, దేవుని ప్రార్థించి నీ కానుకలు ఎక్కడ ఇవ్వవలెనని కోరుచున్నాడో అడుగుటకు ప్రారంభించుము. నీవు మంచి పంటను కోయుటకు గానూ భూమిలో పాతిపెట్టుటకు మంచి విత్తనము నీయుమని దేవుని అడుగుము.

1. అపో॥కా॥ 4:32-35

32. విశ్వసించిన వారందరును ఏకహృదయమును, ఏకాత్మయు గలవారైయుండిరి. ఎవడును తనకు కలిగిన వాటిలో ఏదియు తనదని అనుకొనలేదు; వారికి కలిగినదంతయు వారికి సమిష్టిగా ఉండెను.

33. ఇదియుగాక అపోస్తలులు బహుబలముగా ప్రభువైన యేసు పునరుత్థానమును గూర్చి సాక్ష్యమిచ్చిరి. దైవకృప అందరియందు అధికముగా ఉండెను.

34. భూములైనను, ఇండ్లయినను కలిగినవారందరు వాటిని అమ్మి, అమ్మిన వాటి వెల తెచ్చి, అపోస్తలుల పాదముల యొద్ద పెట్టుచు వచ్చిరి.

35. వారు ప్రతివానికి వాని వాని అక్కరకొలది పంచిపెట్టిరి గనుక వారిలో ఎవనికిని కొదువలేకపోయెను.



ఆది క్రైస్తవులు ఇచ్చుటలో దాతృత్వముగల వారని ఇక్కడ మనం చూచితిమి. వారికి కలిగినదంతయు పంచిపెట్టి, ఇండ్లను అమ్మి, ఆ ధనమును సంఘమునకిచ్చిరి. ఫలితముగా వారిలో ఎవరికిని కొదువలేకపోయెను.

సంఘము నిజముగా ఆశీర్వదించబడినప్పుడు వారు ఈ రీతిగానే చెప్పుదురని నేను నమ్ముచున్నాను. "మా సంఘము పార్కింగ్ స్థలములో జలధారను కలిగియుండుట మా భాగ్యము!" లేదా "మా సేవకుడు రోల్స్ రాయ్స్ (Rolls Royce) అను వాహనమును నడుపును మరియు హెలికాప్టరులలో ఎగురును!" అని చెప్పుటకు బదులు దేవుని ఇంటిలో అవసరతలో ఉన్నవారు లేకుండునట్లు కానుకలు ఇవ్వవలెను. దేవుడు తన ఇంటిలో 'ఆతిథ్య దాత"యైయున్నాడు. ఎల్లప్పుడూ అక్కడ అందరికీ చాలినంత ఆహారమున్నది.

2. 11 కొరింథీ 9:6-7

6. కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంటకోయును, సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంటకోయును అని యీ విషయమై చెప్పవచ్చును.

7. సణుగుకొనకయు బలవంతుముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను. దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును.

ప్రభువు నీతో మాట్లాడినంత ఇయ్యుము అని ఈ వచనం బోధించుచున్నది. మనుష్యుడు చెప్పాడు గనుక ఇవ్వాలి అనుకొనకుము. దేవుడు చెప్పెను గనుకఈయుము. మరియు నీవు ఇచ్చునపుడు నీ మోముపై చిరునవ్వుతో మరియు నీ హృదయములో ఆనందముతో ఇయ్యుము ఎందుకనగా దేవుని వలె నడచుచున్నావు ఆయన గొప్ప దాతృత్వము గలవాడు!

మరియు నీవు ఇచ్చునుపుడు నీ అవసరత ప్రకారము ఇయ్యుము. నీ చేతిలో ఉన్నది నీ అవసరతను తీర్చనట్లయితే నీ విత్తనముగా దేవునికీయుము. దాతృత్వము కలిగి ఇచ్చుట, నీ రుణం, పేదరికం నుండి వైదొలగుటకు ఉత్తమ మార్గం. నీ హస్తములో ఉన్నది ప్రభువునకీయుము మరియు ఆయన హస్తములోనున్నది ఆయన నీకిచ్చును.

3.2 కొరింథీ 9:8-11

8. మరియు అన్నిటియందు ఎల్లప్పుడును మీలో మీరు సర్వసమృద్ధిగలవారై ఉత్తమమైన ప్రతికార్యము చేయుటకు దేవుడు మీ యెడల సమస్త విధములైన కృపను విస్తరింపచేయగలడు.

9. ఇందు విషయమై - అతడు వెదజల్లి దరిద్రులకిచ్చెను. అతని నీతి నిరంతరము నిలుచును అని వ్రాయబడియున్నది.

10. విత్తువానికి విత్తనమును, తినుటకు ఆహారమును దయచేయు దేవుడు మీకు విత్తనము దయచేసి, విస్తరింపచేసి, మీరు ప్రతి విషయములో పూర్ణౌదార్యభాగ్యము గల వారగునట్లు మీ నీతి ఫలములు వృద్ధి పొందించును.

11. ఇట్టి ఔదార్యము వలన మాద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లింపబడును.

నీవు సమృద్ధిగా ఇచ్చుటకు గానూ దేవుడు నిన్ను సంపన్నుని చేయవలెనని కోరుచున్నాడు. సమృద్ధిగా ఇచ్చుటకు మరియు ఆయన తన ఆశీర్వాదములను నీపై ఏ విధముగా కుమ్మరింపనైయున్నాడో చూచుటకు గానూ నిన్ను సంపన్నుని చేయుమని దేవుని అడుగుటకు ప్రారంభించుము. ఇతరులను ఆశీర్వదించువారిని దేవుడు ఆశీర్వదించగోరుచున్నాడు. నీ విత్తనములను విత్తులు ప్రారంభించి, నిన్ను సంపన్నుని చేయమని దేవునిని (అడుగుము) ప్రార్థించుము. దేవుడు ఆ కార్యము జరిగించినపుడు సమృద్ధిగా ఇచ్చుటలో నమ్మకస్థునిగా ఉండుము.

**గమనిక :** ప్రపంచ ప్రామాణికల ప్రకారం అమెరికన్లు సంపన్నమైన (ధనికులు), మేము కార్లు, ఇళ్ళులు, శుద్ధమైన నీరు, విద్య, ఆహారం, సాంకేతిక శాస్త్రం, వైద్యశాలలు కలిగియుంటిమి. నీవు అధికముగా ఖర్చు చేయుచున్నావు గనుక రుణములో ఉండుటకు బదులు ఔదార్యము కలిగి ఇచ్చునట్లు నీ ఖర్చుల లెక్కను తిరిగి పునర్నిర్మించుకొనుము!


## పేదలకు ఇచ్చుటకు గల లేఖనములు:

పరిశుద్ధ గ్రంథములో అనేక వచనములు పేదలకు ఇచ్చుటను గూర్చి బోధించుచున్నవి. ఈ వచనముల కొరకు ప్రత్యేక భాగమును తయారుచేయుట ఉత్తమమని తలచితిని.

అమెరికాలో నేడు మేము అంటురోగ వ్యాధులను బాగుచేయుటకంటే ఎక్కువగా



సినిమాల యొద్ద ఎక్కువ సమయం గడుపుచున్నాము. గృహాలు లేనివారికి వస్త్రములనిచ్చుట కంటే పెంపుడు జంతువుల మీద ఎక్కువ ఖర్చు చేయుచున్నాము. మరియు ఆకలిగొన్నవారికి ఆహారం పెట్టుట కంటే, మాకు మేమే స్థూల (భారీ) కాయులమగుటకు ఎక్కువ ధనమును వెచ్చించుచున్నాము. దేవా కరుణింపుము.



నేడు అమెరికాలో మేము ఐన్‌క్రీమ్ పై ఖర్చుపెట్టుసొమ్మును ప్రపంచంలో ఆకలిగొన్నవారిపై ఖర్చు చేసిన యెడల వారినందరినీ పోషించవచ్చును. ప్రతి 6 బిలియన్ల ప్రజలకు ఒక మిలియన్ డాలర్లు ఇచ్చుటకు ప్రపంచంలో చాలినంత సంపద ఉంది.

మన సమస్య డబ్బుతో కాదు. మన సమస్య మానవుని హృదయమే! అమెరికా మారడానికి నీవు మొదట మారాలి. దీనులకు (పేదలకు) మరియు బాధింపబడు వారి కొరకైన హృదయమునిమ్మని, ఈ దినం ఈ వచనములను చదువుట ఆరంభించి, దేవునినడుగుము. ఆపై అవసరతలో ఉన్న ఇతరులకు సహాయం చేయుట ద్వారా నీ హృదయమును ప్రదర్శింపుము.

1. మత్తయి 25:41-43

41. అప్పుడాయన ఎడమవైపున ఉండువారిని చూచి - శపించబడినవారలారా, నన్ను విడిచి అపవాదికిని, వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి.

42. నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టలేదు; దప్పిగొంటిని, మీరు నాకు దాహమియ్యలేదు.

43. పరదేశినై యుంటిని, మీరు నన్ను చేర్చుకొనలేదు; దిగంబరినై యుంటిని, మీరు నాకు బట్టలియ్యలేదు; రోగినై చెరసాలలో ఉంటిని, మీరు నన్ను చూడరాలేదని చెప్పును.

దీనులయొక్క అవసరతలు మనం నిర్లక్ష్యం చేసిన యెడల యేసు నుండి మనము శిక్షను అనుభవించుదుము. ఎందుకనగా ఆయన దీనులతో మరియు అవసరాలతో

నున్నవారితో గుర్తించబడెను కాబట్టి, దీనులకు ఇచ్చుటను లేదా ఇచ్చు విషయమును గంభీరముగా తీసుకొని, ఇచ్చుటలో దాతృత్వమును కలిగియుండుము.

మరియు నీవు వ్యక్తిగతముగా అవసరతలో నున్నవారిని సహాయము చేయునపుడు వారు ఆ సొమ్మును లేదా బహుమతులను మాదక ద్రవ్యముల కొరకు మరియు హానిచేయు వస్తువుల కొరకు వినియోగించకుండా యుండుటకు జ్ఞానము నేర్చుకొనుము. వారి చెడు అలవాట్లకు నీవు అధికారమియ్యకుము. వారిపై నీకు నిశ్చింత లేనియెడల దీనులకు దైవికంగా సహాయము చేయు పరిచారకుల నుండి నేర్చుకొనుము.

2. యాకోబు 1:27,

తండ్రియైన దేవునియెదుట పవిత్రమును, నిష్కళంకమునైన భక్తి యేదనగా - దిక్కులేని పిల్లలను, విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు, ఇహలోక మాలిన్యము తనకంటకుండ తన్ను తాను కాపాడుకొనుటయునే.

నిజముగా ఆత్మీయముగా ఉండుటకు ఇతరులకు సహాయము చేయవలెను. ముఖ్యముగా, ఎవరూ లేక, ఎక్కడకు వెళ్ళాలో తెలియని వారికి సహాయము చేయవలెను.

3. సామెతలు 19:17

బీదలను కనికరించువాడు యెహోవాకు అప్పిచ్చువాడు వాని ఉపకారమునకు ఆయన ప్రత్యుపకారము చేయును.

మనము బీదలకు ఇచ్చునప్పుడు దేవుడే మనకు ప్రత్యుపకారము చేయును మరియ ఆశీర్వదించును. బీదలను కటాక్షించువారికి దేవుడు ఎల్లవేళలా బహుమానమిచ్చును. నీవు ఆశీర్వదింపబడాలి మరియు బహుమానము పొందగోరిన యెడల బీదలకీయుము.

4. సామెతలు 21:13

దరిద్రుల మొఱ వినక చెవి మూసుకొనువాడు తాను మొఱ్ఱపెట్టునప్పుడు అంగీకరింపబడడు.

నీవు దీనుల మొఱ్ఱ వినక, ప్రతిస్పందిపక యుండినయెడల నీ అవసరతలో నీవు మొఱ్ఱ పెట్టినప్పుడు ఆయన నీ మొఱ్ఱ వినడు, సహాయము చేయడు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నావని అనుకొనిన యెడల దరిద్రులను కనుగొని, వారి అవసరతలను తీర్చుము.



దేవుడు నీకు ఏమి చేయవలెనని కోరుచున్నావో, దానినే వారికి చేయుము.

5. సామెతలు 28:27

బీదలకిచ్చువానికి లేమి కలుగదు కన్ను మూసుకొనువానికి బహుశాపములు కలుగును.

పరిశుద్ధ గ్రంథము ఇచ్చుట విషయమును స్పష్టముగా చెప్పుచున్నది. దరిద్రులకు నీవు సహాయము చేసిన యెడల ఆశీర్వదించబడుదువు. నీవు వారిని నిర్లక్ష్యము చేసిన యెడల శపించబడుదువు. సాకులు చెప్పి, శాపములో ఉండుట ఆపి, బీదలకు ఇచ్చి ఆశీర్వదించబడుటకు తీర్మానించుకొనుము.

## 6.1 యోహాను 3:16-18

16. ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను గనుక దీనివలన ప్రేమ ఎట్టిదని తెలిసికొనుచున్నాము. మనము కూడ సహోదరుల నిమిత్తము మన ప్రాణములను పెట్ట బద్ధులమైయున్నాము.

17. ఈ లోకపు జీవనోపాధిగలవాడై యుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతని యెడల ఎంత మాత్రమును కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ ఎలాగు నిలుచును?

18. చిన్న పిల్లలలరా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను, సత్యముతోను ప్రేమింతుము.

నీవు నిజముగా దేవుని ప్రేమించినట్లయితే, ఈ విధంగా అవసరతలో ఉన్నవారిని నీవు చూచినప్పుడు నీవు సహాయం చేయగలవు. ప్రేమను గూర్చి కేవలం మాట్లాడక, ప్రేమను చూపుము. మరియు వారి అవసరతలో వారికి సహాయము చేయుట వలన నీ ప్రేమను వారికి చూపగలవు.


## దేవుని వలె ఇచ్చువానిగా ఉండుము!

నీ పరలోకపు తండ్రివలె, దాతృత్వము కలిగి ఇచ్చువానిగా ఉండుటకు నేడే తీర్మానించుకొనుము. నీవు నీ దశమభాగములను ఇచ్చుటలో నమ్మకముగా లేనియెడల,

ఈ దినమే తీర్మానము చేసుకొని, దశమభాగం ఇచ్చువానిగా ఈ వారమే దశమభాగం ఇచ్చుట ప్రారంభించుము.

నీవు దశమభాగములకు పైగా కానుకలను ఇవ్వనియెడల నీవు సంపన్నుడవుటకు నీ ధనమును ఎక్కడ పెట్టుబడి పెట్టవలెనో దేవునిని అడుగుము. ఇచ్చుటలో దాతృత్వము కలిగినవారు ఇంకను అధికముగా ఇచ్చునట్లు, అధిక ధనము కొరకు దేవుని అడుగవలెను.

నీ ధనమును ఏ పరిచర్యకు ఇవ్వదలచియుంటివో ప్రార్థించి, తీర్మానము తీసుకొని, నీకున్న దానిలో నమ్మకముగా ఉండి, ఆరు నెలలో దేవుడు ఏమి చేయనైయుండెనో కనిపెట్టి చూడుము.



దరిద్రులను నీ దృష్టిలోనుంచుకొని, అవసరతలో నున్నవారికి సహాయము చేయుటకు మనస్సునుంచి నీ హృదయములో నేడే తీర్మానించుము.

ధనమును ప్రేమింపక, దేవుని రాజ్యము కొరకు నీ ధనమునిచ్చుటకు జ్ఞాపకముంచుకొనుము. అత్యాశ అను హృదయవైఖరిని బ్రద్దలు చేయుటకు ఉత్తమ మార్గం ఇచ్చువానిగా నుండుటయే! ఎందుకనగా, ఇతరులకు నీ ధనమును ఇచ్చునప్పుడు నీ కంటే నీ దేవుని ఎక్కువగా ప్రేమించుచున్నావని తెలియజేయుచున్నావు.

1. తిమోతి 6:10

ఎందుకనగా, ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము; కొందరు దానిని ఆశించి విశ్వాసమునుండి తొలగిపోయి నానాబాధలతో తమ్మును తామే పొడుచుకొనిరి.

నీవు ఆశీర్వదింపబడుదువు అని చెప్పు దేవుని వాక్యము సత్యమని నీవు చూచునపుడు నీవు వీటిని చేయుదువని నమ్ముచున్నాను. నీ గది పట్టజాలనంత ఆశీర్వాదములు పొందుటకు దేవుడు ఆకాశపు కిటికీలు తెరచి, పట్టజాలని ఆశీర్వాదములు కుమ్మరించును!

లూకా 6:38



క్షమించుడి, అప్పుడు మీరు క్షమింపబడుదురు, ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును. అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలవబడునని చెప్పెను.

## ప్రశ్నలు:

1. తండ్రియైన దేవుడు ఇచ్చువాడని తెలియజేయు మూడు పద్ధతులు వివరించుము?
2. కుమారుడైన దేవుడు ఇచ్చువాడని తెలియజేయు మూడు పద్ధతులు వివరించుము?
3. పరిశుద్ధాత్మ దేవుడు ఇచ్చువాడని తెలియజేయు మూడు పద్ధతులు వివరించుము?
4. మొత్తములో దశమభాగమిచ్చుట ఎందుకు ప్రాముఖ్యమైనది?
5. నీవు దశమభాగం ఇచ్చువాడవా?
6. దశమభాగమును గూర్చి బోధించి రెండు వచనములు (పాతనిబంధన నుండి ఒకటి, క్రొత్త నిబంధన నుండి ఒకటి) వివరించుము?
7. కానుకలు (అర్పణలు) ఇచ్చుట ఎందుకు ప్రాముఖ్యమైనది?
8. కానుకలు ఇచ్చునపుడు నీవు గుర్తుంచుకొనవలసిన మూడు విషయములేవి?
9. నీ కానుకలు ఎక్కడ ఇచ్చెదవు?
10. దరిద్రులకు ఇచ్చుట ఎందుకు ప్రాముఖ్యమైనది.
11. నీవు ఔదార్యము కలిగి ఇచ్చుటకు గానూ దేవుడు నిన్ను సంపన్నుని చేయునట్లు ప్రార్థించు ప్రార్థనను మూడు వచనములు ఉపయోగించి వ్రాయుము?

# పాఠం -9

# స్థానిక సంఘమును నిర్మించు శిష్యులు

## నేను ఈ సంఘమును కట్టుదును

యేసు భూమిపై ఉన్నప్పుడు రెండు భాగముల పరిచర్యను కలిగియుండెను. మొదటిది ఆయన సిలువ మరణం ద్వారా నశించుచున్నవారిని విమోచించుట మరియు రెండవదిగా ఆయన పరమునకు వెళ్ళిన తరువాత భూమి మీద ఆయన వాక్యమునకు ప్రతినిధిగా ఉండు సజీవ సంస్థను నిర్మించుట. ఈ సజీవ సంస్థ "సంఘము"గా పిలువబడియున్నది.



సంఘమునకు గ్రీకు పదము "ఎక్లీషియా" "ఎక్లీషియా" అనగా "కలసికట్టుగా కూడుకొనుటకు బయటకు పిలువబడినవారు". సంఘము లోకములోనుండి పిలువబడిన వారికి మరియు దేవుని గూర్చి తెలుసుకొనుటకు సమాజముగా కూడుకొని, ఆయన తెలియపరచు వారికి వర్తించును.

యేసు శిష్యులను తయారుచేయుటకు ప్రధాన కారణమేమనగా - వారు మొదటి సంఘముగా నుండి దేవుని వాక్యమును సర్వలోకమునకు వ్యాపింపజేయవలెను. ఒకరోజు యేసు - మనుష్య కుమారుడెవడని జనులు చెప్పుకొనుచున్నారని తన శిష్యులను అడుగగా, పేతురు తండ్రి యొద్ద నుండి ప్రత్యక్షతను పొంది, ఈ విధముగా - యేసు"క్రీస్తు" లేదా "అభిషక్తుడు" అని చెప్పెను. పేతురు చెప్పిన తరువా యేసు-

మత్తయి 16:17-19

17. సీయోను బర్‌యోనా, నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరెచే కాని నరులు నీకు బయలుపరచలేదు.

18. మరియు నీవు పేతురువు. ఈ బండమీద నా సంఘమును కట్టుదును. పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను.



19. పరలోక రాజ్యము యొక్క తాళపుచెవులు నీకిచ్చెదను, నీవు భూలోకమందు దేని బంధించుదువో, అది పరలోకమందును బంధింపబడును, భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడునని అతనితో చెప్పెను.

యేసు - తాను ఎవరో, తాను సంఘమును కట్టబోవుచున్నానని, దానిని సాతాను సయితము ఆపలేడని ప్రత్యక్షపరచెను. ద్వారములు ప్రజలను బయట ఉంచినవి. మానవుడు ఏదెను తోటలో పతనమైనప్పటినుండి, సాతానుడు ఈ భూమిపై అధికారము కలిగియుండెను. కానీ, ఇప్పుడు యేసు "క్రీస్తు" అని విశ్వసించువారందరు సాతను స్థలముపై (ప్రదేశంపై) దండెత్తి, దేవుని రాజ్యమును స్థాపించుదురు.



యేసు వచ్చి సిలువపై సాతాను క్రియలను నాశనం చేసి, ఆయన సంఘమును స్థాపించి, తన శిష్యులను సర్వలోకమునకు వెళ్ళి, మరింత మందిని శిష్యులనుగా చేయమని చెప్పెను. గనుక ఈ దినం వారిని బట్టి యేసు నామం లోకమంతటా సుపరిచితమాయెను. పరిశుద్ధ గ్రంథం ఎక్కువమందిచే చదువబడుచున్నది మరియు క్రైస్తవ్యం 8 రెట్లు వేగంగా పెరుగుచూ, జనసంఖ్య కంటే ఎక్కువగా ఉన్నది. సంఘము యొక్క ఉద్దేశ్యము ఇదియే! దేవునికి స్తోత్రం!

సంఘము 2000 (రెండు వేల) సంవత్సరముల నుండి పెరుగుచున్నది. పాతాళలోక ద్వారములు దానిని ఆపలేకపోయినవి. సాతానుడు రోమా ప్రభుత్వమును ఉపయోగించుకొని సంఘమును ఆపుటకు ప్రయత్నించెను కానీ సంఘము ముందుకు సాగినది. సాతాను సంఘములో తప్పుడు సిద్ధాంతములను ప్రవేశపెట్టి, విభాగాలు చేయ ప్రయత్నించెను కానీ పాతాళ ద్వారములు నిలువలేకపోయినవి ఎందుకనగా సంఘము అంతకంతకు ఎదిగెను.


సమాజస్వామ్య సిద్ధాంతము సంఘమును ఓడింపయత్నించెను. కానీ, సంఘము ప్రతీ సమాజస్వామ్య పరిపాలనా విధానమును బహిష్కరించెను. ఇస్లామ్ సయితము సంఘమును ఆపుటకు ప్రయత్నించెను. కానీ, నేడు క్రైస్తవ్యం పెరుగుచూ, సౌది ఆరేబియా

సూడాన్ మరియు ప్రతి ముస్లిం దేశాలలో వ్యాపించుచున్నది!

నేడు నీవును ఈ సంఘములో చేరి దేవుని శక్తితో దానిని నిర్మింపుము. యేసును గూర్చిన జ్ఞానం మరియు దేవుని వాక్యముతో సంఘమును నిర్మించుటలో తోడ్పడినపుడు పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువనేరవు. పాతాళ ద్వారములు నీ ఇంటిలో, సమాజములో, పట్టణములో లేదా దేశములో నిలువనేరవు! తన సంఘమును కట్టుదునని యేసు వాగ్దానము చేసెను!

## సార్వత్రిక మరియు స్థానిక సంఘము

సంఘమును రెండు రకాలుగా చూడగలము. మొదటిది సార్వత్రిక సంఘము "సార్వత్రిక సంఘము దేవుని ప్రేమించుటకు మరియు యేసుక్రీస్తు నిజ సంఘమును కట్టుటలో తోడ్పడుటకు పిలువబడినది. వారు వివిధ రకాలైన గుంపులకు మరియు వర్గ్గాలకు చెందినవారైనప్పటికీ, వారందరూ సార్వత్రిక సంఘములోని భాగస్తులే! వారు యేసు బోధించిన సిద్ధాంతములు మరియు ఆజ్ఞలు పట్టుకొని, వారి ప్రేమ ద్వారా ఐక్యము కలిగి యేసు క్రీస్తు పట్ల భక్తి కలిగియుందురు.



యేసు క్రీస్తు నిజసంఘముగా తీర్మానించుటకు, సంఘమునకు తప్పక అగపరచు, ప్రధాన సిద్ధాంతములేవనగా:- త్రిత్వములో ప్రత్యక్షపరచబడిన ఒకే దేవుని విశ్వసించుట, యేసు యొక్క దైవత్వం, ఆయన మరణం, పాతిపెట్టబడుట, మరియు శరీర పునరుత్థానం బట్టి యేసే రక్షకుడు, పరిశుద్ధ గ్రంథము పరిపూర్ణ దేవుని వాక్యము, లోకమునకు తీర్పు తీర్చుటకు యేసు రానైయున్నాడు మరియు నిరంతరం ఉండే ఆత్మలకు కేటాయించబడిన నిజమైన పరలోకము మరియు నరకము.

రెండవ రకమైన సంఘము "స్థానిక సంఘము" స్థానిక సంఘము శిష్యులకు ఒక్కొక్కరికి చెందిన విలక్షణమైన గుంపు. ఎందుకనగా లోకమంతట అనేకమంది శిష్యులు కలరు. వీరందరూ ఒకే నిర్మాణములోనికి వెళ్ళి దేవుని ఆరాధించి, ఆయన వాక్యమును ప్రకటించలేరు. కాబట్టి వివిధ రకాల స్థలాలలో, అనేకమంది వివిధ నాయకులతో కూడుకొని, దేవుని సేవించెడివారు.



ప్రతీ మంచి సంఘము ఇతర సంఘములకంటె ప్రత్యేకముగా ఉండు విలక్షణమైన గుణములను కలిగియున్నప్పటికీ వారు ఎల్లప్పుడూ మూలాధారమైన విశ్వాస సిద్ధాంతాలపై అంగీకారము తెలుపుదురు . కాబట్టి, ప్రతి శిష్యుడు సత్యమును బోధించి, దేవుడిచ్చిన పిలుపును నెరవేర్చు సంఘములో హాజరుకావలెను.

## క్రీస్తు వధువు

సంఘములో భాగస్తులుగా నుండుట గొప్ప ఘనత మరియు సదావకాశం సంఘము "క్రీస్తు వధువు"గా పరిశుద్ధ గ్రంధములో ప్రస్తావించబడినది. సంఘమును క్రీస్తు వధువుగా ప్రస్తావించు ఈ వచనములను జాగ్రత్తగా చదువుము.

ఎఫెసీ 5:22-33

22. స్త్రీలారా, ప్రభువునకు వలె మీ సొంతపురుషులకు లోబడియుండుడి.

23. క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్నలాగున పురుషుడు భార్యకు శిరస్సైయున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడై యున్నాడు.

24. సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలు కూడ ప్రతి విషయములోను తమ పురుషులకు లోబడవలెను.

25. పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించండి.

26. అటువలె క్రీస్తు కూడా సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగానూ

27. నిర్దోషమైనదిగానూ, మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదక స్నానము చేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్ను తాను అప్పగించుకొనెను.

28. అటువలెనే పురుషులు కూడ తమ సొంత శరీరములనువలె తమ భార్యలను ప్రేమింపబద్ధులైయున్నారు. తన భార్యను ప్రేమించువాడు తన్ను ప్రేమించుకొనుచున్నాడు.

29. తన శరీరమును ద్వేషించిన వాడెవడును లేడు గాని ప్రతివాడును దానిని పోషించి సంరక్షించుకొనును.

30. మనము క్రీస్తు శరీరమునకు అవయవములమై యున్నాము గనుక అలాగే క్రీస్తు కూడ సంఘమును పోషించి సంరక్షించుచున్నాడు.

31. ఈ హేతువు చేత పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారిద్దరును ఏకశరీరమగుదురు.

32. ఈ మర్మము గొప్పది; అయితే నేను క్రీస్తును గూర్చియు, సంఘమును గూర్చియు చెప్పుచున్నాను.

33. మెట్టుకు మీలో ప్రతి పురుషుడును తననువలె తన భార్యను ప్రేమింపవలెను. భార్యయైతే తన భర్తయందు భయము కలిగియుండునట్లు చూచుకొనవలెను.

ప్రధానముగా - యేసు సంఘమును వధువువలె చూచెనని మరియు దానిని ప్రేమించి, దానికొరకు గొప్ప శ్రద్ధ తీసుకొనెనని పౌలు బోధించెను. యేసు తన సంఘముతో ఒకటిగా నుండి భార్యతో చేరుటకు తనను తాను చేరువైనట్లును పౌలు బోధించెను.



కాబట్టి, సంఘములో భాగముగా నుండుట యేసుతో వివాహము జరిగినట్లుండును. అట్లయిన యెడల ఒకడు యేసును ప్రేమించి, ఆయన వధువును ఏ విధముగా ద్వేషించగలడు? ఊహించుము. నీవు నా ఇంటికి వచ్చినప్పుడు ఒకవేల నా భార్య తలుపుకు సమాధానమిచ్చినయెడల నీవు నీ చుట్టుప్రక్కల ఉండుటకు నేను ఇష్టపడుటలేదు. దయచేసి విడిచిపెట్టుము'' అని చెప్పుదువు.

నీవు నా ఇంటిలో ఎక్కువ సమయం ఉండవు ఎందుకనగా నీవు నాకు కోపము పుట్టించుదువు. నేను ఈ విధంగా చెప్పుదును "నా భార్య నిన్ను ఆదరించిన విధముగానే నన్నును లేదా నా భార్యను ఆదరించుము లేదా నీవు వెళ్ళవచ్చును. ఎందుకనగా నేనూ, నా భార్య ఒకటి!''

యేసుతో మరియు ఆయన వధువుతో ఈ రీతిగానే ఉండును. నేడు అనేకమంది తాము క్రైస్తవులమని చెప్పుకొందురు కానీ వారు సంఘమునకు చెందినవారు గానీ సంఘమును నిర్మించుటకు తోడ్పడువారు గాని కాదు. వారు తాము యేసును



ప్రేమించగలమని అనుకొందరు కానీ అదే సమయములో ఆయన వధువును అగౌరవపరచుదురు మరియు ఎరుగనట్లుందురు తప్పు!

ఏ శిష్యుడును నిజముగా దేవుని ప్రేమించి, సంఘములో భాగం లేకుండా ఉండడు. ప్రతీ శిష్యుడు సంఘంలో భాగముగా ఉండుటకు మరియు దాని నిర్మించుటలో సహాయపడుటకు తగిన సంఘమును తప్పక వెదకవలెను. భర్త తన భార్యను ప్రేమించినట్లు, యేసు తన సంఘమును ప్రేమించెను. అందుచేతనే, హెబ్రీ పత్రిక రచయిత పరిశుద్ధులు సమాజముగా కూడుట ఎన్నడూ మానవద్దని విశ్వాసులకు బోధించెను.

హెబ్రీ 10:25

కొందరు మానుకొనుచున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచూ, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి ఎక్కువుగా అలాగు చేయుచూ, ప్రేమ చూపుటకును, సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతుము.

క్రీస్తు శరీరము

యేసు కూడా సంఘమును ఆయన శరీరముగా ప్రస్తావించెను. దయచేసి, ఈ క్రింది వచనములను చదివి, సంఘము ఏవిధముగా ఆయన శరీరముగా ప్రస్తావించబడెనో నేర్చుకొనుము.

ఎఫెసీ 4:11-13

11. మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞానవిషయములోను ఏకత్వము పొంది 12. సంపూర్ణ పురుషులమగు వరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు, ఆయన ఈలాగు నియమించెను.

13. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు, క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య దర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపోస్తలులను గాను, కొందరిని ప్రవక్తలను గాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరి కాపరులను గాను, ఉపదేశకులను గాను నియమించెను.

1 కొరింధీ 12:12, 14-20

12. ఏలాగు శరీరము ఏకమైయున్నను అనేకమైన అవయువములు కలిగియున్నదో, ఏలాగు శరీరము యొక్క అవయువలములన్నియు అనేకములైయున్నను ఒక్క శరీరమై యున్నవో, అలాగే క్రీస్తు ఉన్నాడు.

14. శీరరమొక్కటే అవయువముగా ఉండక అనేకమైన అవయువములుగా ఉన్నది.

15. నేను చెయ్యి కాను గనుక శరీరములోని దానను కానని పాదము చెప్పినంత మాత్రమున శరీరములోనిది కాకపోలేదు.

16. మరియు - నేను కన్ను కాను గనుక శరీరములోనిదానను కానని చెవి చెప్పినంత మాత్రమున శరీరములోనిది కాకపోలేదు.

17. శరీరమంతయు కన్నయితే, వినుట ఎక్కడ? అంతయు వినుటయైతే వాసన చూచుట ఎక్కడ?

18. అయితే దేవుడు అవయువములలో ప్రతిదానిని తన చిత్త ప్రకారము శరీరములో నుంచెను.

19. అవన్నియు ఒక్క అవయువమైతే శరీరమెక్కడ?

20. అవయువములు అనేకములైనను శరీరమొక్కటే.

మానవ శరీరు వివిధరకాల అవయువములు కలిగియున్నప్పటికీ, అవన్నియు ఒకే శరీరముగా కలసి పనిచేయుచున్నవి. క్రీస్తు శరీరమును ఇదే రీతిలో ఉండును. సంఘము వివిధ రకాలైన భాగములు కలిగియున్న ఒక్కటే శరీరము కానీ అవన్నియు కలసి, ఒక్కటిగా పనిచేయుచున్నవి.



యేసు తన శిష్యులను ప్రత్యేక వరములతో మరియు తలాంతులతో సృజించెను. శరీరములో భాగముగా ఇవి పనిచేయవలెను మరియు శరీరమంతయు కట్టబడునట్లు మరియు బలపరచబడునట్లు ప్రతి శిష్యుడు వారి స్థానమును కనుగొని, పనిని జరిగింపవలెను. ప్రతి శిష్యుడు తన సంఘమునకు కట్టుబడి యుండవలెనన్న విషయం ఎంత ప్రాముఖ్యమైనదో చూచితివా?



ఊహించండి, నీ చేయి మిగిలిన శరీరముతో “ఈ దినం నేను అలసిపోతిని, పనిచేయుటకు వెళ్ళాలనిపించుటలేదు, నేను ఇంటివద్దనే ఉంటాను’’ అన్నయెడల నీవు ఏకార్యమును జరిగించవలెను.

ఇదే సత్యమును ప్రజలు “నేడు సంఘమునకు వెళ్ళుటకు నాకిష్టము లేదు, ఇంటివద్దనే ఉంటాను’’ అని చెప్పిన యెడల శరీరమంతయు శ్రమపడును, ఎందుకనగా, వారి పనిని వారు నిర్వర్తించుటలేదు. ప్రతీ సంఘములో ప్రతి శిష్యునకు దేవుడు స్థానము కలిగియుండెను. ప్రతి శిష్యుడు తన పనిని తాను చేసినపుడు, క్రీస్తు శరీరము ఆశీర్వదించబడును మరియు దేవుడు భూమిమీద గొప్ప కార్యములు చేయును.

కానీ, క్రీస్తు శరీరము ఇంటివద్దనే ఉండి, సంఘమునకు కట్టుబడియుండకపోతే శరీరము అనారోగ్యముగాను మరియు ప్రభావము లేనిదిగానూ ఉండును. ఈ దినమే నీవు సంఘములో బాగస్తునిగా ఉండుటకు తీర్మానము చేసుకొనుము. ఎంపిక కాక, తప్పని సరి చేసుకొనుము. నీ ప్రాధాన్యతలలో సంఘమును ఆధిక్య స్థానములో నుంచుము. ఎందుకనగా నీవు చేయవలసిన ప్రాముఖ్యమైన పనిని అర్థం చేసుకొంటిని. బలమైన మరియు ప్రభావవంతమైన ఆయన శరీర భాగముగా ఉండుటకు నేడే దేవుని గౌరవించుము.

సంఘము యొక్క వివిధ భాగములు

ఇప్పుడు నేను కొంత సమయము తీసుకొని, సంఘము యొక్క ముఖ్య భాగములను క్లుప్తముగ వివరించెదను. సంఘము యొక్క వివిధ భాగములను చదువుచుండగా, క్రీస్తు శరీరములో నీ స్థానము మరియు నీ పిలుపు ఎట్టిదో తెలుసుకొనుటకు ప్రార్థించుట మొదలుపెట్టుము.

క్రీస్తు సంఘమునకు శిరస్సు అని జ్ఞాపకముంచుకొనుము. ఆయనే సంఘముల పునాది మరియు భర్తయైయున్నాడు. ప్రతీ భాగము మొదటిగా యేసుకు లోబడి, ఆయనను సేవించవలెను. ప్రజలు తప్పక లోబడియుండుటకు అనేకమైన వివిధ పాత్రలు మరియు స్థానములున్నప్పటికీ, ప్రతి ఒక్కరూ సమానముగా తప్పక యేసును సేవించి, లోబడియుండవలెను.

**ఐదు రకములైన పరిచర్య**

ఐదు రకములైన పరిచర్య యేసు సంఘమునకు దాని పునాది మరియు

కట్టడముగా ఉండుటకు ఇచ్చిన వరాలు (బహుమతులు) నేటి సంఘములో ఇవి సంఘ పరిచర్యలో నడుపుటకు మరియు దేవుని బిడ్డలను సేవించి, లోకములో సేవా కార్యముల కొరకై సంఘమును నిర్మించుటకు శిష్యులు ఆశించునవై యుండవలెను. "పరిచర్య" అను పదమునకు అర్థము "దేవుని సేవించు కార్యము" మరియు "పరిచారకులు" అనగా "పరిచర్యలో దేవుని సేవించువారు" (కొలస్సీ 4:7)

ఎవరైనా ఐదురకములైన పరిచర్యలోనుండుటకు వారు దేవునిచే నియమింపబడి, అభిషేకించబడాలి. పరిచర్య కొరకు అభిషేకించబడుట అనగా పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు వ్యక్తికి ఐదురకముల పరిచర్యకు స్పష్టమైన పిలుపునిచ్చును మరియు వారికి పిలుపుతో పాటు వరములను (బహుమతులు) మరియు సామర్థ్యతలను ఇచ్చును. నియమింపబడుట లేదా అభిషేకించబడుట అనగా దేవుడు సంఘములో ఇతర నాయకులను వాడుకొని, వ్యక్తితో అయిదు రకాల పరిచర్యను బహుమతిగానిచ్చుటకు ఆ వ్యక్తి యొక్క వ్యక్తిత్వమును గుర్తించి, పిలుపును ఒప్పుకొని, గుర్తించుట మరియు వారి పిలుపును నెరవేర్చుటకు సంఘముచే ఆమోదించి పంపుట.

1 కొరింధీ 12:28

మరియు దేవుడు సంఘములో మొదట కొందరిని అపోస్తలులు గాను పిమ్మట కొందరిని ప్రవక్తలుగాను, పిమ్మట కొందరిని బోధకులు గానూ....

అపోస్థలుడైన పౌలు యొక్క పిలుపును ఉదాహరణగా తీసుకొనుము. అపో॥కా॥ 9వ అధ్యాయములో పౌలు రక్షింపబడి, యేసు నుండి వ్యక్తిగతంగా అపోస్తలుడుగా నుండుటకు పిలుపునందుకొనెను. ఇది పౌలు యొక్క అభిషేకముగా తీర్మానించబడింది. కానీ, పౌలు తనకు తానే పరిచర్య చేసుకొనుట యేసయ్యకు ఇష్టము లేదు గనుక బర్నబాను అతని యొద్దకు తీసుకొని వచ్చెను. ఇతడు పౌలుకు పరిచర్యలో ముందుండి అతనిని సంఘమునకు మరియు ఇతర అపోస్తలును నిర్ణయించుటకు తోడ్కొని వచ్చెను.

అపో॥కా॥ 9:26-27ఎ & 13:1-3

26. అతడు యెరూషలేములోనికి వచ్చి శిష్యులతో కలసికొనుటకు యత్నము చేసెను గాని, అతడు శిష్యుడని నమ్మక అందరును అతనికి భయపడిరి.

27. అయితే బర్నబా అతనిని దగ్గరతీసి అపోస్తలుల యొద్దకు తోడుకొని విచ్చ - అతడు



త్రోవలో ప్రభువును చూచెననియు, ప్రభువు అతనితో మాటలాడెననియు, అతడు దమస్కులో యేసు నామమును బట్టి ధైర్యముగా బోధించెననియు, వారికి వివరముగా తెలియపరచెను.

1. అంతియొకయలో నున్న సంఘములో బర్నబా, నీగెరనబడిన సుమెయోను, కురేనీయుడైన లూకియ చతుర్థాదిపతియైన హేరోదుతో కూడ పెంచబడిన మన యేసు, సౌలు అను ప్రవక్తలును బోధకులును ఉండిరి.

2. వారు ప్రభువును సేవించుచు ఉపవాసము చేయుయుండగా పరిశుద్ధాత్మ - నేను బర్నబాను, సౌలును పిలిచిన పనికొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడని వారితో చెప్పెను.

3. అంతట వారు ఉపవాసమునుండి ప్రార్థన చేసి వారిమీద చేతులుంచి వారిని పంపిరి.

పై వాక్య భాగములో చూచినట్టుగా, పౌలు అభిషేకమును మరియు నిర్ణయమును దేవుని నుండి పొందుకొనెను. అంతట పౌలు బర్నబాతో కలిసి ప్రయాణం చేయుటకు మరియు దేవునిచే నిర్ణయించబడి, పిలువబడిన (వారిని) శిష్యులను పరిచర్యలో నిర్ణయించుటకు ప్రారంబించెను.

అపో॥కా॥ 14:23

మరియు ప్రతి సంఘములో వారికి పెద్దలను ఏర్పరచి, ఉపవాసము నుండి, ప్రార్థన చేసి, వారు నమ్మిన ప్రభువునకు వారిని అప్పగించిరి.

గమనిక : ఐదురకముల పరిచర్యకు తగిన అర్హతలు లేనప్పటికీ, వీటిలో ఒకదానిని కలిగియున్న వ్యక్తిని అనగా పనిచేయుటకు అర్హత కలిగియున్న వ్యక్తిని సంఘపెద్దగా లేదా పరిచారకులుగా నియమింపవచ్చును. వీరి అర్హతలు తరువాత పాఠములో చర్చించబడినవి. దీనిని నీవు చదువుచుండగా పెద్దలే "అపోస్తలులుగా" "కాపరులుగా", "బోధకులుగా", "ప్రవక్తలుగా" మరియు "సువార్తికులుగా" సంఘములో పేర్కొనబడిరి. 1తిమోతి 4:1316.

## ఐదు వ్రేళ్ళ వలె ఐదు వరములు

ఐదు రకముల పరిచర్యను చేతిని ఉదాహరణగా తీసుకొని, సులువుగా అర్థం చేసుకొనగలము. చేతిని శరీరములో భాగముగా నీవు తీర్మానించినప్పటికినీ, అయిదు

వ్రేళ్ళచే నిర్మింపబడినది. ఈ వ్రేళ్ళన్నియు చేతిలోని మణికట్టు నుండి వచ్చినవే కానీ ప్రతి వ్రేళు వేరుగాను మరియు తనదైన ప్రత్యేక ఉద్దేశ్యమును కలిగియున్నది.

అదే రీతిగా ఐదు రకములైన పరిచర్య వరములు ఉన్నవి. అవి పరిశుద్ధాత్మ అనే ఒకే (ఆధారము) మూలము నుండి వచ్చినవి. కానీ, ప్రతి ఒక్కటి వేరు వేరు ఉద్దేశ్యములు కలిగి ఉన్నవి. కానీ, అవన్నియు "లోకాన్ని క్రీస్తుకొరకు జయించు" అను పరిపూర్ణ పరిచర్యను కలసికట్టుగా జరిగించుచున్నవి.

దయచేసి, ప్రతివిధమైన భాగమును నేర్చుకొనుటకు ఐదు రకములైన పరిచర్యను గూర్చి పౌలు బోధించునది చదువుము.

ఎఫెసీ 4:7-8ఎ; 11-13

7. అయితే మనలో ప్రతివానికిని క్రీస్తు అనుగ్రహించు వరము యొక్క పరిణామము చొప్పున కృప యియ్యబడెను.

8. అందుచేత ఆయన ఆరోహణమైనప్పుడు, చెరను చెరగా పట్టుకొని పోయి, మనుష్యులకు ఈవులను అనుగ్రహించెనని చెప్పబడియున్నది.

11. మనమందరము విశ్వాస విషయములోను, దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది

12. సంపూర్ణ పురుషులమగు వరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగు వరకు, ఆయన ఈలాగే నియమించును.

13. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపోస్తలులను గానూ, కొందరిని ప్రవక్తులనుగానూ, కొందరిని సువార్తికులను గానూ, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను.



**ఐదు రకములైన పరిచర్య వరములు :** అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు మరియు ఉపదేశకులు. ప్రతీ పరిచారకుడు చేయు పరిచర్యను గూర్చిన సంక్షిప్త వివరణ.



**అపోస్తలులు :** నూతన సంఘములను ప్రారంభించుటకు బయటకు పంపబడిన పరిచారకులను అపోస్తలులు అందురు. నేడు మిషెనరీలు మరియు సంఘమును స్థాపించువారును అపోస్తలులుగా పిలువబడిరి. కొరియాలో ఉన్న పాల్ చో గారు మరియు మెక్సికోలో ఉన్న డేవిడ్ హోగాన్ అనవారు ఆధునిక అపోస్తలులుగా పిలువబడితిరి. అపోస్తలునికి పౌలు లేఖానానుసారంగా మంచి ఉదాహరణ - రోమా 1:1

**ప్రవక్తలు :** దేవుని పక్షముగా మాట్లాడు పరిచారకులు ప్రవక్తలుగా పిలువబడిరి. వీరు ప్రవచనా వరముతో వాడబడి, కలలు, దర్శనములు కలిగి సంఘమును నడిపించుటలో దోహదపడుదురు. తన కలలను గూర్చి పుస్తకం వ్రాసిన డేవిడ్ వైకర్సన్ లాంటి వ్యక్తి ఆదునిక ప్రవక్తగా పరిగణింపబడెను. పరిశుద్ధ గ్రంధము నుండి అగబు అనుప్రవక్త ఉదాహరణయై యున్నాడు.

అపో॥కా॥11:28 & 21:10

**సువార్తికులు :** సంఘము నుండి బయటకు వెళ్లి, ఆత్మలను రక్షించు పరిచారకులు సువార్తికులనబడుదురు. నేడు రైన్హార్డ్ బాంక్ మరియు బిల్లీ గ్రహం లాంటి ప్రసంగీకుల బహిరంగ సభలలో మిలియన్ల (కొన్ని వేల) ఆత్మలు రక్షింపబడుచున్నారు. వీరు సువార్తికులుగా పరిగణించబడుదురు. సువార్తికునిగా, పరిశుద్ధ గ్రంధము నుండి ఫిలిప్పు మంచి ఉదాహరణ -

అపో॥కా॥ 8:5 & 21:8

**కాపరులు :** స్థానిక సంఘాలలో ప్రజలను కాయు పరిచారకులు సేవకులనబడుదురు. నేడు రాబర్ట్ మోరీస్ మరియు బిల్ జాన్సన్ అనువారు ఆధునిక కాపరులు. 1 పేతురు 5వ అధ్యాయములో పెద్దలు - సేవకుడు లేదా కాపరులకు పరిశుద్ధ గ్రంధము తేటపరచిన ఉదాహరణలు.

**గమనిక :** నేడు అమెరికా సంఘములో పాస్టరు (కాపరి లేదా సేవకుడు) బాస్ (అధికారిగా) పరిగణించబడ్డాడు. సంఘ కార్యక్రమములు జరిగించుటకును, ఇతర సేవకులను మరియు నాయకులను దేవుని వాక్యం బోధించి, నడిపించు బాధ్యతను కలిగియున్నారు).

**ఉపదేశకులు :** స్థానిక సంఘములో పనిచేసి, సిద్ధాంతములను బోధించి, క్రైస్తవ జీవితం జీవించు పరిచారకులు ఉపదేశకులుగా పిలువబడిరి. నేడు మైఖేల్ బ్రౌన్ మరియు జేమ్స్ వైట్ ఆధునిక ఉపదేశకులుగా నిర్ణయించబడిరి. పరిశుద్ధ గ్రంధము నుండి బర్నబా ఉపదేశకుడుగా ఉదాహరణ - అపో॥కా॥13:1

## వరములు - కార్యనిర్వహణలు

పై భాగములో చదివిన రీతిగా ఎఫెసీ 5లో పౌలు ఐదు రకముల పరిచర్యను "వరములు"గా ప్రస్తావించెను. అందుచేత పరిశుద్ధ గ్రంధముతో ఈ పరిచర్యలకు కావలసిన అర్హతలు చూడుము. ఎందుకగా తాను పిలుచుకున్నవారికందరికి ఉచిత వరములుగా ఆయన ఇచ్చును. కాబట్టి, ఈ వరములకు కావలసినవి లేదా అర్హతలు సంఘ పెద్దకు మరియు సంఘాధికారికి ఇచ్చిన జాబితా నుండియే వచ్చును.

1 తిమోతి 3:1 మరియు 10

1. ఎవడైనను అధ్యక్షపదవిని ఆశించిన యెడల అట్టివాడు దొడ్డపనిని అపేక్షించుచున్నాడను మాట నమ్మదగినది.

10. మరియు వారు మొదలు పరీక్షింపబడవలెను; తరువాత వారు అనింద్యులైతే పరిచారకులుగా ఉండవచ్చును.

కాబట్టి, సంఘములో ప్రతి ఒక్కరిని (పాస్టర్) "కాపరి" అని పిలుచు ఆచారము పరిశుద్ధ గ్రంధములో కనుగొనుము (ఉదాహరణకు, సంఘములో ఒక వ్యక్తిని పాస్టర్ బోబ్ అని పిలుచుట) మొదటిగా, సంఘములో నాయకులెవరును వారి పేరునకు ముందు వరమును లేదా కార్యనిర్వహణను ఉపయోగించరాదు. ఆంగ్లములో బైబిలునందు ఎక్కడా "జుచీళిరీశిజిలి ఆబితిజి" అని కనుగొనుము గానీ ఎల్లప్పుడూ "ఆబితిజి, శినీలి జుచీళిరీశిజిలి" అని ఉండును (గలతీ 1:1; ఎఫెసీ 1:1; కొలస్సీ 1:1, 1తిమోతి 1:1)

రెండవదిగా (పాస్టర్) సేవకుడు అను పదం నూతన నిబంధనలో కేవలం 1 × సార్లు మాత్రమే కనుగొనబడింది. అయితే ఐదురకాల పరిచర్యలో "కాపరి" అను పదముగా 15× సార్లు ఉపయోగించబడింది. గనుక సేవకుడు (పాస్టర్) అన్న పదం వాడుటకు సరియైనది కాదు. "కాపరి బోబ్" అను పలుకుట సరియైనది. మూడవదిగా, పరిచర్యలో ప్రతీ ఒక్కరూ సంఘపెద్దయైనా, సంఘాధికారియైనా వారి వరములను కార్యాచరణలో పెట్టాలి.



ఉదాహరణకు, పేతురు అపోస్తలుడుగా నుండుటకు యేసుచే పిలువబడినది మనకు తెలుసు. అతడు పరిచర్య బహుమతిని దేవుని యొద్ద నుండి పొందుకొని, ఐదు రకములైన పరిచర్యలలో సంఘపెద్దగా నుండుటకు ఎంచుకొని, మంచి కాపరులుగా నుండుమని పెద్దలందరినీ హెచ్చరించెను. పెద్ద, సేవకుడు, లేదా కాపరి ఎవరైనప్పటికీ "ఉద్యోగము" అనునది "పేరు" లేదా "నామవాచకము" మరియు "వరములు" అనునవి "క్రియలు" లేదా "కార్యములు".

1 పేతురు 5:1-4

1. తోటి పెద్దను, క్రీస్తు శ్రమలను గూర్చిన సాక్షిని బయలుపరచబడబోవు మహిమలో పాలివాడనునైన నేను మీలోని పెద్దలను హెచ్చరించుచున్నాను. 2. బలిమిచేత కాక దేవుని చిత్తప్రకారము ఇష్టపూర్వకముగాను, దుర్లాభాపేక్షతో కాక సిద్ధమనస్సుతోను, మీ మధ్యనున్న దేవుని మందను పై విచారణ చేయుచూ దానిని కాయుడి. 3. మీకు అప్పగింపబడిన వారిపైన ప్రభువులేనట్టుండక మందకు మాదిరులుగా ఉండుడి. 4. ప్రధాన కాపరి ప్రత్యక్షమైనప్పుడు మీరు వాడబారని మహిమ కిరీటము పొందుదురు.

కాబట్టి, పెద్దలు ఉపదేశకుల వలె ఉపదేశించుటకు వరమును పొందిరి. పెద్దలు సువార్తికులవలె సువార్త చేయుటకు వరమును పొందిరి. పెద్దలు ప్రవక్తలవలె ప్రవచించుటకు వరమును పొందిరి. పెద్దలు అపోస్తలుల వలె పంపుటకు వరమును పొందిరి. పెద్దలు, సేవకులుగా, సేవకుడిగా (లేదా కాపరిగా) ఉండుటకు వరమును పొందిరి.

ఐదురకాలైన పరిచర్యలో కేవలం పెద్దలు మాత్రమే కాదు గానీ పరిచారకులకును వర్తించును. ఉదాహరణకు ఫిలిప్పు పన్నెండుమంది అపోస్తలులచే ఎన్నుకొనబడి, ఏడుగురు పెద్దలలో మొదటివానిగా నుండెను. మరియు అతడు సువార్తికుడని పరిశుద్ధ గ్రంధము సెలవిస్తున్నది.

అపో॥కా॥ 6:2-6 మరియు 21:8

2. అప్పుడు పండ్రెండుగురు అపోస్తలులు తమయొద్దకు శిష్యుల సమూహమును పిలిచి మేము దేవుని వాక్యము బోధించుట మాని, ఆహారము పంచిపెట్టుట యుక్తము కాదు.

3. కాబట్టి సహోదరులరా, ఆత్మతోను, జ్ఞానముతోను నిండుకొని మంచి పేరు పొందిన ఏడుగురు మనుష్యలను మీలో ఏర్పరచుకొనుడి. మేము వారిని ఈ పనికి నియమింతుము.

4. అయితే మేము ప్రార్థనయందును వాక్య పరిచర్యయందును ఎడతెగక యుందుమని చెప్పిరి.

5. ఈ మాట జనసమూహమంతటికి! ఇష్టమైనందున వారు, విశ్వాసముతోను, పరిశుద్ధాత్మతను నిండుకొనినవాడైన స్తెఫను, ఫిలిప్పు, ప్రొకొరు, నీకానోరు, తీమోను, పర్మినాసు, యూదుల మత ప్రవిష్టుడును అంతియొకయవాడును అగు నీ కొలాసు అనువారిని ఏర్పరచుకొని

6. వారిని అపోస్తలుల యెదటు నిలువబెట్టిరి వీరు ప్రార్థన చేసి వారిమీద చేతులుంచిరి.

8. మరునాడు  మేము బయలుదేరి కైసరయకు వచ్చి, ఏడుగురిలో నొకడును, సువార్తికుడునైన ఫిలిప్పు ఇంట ప్రవేశించి, అతనియొద్ద ఉంటిమి.

కాబట్టి, పెద్దలకు మరియు పరిచారులకు సంఘ ప్రభుత్వ విధానమును ఉపయోగిస్తాము. మన లక్ష్యము ఏదనగా - క్రీస్తు శరీరమైన సంఘ పరిచర్యలో పని చేయుటకు శిష్యులను తయారుచేసి, పెద్దలను పరిచారకులను పనికొరకు ఏర్పరచవలెను / నియమించవలెను.

తీతు 1:5

నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్నవాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించు నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని.

పెద్దలు మరియు పరిచారకులు

విశ్వాసుల సమూహమును ప్రభుత్వము చేసి, పాలించుటకు దేవుడు సంఘములో పెద్దలు మరియు సంఘాధికారులకు కర్తవ్యమునిచ్చెను. ప్రతీ ఒక్కరు సంఘ పెద్దగా లేదా పరిచారిగా ఉండుటకు మనస్సు నుంచవచ్చును కానీ, దేవుడే ఒక్కొక్కరికి వారి వారి పరిచర్య వరము నిచ్చును.

కాబట్టి, ప్రతి విశ్వాసి పెద్దల స్థాయిలో జీవించి, దేవుడు తన సమయములో ప్రతి



ఒక్కరికి పరిచర్యలో పాల్గొనుటకు ఎన్నుకొని ఇచ్చు యీవుల (వరములు)ను దేవునిని అడిగి పిలుపు కొరకు చూడవలెను.

దేవుని పరిచర్యలో వాడబడాలన్న వారికి దేవుడు ఐదు రకముల పరిచర్యలోని ఒకటి లేదా అనేకమైనవి ఆయన ఇచ్చానని నేను నమ్ముచున్నాను! గనుక నాయకునిగా నుండుటకు ఆశించి, దేవునిపై మనస్సుంచుము మరియు పరిశుద్ధాత్మ నీ జీవితమును నుండనివ్వుము!

శిష్యుడు సంఘపెద్ద లేదా పరిచారకునిగా నుండుటకు కావలసినవి:

1 తిమోతి 3:1-13

## పెద్ద లేదా అధ్యక్షుడు

1. ఎవడైనను అధ్యక్ష పదవిని ఆశించిన యెడల అట్టివాడు దొడ్డపనిని ఆపేక్షించుచున్నాడను మాట నమ్మదగినది.

2. అధ్యక్షుడగువాడు నిందారహితుడును. ఏకపత్నీ పురుషుడును, మితానుభవుడను, స్వస్థబుద్ధిగలవాడును, మర్యాధస్థుడును, అతిథి ప్రియుడును, బోధింపతగిన వాడునైయుండి

3. మద్యపానియు కొట్టువాడును కాక, సాత్వికుడును జగడమాడనివాడును, ధనాపేక్ష లేనివాడునై

4. సంపూర్ణ మాన్యత కలిగి తన పిల్లలను స్వాధీనపరచుకొనుచు, తన యింటివారిని బాగుగా ఏలువాడునైయుండవలెను.

5. ఎవడైనను తన యింటివారిని ఏలనేరక పోయిన యెడల అతడు దేవుని సంఘమును ఏలాగు పాలించును?

6. అతడు గర్వాంధుడై అపవాదికి కలిగిన శిక్షావిధికి లోబడకుండునట్లు క్రొత్తగా చేరినవాడై యుండకూడదు.

7. మరియు అతడు నిందపాలై అపవాది ఉరిలో పడిపోకుండునట్లు సంఘమునకు వెలుపటి వారిచేత మంచి సాక్ష్యము పొందిన వాడై యుండవలెను.

## పరిచారకులు

8. అలాగుననే పరిచారకులు మాన్యులై యుండి ద్విమనస్కులును, మిగుల మధ్యపానాసక్తులును, దుర్లాభము నపేక్షించువారునైయుండక

9. విశ్వాస మర్మమును పవిత్రమైన మనస్సాక్షితో గైకొనువారై యుండవలెను.

10. మరియు వారు మొదట పరీక్షింపబడవలెను; తరువాత వారు అనింద్యులైతే పరిచారకులుగా ఉండవచ్చును.

11. అటువలె పరిచర్యచేయు స్త్రీలును మాన్యులై కొండెములు చెప్పనివారును, మితానుభవము గలవారును, అన్ని విషయములలో నమ్మకమైన వారునై యుండవలెను.

12. పరిచారకులు ఏకపత్నీ పురుషులును, తమ పిల్లలను, తమ యింటివారిని బాగుగా ఏలువారునై యుండవలెను.

13. పరిచారకులైయుండి ఆ పనిని బాగుగా నెరవేర్చినవారు మంచి పదవిని సంపాదించుకొని క్రీస్తు యేసునందలి విశ్వాసమందు బహు ధైర్యము గలవారగుదురు.

సంఘపెద్ద మరియు ప్రచారకుని యొక్క అర్హతలు ఒకే రీతిగా ఉన్నవని నమ్ముచున్నాము. ఆ విధముగా, ప్రతీ వ్యక్తి ఎన్నుకొనబడి, పని కొరకు ప్రత్యేకించబడునట్లు పరిశుద్ధాత్మ నడిపింపు ద్వారా సంఘమైన మనము తీర్మానించవలెను.

సంఘపెద్దగా లేక పరిచారకునిగా దేవునిచే వాడబడుటకు, స్పష్టమైన మరియు అర్థవంతమైన జీవితమును ఏ విధంగా జీవించవలెనో తెలుసుకొనుటకు కావలసిన వివరములు, నిర్వచనములు మరియు ఉదాహరణలతో కూడిన జాబితా ఇవ్వబడినది. నీవు నమ్మకమైన నాయకునిగా ఉండుటకు దోహదపడును.

## సంఘ పెద్దలు మరియు పరిచారకులు :

1) నిందారహితుడు : సంఘపెద్దలు మరియు పరిచారకులు తప్పక ఎల్లప్పుడూ సంఘముతో మంచిస్థితిలో నుండి, పరిశుద్ధ గ్రంథము వారిని పాపము లేదా తప్పిదమును బట్టి నిరూపించకుండా ఉండాలి.



2) ఏకపత్నీ పురుషుడు : సంఘపెద్దలు మరియు పరిచారకులు బహుభార్యత్వము లేదా బైబిలు బోధింపని విడాకులు (భార్యను పరిత్యజించుట) కలిగియుండరాదు.

3) మితానుభవుడు : సంఘపెద్దలు మరియు పరిచారకులు వారి భావావేశములను వారి స్వాధీనములో నుంచుకొనవలెను. వారు సులభముగా కోపపడి, నిరాశచెంది లేదా పూర్తి గర్వముతో నిండియుండరాదు. వారు సమతుల్య భావావేశ జీవితమును కలిగియుండవలెను.

4. స్వస్థబుద్ధిగలవాడు : పెద్దలు మరియు పరిచారకులు, క్రీడలు, ఆహారము, విపరీత బుద్ధి వంటి వాటికి, ఈ లోకములో దేనికీ బానిసయైయుండును.

5. మర్యాదస్థుడు : సంఘపెద్దలు మరియు పరిచారకులు ఆదాయము, యదార్థత, మాటతీరు, సమయం మరియు సమాజములో, సంఘములో మరియు గృహములో తగిన జీవనశైలి కలిగి (గౌరవపూర్వకముగా) మర్యాదపూర్వకముగా తగినట్లు జీవించవలెను.

6. అతిథి ప్రియుడు : సంఘపెద్దలు మరియు పరిచారకులు సహవాసమునకు శిష్యత్వమునకు మరియు వారు సేవ చేయు ప్రజలకు ఆదరణగా ఉండుటకు తమ గృహమును మరియు హృదయమును తప్పక తెరువవలెను.

7. బోధింపతగిన వాడు : సంఘపెద్దలు మరియు పరిచారకులు అపొస్తలుల యొక్క ధృడ సిద్ధాంతములు, దేవుని ఆరాధించుటకు తీవ్ర వాంఛ, పశ్చాత్తాపముతో కూడిన నిజ సువార్తను బోధింప సామర్థ్యమును తప్పక కలిగియుండవలెను. మరియు నూతన విశ్వాసులకు నిజ శిష్యత్వము గూర్చిన మార్గము, యేసు యెడల మరియు ఆయన ఆజ్ఞల యెడల భక్తిని సూచించువారునై యుండవలెను.

8. మద్యపానియు కాక : సంఘపెద్దలు మరియు పరిచారకులు మద్యమునకు, సిగరెట్లు, మాదక ద్రవ్యములు మొదలగువాటికి బానిసయైయుండరాదు.

9. కొట్టువాడును కాక, సాత్వికుడును : సంఘపెద్దలు మరియు పరిచారకులు, లోకములో తమను ఎదిరించువారి యెడల దయ మరియు ప్రేమ తప్పక కలిగియుండవలెను. మరియు శిష్యత్వములో శిక్షణనిచ్చువారితో (వారి యెడల) సహనము కలిగియుండవలెను.

10. జగడమాడని వాడును : సంఘపెద్దలు మరియు పరిచారకులు ఇతర సంఘపెద్దల ఆధీనములో విధేయతతో నేర్చుకొనువారై యుండవలెను. మరియు గర్వము, కోపోద్రేకముతో కాక ధీనత్వముతో నేర్చుకొనవలెను.

11. ధనాపేక్ష లేనివాడును : సంఘపెద్దలు మరియు పరిచారకులు తప్పక దశమ భాగమివ్వవలెను. లోకాశలయెడల ఋణము లేకుండా ఔదార్యముగా నిచ్చువారైయుండవలెను. ఏ విధముగానైనను, నిజాయితీ లేకుండా సంపాదించుటకు ఆశించకుండా, దేవుని ఆర్థిక ఆశీర్వాదాల యెడల జ్ఞానము గల గృహనిర్వాహకునిగ మాదిరి కలిగియుండవలెను.

12. తన ఇంటిని బాగుగా ఏలువాడును : సంఘపెద్దలు మరియు పరిచారకులు తప్పక తమ ఇంటిలో పిల్లలు దేవుని సేవించి, తల్లిదండ్రులుగా వారికి లోబడియుండునట్లు క్రమములో నుంచవలెను. ఇదియు 1 తిమోతి 3:11లో చూపబడిన వివాహములో చేర్చబడును. భార్యాభర్తలిరువురు సమానముగా దైవభక్తి కలిగిన జీవితములను జీవించవలెను. భార్యలైతే మాన్యులై కొండెములు చెప్పనివారును, మితానుభవము గలవారును, అన్ని విషయములలో నమ్మకమైనవారునై యుండవలెను.

13. క్రొత్తగా చేరినవాడై యుండరాదు : సంఘపెద్దలు మరియు పరిచారకులు తప్పక పరిపూర్ణముగా శిక్షణనొంది వారి నిర్ణయమును వెల్లడిచేయుటకు ముందుగా వారు విశ్వసనీయులుగా తీర్మానించబడాలి. కాబట్టి వారు నిర్ణయింపబడుటకు ముందుగా వారు పరిశోధింపబడి ఆమోదించబడాలి.

14. మంచి సాక్ష్యము పొందినవాడై యుండవలెను : పెద్దలు మరియు పరిచారకులు వారి సమాజములో, వారి ఉద్యోగములో మరియు వృద్ధి పొందిన కుటుంబంలో మంచిపేరు తప్పక కలిగియుండవలెను. వారిని గూర్చి ఎటువంటి చెడు చెప్పబడరాదు. బైబిలులో చూపబడిన రీతిగా వారి స్వభావములోను లేదా క్రైస్తవులు కానివారియెడల నడవడికలోను ఎటువంటి దుష్టత్వము కానరాకూడదు.

అంతరంగ స్తుతి స్త్రీలనుండి సంఘకాపరి లేదా పరిచారకుని కర్తవ్యమును నిలిపివేయదు. ఎందుకనగా, లేఖనాల ప్రకారం స్త్రీలు సంఘములో సలహా చెప్పు (నడిపించు) సామర్థ్యము గలవారని నమ్ముచున్నాము. నూతన నిబంధనలో స్త్రీలు మనవలె ఒకే పరిశుద్ధాత్మ బాప్తీస్మము, ఐదు రాకల పరిచర్య వరములు, ఇవ్వబడినట్లుగా చూచుచున్నాము.



అపో॥కా॥ 2:17-18

17. అంత్యదినముల యందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను మీ కుమారులును, మీ కుమార్తెలును ప్రవచించెదరు. మీ యౌవనులకు దర్శనములు కలుగును మీ వృద్ధులు కలలు కందురు.

18. ఆ దినములలో నా దాసుల మీదను నా దాసురాండ్ర మీదను నా ఆత్మను కుమ్మరించెదను గనుక వారు ప్రవచించెదరు.

అపో॥కా॥ 16:7

ఏదైనప్పటికీ, మేము విడువక చెప్పునదేమనగా - వివాహమైన దంపతులు ఒప్పందములో ఇరువురును ఒకే స్థానములో పని జరిగించుటకు అంగీకరించవలెను. అనగా మేము బర్త సంఘపెద్దగా, భార్య పరిచారకురాలిగా ఉండుటకు లేదా భార్య పరిచారకురాలిగా ఉండి, విశ్వసించిన భర్త పరిచర్యలో లేకుండుట అంగీకరించము. విశ్వసించిన కుటుంబములన్నియు, భర్త మరియు భార్య ఒకే పని కొరకు, సంఘ పెద్దగా లేదా పరిచారకురాలిగా నిర్ణయించబడాలి. భార్యలు మరియు భర్తలు కలిసి బృందముగా పనిచేయు ఉదాహరణలను కొన్ని చదువుము. అపో॥కా॥

అపో॥కా॥ 18:24-26

24. అలెక్సంద్రియవాడైన అపొల్లో అను ఒక యూదుడు ఎఫెసునకు వచ్చెను. అతడు విద్వాంసుడును, లేఖనములయందు ప్రవీణుడునై యుండును.


25. అతడు ప్రభువు మార్గము విషయమై ఉపదేశము పొంది, తన ఆత్మయందు తీవ్రపడి, యోహాను బాప్తీస్మము మాత్రమే తెలిసికొననవాడైనను యేసును గూర్చిన సంగతులు వివరముగా చెప్పి, బోధించుచు, సమాజ మందిరములో ధైర్యముగా మాటలాడనారంభించెను.

26. ప్రిస్కిల్ల ఆకులయు విని, అతని చేర్చుకొని, దేవుని మార్గము మరి పూర్తిగా అతనికి విశదపరచిరి.

విశ్వాసి అవిశ్వాసిని పెండ్లాడినయెడల, విశ్వసించిన భర్త లేక భార్య సేవ చేయుటలో విశ్వసించని తన భర్త లేక భార్య వలన ఆటంకం, లేఖనాలకు అవమానం కలగనంత

వరకు సంఘంలో స్థానం కలిగియుండవచ్చును. కాబట్టి, విశ్వసించిన భర్తలేక భార్య వారి శక్తి అంతటితో దేవుని నిజముగా సేవించిన యెడల, పరిచర్యలో వారి నుండి వచ్చు మంచి కార్యములను నిలిపివేయుము.

## సంఘము పనిచేయు విధము



ఇప్పుడు నేను కొంత సమయం తీసుకొని సంఘపెద్దలు మరియు పరిచారకుల పద్ధతి ద్వారా అంతర్గ స్తుతి తనకు తానే ఏ విధముగా ప్రభుత్వము చేయునో వివరించెదను. మొదటిగా మూడు వివిధ వర్గములైన పెద్దలను కలిగియున్నాము. ఎందుకనగా, నూతన నిబంధనలో పేతురు తాను వ్రాసిన ఇతర పెద్దల వలె పెద్ద అయినప్పటికీ వారికంటే గొప్ప అధికారమును వారిపై కలిగియుండెను.

కావున, నూతన నిబంధన ఉదాహరణకు మరియు ఆదిసంఘము యొక్క ప్రభుత్వ విధానమునకు దగ్గరగా ఆశకలిగి యుండుటకు మూడు రకాలైన పెద్దలను తయారుచేసితిమి **అవి :**

1. **అపోస్తలులైన పెద్దలు :** ఈ పెద్దలు సేవకులైన పెద్దల మీద నాయకులుగా ఉండి, వారిని లెక్కచూపువారిగా ఉంచెదరు. ఇది పేతురు తాను వ్రాసిన సంఘాలమీద నాయకునిగా ఉండినట్లుండును లేదా పౌలు తిమోతి పట్ల కలిగియుండు అధికము వలెనుండును.
2. **సేవకులైన పెద్దలు :** ఈ పెద్దలు కాపరి వలె సంఘమంతటినీ కనిపెట్టవలెను మరియు సంఘము కొరకై దేవుడిచ్చిన దర్శనమునకు సాధనములైయుందురు. ఇది తిమోతి ఎఫెసులో నున్న సంఘమును నడిపించినట్లుండును.
3. **ప్రభుత్వము చేయు పెద్దలు :** వీరు వివిధ సేవకులను మరియు కార్యక్రమములను నడిపించుదురు.

పెద్దలైన తిమోతి మరియు తీతు ఎఫెసులో నున్న పట్టణములలో మరియు సంఘములలో వారి సంఘములను నిర్వహించుటకు నియమింపబడిరి.

రెండవదిగా, పరిచారకుల పని ఏదనగా, వివిధ రకాల పరిచర్యలో సంఘ పెద్దలకు సహాయము చేయవలెను. పరిచారకులు పరిచర్యకు సేవకులు మరియు సహాయకులు.



వీరి (పని) కార్యము పెద్దలు తమ వృత్తిని నిర్వహించుటకు సాధ్యకరముగా ఉండును. మౌళిక అపోస్తలులు (పెద్దలు) సహాయం కావలసివచ్చినప్పుడు వారు తాము దేవుని వాక్య ధ్యానము మరియు ప్రార్ధన మీద కేంద్రీకరించబడునట్లు, బల్లయొద్ద నిలిచి ప్రజల అవసరతలను చూచుటకు ఏడుగురు సేవకులను (పరిచారకులను) నియమించిరి (అపో॥కా॥ 6:1-7).

## నీ స్థానమును కనుగొనుము

నీవు సేవ చేయుటకు నీ భాగమైన కార్యమును చేయుటకు ప్రతి సంఘము పరిచర్యలను కలిగి ఉంది. సంఘము క్రీస్తు శరీరమని, అందులో నీవు ప్రత్యేక భాగమును కలిగియున్నావని జ్ఞాపకముంచుకొనుము. నీ పిలుపునకు నమ్మకస్థుడవై నీ పనిని జరిగించునంత వరకు సంఘము పరిపూర్ణము కాదు.

మంచి సంఘపెద్ద మరియు పరిచారకుల కర్తవ్యం ఏదనగా - సంఘము యొక్క పని నిమిత్తం సిద్ధపడి, సహాయపడవలెను. తరగతి హాజరు కావడం, నమ్మకముగా సంఘమునకు రావడం మంచి మార్గమునకు మెట్లు. స్థానిక సంఘమును నిర్మించుటకు నీ పనిని నీవు చేయుటకు ఇప్పుడే ప్రభువును ప్రార్థించుటకు ఆరంభించుము. ప్రభువు నిన్ను నడిపించి నీవు చేయవలసిన పనిని చూపును.

పరిచర్య ఉదాహరణలు ఇక్కడ ఇవ్వబడినవి. నీవు ప్రార్థన చేయుట ప్రారంభించి దేవుడు నిన్ను ఎక్కడ సేవ చేయాలని కోరుకుంటున్నాడో చూడుము.

(పూర్తి జాబితా అధ్యాయం - 12, "ఇతర శిష్యులను తయారుచేయుము"లో కనుగొనుము).

**చిన్న సమావేశములు :** ఒక వ్యక్తి గృహములో కూడుకొని, బైబిలు చదివి ఒకరికొకరు ప్రార్థించి, సమాజములో నశించువారి యొద్దకు వెళ్లుట.

**యౌవనస్థుల పరిచర్యను పైకెత్తుము :** యౌవనస్థులను చేరుటకు ఈ సేవ అంకితం చేయబడినది. దీనికై నీవు ప్రార్థించి యౌవనస్థులను శిష్యులనగా చేయుము.

**పిల్లల పరిచర్య :** చిన్నపిల్లలను చేరుటకు ఈ సేవ అంకితం చేయబడినది.

**సువార్త పరిచర్య :** ప్రజలు సమావేశమై బయటకు వెళ్ళి, నశించుచున్న వారిని చేరి, సువార్తను ప్రకటించు సమయం.

**ప్రార్థన మరియు బలిపీఠపు పరిచర్య :** ప్రతీ కూడి అంతమందు, నీవు ప్రజలు రక్షించబడాలని, స్వస్థపరచబడాలని, మరియు విడుదల నొందాలని ప్రార్థించు సమయం.

**ఆరాధనా పరిచర్య :** నీ సంగీత తలాంతులను ఉపయోగించి ప్రజలను దేవుని సన్నిధి (ప్రసన్నత) లోనికి నడిపించు సమయం

**బాల్యదశ దాటిన యౌవనస్థుల పరిచర్య :** వయస్సు 18 నుండి 30లోపు యువకుల మధ్య జరగించు సేవ

**లాటిన్ పరిచర్య :** సమాజములో స్పానిష్ మాట్లాడు కుటుంబాలలో జరిగించు పరిచర్య.

స్తుతి పట్టణం వద్ద నీవు చేయగల మూల విషయముల జాబితా ఇది. ఇందుమూలముగా సంఘము బలముగా కట్టబడి, అభివృద్ధి పొందును. ప్రార్థనా పూర్వకముగా నీవు ఎక్కడ సేవ చేయవలెనో దేవునినడుగుము మరియు నిన్ను నాయకునిగా చేయుటకు దేవునిని అడుగుము. అది సంఘపెద్దగా లేదా పరిచారకునిగానైనను, దేవుడు నీ జీవితము కొరకై పిలుపును కలిగియున్నాడు మరియు పరిచర్య వరములు కుమ్మరింపనైయున్నాడు. నీవు ఏమి చేయుటకు పిలువబడితివో అది తెలుసుకొనునంతవరకు ఆయన ముఖమును వెదుకుము!

నిజ శిష్యులు ఇతర శిష్యులను తయారుచేయునని యేసు చెప్పెను. ఇతరుల జీవితములలో మార్పును తెచ్చుటకు ఇదియే నీ సమయం. వెళ్లి సంఘమును కట్టుము.

**ప్రశ్నలు :**

1. "ఎక్లీషియా" అను పదమునకు అర్థమేమి?
2. పాతాళము ద్వారములను ఎందుకు కలిగియున్నది? వాటిని (ఆ ద్వారములను) ఏమి పగులగొట్టును?
3. సార్వత్రిక సంఘము మరియు స్థానిక సంఘమును నిర్వచింపుము.
4. సంఘ వధువును గూర్చి బైబిలు ఏమి చెబుతున్నదో వివరించుము.
5. సంఘ వధువును క్రైస్తవులు ఎలా ఆదరించుదురు?
6. క్రీస్తు శరీరమును బైబిలు ఏమి చెబుతున్నదో వివరింపుము.
7. క్రీస్తు శరీరమునులోని ప్రతి (భాగము) అవయువమునకు ఎందుకు ప్రాముఖ్యత ఇవ్వబడింది.
8. "అభిషేకించబడుట" మరియు "నియమింపబడుట" అను వాటిని వివరించుము.
9. ఐదు రకాల పరిచర్యల జాబితాను వ్రాసి (ప్రతిదానిని) వాటిని వివరించుము
10. "వరములు" మరియు "పనులు" మధ్య తేడా ఏమిటి?



# పాఠం -10

# పరివశుద్ధాత్మ వరములతో పనిచేయుట

## పెంతుకోస్తు నుండి నేటివరకు

యేసు పరమునకు వెళ్ళిన తరువాత ఆదిసంఘము బయటకు వెళ్ళి అధికారముతోను, సూచకక్రియలతోను సువార్తను ప్రకటించిరి. కానీ 4వ శతాబ్దములో (క్రీ॥పూ॥300) సంఘము సంఘర్షణలు మరియు విభేధములు అనుభవించుట ఆరంభమాయెను. రాజకీయ సంఘము లేచి, దుష్ట ప్రభుత్వములతో పనిచేసి, లోకమందంతట ఉన్నవారిని బాధించుటకు ప్రారంభించెను. ఈ సంఘము రోమన్ క్యాతలిక్కుల సంఘము.



ఈ సంఘము వలన అనేక సంవత్సరములు నిజ క్రైస్తవులు తరచుగా వచ్చు సంఘర్షణలు మరియు దౌర్జన్యములలో జీవించిరి. దాదాపు క్రీ॥శ॥ 300-1400 వరకు దేవుని శక్తి రహస్య స్థావరము మరియు రహస్య సంఘములలో మాత్రమే కనబడినది ఎందుకగా, తమను ఎదిరించువారినందరినీ రోమా సంఘము హింసించి, చిత్రవధకు గురిచేసి హతము గావించెను.

కానీ, 15వ శతాబ్దములో నిజ (క్రైస్తవులు) శిష్యులందరున సమావేశమై, రోమా సంఘము నుండి విడిపోయిరి. ఈ సంఘటన "గ్రేట్ ప్రొటిస్టెంట్ రిఫోర్మేషన్"గా పిలువబడినది. ప్రొటెస్టంట్ అను పేరునకు "వారు క్యాథలిక్కు సంఘమునకు ధృడముగా చెప్పిరి లేదా ఆక్షేపణ తెలిపిరి" అని అర్థం మరియు "రిఫోర్మేషన్" లేదా "సంస్కరణ" అనగా "పరిశుద్ధ గ్రంథము యొక్క సత్యమును తిరిగి వెనుకకు తెచ్చుట".

1400 నుండి 1900 వరకు శిష్యులు నిజముగా వరములు ఎరుగకయుండిరి. వారు సుమారుగా సువార్త ప్రకటించుటలో మరియు తప్పు బోధలు, దైవదూషణలకు

దూరముగా ఉండుటలో వ్యయము చేసిరి. కానీ, 1906లో లాస్ ఏంజిల్స్ కాలిఫోర్నియాలో ఉన్న అజూసా వీధిలో, దేవుని పరిశుద్ధాత్మ, పెంతుకొస్తు దినమున ప్రజల మీదికి దిగివచ్చినట్లు దిగివచ్చెను. మరియు వరుసగా మూడు సంవత్సరములు ప్రపంచంలో నలుదిక్కుల నుండి ప్రజలు వచ్చి మరలా దేవుని ఆత్మతో నింపబడిరి.



ప్రపంచమంతటా 1906 నుండి ఇప్పటివరకు 500 మిలియన్ల మంది కంటే ఎక్కువమంది విశ్వాసులు ప్రపంచమంతటా "ఆత్మతో నింపబడిరి" విస్తారముగా మరియు వేగముగా అభివృద్ధి చెందు సంఘములు ఆత్మతో నింపబడినవే! కొరియా దేశం 1 మిలియన్ కంటే ఎక్కువమంది ఆత్మతో నింపబడిన సభ్యులను కలిగిన సంఘము కలిగి ఉంది మరియు కొలంబియాలోని సంఘము 400,000 మంది సభ్యులను కలిగియుంది.

ఆత్మతో నింపబడిన సంఘము జనన సంఖ్య కంటే 8 రెట్లు వేగంగా పెరుగుతుంది మరియు ప్రపంచంలో ఇది వేగముగా అభివృద్ధి పొందుచున్న మార్గము చైనాలో కేవలం 1,600 కంటే ఎక్కువమంది ప్రజలు ఆత్మతో నింపబడిన విశ్వాసులుగా తయారగుచున్నారు.

మరియు మన ఉద్దేశ్యములకొరకు నీవు భూమిమీద దేవుని వరములు ఎంత ముఖ్యమైనవో తెలిసికొనుట నీకు మంచిదని నేను భావించుచున్నాను. వరములను అంతరింపజేయుటకు సాతానుడు ఎంత ప్రయత్నించినప్పటికీ, దేవుడు శక్తిమంతుడని, నిజ శిష్యుల హృదయాలు భూమిమీద దేవుని శక్తి ప్రత్యక్షపరచబడుటకు ఎల్లప్పుడూ ఆకలిగొనియుందురని దేవుడు నిరూపించెను.

## యేసు తన వరములను ఎన్నడూ వెనుకకు తీసుకొనలేదు

యేసు పరమునకు వెళ్ళక మునుపు, ఆయన తన శిష్యులతో పరిశుద్ధాత్మ బాప్తీస్మము నిమిత్తం తండ్రి చేసిన వాగ్దానముకై యెరూషలేములో వేచియుండుమని చెప్పెను ఎందుకని?

యేసు తన శిష్యులను తనవలె, రోగులను స్వస్థపరచుట, చనిపోయినవారిని



తిరిగి లేపుట, దయ్యములను వెళ్ళగొట్టుట, ప్రజల హృదయములలోనికి తొంగి చూచుట మరియు సత్యమును బయటపరచుట, భవిష్యత్తును గూర్చి నూటికి నూరు శాతం ఖచ్చితముగా మాట్లాడుట చేయమని కోరెను.

దయచేసి, యేసు తన శిష్యులను ఆత్మ వరములతో పనిచేయమని చెప్పు ఈ క్రింది వచనములను చదువుము.

యోహాను 14:12-14

12. నేను తండ్రియొద్దకు వెళ్ళుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును, వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

13. మీరు నా నామమున దేని నడుగుదురో తండ్రి కుమారునియందు మహిమపరచబడుటకై దానిని చేతును.

14. నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును.

మార్కు 16:15-20

15. మరియు - మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించండి.

16. నమ్మి బాప్తీస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపబడును.

17. నమ్మినవారి వలన ఈ సూచక క్రియలు కనబడును; ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు; క్రొత్త భాషలు మాట్లాడుదురు.

18. పాములను ఎత్తి పట్టుకొందురు, మరణకరమైన దేది త్రాగినను అది వారికి హాని చేయదు, రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను.

19. ఈలాగు ప్రభువైన యేసు వారితో మాటలాడిన తరువాత పరలోకమునకు చేర్చుకొనబడి దేవుని కుడి పార్శ్వమున ఆసీనుడయ్యేను.

20. వారు బయలుదేరి వాక్యమంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడై యుండి, వెనువెంట జరుగుచు వచ్చిన సూచక క్రియల వలన వాక్యమును స్థిరపరచుచుండెను. ఆమెన్.

అపో॥కా॥ 1:8

8. అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునుప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను.

సువార్త శక్తితో ప్రదర్శింపబడునట్లు, శిష్యులు ఎల్లప్పుడూ పరిశుద్ధాత్మ వరములతో పని చేయవలెనని యేసు కోరెను. యేసు తన సంఘమును ఆత్మీయ వరములు మరియు అధికారము లేనిదిగా యుండుటకు కోరుకొనలేదు.

1 కొరింధీ 4:20

## 20. దేవుని రాజ్యము మాటలతో కాదు శక్తితోనేయున్నది.

కొంతమంది సేవకులు, పరిశుద్ధాత్మ వరములు కేవలం మొదట ఉన్న శిష్యులకు మాత్రమేనని మొదటి శతాబ్దములో పరిశుద్ధాత్మ శక్తి వరములు ఆగిపోయినవని బోధించుదురు. కానీ వరములు ఆగిపోయినవని యేసు మరియు లేఖనము ఎన్నడూ చెప్పలేదు.



కాబట్టి, నేడు ప్రతి శిష్యునికి, మొదటి శిష్యులకు యేసు ఏమి చెప్పెనో, అదియే నేటికినీ సత్యముగా నిలుచును. భూమిమీద పరిశుద్ధాత్మ వరములు ఎల్లప్పుడూ సంఘముతో నుండవలెనని యేసు ఉద్దేశించెను.

రెండు వేల (2000) సం॥ల క్రితం దయ్యములను వెళ్ళగొట్టుట యొక్క అవశ్యకతను యేసు చూచినప్పుడు, 2000 సం॥లు గతించినవి గనుక ఇప్పుడు సాతాను యొక్క అధికారము తక్కువైనదని నీవనుకొనుచున్నావా? అనారోగ్యముగా ఉన్నవారు మరియు వికాలంగులను గూర్చి ప్రార్థించు అవశ్యకతను మొదటి శిష్యులు గుర్తించినప్పుడు, నేడు సూచక క్రియల అవసరత కలిగిన అనారోగ్య ప్రజలు తక్కువగా ఉన్నారని అనుకొనుచున్నావా? ఖచ్చితంగా కాదు!!

ఇంతకుముందు ఉన్నప్పటికంటే ఎక్కువగా మనకు దేవునిశక్తి అవసరం! మనం దయ్యములు వెళ్ళగొట్టుటకు, రోగులను స్వస్థపరచుటకు మరియు చనిపోయిన వారిని



తిరిగి లేపుటకు దేవుని శక్తి అవసరం. పరిశుద్ధాత్మ వరములు నేటి దినముల కొరకు కావు అని బోధించు ప్రజలు వాస్తవముగా సాతాను యొక్క అబద్ధములను నమ్ముదురు.

ఎందుకనగా, భూమిమీద నిజముగా సాతానుని ఓడించునది కేవలం దేవుని శక్తి మాత్రమే! సాతానుని కార్యములు నాశనం చేయబడుటకు నీవు మరియు నేను ఎల్లప్పుడూ పరిశుద్ధాత్మ వరములతో పనిచేయుట యేసుని ఉద్దేశ్యమైయున్నది! దేవుడు నీకొరకు కలిగియున్నవాటన్నిటినీ పొందుకోవాలని నేడే నీ హృదయములో తీర్మానించుకొనుము.

మత్తయి 10:7-8

7. వెళ్ళుచు - పరలోక రాజ్యము సమీపించియున్నదని ప్రకటించండి.

8. రోగులను స్వస్థపరచుడి, చనిపోయినవారిని లేపుడి, కుష్టరోగులను శుద్ధులనగా చేయుడి, దయ్యములను వెళ్ళగొట్టుడి.

## వరములు అందరికొరకు



అపో॥పౌలు 1 కొరింధీ 12వ అధ్యాయములో ఆత్మ వరములను గూర్చిన అంశముల జాబితాను విపులముగా వ్రాసెను. దయచేసి ఈ క్రింది వచనములను మరియు నేను చేసిన వ్యాఖ్యలను సమయం తీసుకొని చదువుము.

1 కొరింధీ 12:1-11

1. మరియు సహోదరులారా, ఆత్మ సంబంధమైన వరములను గూర్చి మీకు తెలియకుండుట నాకిష్టము లేదు.

ఆత్మీయ వరములను గూర్చి యెరుగని వారముగా లేదా అజ్ఞానములో యుండరాదని మరియు వాటిని ఉపయోగించుటలో విజయవంతులమవ్వాలని పౌలు చెప్పుచున్నాడు. మనము వరములను గూర్చి బోధించబడి, వాటిలో శిక్షణనొందినవారమై యుండవలెను.

పాత నిబంధన గ్రంథములోని "ప్రవక్తల కొరకు ఉండిన పాఠశాలల వలె" మనమును బోధింపబడిన వారమై, విధేయతతో వరములలో శిక్షణనొందవలెను.

2. మీరు అన్యజనులైయున్నప్పుడు మూగ విగ్రహములను ఆరాధించుటకు ఎటుపడిన అటు నడిపించబడితిరని మీకు తెలియును.

3. ఇందుచేత దేవుని ఆత్మవలన మాటలాడువాడెవడును యేసు శాపగ్రస్తుడని చెప్పడనియు, పరిశుద్ధాత్మ వలన తప్ప ఎవడును యేసు ప్రభువని చెప్పలేడనియు నేను మీకు తెలియజేయుచున్నాను.

ఒక వ్యక్తి దేవుని ఆత్మచేత లేదా దురాత్మచేత ఉపయోగించబడెనో తెలుసుకొనుటకు గల పరీక్షనుపౌలు స్పష్టముగా విశదపరచెను. కేవలం దేవుని ఆత్మవలన మాత్రమే ఒక వ్యక్తి "యేసు ప్రభువని" చెప్పగలడు. కాబట్టి, ఆత్మ వరములు ఉపయోగించి యేసు ప్రభువని నమ్మనివారు వారి శక్తులను దురాత్మల నుండి పొందుకొనుచున్నారు.

4. కృపావరములు నానావిధములుగా ఉన్నదిగాని ఆత్మయొకడే.

5. మరియు పరిచర్యలు నానా విధములుగా ఉన్నవి గాని ప్రభువు ఒక్కడే.

6. నానావిధములైన కార్యములు కలవు గాని అందరిలోను అన్నిటిని జరిగించు దేవుడు ఒక్కడే.

ఈ వచనమును త్రిత్వముతో గమనించుము. వరములు ఆత్మనుండి కలిగినవి. పరిచర్య ప్రభువునుండి (యేసు నుండి) కలిగినది. మరియు పనిచేయుట దేవుని (తండ్రి) నుండి కలిగినది. దేవుడు మూడు వ్యక్తిత్వములైన తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలుగా బయలుపరచుకొనెను. శిష్యులు తమ ఉద్దేశ్యములు నెరవేర్చుటకు మరియు దైవిక శక్తిలో నడచుటకు ఈ ముగ్గురు శిష్యుల జీవితములో వారివారి కర్తవ్యమును నిర్వర్తించిరి.

7. అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతీవానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది.

పరిశుద్ధాత్మ వరములు ప్రతి ఒక్కరికీ అనుగ్రహింపబడినవి ఇక్కడ స్పష్టముగా చూచుచున్నాము. "ప్రతీ ఒక్కరికి" అనగా "ఒక్కొక్క వ్యక్తికి లేదా ప్రతీ వ్యక్తికి" అని అర్థము. కావున అందరికీ మంచి కలుగుటకై పరిశుద్ధాత్ముని అధికారం లేదా ప్రత్యక్షత ప్రతీ ఒక్కరికీ



ఇవ్వబడెనని అపో॥పౌలు చెప్పుచున్నాడు.

8. ఏలాగనగా, ఒకనికి ఆత్మమూలముగా బుద్ధి వాక్యమును మరియొకనికి ఆ ఆత్మననుసరించిన జ్ఞాన వాక్యమును

9. మరియొకనికి ఆ ఆత్మ వలననే విశ్వాసమును, మరియొకనికి ఆ ఒక్క ఆత్మ వలననే స్వస్థపరచు వరములను

10. మరియొకనికి అద్భుత కార్యములను చేయు శక్తియు, మరియొకనికి ప్రవచన వరమును, మరియొకనికి ఆత్మల వివేచనయు, మరియొకనికి నానావిధ భాషలును, మరియొకనికి భాషల అర్థము చెప్పు శక్తియు అనుగ్రహింపబడియున్నది.

తరువాతి భాగములో నేను తొమ్మిది వరములను ఒక్కొక్కటిగా వివరించెను. కానీ, ఇప్పుడు నేను మరలా ఎత్తి చూపునదేమనగా - "ప్రతీ ఒక్కరికి" ఈ ఆత్మవరములు ఇవ్వబడినవి. ప్రతి వరములో నీవు పనిచేయాలని యేసు కోరుచున్నాడు.

ఈ వరములను నీవు ఉపయోగించినా, ఉపయోగించకపోయినా, నీవు వాటికి అందుబాటులో ఉండవచ్చును లేదా లేకయుండవచ్చును. ఆపై ఈ భాగంలో పౌలు - ఆత్మ సంబంధమైన వరములను ఆసక్తితో ఆపేక్షించుడి అని చెప్పెను (1 కొరింధీ 14:1)


నీవు ఈ వరముల ఉనికి లేనట్లు నటించవచ్చు మరియు దేవుని శక్తి లేకుండా జీవించవచ్చు లేదా దేవుడు నిన్ను వాడుకొని, ఆయన బలమైన కార్యములు భూమిపై చూచునట్లు దేవుని ఆశతో వెదికి అడుగుము. ఈ వరములను ఆత్మ ఎవరిపైనా బలవంతము చేయదు. ఆయన సమ్మతము గల పాత్రల కొరకు చూచుచున్నాడు.

11. అయినను వీటినన్నిటినీ ఆ ఆత్మ యొకడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా పంచియిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు.

పౌలు స్పష్టముగా విశ్వసించునదేమనగా, ఈ వరములు ప్రతీ ఒక్కరికి వర్తించును మరియు పరిశుద్ధాత్మ తాను కోరినపుడు వాటిని ఉపయోగించుకొనును లేదా ఉపయోగించుకొనకయుండును. కానీ శిష్యులముగ మనము తప్పక సమ్మతించి, దేవుడు మనలను వాడుకొనుటకు సిద్ధముగా ఉండవలెను.

# పరిశుద్ధాత్మ యొక్క తొమ్మిది వరములు

యౌవ్వన ప్రాయములో విశ్వాసిగ నేనున్నప్పుడు వరములను గూర్చి నేర్చుకొనుటకు ఆకలిగొని యుంటిని మరియు అనేక పుస్తకములు చదివితిని, మరియు అనేక ప్రసంగములు (వరములను గూర్చిన) ఉపన్యాసములను వింటిని.




మరియు, నాకిష్టమైన రచయితలు మరియు ప్రసంగీకులలో లూసియానా నుండి వచ్చి, ప్రపంచవ్యాప్తంగా పరిచర్యను ప్రారంభించి నేటికీ ఇండియానాలో దక్షిణ భాగంలో సేవను కొనసాగించుచున్న దీన (సేవకుడు) ప్రసంగీకుడు నాకిష్టమైన వ్యక్తి. అతని పేరు "లెస్టర్ సమ్రాల్" వరములను గూర్చి నేను 90శాతం తెలుసుకొని, అర్థం చేసుకున్న అంతటిలో ఆయనకు బాకీపడితిని.

కాబట్టి, ప్రతీ విశ్వాసి తన గ్రంధాలయంలో "పరిశుద్ధాత్మ యొక్క వరములు మరియు పరిచర్యలు'' అను ఈ పుస్తకమును కలిగియుండవలెనని సిఫారసు చేయుచున్నాను. ఇది నిజముగా తొమ్మిది వరములను అర్థం చేసుకొని, పనిచేయుటకు గొప్ప మూలాధారమైయున్నది. నేను వ్రాయుదానిలో అధిక శాతం (దాని నుండి) ఆ పుస్తకం నుండి వచ్చినవే!

తొమ్మిది పరిశుద్ధాత్మ వరములు మూడు సార్లు మూడు వర్గములుగా ఉంచబడినవని నమ్ముదును (3+3+3=9) మొదటిగా, ప్రత్యక్షపరచబడిన వరములు. ఇవి దేవుని గూర్చి మరియు మానవుని గూర్చి బయలుపరచునవి. రెండవదిగా, శక్తి వరములు. ఇవి భూమి మీద దేవుని శక్తిని ప్రదర్శించునవి. మూడవదిగా, దైవ ప్రేరణ (కలుగు) వరములు. ఇవి సంఘమునకు ప్రోత్సాహం మరియు ఆశీర్వాదం కలిగించునవి.

ప్రత్యక్షపరచబడిన వరములు

బుద్ధి వాక్యము : దేవుని ఉద్దేశ్యముల యొక్క ప్రకృతికి అతీతమైన ప్రత్యక్షత. ఒక వ్యక్తి తన భవిష్యత్తును గూర్చి ఏమి చేయవలెనో తగిన బుద్ధిని దేవుడు ఆ వ్యక్తికిచ్చును.

ఈ వరము యొక్క ఆధునాతన ఉదాహరణ ఏదనగా, దేవుడు నన్ను తన



పరిచర్యలో సంఘములను కట్టుటకు పిలచుకొని, స్తుతి పట్టణము యొక్క దర్శనమును ఇచ్చెను. పరిశుద్ధ గ్రంథ ఉదాహరణగా, దేవుడు అగబునకు భూలోకమంతట రాబోవుచున్న గొప్ప కరువును సూచించెను. అప్పుడు శిష్యులు ప్రతిస్పందించి, యూదయలో కాపురమున్న సహోదరులకు సహాయము పంపుటకు నిశ్చయించుకొనిరి (అపొ॥కా77 11:28-30)

**జ్ఞాన వాక్యము :** ఆయన దైవ చిత్తమును గూర్చి, దేవుని జ్ఞానము యొక్క అతీతమైన ప్రత్యక్షత. ఒక వ్యక్తిని గూర్చిన భూతకాలము లేదా వర్తమాన కాలమును గూర్చిన తన జ్ఞానమును దేవుడు బయలుపరచును.

ఈ వరమునకు ఆధునాతన ఉదాహరణ, నేను ఒక యౌవనస్థురాలితో మాటలాడిన సమయం. ఆమె నిరాశతో పోరాడుచున్నది మరియు తన జీవితం ప్రాముఖ్యమైనది కాదని భావించెను. దేవుడు ఆమెను విడిపించి, గొప్పగా ఆయన ప్రేమను ఆమెపై కుమ్మరించినపుడు అది సత్యమని చెప్పెను.

ఈ వరమునకు పరిశుద్ధ గ్రంథ ఉదాహరణ ఏదనగా - యేసు బావినొద్ద కూర్చుని స్త్రీతో ఆమె పురుషులతో కలిగియున్న గత సంబంధములను గూర్చి మాటలాడెను మరియు ఆమెను ఎన్నటికీ మార్చగలనని చెప్పెను (యోహాను 4).

**ఆత్మల వివేచన :** ఆత్మ మూలమును గూర్చిన అతీతమైన ప్రత్యక్షత. ఈ వరము ఒక విషయం దేవుని ఆత్మ, దేవదూత, దురాత్మ లేదా మనుష్యాత్మ నుండి వచ్చినదో, కాదో బయలుపరచును.

ఎందుకనగా, ప్రపంచములో నాలుగు వివిధరకాలైన ఆత్మలు కలవు. విశ్వాసి తప్పక వాటి పనులను ఎరిగియుండవలెను. చాలా సమయాలలో క్రైస్తవులు దేవుడు వారితో మాట్లాడుచున్నాడని నమ్ముదురు కానీ, వాస్తవానికి అది వారి సొంత ఆత్మ.

ఇతర సమయాలలో, ప్రజలు దర్శనము కలిగియుందురు మరియు స్వరములను వినుచు, అవి దేవుని నుండి వచ్చినవని అనుకొందురు. కానీ, నిజానికి దుష్ట ఆత్మలు వారిని మోసగించుచున్నవి. ఆత్మల వివేచన వరము అనునది. ప్రతీ ఆత్మీయ విషయానికి మూలము మరియు ఉద్దేశ్యమేమిటో తెలిసికొనునట్లు చేయును.

ఈ వరమునకు ఆధునాతునిక ఉదాహరణ ఏదనగా, నేను ఒక స్త్రీని గూర్చి

ప్రార్థించినప్పుడు ఆమె వణకుటకు మరియు కేకలు వేసి, అరుచుటకును మొదలుపెట్టెను. (అది) ఆమెలో ఉన్నది పరిశుద్ధాత్మ నుండి వచ్చినది కాదు గానీ దురాత్మ నుండి వచ్చినదని యెరిగితిని. అంతట నేను ఆమెకొరకు ప్రార్థించగా క్షమాపణయను ఆత్మనుండి ఆమె విడుదల పొందుకొనెను.

ఆత్మల వివేచనకు పరిశుద్ధ గ్రంథ ఉదాహరణ ఏదనగా - గారడీవాడైన ఎలుమ పౌలు ప్రసంగమును ఆపయత్నించెను. అంతట పౌలు, ఎలుమ శరీరంపై ఆనుకొని యుండక దురాత్మతో నిండియుండి, ఆ ఆత్మ పౌలును సువార్త ప్రకటించనీయకుండా ఆటంకపరచెను. కావున పౌలు ప్రతిస్పదించి, అతనిని గ్రుడ్డితనముతో శపించెను (అపో॥కా॥ 13:6-12).

## శక్తి వరములు

విశ్వాసమనెడి వరం : దేవుని చిత్తమును నెరవేర్చుటకు అతీతముగా విశ్వాసమును నింపుట. ఈ వరము అసాధ్యమైన కార్యములను చేయును కానీ, దేవుడు విశ్వాసికి పరిస్థితులకు ప్రతిస్పందించుటకును, అద్భుతములు ప్రత్యక్షముగా అగుపరచుట చూచుటకును విశ్వాసమునిచ్చును.

ఈ వరమునకు ఆధునాతనికి ఉదాహరణ ఏదనగా - సంఘములోనికి నడిచి వెళ్ళి ధనం లేకుండా కట్టడము యొక్క తాళపుచెవులను అడుగుమని దేవుడు నాతో చెప్పెను. రెండు దినములలో మేము తాళపు చెవులను కలిగియుంటిమి. ఎందుకనగా - దేవుడు మా సంఘము కొరకు ప్రణాళిక కలిగియున్నాడు. మరియు ఆయన ఆశీర్వాదములు పొందుకొని వాటి ప్రకారం నడచుకొనుటకు దైవ భాగమైన విశ్వాసమును ఇచ్చెను.

ఈ వరమునకు పరిశుద్ధ గ్రంథ ఉదాహరణ ఏదనగా, యేసు చంపబడిన అదే పట్టణములో పేతురు లేచి ప్రసగించుటకు ప్రారంభించెను. పేతురు ఇంతకు మునుపు అనుమానాలు మరియు భయాలు కలిగియుండి, యేసును మూడుసార్లు తిరస్కరించెను. కానీ, పరిశుద్ధాత్మ వచ్చి, అతనికి అతీతమైన విశ్వాసమునిచ్చినప్పుడు అతడు లేచి, నిలువబడి సువార్తను ప్రకటించగా వేలమంది తమ హృదయములలో యేసును అంగీకరించిరి (అపో॥కా॥2)

**స్వస్థపరచు వరము :** అతీతముగా ప్రత్యక్షపరచబడిన దేవుని స్వస్థతా శక్తి. ఈ వరము అనేక విధానాలుగా వచ్చును ఎందుకనగా, ఒక వ్యక్తి బలహీనుడగునంతగా ఇది అనేక



పద్ధతులలో ప్రతిస్పందించును. ఈ వరము అనారోగ్యము తెచ్చు దురాత్మను వెళ్ళగొట్టుటకు ఉపయోగపడును లేదా బాధనొందిన భావావేశములకు స్వస్థత కలుగును. ఎందుకనగా, గతంలో గాయపడిన సంఘటనల వలన ఇది జరుగును. స్వస్థత వరములు అనునవి బహువచనము గలదై ఎవరినైనను కలిసికొని, వారి ప్రతీ అవసరమును తీర్చును.

ఈ వరమునకు ఆధునిక ఉదాహరణ ఏదనగా, నేను ప్రజల కొరకు వారు నిరాశ, ఆతృతల కొరకు ప్రార్థించినపుడు దేవుడు వారికపై మందులు వాడనవసరం లేకుండానే వారికి వారి బాధలనుండి స్వస్థత కలుగజేసెను. మరియు దేవుడు చెవిటివారికి వినికిడి, తిరిగి తెచ్చెను. కుంటివారు నడుచుట మరియు అలర్జీలతో ఉన్నవారు, ముక్కుకు సంబంధించిన అంటువ్యాధులు స్వస్థతనొందుట నేను చూచితిని.

ఈ వరమునకు పరిశుద్ధ గ్రంథ ఉదాహరణ ఏదనగా, పరిశుద్ధ గ్రంథంలో అనేకమార్లు శిష్యులు రోగులను స్వస్థపరచిరి, చనిపోయినవారిని తిరిగి లేపిరి మరియు కుంటివారు నడుచునట్లు చేసిరి (అపో॥కార్యముల చదువును).

**అద్భుత కార్యములను చేయు శక్తి :** దేవుని (అనంత) అపారమైన శక్తి యొక్క ప్రదర్శన ఈ వరము అనేక రీతులుగా వచ్చును. కానీ ప్రతీ రీతి లేదా విధములో ప్రతిస్పందన ఒక విధముగా ఉండును. ప్రజలు దేవుడు నిజమైనవాడని సమ్మతించుదురు.

ఈ వరమునకు ఆధునిక ఉదాహరణ ఏదనగా, 1995లో ఫ్లోరిడాలోని పెన్సకోలాలో ఒక సంఘ కార్యక్రమములో దేవుని ఆత్మ బలముగా దిగి వచ్చినప్పుడు, తరువాతి 5సం॥ల వరకు 1 మిలియన్ మంది ప్రజలు రక్షణ పొందిరి ఎందుకనగా, వారి ఆరాధన కార్యక్రమమునకు వెళ్ళిన వారందరు దేవుని గాఢమైన శక్తిని రుచి చూచిరి.

ఈ వరమునకు పరిశుద్ధ గ్రంథ ఉదాహరణ ఏదనగా, విషపూరితమైన సర్పము పౌలును కరచినపుడు పౌలు చనిపోలేదు. దేవుడు అతనికి ప్రత్యేక శక్తులను ఇచ్చెనని అందరు తెలుసుకొనిరి (అపో॥కా॥ 28:3-4)

## ప్రేరణ వరములు

**ప్రవచనము :** అభివృద్ధి కొరకు, ప్రోత్సాహము మరియు ఆదరణను తెచ్చు అతీతమైన సందేశము. (1 కొరింధీ 14:3) ప్రవచనం అనునది దేవుని నుండి ప్రజలకు వచ్చు

సందేశమైయున్నది. ప్రజలు ఆయన స్వరమును వినవలెను. ఇది మనుష్యుని అభిప్రాయము లేదా ఆలోచనలు కావు. ఇది నిజముగా దేవుని నుండి వచ్చు వాక్యమైయున్నది.

చాలాసార్లు ప్రవచనమును శారీరానుసారముగా నడుచుకొనువారు మరియు ప్రవక్తలమని చెప్పుకొనువారు అక్రమముగా తమ చిత్తమును ప్రజలపై ఉపయోగించి "ప్రభువు చెప్పునదేమనగా" అన్న పదమును ఉపయోగింతురు.

కానీ, పరిశుద్ధ గ్రంథము సరళముగా మరియు స్పష్టముగా బోధించునదేమనగా ఒక వ్యక్తి దేవుని నుండి సందేశము తెచ్చుట అనునది వారిని నిర్మించుటకు (కట్టుటకు), ప్రోత్సాహపరచుటకు లేదా ఆదరించుటకు ఉపయోగపడవలెను.

ఒకవేళ వాక్యము నిరుత్సాహమును తెచ్చినా లేక ఒక వ్యక్తి యొక్క దృష్టిని మనుష్యునిపై ఉంచినా, అది దేవుని నుండి వచ్చినది కాదని నిశ్చయించుకొనుము. ఎల్లప్పుడూ ప్రవచనమును దేవుని వాక్యముతో శోధించి చూడుము. గతంలో దేవుడు మాట్లాడిన వాటిలో నీకు తెలిసినవి మరియు అనుసరించబడినవి, మరియు దేవుని చిత్తమును కలిగిన ఆత్మీయ నాయకుల సలహాతో పోల్చిచూడుము.

దీనికి ఆధునిక ఉదాహరణ ఏదనగా - నేను నా చేతులలో ఒక యౌవనస్థుని పట్టుకొని ఈ విధముగా చెప్పెను. యేసు నన్ను నీతో చెప్పనిచ్చునదేమనగా, ఇప్పుడు నేను నిన్ను పట్టుకొనినట్లే, ఆయన నిన్ను తన చేతులలో పట్టుకొని. తన ప్రేమను నీపై కుమ్మరించుచున్నాడు" అని పలికితిని. వెంటనే అతని ముఖము మీదుగా కన్నీరు ఉబికి వచ్చి, దేవుడు తన బాధలను స్వస్థపరచినట్లు ఆదరణను అనుభవించెను.

ఈ వరమున పరిశుద్ధ గ్రంథ ఉదాహరణ ఏదనగా - పేతురు పెంతకొస్తు దినమున ప్రసంగించినపుడు ప్రజలు వినుచుండగా యోవేలు గ్రంథమును ప్రస్తావించెను. దేవుడు తమతో, తమ సంతానముతో మాట్లాడుట వారు వినినపుడు, వారు ప్రోత్సాహించబడి, దేవునియొద్దకు వచ్చి రక్షణను అంగీకరించిరి. (అపో॥కా॥2)

భాషలలోని సందేశము : తెలియని భాషలో ఇవ్వబడిన అతీతమైన సందేశము సమకూర్చును, ప్రోత్సాహమును మరియు ఆదరణను తెచ్చును. ఇక్కడ భాష ఎల్లప్పుడూ భాషాంతరము (తర్జుమా) చేయబడవలెను ఎందుకనగా, ఇది ప్రత్యేక ప్రార్థనగా కాక సమూహమునకు సందేశముగా ఇవ్వబడినది.



ఇది మొదలుకాని "భాషల వరములు" మరియు "భాషలలో సందేశము"నకు వ్యత్యాసము ఏదనగా ఏ భాష ఏ రీతిలో ఉపయోగించబడినది అనునది తెలియజేయును భాషల వరము అనునది నీకూ నీ దేవునికి మధ్య జరుగు వ్యక్తిగతమైన ప్రార్థనా భాష మరియు భాషలలో సందేశము అనునది వివరింపదగిన యెరుగని భాషతో కూడిన ప్రవచనం.

భాషలలోని సందేశమునకు ఆధునిక ఉదాహరణ ఏదనగా, నేను ప్రార్థనా కూడికలో ఉన్నప్పుడు, దేవుడు నన్ను భాషలతో కూడిన సందేశమును ఇవ్వగోరెను. కావున అందరు ప్రార్థించుచుండగా నేను స్వరమునెత్తి, నేను తరచుగా చేసెడి ప్రార్థన కంటే భిన్నముగా వేరొక భాషలో మాట్లాడుట ప్రారంభించితిని. ఆపై ఒకరు ఇంగ్లీషులో దేవుని ప్రజలను ప్రోత్సాహపరచు సందేశమిచ్చెను.


**భాషల యొక్క అర్థము :** భాషలతో ఇవ్వబడిన సందేశమునకు అర్థము చెప్పు అతీతమైన సామర్థ్యము.

గమనిక : ప్రేరణ వరములు పని చేయునప్పుడు వాటికి క్రమముండవలెనని పరిశుద్ధ గ్రంథము బోధించుచున్నది. నీకు సమాధాన అభయము నిచ్చుకొన్ని మార్గదర్శకములు ఇచ్చుట ఇవ్వబడినవి.

1. కూడికలో ఇద్దరు అవసరమైన యెడల ముగ్గురికి మించకుండా మాటలాడవలెను. (1 కొరింథీ 14:27)
2. సంఘనాయకులు ఇవ్వబడిన వాక్యములను తప్పక ఆమోదించవలెను (1 కొరింథీ 14:29)
3. వరములతో ఉపయోగించబడినవాడు ఎల్లప్పుడూ దానిని స్వాధీనములో మరియు క్రమములో ఉంచు సామర్థ్యమును కలిగియుండవలెను. ఒకవేళ వ్యక్తి కఠినముగా వ్యవహరించి "ఆత్మ నన్ను ఈ విధంగా చేయనిస్తుంది. దీనిని నేను ఆపలేను" అని చెప్పినట్లయితే, వాస్తవానికి దురాత్మ లేదా వారి శరీరం వారిని స్వాధీనపరచుకొనెను. (1 కొరింథీ 14:32)

# దేవుడు వాడుకొను పాత్రగా నుండుము!

భూమిమీద తన శక్తి ప్రదర్శించబడుటకు వాడుకొనబడు వారికొరకు దేవుడు చూచుచున్నాడు. వరముల కోసం ఆశతో వెదికి, దేవుడు నిన్ను వాడుకొనునట్లు అడుగుటకు ప్రారంభించుము / ఆరంభించుము. దేవుని యెదుట నీ హృదయము స్వచ్ఛముగా చేసుకొనుటతో ప్రారంభించుము. దాచబడిన ఏ పాపములనైనను క్షమించుమని ఆయనను అడుగుము. మరియు నీ తలంపులను, నీ స్వంత ఆలోచలను చూపి, నిజముగా నీ స్వంత మహిమ కొరకు కాక, ఆయన మహిమ కొరకు ఉపయోగించబడుట కొరకు శుద్ధ హృదయమును కలుగజేయుమని ప్రార్థించుము.



ఆపై రెండవ పాఠం “అభిషేకించబడుట”లో నీవు నేర్చుకున్న సూత్రములనే అనుసరించుట ఆరంభించుము. యేసు వలె మాట్లాడుటకు, యేసు వలె నడుచుటకు మరియు ప్రతిదినం యేసువలె ఆత్మతో నింపబడుటకు ఆరంభించుము.

దేవుడు అభిమానులను కలిగి లేడు. కానీ, విశ్వాసముతో నడుచువారిని అనుగ్రహించును. అపో॥పౌలు మరియు మొదటి శిష్యుల వలె పరిశుద్ధాత్మ వరములతో పనిచేయు అవకాశమును నీవును కలిగియుంటివి. దేవుడు నిన్ను బలమైన పద్ధతిలో వాడుకొనుటకు ఆశించి, ఇప్పుడే ఈ ప్రార్థన చేయుట ద్వారా ప్రారంభించుము.

ఈ ప్రార్థనను బయటకు బిగ్గరగా ప్రార్థించుము.

పరిశుద్ధాత్మా! యేసు నామములో ఈ దినం నిన్ను నా జీవితములోనికి ఆహ్వానిస్తున్నాను. నీ వరములను నాకిచ్చి, దేవుని మహిమకొరకు నన్ను వాడుకొనుమని అడుగుచున్నాను. ప్రపంచములో యేసు నామము నేడు తెలియబడునట్లు తగిన సమయములో నీ వరములనీయుము. నేను నీ ఇష్టపూర్వకమైన పాత్రను యేసు నామములో ప్రార్థించుచున్నాను తండ్రి. ఆమెన్.



## ప్రశ్నలు:

1. పరిశుద్ధాత్మ వరములు ఎందుకు భూమిలో దాచబడుచున్నవి?
2. మొదటి శిష్యుల తరువాత పరిశుద్ధాత్మ వరములు అంతమగుటకు యేసు ఎన్నడూ ఉద్దేశించలేదు అని బోధించుట పరిశుద్ధ గ్రంథమునుపయోగించి ప్రతివాదన చేయుము.
3. పరిశుద్ధాత్మ వరములు ఏ విధముగా ప్రతి ఒక్కరికీ వర్తించునో వివరింపుము
4. పరిశుద్ధాత్మ వరములలోని మూడు వర్గముల జాబితాను వ్రాయుము.
5. తొమ్మిది వరములలో ప్రతిదానిని క్లుప్తముగా వివరించుము.
6. ఆత్మ వరములలోనొకదానితో నీవు ఎప్పుడు ఉపయోగించబడితివో లేదా వేరొకరు ఉపయోగించబడుట మరియు వరములు నిజమైనవని, పరిచర్యలో ప్రభావవంతమైనవని తెలుసుకొనిన సమయము వర్ణించుము.
7. ఆత్మ వరములతో దేవుడు నీ హృదయమును వాడుకొనునట్లు ప్రార్థించు ప్రార్థనను వ్రాయుము.


# పాఠం -11

# విశ్వాసమును కాపాడుకొను శిష్యులు

## సన్నద్ధమైన (సిద్ధమైన) సమాధానము

నేడు క్రైస్తవ విశ్వాసము అనేకమైన పద్ధతులలో, వివిధ రకాలుగా దాడి చేయబడుచున్నది. విద్యా విధానములైన కళాశాల మరియు వ్యాకరణ పాఠశాల పద్ధతులు పరిశుద్ధగ్రంథమును చిన్నచూపు చూసి, పురాతన కల్పిత కథలున్న పుస్తకమని, 2000 సం॥ల క్రితం నిస్సారముగా లిఖించబడినదని ఆరోపించుచున్నారు.

(ప్రచార సాధనములు) మూలాధార క్రైస్తవులను "వెనుకబడినవారిగా" చూపుచు, సమాజ విషయములు స్వలింగ సంపర్క హక్కులు (గే రైట్స్), గర్భస్రావము, మరియు మాట్లాడు స్వాతంత్ర్యము వంటివి వచ్చేసరికిప్రచార సాధనములు సహించలేని వారిగా ఉంటున్నారు. (ప్రచార సాధనములు) జ్ఞానముతో యోచించు వచనములు, పరిణామ క్రమములను వక్రీకరించి, క్రైస్తవుని శాస్త్రానుసారముగా మరియు యోచించు జ్ఞానము గల వ్యక్తిగా కంటే జ్ఞానహీనునిగా చూచుచున్నారు మరియు మత పిచ్చిలో గ్రుడ్డివారైయుంటిరి.




మరియు అదే సమయములో (దేవుడు లేడనువారు) నాస్థికులు మరియు మతములన్నిటిపై అనుమానం కలిగినవారు క్రైస్తవ విశ్వాసమునకు వ్యతిరేకముగా పోరాడుచున్నారు. వందలకొద్ది మత విధానములు (తప్పుడు బోధలు), క్రైస్తవ సమూహములకు వ్యతిరేకముగా లేచి, పరిశుద్ధగ్రంథమును గూర్చి వారి వాఖ్యానమును బోధింపనారంభించిరి. ఆ విధముగా, మతమును వెదకు వ్యక్తికి కలవరమును తీసుకొని వచ్చెను. కేవలం గత 150 సంవత్సరాలలో అక్షరాలా వేలకొద్ది నూతన మత గుంపులు ప్రారంభించబడినవి. వారు అనేక విషయముల మీద భిన్నాభిప్రాయములను కలిగియున్నప్పటికీ, వారంత "మౌళిక క్రైస్తవ విశ్వాసము తప్పు" అని సమ్మతించుచున్నారు.



నేడు క్రైస్తవులు ఇంతకుముందు కంటే ఎక్కువగా తమ్మును తామే దేవుని యెదుట కనపరచుకొనుటకు చదువవలెను. కావున వారు క్రైస్తవ విశ్వాసమును కాపాడుకొని, సంహరించు దుష్టత్వమునకు వ్యతిరేకముగా నిలుచుదురు. (2 తిమోతి 2:15).

మన శత్రువైన సాతాను రక్త, మాంసము కాదని పరిశుద్ధ గ్రంథము బోధించుచున్నది. (ఎఫెసీ 6) సాతానుడు క్రైస్తవ్యమును వ్యతిరేకించు ప్రజలను కోరుకుంటున్నాడు. ఎందుకనగా, ఆ విధంగా చేయుట ద్వారా మానవుడు నిత్యజీవము యొక్క ఒకే ఒక్క అవకాశమును తిరస్కరించుచున్నాడు.

దయచేసి, పేతురు యొక్క మాటలను చదివి, ఈ తరములో క్రైస్తవ విశ్వాసమును కాపాడుకొనివానిగా దేవుడు ఉపయోగించుకొనునట్లు ప్రార్ధించుము.

1 పేతురు 3:15-16

నిర్మలమైన మనస్సాక్షి కలిగినవారై, మీలో ఉన్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతివానికిని సాత్వీకముతోను, భయముతోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండి, మీ హృదయములందు క్రీస్తును ప్రభువుగా ప్రతిష్ఠించుడి.

నేడు మనం విశ్వాసమును కాపాడుకొనుటకు తగిన సమాధానమిచ్చునట్లు విశ్వాసములో శిక్షణనొందవలెను. ఈ అధ్యాయం శిష్యునికి క్రైస్తవ మూల సిద్ధాంతములను గూర్చిన జ్ఞానము మరియు సత్యములను నాశనము చేయ ప్రయత్నించు వివిధ మతాల క్లుప్త పరిశీలనను ఇచ్చుటకు తీర్చిదిద్దబడినది. శత్రువు యొక్క దాడికి వ్యతిరేకముగా నిలబడుటకు తగిన ఆధారములు మరియు సమాచారముతో నిన్ను సిద్ధము చేయుటకు లక్ష్యము! మనము సిద్ధముగ ఉండెదం!

## మూలాధారములు

"క్రైస్తవ మూలాధార సత్యములు" అను పదమును ఈ పుస్తకమంతటిలో వినియున్నావు. ఇప్పుడు అవి ఏమిటో నేర్చుకొనెదవు. "క్రైస్తవ విశ్వాసం" దాదాపు 2000 సం॥లు వరకు అందించబడి, మానవాళికి యెరిగిన ప్రతి దాడికి దీటుగా నిలిచినది. ఇది ప్రభుత్వము, ఇతర మతములు, మరియు చివరికి లోపలి నుండి వచ్చు తప్పుడు బోధనల నుండి ప్రయోగింపబడిన దాడులకు ఎదురు నిలిచినది.

తప్పుడు బోధలు అనునవి క్రైస్తవ్యమును గూర్చి సత్యము కాని నమ్మకములు, గొప్పవైన కొన్ని తప్పుడు బోధలు క్రైస్తవ సంఘము యొక్క ఆరంభం నుండి ఉన్నవి. నేడు చుట్టూ ఉన్న అధికశాతం తప్పుడు బోధలన్నీ, మొదటి మూడు సం॥ల సంఘ కాలములోనే ఓడిపోయినవి.



నీకు అప్పగించబడిన సత్యాలు యుగాల గుండా శిష్యుల నుండి వచ్చినవి. పరిశుద్ధగ్రంధము మరియు సంఘము ఈ సత్యములను నిరూపించును.

తన సంఘము ఇటువంటి దాడులను ఎదుర్కొనునని యేసు యెరిగెను గనుక. తనను మరియు సత్యమును ప్రేమించువారికందరికీ, తన పరిశుద్ధాత్మను ఇచ్చెను. ఆ విధంగా, యేసు మరియు మొదటి శిష్యులు ప్రధానముగా వారికి బోధించిన ఈ సత్యములను భద్రపరచుటకు పరిశుద్ధాత్మ మనుష్యులతో కలసి పనిచేసెను.

కొంతమంది, మూల సత్యము పోయినదని, అది తిరిగి తీసుకురావలెనని బోధించుదురు కానీ, యేసు తన సంఘమును కట్టుదునని మరియు పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువనేరవని చెప్పెను. ఈ సాధారణ సత్యములు ప్రతీ తరమునకు అందించబడుచున్నది.

ఈ సత్యములను నేర్చుకొని, బలముగా ప్రశ్నించువారికందరికీ, బోధించు సామర్థ్యమును కలిగియుండును

మత్తయి 16:18

మరియు నీవు పేతురువు, ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను.

మూలధారములు (ఇక్కడ ఇవ్వబడినవి)

1. పరిశుద్ధ గ్రంధము : లేఖనములు పాత నిబంధన మరియు నూతన నిబందన గ్రంధములు శబ్ద పదములన్నియు దేవునిచే ప్రేరేపించబడినవి మరియు



మానవునికివ్వబడిన ప్రత్యక్షత పొరపాట్లు లేనిది, విశ్వాసమును అధికారము మరియు నడవడికతో కూడుకొనినది.

ఎ. లేఖన వచనములు : 2 తిమోతి 3:15-17, 1 థెస్సలోని 2:13 & 2 పేతురు 1:21

బి. విద్వాంస వచనములు : అల్ఫా మరియు ఒమెగ పరిచర్యలను కలిగిన డా॥జేమ్స్ వైట్ "సోలా స్క్రిప్చురా!" అను గొప్ప పుస్తకమును కలిగియున్నారు. మరియు నూతన నిబంధనలోని దైవత్యమును గూర్చి షబ్బీర్ ఆలీ (ముస్లిమ్) తర్కమును కలిగియుండిరి.

జోష్ మెక్ డోవెల్ (www.josh.org) తన "గట్టిగా తీర్పు అడుగు ఆధునాతునిక నిదర్శనము". అను పుస్తకములో పొరపాట్లు లేని పరిశుద్ధ గ్రంధములను గూర్చి గొప్ప ఆధారములను సరఫరా చేసెను. ప్రతీ క్రైస్తవుడు దీనిని కలిగియుండవలెనని ఆశించుచున్నాను.

2. త్రిత్వము : ఒకే ఒక్క నిజమైన దేవుడు (సాధారణముగా త్రిత్వముగా పిలువబడిన) తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ అను ముగ్గురు వ్యక్తులుగా ప్రత్యక్షపరచబడెను.

ఎ. లేఖన వచనములు : ద్వితీ 6:4; యెషయా 43:10-11; మత్తయి 28:19 లుకా 3:22

బి. విద్వాంస వచనములు : అల్ఫా మరియు ఒమేగ పరిచర్యలను కలిగిన డా॥జేమ్స్ వైట్ (www.josh.org) "మరువబడిన త్రిత్వం" అని పిలువబడిన గొప్ప పుస్తకమును కలిగియున్నారు.

3. యేసు దేవుడు : దేవుని కుమారునిగా యేసు మానవుడు మరియు దేవుడు

ఎ. లేఖన వచనములు : యోహాను 1:1, 1 తిమోతి 3:16; ఫిలిప్పీ 2:9-1, ప్రకటన 7:9-11

బి. విద్వాంస వచనములు : జోష్ మెక్ డోవెల్ (www.josh.org) "వండ్రంగి వాని కంటే ఎక్కువగా" అను గొప్ప పుస్తకమును కలిగియున్నారు.

4. మానవుని పతనం : ప్రధానముగ, దేవునిచే మంచిగ సృజింపబడినప్పటికీ, సాతానుచే శోధించబడినపుడు మానవుడు ఇష్టపూర్వకముగా పాపములో పడెను. మరియు దుష్టత్వము, ఆత్మీయ, శారీరక మరణములను లోకములోనికి ప్రవేశపెట్టెను.

ఎ. లేఖన వచనములు : ఆదికాండము 1:26-27, 2:17, 3:6 మరియు రోమా 5:12-19

బి. విద్వాంస వచనములు : రోమా పత్రికపై ఏదైనా మంచి వ్యాఖ్యానమును కలిగియుండుట మంచిది. టెండేల్ ప్రెస్ ఓ.ఓ. బ్రూస్ గారిచే వ్రాయబడిన రోమా పత్రిక విశిష్ట వాఖ్యానమును తయారుచేయుచున్నది. ఇది చాలా విలువైనది మరియు పరిశుద్ధ గ్రంధములో నున్న దైవ శాస్త్ర పుస్తకమునకు మూలాధారం మరియు సమాచారవంతముగా ఉన్నది.

5. రక్షణ : పాపమునకు క్షమాపణ లభించు క్రీస్తు త్యాగమును అంగీకరించబడుట ద్వారా, ప్రతీవ్యక్తి రక్షణపొంది, దేవునితో తనకుండిన సహవాసం తిరిగి తెచ్చుకొనవచ్చును.

ఎ. లేఖన వచనములు : లూకా 24:47, యోహాను 3:3-16, రోమా 10:13-15 మరియు తీతుకు 2:11

బి. విద్వాంస వచనములు : లేఖనములన్నింటిలో పరిశుద్ధ గ్రంధము బోధించు మూల సిద్ధాంతములను తెలుసుకొనుటకు ప్రతీ క్రైస్తవుడు దేవుని శాస్త్రమును గూర్చిన పుస్తకమును కలిగియుండవలెను. మూడీ ప్రెస్ "విలియమ్స్ ఇవాన్స్" ద్వారా రచించబడిన "పరిశుద్ధ గ్రంధమందున్న గొప్ప సిద్ధాంతములు" అను పుస్తకం ప్రారంభీకులకోసం తయారుచేసినది.

6. ప్రభువు బల్లలో పాల్గొనుట మరియు బాప్తీస్మము : ప్రతీ క్రైస్తవుడు పాల్గొనవలసిన రెండు అభ్యాసములను బైబిలు బోధించుచున్నది.

1. ఒకడు పాపముల నుండి పశ్చాత్తాపము నొంది, క్రీస్తు యొక్క రక్షణ బహుమతిని పొందుకున్న తరువాత నీటిలో ముంచుట ద్వారా పొందు (నీటి) బాప్తీస్మము మరియు

2. పరిశుద్ధమైన ప్రభువు బల్లలో పాల్గొనుట (ప్రభు రాత్రి భోజనం) ఇది మన రక్షణను గూర్చి క్రీస్తు పడిన శ్రమ మరియు మరణమును జ్ఞాపకము చేసుకొనుటకు (గుర్తు) చిహ్నముగానున్నది.

ఎ. లేఖన వచనములు : బాప్తీస్మము; మత్తయి 28:19, మార్కు 16:16 మరియు అపో॥కా॥ 10:47-48, పరిశుద్ధ బల్ల సహవాసము లూకా 22:19 మరియు 1 కొరిందీ 11:25-26

బి. విద్వాంస వచనములు : మరియొకసారి ప్రధాన దైవశాస్త్ర పుస్తకంలోతైన మూల సత్యములను బోధించును.



7. ఆఖరి తీర్పు : క్రీస్తును తిరస్కరించిన వారందరి కొరకు ఆఖరి తీర్పు ఉండును. వారి పాపముల కొరకు తీర్పు నొంది, సాతానుడు మరియు పడిపోయిన దేవదూతలతో పాటు నిత్యనాశనమగు (నరకములో) అగ్ని గుండములో శిక్షనొందుదురు.

శిక్షణ నొందినవారు వారి పేర్లు గొఱ్ఱెపిల్ల యొక్క పుస్తకములో వ్రాయబడి పునరుత్థాన శరీరము ఇవ్వబడి, క్రొత్త భూమిపై దేవునితో నిరంతరము నివాసముందురు.

ఎ. లేఖన వచనములు : మత్తయి 25:46; మార్కు 9:43-48; 2పేతురు 3:13 మరియు ప్రకటన 19-22

బి. విద్వాంస వచనములు : మరియొకసారి ప్రధాన దైవశాస్త్ర పుస్తకంలోతైన మూల సత్యములను బోధించును.

గమనిక : "ఎత్తబడుట" "భాషలతో మాట్లాడుట" మరియు "దైవిక స్వస్థత" వంటి సిద్ధాంతములను వీటిలో నేను చేర్చలేదు. ఎందుకనగా, ఇవి ప్రాముఖ్యమైనవనప్పటికీ, ప్రధానమైనవిగా తీర్మానించబడలేదు. మౌళిక (ప్రధాన) సిద్ధాంత సత్యములు క్రైస్తవునిగా ఉండుటకు అవసరమైనవి. ఈ సిద్ధాంతములు ఒక వ్యక్తి నిజ క్రైస్తవుని లేదా అబద్ధ క్రీస్తును అనుసరించుచున్నాడా అన్నది తీర్మానించును.

పునాది సిద్ధాంతములు అనునది క్రైస్తవులందరు ప్రతీ స్థలమునందు మరియు ప్రతీ తరమునందు సమ్మతించు సత్యములైయున్నవి. వివిధ సంఘములు మరియు డినామినేషన్లు కొన్ని భాగాలలో బేధాల కలిగియున్నప్పటికీ, ఈ సిద్ధాంత భాగాలలో మాత్రము బేధములను కలిగియుండలేదు. ఒకవేళ వారు కలిగిన యెడల వారు నిజ సంఘముగ ఎంచబడరు.

## నిజమైన వాటిని తెలుసుకొనుము అప్పుడు నీవు నకిలీని గుర్తించెదవు.



బ్యాంకులో సొమ్మును లెక్కపెట్టువారు నకిలీ వాటిని సులువుగా గుర్తించునట్లు, నిజమైన సొమ్మును గూర్చి చదివినట్లే, నీవును ఎవరైనా తప్పుడు బోధలు లేదా తప్పుడు సిద్ధాంతములతో

వచ్చినప్పుడు, క్రైస్తవ విశ్వాసము యొక్క ప్రధాన సిద్ధాంతములను కాపాడుకొనుటకు మరియు నకిలీ సిద్ధాంతములను గుర్తించుటకు నీవు పరిశుద్ధగ్రంధమును చదివి ఈ పునాది సిద్ధాంతములను నేర్చుకొనవలెను.

మరియు బాస్కెట్ బాల్ ఆటగాళ్ళు ఆటలపోటీలో పాల్గొనుటకు ముందుగా ఏ విధంగా గంటల సమయం అభ్యాసము చేయుదురో, అదే రీతిగా నీవును ఏకాంత ప్రార్థనలో మరియు బైబిలు చదువుటలో గంటల సమయం గడుపవలెను. కావున నీవు నమ్మిన వాటికి సవాలు చేయువారికి సమాధానము చెప్పుటకు సిద్ధముగా ఉండెదవు.

దయచేసి ఈ క్రింది లేఖనములు చదివి,ప్రతీ తరములోనూ సత్యమును కాపాడుకొనుట ఎంత ప్రాముఖ్యమైనదో నేర్చుకొనుము.

1 తిమోతి 4:1-2,3

అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును, దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు. ఆ అబద్ధికులు, వాత వేయబడిన మనస్సాక్షి గలవారై, వివాహము నిషేధించుచు, సత్య విషయమై అనుభవ జ్ఞానముగల విశ్వాసులు కృతజ్ఞత స్తుతులు చెల్లించి పుచ్చుకొను నిమిత్తము దేవుడు సృజించిన ఆహార వస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పుచుందురు.

2 తిమోతి 3:1-9

1. అంత్య దినములలో అపాయకరమైన కాలములు వచ్చునని తెలుసుకొనుము.
2. ఏలాగనగా, మనుష్యులు స్వార్థప్రియులు, ధనాపేక్షులు బింకములాడువారు, అహంకారులు, దూషకులు, తల్లిదండ్రులకు అవిధేయులు కృతజ్ఞత లేనివారు, అపవిత్రులు
3. అనురాగ రహితులు, అతిద్వేషులు, అపవాదకులు, అజితేంద్రియులు, క్రూరులు, సజ్జన ద్వేషులు
4. ద్రోహులు, మూర్ఖులు, గర్వాంధులు దేవుని కంటే సుఖానుభవమునెక్కువగా ప్రేమించువారు



5. పైకి భక్తిగలవారి వలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించని వారునైయుందురు. ఇట్టివారికి విముఖుడవై యుండుము.
6. పాపభరితులై నానావిధములైన దురాశలవలన నడిపింపబడి, యెల్లప్పుడును నేర్చుకొనుచున్నాను.
7. సత్యవిషయమైన అనుభవజ్ఞానము ఎప్పుడును పొందలేని అవివేకము స్త్రీల యొక్క యిండ్లలో చొచ్చి, వారిని చెరపట్టుకొని పోవువారు వీరిలో చేరినవారు.
8. యన్నే, యంబ్రీ అనువారు మోషేను ఎదిరించినట్లు వీరును చెడిన మనస్సు కలిగి విశ్వాస విషయములో భ్రష్టులై సత్యమును ఎదిరింతురు.
9. అయినను వారి అవివేకమేలాగు తేటపడెనో అలాగే వీరిదికూడ అందరికి తేటపడును గనుక వీరు ఇక ముందుకు సాగరు.

2 తిమోతి 4:1-5

1. దేవుని యెదుటను, సజీవులకును, మృతులకును తీర్పు తీర్చు క్రీస్తు యేసు ఎదుటను, ఆయన ప్రత్యక్షత తోడు, ఆయన రాజ్యముతోడు, నేను ఆనబెట్టి చెప్పునదేమనగా-
2. వాక్యమును ప్రకటించుము, సమయమునందును, అసమయమునందును ప్రయాసపడుము. సంపూర్ణమైన దీర్ఘశాంతములో ఉపదేశించు ఖండించుము, గద్దించుము బుద్ధి చెప్పుము.
3. ఎందుకనగా జనులు హితబోధను సహింపక దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమకొరకు పోగు చేసికొని,
4. సత్యమునకు చెవినియ్యక కల్పనాకథల వైపునకు తిరుగు కాలము వచ్చును.
5. అయితే నీవు అన్ని విషయములలో మితముగా ఉండుము, శ్రమపడుము, సువార్తికుని పని చేయుము, నీ పరిచర్యను సంపూర్ణముగా జరిగించుము.

ఇతరులు విశ్వసించునది

క్రైస్తవ విశ్వాసమునకు వ్యతిరేకముగా వచ్చు అధికశాతం దాడులను గూర్చిన

సమాచారం తరువాతి భాగములో క్లుప్తముగా వివరించెదను. ఈ భాగమును నేను మూడు ప్రధాన విభాగములుగా విభజించితిని


1. మతపరము కాని దాడులు 2) ప్రతికూల క్రైస్తవ (తప్పుడు బోధ) దాడులు 3) ప్రపంచ మతాల దాడులు. ప్రతీ విభాగము క్రైస్తవ విశ్వాసమును విలక్షణముగా దాడి చేసెను. కానీ, ప్రతి విభాగము ప్రధాన క్రైస్తవ్యమును సమూల నాశనం చేయాలన్న సాధారణ లక్ష్యమును కలిగియుంది.

క్రైస్తవ్యమునకు వ్యతిరేకముగా వచ్చు ఈ దాడులను నీవు నేర్చుకొనునపుడు, రక్త మాంసములతో కాదు గానీ సాతానుతో మరియు మనుష్యుల ఆత్మలను అసహ్యించుకొని, నిత్య నాశనమునకు గురి కావలెనని ఆశించు దుష్ట దయ్యములకు వ్యతిరేకముగా పోరాడుచున్నామని తప్పక జ్ఞాపకముంచుకొనుము. కాబట్టి, క్రైస్తవ విశ్వాసమును ఎదిరించువారితో పనిచేయునపుడు మనము తప్పక ప్రేమతో మరియు సహనముతో పని చేయవలెను.

ఈ భాగములు నీవు బయటనుండి కొంత నేర్చుకొనవలెనని అడుగుచున్నవి. నేను, వారి కొన్ని ముఖ్య దాడులను ప్రదర్శించి, కొన్ని ముఖ్య సమాధానములను ఇచ్చెదను మరియు వాదనలో సరియైన లోతులో ఇంకా ఎక్కువ చదువుటకు తగిన మూలాధారములను ఇచ్చెదను. నీవు వ్యక్తిగతంగా ఈ బయటి అవసరమైన సంగతులు విషయాలను చదివి, ఉత్తమముగా సత్యముతో సన్నద్ధుడవు కావలెనని కోరుచున్నాను.

## 1) మతపరము కాని దాడులు

నాస్థికులు / దేవుడు లేడనువారు (దేవుడు లేడని నమ్మువారు) మరియు అజ్ఞానులు (దేవుని ఉనికిని మరియు ఎవ్వరిని నమ్మనివారు) ఈ వర్గమునకు సరిపోదురు. వారు తెలివిగల వాదనల వైపు మొగ్గు చూపి, పరిశుద్ధ గ్రంథ ఆరోపణలను మరియు క్రైస్తవ్యమును నిరుపయోగము చేయ ప్రయత్నించుచున్నారు.




### 1. పరిణామ క్రమము :

ఇది వందకోట్ల సంవత్సరాల క్రితం "శూన్యం" విస్ఫోటనం చెంది విశ్వమును తయారుచేసెనని



తెలియజేయు నమ్మకము వందల సం॥ల క్రితం జీవము లేని వస్తువుల నుండి జీవము వచ్చెనని, మరియు ఇది మానవాళిగా ప్రకృతి ఎంపిక, జీవించుటకు తగిన సంబంధమును బట్టి పరిణమించినదని (లేక) వికాసము చెందినదని పరిణామ క్రమము బోధించుచున్నది.

పరిశుద్ధ గ్రంథమునకు వ్యతిరేకముగా పరిణామక్రమము చేయు ప్రధాన దాడులు క్రింద ఇవ్వబడినవి.

ఎ. దేవుడు లోకమును సృజించలేదు ఎందుకనగా విజ్ఞాన శాస్త్రము ఆయన చేసెనని నిరూపించలేదు.

ప్రత్యుత్తరము : నిరూపించబడినదంతయు బుద్ధి జ్ఞానములతో యోచన చేయబడింది గడియారము శూన్యము నుండి ప్రత్యక్షము కాలేదు. అది గడియారములు చేయువానిచే సృజింపబడింది.

'నాసా'లో కంప్యూటర్లు అన్నింటికంటే మానవుడు అధికముగా మిశ్రితమైనవాడు. శూన్యములో జరిగిన విస్ఫోటనము వల్ల ఆ కంప్యూటర్లు అన్న వచ్చినవని ఎవ్వరూ చెప్పరు.

దేవుడు మానవుని తన స్వరూపమందు సృజించెను. ఆ విధముగా మానవుడు సృష్టికర్తను కలిగియున్నాడు.

బి. దేవుడు లోకమును సృజించిన యెడల ఆయన భయంకరమైన పనిని జరిగించెను ఎందుకనగా, లోకము మరణముతోను, శత్రువులతోను, లోపములు కలిగిన సృష్టితోను నిండియున్నది.

ప్రత్యుత్తరము : ప్రధానముగా, లోకము ఇప్పుడు మనము చూచునట్లుగా సృజించబడలేదు. మొదటిగా, ఇది బాధ, మరణం, వ్యాధి లేనిదిగా, సంపూర్ణముగా ఉండెదిది. కానీ, పాప కారణమును బట్టి, లోకము ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఉన్నది. కాబట్టి, మానవుడు దేవుని ప్రమేయం లేకుండా జీవించుటకు ఎన్నుకొని, లోకమును నేడు ఉన్నట్లుగా (చేసెను) తయారుచేసెను.

సి. శాస్త్ర విజ్ఞానము భూమి మరియు విశ్వము యొక్క వయస్సు వందకోట్ల సంవత్సరములని నిరూపించుచూ, కేవలం 6000 వల సం॥ వయస్సు అని చెప్పు పరిశుద్ధ గ్రంథము యొక్క నమ్మికను త్రోసిపుచ్చుచున్నారు.

ప్రత్యుత్తరము : దేవుడు విశ్వమును సృజించినప్పుడు "పూర్తిగా ఎదిగినవారై'' జీవితమును జీవించుటకు వీలుగా సృజించెను. దేవుడు ఆదాము, హవ్వలను ఏదెను తోటలో ఉంచినప్పుడు వారు పూర్తిగా ఎదిగినవారు, పసిపిల్లలు కారు. ఒకవేళ నీవు వారి శరీరము నుండి భాగమును తీసి పరిశీలించినట్లయితే, బహుశా ముప్పది (30) సంవత్సరములుండవచ్చును కానీ, వారు అప్పుడే సృజింపబడిరి.

దేవుడు విశ్వమును జీవించుటకు తగిన రీతిలో పూర్తిగా ఎదిగినదిగా సృజించెను. కేవలం విశ్వం యొక్క కాలం (వయస్సు) నిరూపించుచున్నది.

డి. శిలాజలము యొక్క నమోదులు, నేటి ఆధునాతునిక జాతులు మిలియన్ సం॥ల నుండి ఇతర తక్కువ జాతుల నుండి పరిణమించినవి అనటంలో సందేహం లేదు. ఆ విధంగా, పరిశుద్ధ గ్రంథము దృష్ట్యా ఆరు రోజులలో సృష్టి అనునది అ సంగతిగాయుండినది.

ప్రత్యుత్తరము : ప్రతీ జాతులలో వివిధరకాల నిదర్శనములున్నవి కానీ, ఏ జాతియు ఇతర జాతులుగా పరిణామము చెందినట్లు ఎక్కడా, ఎటువంటి ఆధారము లేదు. కుక్కలు మరియు తోడేలు వంటి జీవులన్నియు కుక్క వంటి జంతువు నుండి వచ్చెనని చూపవచ్చును. కానీ, శాస్త్ర విజ్ఞానము ఎన్నడూ కుక్క రాతి నుండి వచ్చినదాని, ఆపై చేప, ఆపై బల్లి మరియు ఇంకా అనేక వచ్చినవని నిరూపించలేదు.


ఇవ్వబడిన అంశముల క్రమమయంతయు ప్రధానముగా, మానవుడు ఇప్పుడు ఉండినట్లే ఎల్లప్పుడూ ఉండునని ఇంకను చూపుచున్నది. మరియు అనేకమైన ఇతర విభిన్న నమ్మకములు హిట్లర్ వలె ప్రవర్తించుటకు నడుపును లేదా ప్రవర్తించునట్లు చేయును అతడు ఏరియన్ల జాతి ఇతర మానవ జాతికంటే (ఉత్తమమైనదని) ప్రధానమైనదని నమ్మి మానవ జాతి అంతా చంపబడాలని విశ్వసించెను. అదియే "సహజ సంబంధమైన'' ఎంపిక మరియు ఇది మనుష్యులలో జీవితమును జీవించుటకు సరిపోయినదిగా అగుపడుచున్నది.

**ఆధారములు :** డా॥ కెంట్ హోవిండ్ గారి (www.drdino.com) ఉపన్యాసమును వినుము లేదా కెన్ హామ్ గారి ''ఆదికాండములోని సమాధానములు'' www.answsersingenesis.org వద్ద చూడుము వార, పరిణామ క్రమమును నమ్మినవారు చేసిన "శాస్త్రవిజ్ఞాన ఆరోపణలకు'' సమాధానమిచ్చిరి.



నీవు శాస్త్రీయ విజ్ఞాన అంశములతో నీ విశ్వాసమును కాపాడుకొనినపుడు పరిణామ క్రమమును నమ్మువానికి ఆశ్చర్యమును కలిగించును మరియు ఎల్లప్పుడూ ముద్ర వేయబడును. క్రైస్తవులు ఏవిధంగా ఎల్లప్పుడూ దేవుని మరియు విజ్ఞాన శాస్త్రమును నమ్మవలెనో తప్పక నేర్చుకోవలెను.

## 2. ఆధునిక దైవ శాస్త్రము



ఇది ఖచ్చితమైన సత్యము ఉనికిలో లేదని నమ్ము విశ్వాసము. ఇది "సంబంధార్థక మైనదిగా'' (రిలేటివిజమ్) పిలువబడెను. రిలేటివిజమ్ అనగా "అన్ని సత్యములు ఒకదానికొకటి సంబంధించినవి'' అని అర్థము.

ప్రధానముగా, "ఆధునికత'' లేదా "సంబంధార్థం'' గల వ్యక్తి ఒక వాక్యము ఇతర వాక్యము (మాట) కంటే సత్యమని చెప్పుట అసంభవమని నమ్మును. మరియు ఒక వ్యక్తి యొక్క మనోదృక్పథమే సత్యము యొక్క ఆలోచనను నిర్వచించును'' అని నమ్మును.

ఉదాహరణ : నేను ఒకవేళ ఒక వ్యక్తిని ఎదుర్కొని, నేను "కలము నాకుడి చేతిలో ఉన్నది'' అని చెప్పినయెడల అతడు - "అది ఖచ్చితముగా సత్యము కాకపోవుచ్చును'' అని చెప్పవచ్చును ఎందుకగా నా వైపు నుండి ఉన్న ధృక్పథము కలము నా యెడల చేతిలో ఉన్నది.

వారి ప్రధాన దాడులలో ఇక్కడ కొన్ని ఇవ్వబడినవి

ఎ. సత్యము యొక్క ఉనికిని ఖచ్చితముగా ఎలా నిరూపించగలవు? ప్రతీ "సత్యమును గూర్చి ప్రతీ స్త్రీ లేదా పురుషుడు వారి స్వంత మనోధృక్పదమును కలిగియున్నారు. ఆ విధముగా సత్యమును ఎన్నడూ సత్యముగా కాక అభిప్రాయముగానే చూచిరి.

ప్రత్యుత్తరము : వారి (వాక్యమును) వివరణను అడిగినట్లయితే "ఖచ్చితమైన సత్యమేదియూ ఉనికిలో లేదు'' అనునదియే ఖచ్చితమైన వాక్యము. ప్రధానముగా వారు 2+2=4 లేదా వేరక సరళ సత్యము ఉనికిలో ఉన్నదని ఒప్పుకోవాలి. ఆ విధముగా సమస్తమును సంబంధితము కాదని నిరూపించబడుతుంది.

వారు ఇంకను ఒప్పుకొనట్లయితే, వారిని, జీవితము సంబంధితముగ ఉనికిని కలిగియున్నదా? లేదా ఖచ్చితముగా కలిగియున్నదా? అని అడుగుము. వారు ఒకవేళ సంబందితముగా అని చెప్పినట్లయితే, వారు సియర్స్ టవర్స్ నుండి దూకినట్లయితే ఏమి జరుగునని అడుగుము. అప్పుడూ, మీ మరణము ఖచ్చితమైనదా లేక సంబంధితమైనదా? అని చెప్పుము.

ఒకసారి నీవు, సత్యము ఉనికిలో ఉన్నదని స్థాపించిన తరువాత, మనోదృక్పథము సత్యమును మార్చలేదని తెలియజెప్పుము. తిరిగి కలము యొక్క ఉదాహరణ యొద్దకు వెళ్ళినట్లయితే, ఎదుట ఉన్న వ్యక్తి యొక్క మనోదృక్పథము సత్యమును మార్చలేదు ఎందునకగా, కలము ఇంకను అతని కుడిచేతిలో ఉన్నది.

మరియు వారు ఖచ్చితమైన సత్యమును నమ్మనంత మాత్రాన, అది ఉనికిలో లేదని అర్థము కాదు. వారిని కుర్చీలో నిల్చొనమని చెప్పి, వారు గురుత్వాకర్షణను నమ్మరని చెప్పుము. వారు కుర్చిలో నుండి గెంతిన యెడల నేల మీద పడుదురు. వారు ఆ విధముగా వందసార్లు చేసినను అదియే జరుగును. విషయమేమనగా, వారు ఒప్పుకున్ననూ, లేకపోయిననూ ఖచ్చితముగా సత్యము ఉనికిలో ఉన్నది.

బి. లోకములో మిలియన్ల కొద్దీ దేవుళ్ళు, వేలకొద్ది మతములు ఉండగా, నీ దేవుడే నిజ దేవుడని ఎలా తెలసుకొనగలవు?

ప్రత్యుత్తరము : మొదట యేసుతో నీకున్న అనుభవమును పంచుకొనుము. ఆపై వారిని "మీరెంతమంది ఉన్నారు?" అని అడిగి, "నీవు ఒక్కడివి ఉన్నట్లే, దేవుడు ఒక్కడే ఉన్నాడు" అని చెప్పుము. అప్పుడు నీవు - "ఒక వ్యక్తి ఉనికిలో ఉన్నట్లు లోకమునకు ఏ విధముగా నిరూపించును?"

అదే రీతిగా, దేవుడు భూమిమీదికి వచ్చి, మనుష్యునితో సమయం గడిపి, తాను నిజమని (నిజమైన వ్యక్తి అని) లోకమునకు చెప్పుటకు, తన అనుచరులను బయటకు పంపెను. మరియు నీవు ఆయన అనుచరులను విశ్వసించినట్లయితే, ఆయను తిరస్కరించినందుకుగానూ తగిన ఫలితములను అనుభవించెదవు. ఇది, ఒక వ్యక్తి మరియొక వ్యక్తితో నీవు ఉన్నావని (నీ ఉనికిని) చెప్పుటకు ప్రయత్నించినప్పుడు వారు వారిని నమ్మనట్లే ఉండును.



నీవు ప్రతీ మతమును గూర్చి చదివినప్పుడు, నిజ దేవుడు ఉన్నాడని కనుగొందువు. ఎందుకనగా, వారు విశ్వసించునదానిలో అధిక శాతం ఒకే రీతిగా ఉండును. మరియు ఒక వ్యక్తి క్రైస్తవ్యమును గూర్చి చదివినప్పుడు, వేరు వేరు భాగములన్నియు కలసి ఒక్కటిగా వచ్చుటను కనుగొందురు.

సి. బైబిలు సత్యమైనదేతే, ఎవరి వ్యాఖ్యానం సత్యమైనది? ప్రతీ వ్యక్తి కొంత విషయమును విభిన్న మార్గములో చూచుచున్నాడు

ప్రత్యుత్తరము : బైబిలును (వివరించు) వ్యాఖ్యానించ నిజ మార్గము (పద్ధతి) ఏదనగా, యేసు వ్యాఖ్యానించు పద్ధతియే! ఆయన బోధనలు మరియు సంఘ చరిత్రను చదువుట ద్వారా యేసు వ్యాఖ్యానించు పద్దతిని కనుగొందువు.

సంఘములు ప్రాముఖ్య సత్యములపై కొద్దో, గొప్పో అసమ్మతిని తెలిపినప్పటికీని, విశాల హృదయముతో నిజముగా బైబిలు చదువు వారెవరైనను, ప్రధాన సిద్ధాంత సత్యములను తెలుసుకొందురు.

డి. యేసు అందరినీ ప్రేమించినట్లయితే ఆయన ఎందుకు ప్రజలను ఇంకను నరకానికి పంపించుచున్నాడు? దేవుడు అవిధేయత చూపిన సృష్టిని ఆదరించుట కంటే ఎక్కువగా, మానవుడు అవిధేయత గల జంతువులను ఆదరించుచున్నాడు.

ప్రత్యుత్తరము : ప్రజలు తన రక్షణను తిరస్కరించుచున్నారు గనుక ఆయన వారిని నరకమునకు పంపించుచున్నాడు. దేవుడు పాపముతో వసియించలేడు గనుక నరకము ఉన్నది వ్యక్తి "నిత్య శిక్ష"ను అర్థం చేసుకొనకపోవడానికి గల కారణం ఏదనగా, వారు పరిపూర్ణ దేవుని పరిశుద్ధ స్వభావమును మరియు మానవుని యొక్క తిరుగుబాటు చేయు దుష్ట హృదయమును అర్థం చేసుకొనకపోవుటయే!

మానవుని యొక్క పాపమును పరిశుద్ధ దేవునికి జంతువుల యొక్క అవిధేయతతో సరిపోల్చుటకు, నీవు దానికి దగ్గరగా ఉండు తీవ్రమైన ఉదాహరణను తయారుచేయవలెను. కావున, దీనిని ఊహించుము. నీ కుక్క (పెంపుడు కుక్క) శిశు మందిరములోనికి వెళ్ళి, చిన్న పిల్లలను మెడ పట్టుకొని, లాక్కొని వచ్చి, శరీరమును ముక్కలు ముక్కలుగా చీల్చివేసిన యెడల, ఆ కుక్కను ఏ విధముగా చూతువు? మరియు నీవు ఎంతటి తీవ్రముగా, నీవు ఉత్తమమని తోచిన పద్ధతిలో శిక్షించుదువు?

మానవుడు ఎన్నుకొను మార్గము మరింత ఘోరముగా మరియు దేవుని దృష్టిలో ప్రతీ పాపము చెడుతనము మరియు దుష్టత్వముగా యున్నది. మరియు మానవునికి పశ్చాత్తాపపడుటకు మరియు దేవుని యొక్క నూతన జీవితమును అంగీకరించిన తరువాత కూడా, ఇంకను తిరస్కారము చూపుచు, పాపములో నివసించుచున్నాడు. దేవుడే ప్రజలను నరకమునకు పంపించుచున్నాడు. ఎందుకనగా, వారు రక్షణ మార్గమును తిరస్కరించి, పాపములో జీవించుటకు ఇష్టపడుచున్నారు.

ఇ. దేవుడు ఉన్నట్లయితే, ఎందుకు అందరూ ఆయనయందు విశ్వాసముంచుటలేదు? నేను దేవుడనయితే, అందరూ నన్ను చూచి, నా యందు విశ్వాసముంచవలెనని కోరుకొందును.

ప్రత్యుత్తరము : దేవుడు తన కుమారుడైన యేసు ద్వారా లోకమునకు వచ్చెను. గానీ, అనేకులు ఆయనయందు విశ్వాసముంచలేదు. వారాయనను కొట్టి, మ్రానుపై సిలువ వేసిరి. చివరికి దేవుడు నీ దగ్గరకు వచ్చినట్లయితే, ఆయన అన్ని సమయముల యందు ప్రతీ ఒక్కరి వద్దకు రావలెనా? పైగా మానవుడు అనుమానం నొందినప్పుడు, ఆయన తప్పక తిరిగి రావలెనా? అలాగైన యెడల మానవుడు దేవుడు గానూ మరియు దేవుడు మానవునికి పరిచారకుడాయెను.

కానీ, ఇది మరియొక రీతిలో ఉన్నది; మనము దేవుని సేవించుటకే యుంటిమి. ఎవరైనను తెలుసుకొనగోరిన యెడల, నిజముగా ఆయన కుమారుడైన క్రీస్తును వెదికిన యెడల వారాయనను కనుగొందురు. మరియు పరిశుద్ధాత్ముడు ఇక్కడ ఉండిన కారణమును బట్టి, ఏ సమయంలోనైనను, ఎక్కడైనను దేవుని కనుగొనగలము.

ఆధారములు : జోష్ మెక్‌డోవెల్ వ్రాసిన గట్టి తీర్పును కోరు నూతన నిదర్శనము'' New Evidence that Demands a Verdict పుస్తకములో "సత్యము'' అను భాగమును చదువుము. మరియు అనేక ఆధునాతన నాస్తికుల ప్రశ్నలకు సమాధానమిచ్చు గొప్ప వెబ్‌సైట్ www.gotquestions.org ఇక్కడ ఇవ్వబడినది.

## 2 ప్రతికూల క్రైస్తవ (తప్పుడు బోధ) దాడులు

ఈ గుంపులు క్రైస్తవ తప్పుడు బోధలుగా తీర్మానించబడినవి. ఎందుకనగా, వారు క్రైస్తవ్యము యొక్క ప్రధాన మూలధార సత్యములను విభాగించి, వ్యతిరేక పరిశీలనను



బోధించుచున్నారు. వాటిలో అత్యంత ప్రధానమైనది మనము ఈ భాగములో చర్చించెదము. ఇది 150 సం॥ల క్రిందట ప్రారంభించబడినది. వారు, క్రైస్తవ్యములో ''మూల సత్యము'' మొదటి శిష్యుల కొంతకాలం తరువాత నశించిపోయెనని విశ్వసించుదురు. ఎందుకనగా, వివిధ కలలు, దర్శనములు మరియు ''నూతన ప్రత్యక్షత''ను బట్టి సంస్థలు "పురాతనమైన ప్రధాన సత్యములను'' ఇవ్వగలిగెను.



సిద్ధాంత క్రైస్తవులందరు తప్పు అని బోధించుట తమ కర్తవ్యమని వారు అనుకొందురు. మరియు వాస్తవముగా, వారు మంచి పనినే చేయుచున్నారు. ఎందుకనగా వారు అమెరికాలోని ఇతర సంఘముల కంటే వేగముగా అభివృద్ధి చెందుచున్నారు.

వేగముగా ఎదుగుచున్న తప్పుడు బోధలు, రెండు అవి యెహోవా సాక్షులు మరియు మార్మోనులు. కాబట్టి, మనము నిలువబడి, దాడులకు వ్యతిరేకముగా పోరాడుటకు సిద్ధపడి యుండవలెను.

వారి దాడులకు వ్యతిరేకముగా కాపాడుకొను సులభమైన మార్గమేదనగా, 2000 సం॥ల క్రిందట యేసు మరియు శిష్యులు ప్రకటించిన నిజ సువార్తను గూర్చి తెలుసుకొనుటయే! ప్రజలు సువార్తను మార్చి, అది వారి యొక్క "దర్శనములు'' లేదా దేవదూతల సందర్శనలు'' వలన కలిగినవి వివరించిన పౌలు యొక్క వివరణను వినుము.

గలతీ 1:6-9

6. క్రీస్తు కృపను బట్టి మిమ్మును పిలిచినవానిని విడిచి, భిన్నమైన సువార్తతట్టుకు మీరింత త్వరగా తిరిగిపోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది.

7. అది మరియొక సువార్త కాదు గానీ, క్రీస్తు సువార్తను చెరుపగోరి, మిమ్మును కలవరపరచు వారు కొందరున్నారు.


8. మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను, పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించినయెడల అతడు శాపగ్రస్తుడవును గాక.

9. మేమిదివరకు చెప్పిన ప్రకారమిప్పుడును మరల చెప్పుచున్నాము. మీరు అంగీకరించిన సువార్త గాక మరియొకటి ఎవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవును గాక!

సరళ సత్యమేదనగా, మార్మోనులు మరియు యెహోవాసాక్షులు సువార్తను'' పునరుద్ధరించట లేదు గానీ, వారు వాస్తవముగా మరియొక సువార్తను ప్రకటించుచున్నారు. నిజమైన సువార్తను తెలుసుకొనుము. అప్పుడు నీవు నకిలీను గుర్తించగల సామర్థ్యమును కలిగియుందువు.

## 1. యెహోవా సాక్షులు

1800 సం॥లో చార్లెస్ టేజ్ రస్సెల్ ఈ గుంపును స్థాపించెను. ఇప్పుడు 6 మిలియన్ల మంది సభ్యుల కంటే ఎక్కువ మొత్తమును, బ్రూక్లిన్, న్యూయార్క్‌లో ఉన్న ప్రధాన కార్యాలయముతో పాటు కలిగియుండిరి. తాము యేసుక్రీస్తు యొక్క నిజ సంఘమని నమ్ముదురు మరియు నీవు రక్షింపబడాలంటే వారి సంఘములో భాగస్థునివై



యుండి, వారి నాయకుల చేత బాప్తీస్మము నొందవలెను. వారు "The watch tower" "కావలి కోట'' అను పుస్తకమును ప్రచురించిరి మరియు వారు ఆరాధన కార్యక్రమము కొరకు కూడుకొను స్థలమును "The Kingdom hall" "సామ్రాజ్యపు గది'' అందురు.

వారు పరిశుద్ధ గ్రంథమును, దేవుని గూర్చిన శాస్త్రము, పరలోకము మరియు నరకము అను శాస్త్రములను మరియు ఇంకా అనేక మూల సిద్ధాంతములను మార్చివేసిరి. వారు ఆధారాలు లేక ఊహించు అలవాట్లను కలిగియుండిరి. అని, రక్తమును బదిలీ చేయుటను అనుమతించుదురు వారు అమెరికా జెండాకు ప్రతిజ్ఞలు చేయరు. మరియు వారు ఎటువంటి శెలవు దినములు వారు పుట్టినరోజులతో పాటు ఏదియు జరుపుకొనరు.

ఒక వ్యక్తి రక్షింపబడుటకు మంచి కార్యములు తప్పక చేయవలెను. కావున వారు ప్రతీ వారం ఇంటింటికి వెళ్ళుటను నమ్మి, బైబిలు ప్రకారం మరియు కావలి కోటచే, బోధింపబడిన మార్గదర్శక సూత్రముల అనుసారం జీవించుదురు.



వారు వారి యొక్క HWH పేరును జర్మన్ తర్జుమా అయిన టెట్రాగామట్రాన్ అను పదమునుండి పొందిరి. టెట్రాగామట్రాన్ HWM అనుది పాతనిబంధనలో దేవుని పేరుగా ఉపయోగపడింది. ఏది ఏమైనప్పటికీ అచ్చులు ఎన్నడూ వ్రాయబడలేదు. కావున, ఎవ్వరూ నిజముగా ఆయన పేరును ఏవిధంగా వ్రాయాలో తెలియనివారైరి. క్రైస్తవ వేదాంతులు అచ్చులతో (a & e) నింపి, పేరు ఖబిఇలినీ గా తయారు చేసిరి. 'యావ్హే॥ అనునది జర్మన్‌లో 'యెహోవా'గా బాషాంతరము చేయబడినది. సాక్షులు "దేవుని'' పిలుచుటకు "యెహోవా'' నామమునే ఎన్నుకొనిరి.

యెహోవా సాక్షులు యుగాంతము గూర్చిన తప్పుడు ప్రవచనములకు బాగుగా ప్రసిద్ధి పొందిరి. వారు ప్రధానముగా, వారే నిజమైన సంఘమని, లేఖనములను తప్పుగా వ్యాఖ్యానించి రోమన్ క్యాథలిక్కులను, సమాచారం అందని వెనుకబడిన క్రైస్తవులను ఎక్కువ మొత్తమును వారిలో చేర్చుకొనిరి. క్రైస్తవ్యపు పునాదికి వ్యతిరేకముగా, నిబ్బరముగా దాడి చేయువారిలో వారు ఒకరిగా ఉన్నారు.

వారి ప్రధాన సిద్ధాంతములలో కొన్నింటి జాబితా ఇచ్చట ఇవ్వబడినది.

1. నిజముగా బాషాంతరము చేయబడిన పరిశుద్ధ గ్రంథము వాచ్‌టవర్ / కావలి కోట యొక్క న్యూ వరల్డ్ ట్రాన్స్‌లేషన్
2. దేవుడు ఒక్కడే, ఆయనే యెహోవా
3. త్రిత్వము లేదు ఎందుకనగా, అది అన్యుల కల్పన
4. పరిశుద్ధాత్మ శక్తి గానీ వ్యక్తి గాదు
5. యెహోవా యొక్క మొదటి సృష్టి ఆయన అద్వితీయ కుమారుడే (యేసు) / మరియు ఇతరమైన వాటన్నిటినీ సృష్టించుటకు యేసు యెహోవాచే ఉపయోగించబడెను.
6. యేసు, మానవునిగా మారిన ప్రధాన దూత - మిఖాయేలు
7. యేసు కేవలం దేవుడు (God) కానీ, శరీరములో దేవుడు (యెహోవా) కాదు.
8. యేసు శరీరముతో మరణము నుండి తిరిగి లేవలేదు. కేవలం ఆత్మతో లేపబడెను.
9. యేసు కొయ్యపై ఉంచబడెను కానీ సిలువలో చనిపోలేదు.

10. యేసు కంటికి కనిపించని తన పరిపాలనను 1914లో భూమిపై ప్రారంభించెను.

11. వారి సంఘము (వాచ్ టవర్ ఆర్గనైజేషన్ - కావలికోట సంస్థ) దేవునియొక్క ప్రవక్త అని, దేవుని యొక్క సత్యమునకు వారే మార్గమని మరియు వారి సంఘ సభ్యులే రక్షింపబడుదురని చెప్పుదురు.

12. రక్షణ కొరకు మంచి పనులు ప్రాముఖ్యమైనవి.

13. మరణము తరువాత ఆత్మయొక్క ఉనికి ఇక ఉండదు.

14. దుష్టులు శిక్షింపబడు నరకము అనునది లేదు.

15. కేవలం 144,000 మంది యెహోవా సాక్షులు మాత్రమే తిరిగి జన్మించి పరలోకమునకు వెళ్ళుదురు.

16. మంచిగా ఉండు యెహోవా సాక్షులకు కలుగు బహుమానము ఏదనగా, వారు పునరుత్థానము నొంది నూతన భూమిపై జీవించుదురు.

17. వాచ్‌టవర్ (కావలికోట)ను తిరస్కరించువారికి శిక్ష ఏదనగా, వారి ఆత్మ ఇక ఉనికిలో లేకుండా నాశనమగును.

**వారి యొక్క దాడులను గూర్చిన క్లుప్త జాబితా:**

ఎ. మౌళిక క్రైస్తవ్యము సత్యమైనదేతే, ఎందుకు అనేక సిద్ధాంతములు, డినామినేషన్లు ఉన్నవి? యెహోవా సాక్షులందరును అవే సిద్ధాంతములను పాటించి, అవే కార్యములను జరిగించుచున్నారు. కాబట్టి, మేమే నిజమైన సంఘము

ప్రత్యుత్తరము : మొదటిగా, యెహోవా సాక్షులు 1900లో విడిపోయిరి కావున మరెన్నడూ ఐక్యత కలిగియుండలేదు. రెండవదిగా, పేతురు మరియు పౌలు వివిధ విషయాల మీద అసమ్మతిని కలిగియున్నప్పటికీ, వారు ఒకరికొకరు వ్యతిరేకముగా వున్నారాని అర్థం కాదు. ప్రొటెస్టంట్ సంఘాలలో ఎక్కువ శాతం ప్రాముఖ్య సిద్ధాంత సత్యములపై సమ్మతిని తెలుపుదురు (గలతీ 2:11)

మూడవదిగా, రోమన్ కాథలిక్కు సంఘమునుండి యెహోవా సాక్షుల వరకు వారు ఇనుప పిడికిలితో పాలించిరి. ఆ విధంగా అసమ్మతిని తెలుపువారందరు



నిష్క్రమించబడిరి. అదే రీతిగా వేలకొలది యెహోవా సాక్షులు వారి యొక్క అసమ్మతి వలన వదలి వెళ్ళుటకు బలవంతము చేయబడిరి. ఇది వారి ఐక్యత వెర్రితనమని నిరూపించుచున్నది. ఎందుకనగా, ప్రజలు వారిని గూర్చి యోచించుటకు అనుమతించరు.

బి. యేసు "దేవుని" తన తండ్రి అని చెప్పినప్పుడు యేసు "దేవుడు" ఎలా కాగలడు?

తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ అను మూడు వ్యక్తిత్వములు దైవత్వమును తయారుచేయునని పరిశుద్ధ గ్రంథము స్పష్టముగ బోధించుచున్నది. కాబట్టి, యేసు మరియు తండ్రి ఇరువుర సమానముగా దేవుడై యుండిరి. (మత్తయి 28:19).

యేసు శరీర రూపమును ధరించి, ఈ లోకములోనికి వచ్చి, మానవుని వలె తండ్రియైన దేవుని సేవించుటకు తన్నుతాను తగ్గించుకొనెను. ఏదిఏమైనప్పటికీ, ఆయన దేవునితో సమానమని పరిశుద్ధ గ్రంథమని చెప్పుచున్నది. దేవుడు తప్ప ఎవ్వరూ దేవునితో సమముగా ఉండలేరు. (ఫిలిప్పీ.2)

యేసు సృజింపబడలేదని మరియు ఆదియు, అంతము లేని వాడని బైబిలు స్పష్టముగా బోధించుచున్నది. కావున సృజింపబడలేనివాడు మరియు ఆది, అంతము లేనివాడు దేవుడు. (ప్రకటన 1:7-8).

మరియు దైవత్వములో ముగ్గురు వ్యక్తుల ప్రత్యేకమైన పాత్రలను కలిగియున్నారు. తండ్రి అధిపతి, కాని ఆయన తన కుమారుని ఆరాధనకు కేంద్రముగాను చేసెను మరియు పరిశుద్ధాత్మ ప్రజలను యేసు నొద్దకు తీసుకొని వచ్చును (యోహాను 17:1).

కుమారుడు తండ్రిని ప్రేమించుచున్నాడు కనుక ప్రజలను తండ్రి యొద్దకు తీసుకొని వచ్చును. మరియు పరిశుద్ధాత్మ తండ్రి, కుమారులిరువురిని ప్రతీ విశ్వాసి యొక్క హృదయము నొద్దకు తీసుకొనివచ్చును. (యోహాను 14:21,26).

నీవు బైబిలును చదువునపుడు ప్రతీవ్యక్తి (వ్యక్తిత్వము) దేవుడుగా, మరియు వారు ఒకటిగా పనిచేయుటను చూచెదవు.

సి. ముగ్గురు వ్యక్తులు ఒక దేవుడుగా ఏ విధంగా కాగలరు? ఒక దానిలో ముగ్గురు

అను ఆలోచన పురాతన అన్యదేశములు జబులోను మరియు ఇండియా దేశముల నుండి వచ్చినది.

ప్రత్యుత్తరము : ముగ్గురు దేవుళ్ళు ఒక్కరిలో ఉన్నట్లు సంబంధ అన్వయములునప్పటికీ, ముగ్గురు వ్యక్తులను ఒక దేవుని చేసినట్లుగా ఎక్కడా సంబంధము లేదు. త్రిత్వము ఒక దేవుడు ముగ్గురు వ్యక్తులుగా  కనబర్చుకొని బోధించుచున్నది.

పై భాగమును మరియు త్రిత్వమును గూర్చి వివరించుటకు గల ఇతర ఆధారములను సమీక్షించుము.

డి. క్రైస్తవ్యము నిజమైనదైతే అనేక మంది క్రైస్తవులు ఎందుకు క్రైస్తవులు కాని వారిగా జీవితమును జీవించుచున్నారు? యోహోవా, సాక్షుల పవిత్ర మరియు పరిశుద్ధ జీవితములను జీవించుచున్నారు.

ప్రత్యుత్తరము : ఇది నిజమే! క్రైస్తవులమని చెప్పుకొనువారందరూ పరిశుద్ధ గ్రంథమును అనుసరింపకున్నారు. గనుక క్రైస్తవ సిద్ధాంతము తప్పని అర్ధము కాదు. సరళమైన అర్ధమేదనగా, ప్రజలు వారు జీవింపవలసినట్టు జీవింపకున్నారు.

కింగ్‌డమ్ హాల్‌నకు హాజరగు అనేక మంది వారి బోధనల ప్రకారము నడుచుకొనుట లేదు.

దాదాపు 2,0000లసం॥ల నుండి ఉన్న ఏ సంస్థ అయినా, అర్ధ హృదయముతో వెంబడించువారే  ఉన్నారు.

సంఘము కలిగియున్న సిద్ధాంతములను బట్టి, సంఘముకు, తీర్పు తీర్చవచ్చును. మరియు దాని ద్వారా జీవించుచున్నవారిని, వారి విశ్వసనీయమైన మరియు నిజమైన ఫలములను చరిత్ర గుండా చూడవచ్చును.

ఆధారములు : యెహోవా సాక్షులకు విరోధముగా ఉత్తమ ప్రతివాదన మూడు రకములైయున్నది.

1). క్రైస్తవ సంఘ చరిత్రను మరియు 1,800 సం॥లుగా చెడిపోయినదని తెలుసుకొనుము.

2). యెహోవా సాక్షుల చరిత్రను తెలుసుకొని, వారి తప్పుడు ఆరోపణలను మరియు ప్రవచనములను అర్ధం చేసుకొనుము.



3). నిజ క్రైస్తవ సంఘము యొక్క సిద్ధాంతములను తెలుసుకొని, వారి విమర్శలను ఎదిరించుము.

ప్రతీ విశ్వాసి వాల్టర్ మార్టిన్‌చే వ్రాయబడిన “తప్పుడు బోధల సామ్రాజ్యము” (Kingdom of the Calts) అను పుస్తకమును కలిగియుండవలెనని సిఫార్సు చేయుచున్నాను. మత  విధానములకు వ్యతిరేకముగా పోరాడుటను నేర్చుకోవాలన్న ప్రతీ వారికి ఇది ఉపయోగికరమైనది. మరియు రెండవదిగా, యెహోవా సాక్షుల మరియు తప్పుడు బోధల మీద జాన్ యాంకర్ బర్గ్ యొక్క ప్రదర్శనను www.cankerberg.com వద్ద చూడుము.

## 2. మార్మోనులు

లేటర్ డే సెయింట్స్ యొక్క యేసు క్రీస్తు సంఘము అని కూడా పిలువబడిన మార్మోను సంఘమును 1800 సం॥ మధ్య కాలంలో జెసెఫ్ స్మిత్ స్థాపించెను. అతడు యేసు, మోరోని దేవదూత (మార్మోను'' అన్న పదం ఇక్కడ నుండే వచ్చినది) మరియు బాప్తిస్మమిచ్చు యోహానుచే దర్శింపబడేనని ఆరోపించెను. వారతనికి 1800 సం॥లుగా పోగొట్టుకొని సంఘము తిరిగి తేవలెనని చెప్పిరని భావించెను.



దేవదూత మోరోని అతనికి పురాతన బంగారు పలకల నిమిత్తం ఎక్కడ త్రవ్వవలెనో యేసు ఉత్తర అమెరికాకు ఆయన పునరుత్తానం తరువాత భారతదేశ ప్రజలకు వాస్తవముగ తప్పిపోయిన ఇశ్రాయేలు గోత్రములైన వారి కొరకు వచ్చెనని తెలియజేసెను.

స్మిత్ కేవలం ఇంద్రజాలములతో కూడిన అద్దములను ధరించుకొని తెలియని ఐగుప్త భాషలో ఉన్న బంగారు పలకలను తర్జుమా చేసెను, తర్జుమా చేసిన బంగారు పలకలు “మార్మోను పుస్తకముగా'' పిలువబడినవి. ఏది ఏమైనప్పటికీ, బంగారు పలకలను గాని ఇంద్రజాలపు అద్దములను గాని ఎవ్వరు చూడలేదు. ఎందుకనగా సందేశమును తర్జుమా చేసిన తరువాత ప్రజలు వాటిని పూజింపకుండునట్లు దేవుడు వాటిని నాశనము చేయమని చెప్పెను.

మార్మోనులు వారి సిద్ధాంతములను పొందుటకు నాలుగు ముఖ్య పుస్తకములను గుర్తించిరి (1) బైబిలు, (2). మార్మోను పుస్తకము, (3). గొప్ప విలువ గల ముత్యము, (4).. నిబంధనలు మరియు సిద్ధాంతములు.

**వారి ముఖ్య బోధలలో కొన్నింటి జాబితా ఇక్కడ వ్రాబడినది.**

1. పరిశుద్ధ గ్రంథము (బైబిల్) కంటే మార్మోనుల పుస్తకము సరియైనది.
2. యేసు మరియు సాతాను ఆత్మ సోదరులు మరియు మనమందరము వారిరువురికి పరలోకములో తోడబుట్టిన వారము.
3. దేవుడు ఇతర గ్రహములలో మానవునిగా ఉండెను.
4. నీవు మంచి మార్మోనుగా తయారైన తర్వాత, నీవు దేవుడగుటకు శక్తిమంతుడవగుదువు.
5. అనేక దేవుళ్ళు కలరు.
6. తల్లి దేవుడు కలడు.
7. దేవుడు దేవతయైన భార్యను వివాహం చేసుకొని, ఆత్మ పిల్లలను కలిగియుండిరి.
8. త్రిత్వము అనగా ముగ్గురు వేర్వేరు దేవుళ్ళు, తండ్రి,కుమారుడు, మరియు పరిశుద్ధాత్మ.
9. సమమైన మూడు ఆకాశములు కలవు. అంతరిక్షము, భూమికి సంబంధించినది. మరియు స్వర్గమునకు సబంధించినది.
10. రక్షకుని యొక్క జననం మన పిల్లల యొక్క జననం వలె సామాన్యమైనది. అది ప్రకృతి కార్యము యొక్క ఫలితము. ఆయన రక్త మాంసములను దరించెను. మనము మన తండ్రుల వలన కలిగినట్లు, ఆయన కూడా తండ్రి వలన అద్వితీయ కుమారునిగా కలిగెను.

(ప్రధానముగా, తండ్రియైన దేవుడు మరియు శరీరక, సంబంధం (సంపర్కం) కలిగి యేసును కనెను.

11. జోసెఫ్ స్మిత్ మరియు పునరుద్దీకరణ లేని యెడల, రక్షణ యుండెడిది కాదు.
12. యేసు క్రీస్తు యొక్క లేటర్ డే సెయింట్స్ వారి సంఘము వెలుపల రక్షణ లేదు.



13. మానవులందరూ పరలోకములో ఆత్మ పిల్లలుగా జన్మించి, ఆపై భూమిపై సామాన్యముగా జన్మించెను.
14. రక్షణ యొక్క ప్రణాళిక భూమి మీద ఉన్న ప్రజలకు ఆవశ్యసమైయున్నది. కావున యేసు మరియు సాతానుడు ప్రణాళికను తండ్రికి అప్పగించిరి. కానీ, యేసుని ప్రణాళిక అంగీకరించబడెను. ఫలితముగా సాతానుడు సర్వమానవాళికి రక్షకునిగా ఉండాలని మరియు మానవుల ప్రాతినిధ్యము తృణీకరించి, దేవుని సింహాసనము నుండి దింపవలెనని జూచుచున్నాడు.
15. యేసుని త్యాగం మన పాపములన్నిటి నుండి కడుగుటకు సామర్ధ్యము కలిగినది కాదు. గనుక రక్షణకు మంచి క్రియలు అవసరం దేవుని ప్రవక్తగా జోసెఫ్ స్మిత్‌ను అంగీకరించని వారికి రక్షణ లేదు.
16. చనిపోయిన బంధువు నిమిత్తం ఒక వ్యక్తి బాప్తిస్మం పొందవచ్చును.

**వారి దాడులను గూర్చిన జాబితా ఇచ్చట ఇవ్వబడినది.**

ఎ. పరిశుద్ధ గ్రంథము (బైబిలు) అనేక మార్లు తర్జుమా చేయబడిన రోమన్ క్యాథలిక్కులు వంటి క్రైస్తవుల చేతులలో ఉండిన ఈ గ్రంథము ఇంకను మూల సత్యమును బోధంచుచున్నదని ఎలా తెలుసుకొనగలవు?

ప్రవక్తయైన జోసెఫ్ స్మిత్ నుండి నేరుగా వచ్చిన బైబిలు కంటే ఉత్తమమైన మార్మోనుల పుస్తకము నీకు అవసరమైయున్నది. దీనియందు లోపములేవియు లేవు.

ప్రత్యుత్తరము : క్రైస్తవ పరిశుద్ధ గ్రంథము సరియైనదిగా నిరూపించబడినది. ఎందుకనగా 20,000సం॥లు పురాతన మూల గ్రంథము నుండి నేరుగా తర్జుమాచేయబడినది.

ఏది ఏమైనా, ఇంద్రజాల పలకల నుండి ఒక్కసారి మార్మోనుల పుస్తకం తర్జుమా చేయబడినదని ఆరోపించినా మార్మోనుల పుస్తకములో వందల కొలది తప్పులు కనుగొనకబడినవి.

లెటర్స్ 'డే సెయింట్స్ సంఘము ఈ తప్పులను మార్చివేసి, స్మిత్ యొక్క పొరపాట్లతో కప్పిపుచున్నారు. కానీ, ఎవరైన మార్మోనుల యొక్క మొదటి మూల గ్రంథ పుస్తకమును కలిగియున్నయెడల ఆధునిక మార్మోనుల పుస్తకములో సరిపోల్చి చూచినప్పుడు మార్పులను గమనించవచ్చును.

బి. మనము ఆయన పిల్లలమని దేవుడు చెప్పిన యెడల మనలను చిన్న దేవుళ్ళుగా చేయలేదా? నేను మానవుణ్ణి ఎందుకనగా నా తండ్రి మానవుడు

నా తండ్రి మానవుడు గనుక నేను మానవునిగా ఉంటిని, నా తండ్రి దేవుడు గనుక నేనును దేవునిగా ఉండెదను

ప్రత్యుత్తరము: మనము దేవుని పిల్లలమైనప్పటికీ మనమెన్నడూ దేవునిగ ఉండలేము. ఎందుకనగా, ఒక్కడే దేవుడు వాస్తవముగా, మానవుడు సృజించబడినప్పుడు, అతడు దేవుని (పోలిక) "స్వరూపము" చొప్పున సృజించుచుండెను గానీ దేవునిగా కాదు.

(యెషయా 43:10, 44:8, 45:5, 21, కీర్తన 86:10 మరియు 1 యోహాను 5:20)

మనము దేవుని పిల్లలము ఎందుకనగా, ఆయన సృష్టికి మరియు మన ఆత్మలకు తండ్రియైయున్నాడు. మనము ఆయనవలె ఉన్నాము. ఎందుకనగా, మనము ఆత్మను కలిగియున్నాము. మరియు దేవుడు ఆత్మయైయున్నాడు. కానీ, మనము ఆయనతో సమానులము కాము.మానవుడు ఎల్లప్పుడు మానవునిగా మరియు దేవుడు ఎల్లప్పుడూ దేవునిగా ఉండును (కీర్తన 8:4-5)

సి. నిజమైన అపోస్దలుల అధికారములో దేవుని చేత పంపబడిన ప్రవక్తను నీ సంఘము కలిగియున్నదా? మొదట పునరుద్దీకరణ ప్రవక్తయైన జోసెఫ్ స్మిత్ వరకు జాడలు కలిగిన నిజ ప్రవక్తను మా సంఘం కలిగి ఉంది.

ప్రత్యుత్తరము : ఎ). యేసు - శిష్యులతో తన సంఘమును కట్టెదనని చెప్పెను. ప్రవక్తలతో కాదు, బి). జోసెఫ్ స్మిత్ అబద్ధ ప్రవక్త ఎందుకనగా, అతడు సువార్తను మార్చివేసెను. సి). సంఘములో దేవుని వాక్యమే చివరి అధికారము మానవుడు కాదు. డి) అవును, మన శిష్యులు మరియు దేవుని వాక్యము, ప్రవక్తయైన దేవుని కుమారుడగు యేసుక్రీస్తు వరకు జాడలను కలిగియున్నది.

డి. నీవెప్పుడైనా దేవుని ప్రార్ధించి, మార్మోనుల పుస్తకము నిజమైనదా? జెసెఫ్ స్మిత్ నిజమైన ప్రవక్తా? అని (దేవుని అడిగితివా? నీవు అడిగినట్లయితే, నీవెన్నుడూ నిజముగా తెలుసుకొనలేవు.

ప్రత్యుత్తరము : ఎ). లేదు, ఎందుకనగా ప్రార్ధన ద్వారా కాక పొరపాట్లు లేని దేవుని వాక్యము ద్వారా సత్యమును గ్రహించుమని పరిశుద్ధ గ్రంథము బోధించుచున్నది.



బి). నీవు పరిశుద్ధ గ్రంథమును వెదకి, మార్మోన్ పుస్తకము అబద్ధము మరియు స్మిత్ అబద్ధ ప్రకవ్త అని నిరూపించు సత్యములను చదివితివా?

సి). లేనట్లయితే నీవు నీ ప్రార్ధనలను, అబద్ధ ప్రవక్తను అనుసరించుటకు ఎన్నుకొనిన యెడల నేను పరిశుద్ధ గ్రంథమును అనుసరించుటకు ఎన్నుకొందును. డి).ప్రజలు ప్రార్ధించి, దావీదు కోరేషు (కారేష/-?) కూడా ప్రవక్త అని అనుకొనిరి. కాబట్టి నీవు వారిని గూర్చి ప్రార్ధించి ఏ నూతన ప్రవక్త సరియైనవాడో ఏ విధముగా చెప్పగలవు? నీవు అనేకమైన ప్రవక్తల కొరకు, వారు నిజమైనవారో,కారో (తెలుసుకొనుటకు) ప్రార్ధించెదవు , ఇ). మేము పరిశుద్ధ గ్రంథమును ఉపయోగించెదము.

ఆధారములు : మార్మోనులను వ్యతిరేకముగా, ఎదిరించుటకు ఉత్తమమైన మార్గం మూడు రకములుగా ఉన్నది. 1). క్రైస్తవ సంఘము చరిత్రను మరియు అది 1,800 సం॥ల నుండి చెరపబడలేదని తెలుసుకొనుము. 2). మార్మోను యొక్క సంఘ చరిత్రను మరియు వారి తప్పులను తెలుసుకొనుము. 3). నిజ క్రైస్తవ సంఘ పునాది సిద్ధాంతములను తెలిసికొనిరి, వారి అబద్ధ బోధలను ఎదిరించుము.

ప్రతీ విశ్వాసి, వాల్టర్ మార్టిన్ చే వ్రాయుబడిన"కింగ్‌డమ్ ఆఫ్ ద కల్ట్స్" అను పుస్తకమును స్వంతముగా కలిగియుండవలెనని సిఫారసు చేయుచున్నాను. అబద్ధ బోధలకు వ్యతిరేకముగా ఉండు వాదనను నేర్చుకొనినపేక్షించు వారికి ఉపయుక్తంగా ఉండును. మరియు రెండవదిగా యోహాను ఏకంకర్ బర్గ్ మార్మోనులు మరియు ఇతర తప్పుడు బోధలు మీద ప్రదర్శించు ప్రదర్శనను www.ankerberg.com వద్ద చూడుమని మనవి చేయుచున్నాను.

## (3). ప్రపంచ మతాల దాడులు



మానవుడు పతనమైనప్పటి నుండి ప్రజలు వారి స్వరూపములో దేవుని తయారు చేసుకొని, వారికి ఏది ఉత్తమమని తోచుచున్నదో, ఆ రీతిలో వాటిని పూజించుచున్నారు. అర్పణను అర్పించాల్సిన రీతిలో అర్పించని కయీను అవిధేయత లేదా మోష కొండమీద దేవునిలో ఉండి ఆలస్యము చేసినప్పుడు, ఇశ్రాయేలీయులు

బంగారు దూడను పూజించిరి. ప్రజలు వారి మత ప్రయత్నములలో తప్పు త్రోవలో నడిపించబడిరి.పరిశుద్ధ గ్రంథములోని పాత మరియు క్రొత్త నిబంధనలు, దేవుడు ప్రజలందరికీ సమీపముగా ఉండి, మనము ఆయన చెంతకు చేరునట్లు ఆయన వేచి చూచుచున్నాడని బోధించుచున్నది. మానవుని తండ్రి యొద్దకు తెచ్చుటకు యేసు ఈ లోకమునకు వచ్చెను. మరియు ఇప్పుడు తండ్రి యొద్దకు వచ్చుటకు మరింత సులభమయెను, కాని, మానవుడు ఇంకనూ, తన దారిన తాను పోవలెనని కోరుచున్నాడు.

మరియు, సాతానుడు ప్రజలను తప్పుత్రోవను దూరముగా నడిపించాలని కోరుచున్నాడు. అతడు, తండ్రియైన దేవుని యొద్దకు వెళ్ళుటకు కేవలం యేసు మార్గము కాదు గాని, ఇంకను అనేక ఇతర మార్గములున్నవని ప్రజలు నమ్మునట్లు అతడు మోసపరచుచున్నాడు. దేవుని నుండి ఆరాధనను తీసుకొని తన వైపునకు త్రిప్పుకొనవలనని ఇష్టపడుచున్నాడు. మరియు ఒక వ్యక్తి యేసు ద్వారా దేవుని ఆరాధించునప్పుడు, వారు వాస్తవానికి వారి ఆరాధనను సాతానునికిచ్చుచున్నారు.

తరువాతి భాగములో క్రైస్తవ విశ్వాసమును ఎదుర్కొను, బాగా వాడుకలో ఉన్న రెండు ప్రపంచ మతములను గూర్చి చర్చించెదము అని ఇస్తాము మరియు నూతన యుగము.

**అపొ॥కా॥ 17:26-27**

మరియు యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకని నుండి ప్రతి జాతి మనుష్యులను సృష్టించి, వారు ఒక వేళ దేవునిని తడవులాడి కనుగొందురేమోయని, తన్ను వెదకు నిమిత్తము నిర్ణయ కాలమును వారి నివాస స్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు.

**కీర్తన 96:4-5**

4. యెహోవా మహత్యము గల వాడు, ఆయన అధిక స్తోత్రము పొందతగినవాడు, సమస్త దేవతలకంటెను ఆయన పూజనీయుడు

5. జనముల దేవతలందరు వట్టి విగ్రహములే, యెహోవా ఆకాశవిశాలమును సృజించినవాడు.



# 1. ఇస్లాము

ఇస్లాం మతం క్రీ॥శ॥ 500లో ప్రవక్తయైన మహమ్మద్ ద్వారా స్థాపించబడినది. ఈ సమయములో రోమా క్యాథలిక్కు సంఘం మధ్య ప్రాచ్యము ("మిడిల్ ఈస్ట్)లో నున్న అరబ్బు ప్రజలకు చెడు కార్యములను తలపెట్టుచున్నారు. మరియు క్రైస్తవ విశ్వాసము ప్రజలకు అందుబాటులో సిద్ధముగా లేదు. ఎందుకనగా, అధిక శాతము యొక్క సంఘము పూర్తి చెడుతనముతోను, అబద్ధ బోధతోను నిండియున్నది. (రోమన్ క్యాథలిక్కు సంఘమును గూర్చిన చరిత్రను చదువుము మరియు చీకటి కాలములను గూర్చి ఎక్కువగా తెలుసుకొనుము).



మహమ్మద్ దేవుని గూర్చిన సమాధానాల నిమిత్తం వెదకుచున్నాడు. ఎందుకనగా, ప్రేమ గల దేవుడు రోమన్ క్యాథలిక్కులు ప్రజలను ఆదరించనట్లయితే ఆదరించ డని ఆయన యందు నమ్మిక యంచలేదు. ఆ సమయంలో అతడు గాబ్రియేలు దూత నుండి దర్శనమును పొందుకొనెను. మరియు అతనికి నోటి మాటచే, ఇస్లామ్ పరిశుద్ధ పుస్తకమైన ఖురాన్ ఇవ్వబడినది.

ఆ సమయము నుండి మహమ్మద్ అరబ్బు ప్రజలందరినీ ఐక్యపరచి, ఐరోపా వాసుల (స్థిరత్వములను) నిర్ణయములను ఎదొర్కొని అనేక పోరాటములు పోరాడుటకు ప్రారంభించెను. కాలక్రమేణా, అతడు ఐరోపా వాసుల నుండి మధ్య ప్రాచ్యమును మరలా సంపాదించుకొని, ఇస్లాం అనెడి నూతన మతమును తయారు చేసుకొని, నూతనముగా స్థాపించబడుచున్న ప్రతీ దేశములో ప్రపంచ మతముగా తయారు చేసుకొనెను.

1500 సం॥ల తరువాత నేడు 1.4 బిలియన్ అనుచరులతో, ఇస్లాం మతమును దేశంలో రెండవ స్థానములో ఉన్న గొప్ప మతముగా ఉన్నది కొంత మంది ముస్లింలు శాంతి యందు నమ్మకయుంచి నప్పటికీ అనేక మంది ఇంకను క్రైస్తవులకు వ్యతిరకముగా పోరాడి చంపుట వారికి దేవుడిచ్చిన కర్తవ్యమని నమ్ముచున్నారు. ఎందుకనగా వారు, క్రైస్తవులు లోకమును, మోసము చేసి, ఒక్క దేవుడైన అల్లానుండి నిజ ఆరాధనను తీసుకొని

దానిని కేవలం ప్రవక్తయైన యేసువైపు త్రిప్పు అన్యులని నమ్ముచున్నారు.

ముస్లింల ప్రధాన పుస్తకములు (1).ఖురాన్ (2). పాత నిబంధన గ్రంథము (3). హదీస్

**వారి ముఖ్య సిద్ధాంతములు ఇక్కడ కొన్ని ఇవ్వబడినవి :**

1. అల్లా ఒక్కడే దేవుడు.

2. మహ్మద్ అల్లా యొక్క చివరి, గొప్ప ప్రవక్త.

3. ఖురాన్ అల్లా యొక్క చివరి, గొప్ప మాటలు.

4. ముస్లిం తప్పక ఇస్లాం యొక్క ఐదు ఆధారాలపై (స్తంభములు) జీవించాలి.

ఎ). అతని ఒప్పుకోలు (షాదా) 'అల్లా తప్ప మరియొక నిజ దేవుడు లేడు మరియు మహమ్మదు అల్లా యొక్క (సందేశకుడు) దూత.

బి). ప్రార్థన (సలాత్) : మక్కావైపు తిరిగి దినమునకు ఐదు సార్లు ప్రార్థించవలెను.

సి). ఉపవాసము (సామ్) : రమ్‌జాన్ నెలల తప్పక ఉపవాసముండాలి

డి). కానుకలు ఇచ్చుట (జకాత్) : పేదలకు తప్పక ఇవ్వాలి

ఇ). తీర్థయాత్ర (హజ్): ఒక్కసారి అయినా మక్కా యాత్రకు వెళ్ళాలి.

5. ఒక్కదినం అల్లా ప్రతీ ఒక్కరికి తీర్పు తీర్చును మరియు నీవు చెడు కార్యముల నుండి తొలగి మంచి కార్యములు చేసినప్పుడే రక్షించుబడుదువు.

6. పరదైసు మంచి ముస్లిం కొరకు మరియు నరకము అవిశ్వాసికి.

**వారి సామాన్య దాడులలో కొన్నింటి జాబితా ఇక్కడ ఇవ్వబడినది:**

ఏ. దేవుడు ఆత్మగలవాడని మరియు యేసు శరీరమును కలిగియున్నాడని పరిశుద్ధ గ్రంథము చెప్పినప్పుడు యేసు ఏ విధంగా దేవుడు కాగలడు?

ప్రత్యుత్తరము: నీవు మరియొకసారి ఇక్కడ త్రిత్వము మరియు యేసు దైవత్వమును గూర్చిన వాదనను తప్పక తెలుసుకొనవలెను. యేసు కుమారుడైన దేవుడు తండ్రియైన దేవుడు కాదు, కుమారుడైన దేవుడు మరియు తండ్రియైన దేవుడు వేర్వరు వ్యక్తులు.



దేవుడు ముగ్గురు వేర్వేరు వ్యక్తులు ఒక్క దేవునిగా ఉన్నారని త్రిత్వము బోధించుచున్నది. కావున యేసు శరీరమును భూమిమీద కలిగియుండి, తండ్రి ఆత్మగలవాడై పరలోకంలో సింహాసనం మీద యుండగా, మన శరీరమును యేసు సిలువ వేయబడుటకు మరియు చంపబడుటకు అప్పగించెను.

ప్రధాన విషయమేనగా, దేవుడు మానవునివలెలేడు ఆయన దేవుడు గాక ఉన్నాడు. మనుష్యుని స్వభావం కంటే భిన్నమైన స్వభావము దేవుడు కలిగియున్నాడు. ఆయన స్వభావం మన తలంపునకు లెక్కింపలేనంత ఎక్కువగా ఉన్నదని బైబిలుకూడా చెప్పుచున్నది.

(కీర్తన 89:6 మరియు యెషయ 46:5)

మనం చేయగలిగినదంతయు యేసు తాను దేవునినని ఆరోపించుటను, దేవుని వలె పాపములు క్షమించుటను, ఇతరులు ఆయనను ఆరాధించుటను చూడవలెను. యేసు దేవుడు మరియు కుమారుడు, పరిశుద్ధాత్మ కూడా దేవుడు. వారు ఒకే నామమును పంచుకొనిరి. గానీ, వారు వేర్వేరుగా ఉన్న ముగ్గురు వ్యక్తులు (మత్తయి 28:19).

**బి. బైబిలు అనేక సార్లు మార్పులు చేయబడినతరువాత నీవు దేవుని వాక్యం కలిగి యున్నావని ఏ విధంగా అనుకొనుచున్నావు? మేము, ఎన్నడూ మారనిది, సంపూర్ణమైనదియు లోపములు లేని ఖురాన్‌ను కలిగియున్నాము.**

**ప్రత్యుత్తరము** : మరియొకసారి, 20,000సం॥లు వ్రాత ప్రతులు వలన ఖచ్చితమైన తర్జుమాను కలిగిన పరిశుద్ధ గ్రంథము యొక్క చరిత్రను నీవు తప్పక తెలుసుకోవలెను.

ఏది ఏమైనప్పటికీ ముస్లింలు 600సం॥లు వారి వ్రాత ప్రతులన్నిటినీ నాశనం చేసిరి.కావున వారి వ్రాతప్రతులలో బేధములేవియులేవు. ఆ విధముగా వారు ఒక భాషాంతరమునే కలిగియుండిరి. ఎందుకనగా, వారు మిగతా వాటిని తగులబెట్టిరి. క్రైస్తవులు వివిధ భాషాంతరములను కలిగియున్నారు. ఎందుకనగా వేదాంతులు నిరంతరము నూతన వ్రాత ప్రతులను కనుగొని, సాధ్యమైనంతవరకు మూలభాషకు దగ్గరగా ఉండే రీతిలో తర్జుమా చేయవలెనని యత్నించుచున్నారు.

ఏదేమైనా, ఖురాన్‌యొక్క ఖచ్చిత పదాలను ముస్లిం ఎన్నటికీ తెలుసుకొనలేదు. ఎందుకనగా, వారు ఎన్నుకొన్న 'అధికారిక ఖురాన్'' తప్ప, మిగిలిన వివిధ వ్రాతప్రతలన్నీటిని తగులబెట్టిరి.

**సి. చరిత్రలో క్రైస్తవులు అధిక చెడుతనమును జరిగించినప్పుడు, క్రైస్తవ్యం నిజమైనదని ఎలా చెప్పగలవు?**

**ప్రత్యుత్తరం :** యేసు చెప్పిన దానిని బట్టి క్రైస్తవ్యం నిజమైనది గాని క్రైస్తవులు జీవించుచున్నారని కాదు. అనేక విధాలైన ''క్రైస్తవ మతములు'' లోకమును బాధించుచున్నవని ఒప్పుకొందుము కాని నిజ క్రైస్తవులు చెడుతనమును అసహ్యంచుకొని పరిశుద్ధ గ్రంథము వలన జీవించుచున్నారు.

ఇస్లాములో సున్నీలు - షియాలు అను ముఖ్య శాఖలున్నట్లే, క్రైస్తవ్యములో కేథలిక్కు మరియు ప్రొటిస్టెంట్లు అను రెండు ముఖ్య శాఖలను కలిగియున్నది. ప్రొటెస్టెంట్లుగా మేము గతంలో క్యాథలిక్కు సంఘము చేసిన దానిని సమ్మతించము.

**డి. యేసు సిలువ మీద చనిపోయి తిరిగి మూడవ దినము వచ్చెనని ఏ విధముగా నిరూపించగలవు? ఆయను ఎవరో చంపివేసిరి మరియు ఆయన జీవితం ప్రత్యేకింపబడి ఏలియా వలెపరమునకు కొనిపోబడెనని మేము నమ్ముదుము.**

**ప్రత్యుత్తరము :** యేసుని పునరుద్ధానం, పరిశుద్ధ గ్రంథము మరియు చరిత్ర అంతటిలో అధిక శాతం నిజమని నిరూపించుచున్నది. ఒక వ్యక్తిగా చేయగలిగినదేమిటంటే సంఘ చరిత్రను చదివి, పునరుద్ధానము నొందిన, మరియు అసహ్యకరమైన మరణము నొందిన యేసును 500 మంది కంటే ఎక్కువ మంది చూచిరని కొనుగొందువు ఎందుకనగా, వారు చూచినదానిని గూర్చి సాక్ష్యమిర్చిరి.

అలాగే, యేసు సిలువ మీద చనిపోయియుండని యెడల ప్రవచనములన్నియు దోషములు మరియు సువార్తలు అబద్ధములు, (ఇంకను) అయినను సత్యమేదనగా, సువార్తలు నిజమైనవి మరియు చరిత్ర, యేసు సిలువమీద నిజముగా చనిపోయి, మూడవ దినమున తిరిగి లేచెనని మరియు ఆయన దేవుని కుమారుడని నిరూపించుచున్నది.

యేసు కాలమునాటి చరిత్రను చూడుము. ఆయన సిలువ వేయబడెనని మరియు వారు ఎన్నడూ ఆయన దేహమును కనుగొనలేకపోయిరని కనుగొందువు.


ఆధారములు : ఇస్లాము దాడులకు వ్యతిరేకముగా ఉన్న ప్రతివాదన మూడు రకములుగా ఉన్నది (1). క్రైస్తవ సంఘ చరిత్రను తెలుసుకొనుము. (2). ఇస్లామ్ యొక్క చరిత్రను



మరియు దేవుని గూర్చిన వారి పొరపాట్లను (తప్పులను) తెలుసుకొనుము. (3). నిజక్రైస్తవ సంఘ పునాది సిద్ధాంతములను తెలుసుకొని వారి అబద్ధ బోధను ఎదిరించుము.

ప్రతీ విశ్వాసి "ప్రపంచ మతములు'' అను పుస్తకమును కలిగియుండవలెనని కోరుచున్నాను. జోష్ మెక్‌డోవెల్ 'ఏ రెడీ డిఫెన్స్' అని పిలువబడిన గొప్ప పుస్తకమును వ్రాసెను. ప్రంపచ మతముల యొక్క దాడులకు వ్యతిరేకముగా నిలుచుట నేర్చుకొను ప్రతివారికి ఇది సముచిత పుస్తకమైయున్నది. మరియు రెండవదిగా, జాన్ ఏంకర్ బర్గ్ ఇస్లాముపై www.ankerberg.com వద్దప్రదర్శించు ప్రదర్శను చూడమని మనవి చేయుచున్నాను.

**2. నూతన (యుగపు) కాలపు మతములు :**



పాశ్చాత్య ప్రపంచం ఇటీవలె పురాతన మతములు, తూర్పుదశాల యొక్క ఆదర్శములతో చొచ్చుకొనిపోవుచున్నది. అమెరికాలో అనేక నూతన మతములు తమ్ముతాము, గురువులుగా మరియు జ్ఞానంతో వెలిగింపబడిన ఋషులుగా (సన్యాసులుగా) ఆరోపించుచున్నారు. ఈ పురుషులు (మరియు కొంతమంది స్త్రీలు) మరియొక యేసుగా ఆరోపించుకొనుచు, ప్రజలందరు దేవుళ్ళని, వారుతమలోతాము తొంగి చూచినయెడల వారు''తావే దేవుడని'' కనుగొందురని బోధించుచున్నారు.

ఈ నూతన యుగపు తత్వజ్ఞానమును నేను "బఫే స్టైల్ రిలీజియన్'' (భోజన బల్లపై సిద్ధముగా ఉండిన మతము?) అని పిలిచెదను అనగా నీవు కొంచెం బుద్దుని, కొంచెం యేసును, కొంచెం దేవుళ్ళని నీ యొక్క "ఆత్మీయ ఆహారము'' గా తీసుకొనవచ్చును. ప్రతీ నూతన యుగపు మతము స్వంత విభిన్న అర్హతలను కలిగియున్నప్పటికీ, వారు అనేక విషయములను సామాన్యముగా పంచుకొనుచున్నారు. ప్రధానముగా , "బఫే స్టైల్ రిలీజియస్''ను విశ్వసించు కొన్ని నూతన మతముల జాబితా ఇక్కడ ఇవ్వబడినది. అదీదా, యునిటేరియన్ చర్స్, క్రిష్టియన్ సైన్స్, హరే కృష్ణ వారి సన్ మయాంగ్ మూన్.

**వారు విశ్వసించు వాటిలో కొన్నింటి జాబితా (ఇక్కడ ఇవ్వబడినది).**

1. దేవుడు ప్రభావము గానీ వ్యక్తి కాదు.

2. యేసు కేవలం దైవత్వం (తానే దేవుడు) కలిగిన వ్యక్తి మరియు ప్రతి ఒక్కరూ తమలో (దేవుళ్ళను కలిగియున్నారు) తామే దేవుళ్ళుగా ఉన్నారు.

3. నీవు చనిపోయి "దేవుని శక్తి లేదా వెలుగు" లోనికి వెళ్ళినప్పుడు వారు తిరిగి మానవునిగా, పరదేశిగా (విదేశీయునిగా), మొక్కగా లేదా జంతువుగా జన్మించును.

4. ప్రతీ మతములో సత్యమున్నది. ముఖ్య విషయమేమనగా, ఇతర ప్రజల విశ్వాసమును తీర్పు తీర్చక ప్రతీ ఒక్కరిని (అందరినీ) ప్రేమించవలెను.

5. పరలోకము లేదా నరకము అనునది లేవు. కేవలం వెలుగు మరియు చీకటిఉన్నవి. మరియు నీవు నీలో ఉన్న ధైర్యముతో ఏకమై, దేవుని వెలుగులోనికి తీసుకురాబడు వరకు తిరిగి జన్మిస్తూనే ఉండాలి.

6. ధ్యానం మరియు యోగా ప్రార్ధన యొక్క ఉత్తమ విధానములు.

7. దేవుళ్ళైన మనుషులు అనేక మంది మన మధ్యనే నడచుచున్నారు. వారిని "గురువులు" , 'క్రీస్తులు' లేదా "వెలిగింపబడినారు" అని పిలిచెదరు.

8. ముఖ్య నైతిక చట్టమేదనగా, ఇతరులను హింసించక ప్రేమ కలిగి జీవించుము.

**వారి ముఖ్య దాడులలో కొన్నింటి జాబితా:**

**ఏ. మనలో "దేవుని రాజ్యమున్నదని" యేసు చెప్పలేదా? దేవుడు వాస్తముగా మనందరినీ దేవుళ్ళుగా చేయుటకు మనలో ఉండెనని మేము నమ్ముచున్నాము.**

**ప్రత్యుత్తరము** : యేసు - మనుష్యులందరు పాపులని, హృదయములో వారు పశ్చాత్తాపపడవలెనని బోధించెను. ఆయన ఎన్నడూ, ప్రజలు "మంచివారని" లోపల వారు చిన్న చిన్న దేవుళ్ళని బోధించలేదు (మార్కు 6:12 మరియు లూకా 13:3)

ప్రజలు "తిరిగి జన్మించి" లేదా "రక్షింపబడువరకు" రాజ్యమును కలిగియుందురని యేసు ఎన్నడూ బోధించలేదు. ప్రజలు తిరిగి జన్మించనంతవరకు వారు సాతాను బిడ్డలని ఆయన బోధించెను కాబట్టి యేసు, అందరూ దేవుని పిల్లలని బోధింపలేదు. (యోహాను 8:44).

మరియు యేసు - మనుష్యునిలో దేవుని ప్రభావము నివశించుచున్నదని ఎన్నడూ బోధించలేదు. కానీ, దేవుడు తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ అను ముగ్గురు వ్యక్తులుగా



ప్రత్యక్ష పరచకొనెను. ఒకే దేవుడు తప్ప, మరియొక దేవుడు ఎవరును లేరు తండ్రి కుమార, పరిశుద్ధాత్మ తప్ప మరియొక వ్యక్తి లేడు.

యేసు భూమి మీదికి వచ్చినప్పుడు ఆయన అద్వితీయ కుమారునిగా పిలువబడెను. అనగా ఆయన ఒకే రకమునకు చెందిన వ్యక్తి అని అర్ధము. దేవుడైన మనుష్యులు ఎవ్వరును లేరు. (యోహాను 1:1, 14-16).

## బి. మనము తిరిగి జన్మించవలెనని యేసు చెప్పెను మరియు మేము దాని అర్ధము. తిరిగి అవతరించుట అని విశ్వసించుచున్నాము.

**ప్రత్యుత్తరము** : ఇది తప్పుగా వ్యాఖ్యానించిన వచనం. యేసు అవతారమును గూర్చి ఎన్నడూ బోధించలేదు. కాని, దేవుని కొరకు జీవించుటకు గల జీవితం ప్రతీ ఒక్కరికీ ఇవ్వబడెనని బోధించెను (లూకా 16:22).

తీర్పు దినము తరువాత ప్రతీ ఒక్కరు నూతన శరీరము పొందుదురు, కొంతమంది నూతన భూమిపై నిత్య సంతోషమును, మరికొంతమంది నిత్య నరకాగ్నిలో బాధను అనుభవించుదురని యేసు బోధించెను (యోహాను 5:29).

వాస్తవముగా, మనుష్యుని ఆత్మ తనలో లేదా నరకములో నిత్యము ఉండునని యేసు బోధించెను. నరకము అనునది పరలోకము వలె యదార్ధ స్ధలము యేసును అంగీకరించుటకు ఎన్నుకొనుము. అందువలన నీవు పరలోకమునకు ఆయనతోపాటు వెళ్ళుదువు.

**సి. నీవెప్పుడైననూ ఇతర మతములను గూర్చి చదివి ఎక్కువ శాతపు పోలికలను చూచితివా? యేసు ఒక్కడే మంచివాడు అని చెప్పుటలో దేవుని యొక్క స్వార్ధము మరియు చెడుతనము కనిపించుట లేదా? బుద్ధుడు, కృష్ణుడు మరియు గాంధీ యొక్క సంగతి ఏమిటి?**

**ప్రత్యుత్తరము** : దొంగలు, అబద్ధీకులైన, అబద్ధప్రవక్తలు దేవుడు చెడ్డవాడని పేరుతెచ్చుచున్నారని యేసు స్పష్టముగా బోధించెను (యోహాను 10:1-11) వాస్తవముగా తానే మార్గము అని, తన ద్వారా తప్ప తండ్రి యొద్దకు ఎవరునూ వెళ్ళలేడని యేసు చెప్పెను (యోహాను 14:6). మరియు సర్వలోకమునకు తీర్పుతీర్చు న్యాయాధిపతి ఆయనేనని మరియు ప్రతివాని మోకాలు ఆయన సింహాసనం ముందు వంగునని చెప్పెను (మత్తయి 25:21-31).

చివరిగా ఆయన సిలువ మరణం రక్షణకు మార్గము. యేసు క్రీస్తు యొక్క

సిలువను అంగీకంచుట ద్వారా తప్ప మరియే మార్గమందునుపరలోకము చేరలేము. (అపో॥కా॥ 4:12).

**ఆధారములు** : నూతన యుగపు దాడులను ఎదుర్కొను పద్ధతి మూడు రకములుగా ఉండును.

1). 1800 సం॥లుగా చెరపబడని క్రైస్తవ సంఘ చరిత్రను తెలుసుకొనుము.

2). నీవు మాట్లాడుచున్న మతమునుగూర్చి కొద్దిగా తెలుసుకొనుము.

3. నిజ క్రైస్తవ సంఘ పునాది సిద్ధాంతములను తెలుసుకొని అబద్ధ బోధలను ఎదిరించుము.

ప్రతి విశ్వాసి వాల్టర్ మార్టిన్‌చే రచించబడిన "కింగ్‌డమ్ ఆఫ్ ది కల్ట్స్" అను పుస్తకమును కలిగియుండవలెనని సిఫారసు చేయుచున్నాను. నూతన యుగపు అబద్ధ బోధలను ఎదుర్కొనుటకు నేర్చుకొను వారు అందరికీ ఇది సముచితమైన పుస్తకం. మరియు రెండవదిగా, నూతన యుగపు మతములను గూర్చి "జాన్ యాంకర్ బర్గ్" యొక్క ప్రదర్శనను www.ankerberg.com వద్ద చూడుము.

**వెళ్ళు , నీ విశ్వాసమును కాచుకొనుము:!!!**

నీ విశ్వాసమును కాపాడుకొనుటకు సహాయపడు విషయముల జాబితా ఇచ్చుట ఇవ్వబడినది.

1. ఏకాంత ప్రార్థన మరియు బైబిల్ చదువుటలోను సమయం గడిపి, నీవు ఏమి నమ్ముచున్నావో, ఎందుకు నమ్ముచున్నావో పరిపూర్ణంగా నేర్చుకొనుము.
2. సంఘ చరిత్ర మరియు యుగములన్నిట క్రైస్తవ్యం ఏ విధముగా భద్రపరచబడినదో మూల సంక్షిప్తమును నేర్చుకొనుము.
3. బైబిల్‌ను గూర్చి, ఇతర మతములు, పునాది సిద్ధాంతములను గూర్చిన నీ జ్ఞానము పెంపొందించు కొనుటకు క్రైస్తవ పండితుల ప్రసంగాలను విని చదువుము.
4. క్రైస్తవ విశ్వాసము ఎదుర్కొను వ్యక్తి సాక్ష్యము ఇచ్చుచున్నప్పుడు, పోరాటము వారిపై కాదు కాని, సాతాను మీద అని జ్ఞాపకము ఉంచుకొనుము. కావున నిన్ను నీవు కాపాడుకొనుటలో సహనము కలిగియుండుము. కాని నీ నమ్మికతో ధైర్యముగా మరియు సూటిగా ఉండవలెనని జ్ఞాపకము ఉంచుకొనుము.
5. నీవు ఇతర మతముల నుండి వ్యక్తికి సాక్ష్యము ఇచ్చుచున్నప్పుడు వారు ఏమి విశ్వసించుదురో దానిని చదువుటకు కొంత సమయం గడుపుము. మరియు వారి ప్రశ్నలకు నీకు సమాధానము తెలియని యెడల నీవు చదివి వారి యొద్దకు వచ్చెదనని చెప్పుము.



6. కేవలం మాటలతో కాక, అధికారంతో ప్రసంగించుట కొరకు దేవుడు నిన్ను వాడుకొనునట్లు ఎల్లప్పుడూ ప్రార్థించుము.
7. ఇంటర్‌నెట్ మరియు ఆధారములు ఉపయోగించుట నేర్చుకొని, సమాచారములో ప్రస్తావించబడిన పాఠ్యాంశమును నేర్చుకొనుము. ప్రస్తావించబడిన కొన్ని పుస్తకములను కొని ఉంచుకొనుము. కావున ఇతరులు కలిగియున్న ఏ ప్రశ్నకైననూ సమాధానము చెప్పుటకు సిద్ధముగా ఉందువు. (ఎల్లప్పుడు సేవకుని మీద ఆధారపడుటకు ప్రయత్నించవద్దు).

**ప్రశ్నలు :**

1. క్రైస్తవ్యము ఏ విధముగా దాడిచేయబడుతుంది? మూడు పద్ధతులను వ్రాసి వివరించుము?
2. క్రైస్తవ పునాది (మూల) సిద్ధాంతములు ఏవి? ఒక్కొక్కటి క్లుప్తముగా వివరించుము?
3. పరిణామ క్రమమును విశ్వసించువారు పరిశుద్ధ గ్రంథమును దాడిచేయు రెండు పద్ధతుల పేర్లను తెలుపుము?
4. బైబిల్ యొక్క సత్యము ఎదిరించు "రిలేటివిజం" యొక్క పద్ధతులను తెలుపుము?
5. యెహోవా సాక్షులు మరియు మార్మోనుల యొక్క చరిత్రను క్లుప్తముగా వివరించుము?
6. యెహోవా సాక్షుల యొక్క మూడు తప్పుడు సిద్ధాంతములు తెలిపి వాటిని కొట్టివేయుటకు గల లేఖన భాగములను చూపుము?
7. మార్మోనుల యొక్క మూడు తప్పుడు సిద్ధాంతములు తెలిపి వాటిని కొట్టివేయుటకు గల లేఖన భాగములను చూపుము?
8. క్రైస్తవ్యములో దేవుడు ఉండడని మహమ్మద్ ఎందుకు తలంచెనో వివరించుము?
9. ముస్లీంల ఆధారములను, స్థంభములను తెలిపి, వివరించుము?
10. నూతన యుగపు మూడు సిద్ధాంతములను లేఖన భాగములతో ఎదుర్కొనుము?
11. నీవు కొనబోవు ఆధారముల జాబితాను వ్రాయుము?
12. వెబ్‌సైట్‌లో ఇతర మతములను గూర్చి చదువుటకు సమయం తీసుకొనుము. మరియు జాన్ యాంకర్ బర్గ్ యొక్క ప్రదర్శనను టెలివిజన్‌లలో తిలకించుటకు సమయం తీసుకొనుము?

# పాఠం -12

## శిష్యులు ఇతర శిష్యులను తయారుచేయుదురు

### భళా నమ్మకమైన మంచి దాసుడు.

నాయకునిగా మరియు యేసుక్రీస్తును అనుసరించువానిగా ఉండు క్రములో నీవు దీని చేసినప్పటి నుండి వ్యక్తిగతముగా నేను మిమ్మును అభినందించుచున్నాను. మరియు కష్టమైన పనిని, నీ పిలుపునకు తగినట్లుగా యేసు వలె జీవితమును జీవించుటకు గల సమర్పణనను మెచ్చుకొనుచున్నాను.



ఈ చిన్ని పుస్తకములో చివరిదైన ఈ భాగం యేసు క్రీస్తుయొక్క నిజ శిష్యునిగా ఉండుటకు ఆజ్ఞాపించబడిన స్పష్టమైన అభిప్రాయములు పొందుపరచబడినవి. ఎవనికి ఎక్కువ ఇయ్యబడెనో, వారి యొద్దఎక్కువ ఆపేక్షింతురని పరిశుద్ధ గ్రంథము సెలవిచ్చుచున్నది. (లూకా 12:48). నీకు శిక్షణ, ఉపదేశం చేత అనుభవం, ఉపవాసం మరియు ప్రార్ధన, తెలియజేయుట మరియు లెక్కలేనన్ని గంటలు చదువుట ద్వారా ఇవ్వబడెను.

నీవు నేర్చుకున్న వాటినన్నిటినీ ఆచరణలో పెట్టుటకు ఇదియే సమయం. వాటిని నీవు చేసిన యెడల నీ జీవితపు అంతమందు మత్తయి 25:21 నందు "భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి, నిన్ను అనేకమైనవాటిమీద నియమించెదను, నీ యజమానుని సంతోషములో పాలు పొందుమని'' పలుకబడిన మాటలను నీవు యేసు నుండి వినెదవు.

జీవితం అనునది త్రుప్పుపట్టి పాడైపోవు లోక సంపదను గూర్చి కాదు గానీ, దేవుని సన్నిధిలో నిత్యము నిలచు పరలోక సంపదయైయున్నది. నీవు పరలోకమునకు వెళ్ళునప్పుడు నీకిష్టమైన క్రీడా బృందము, నీ ఉద్యోగము లేదా నీకున్న ధనము, నీవు నివసించు గృహము గూర్చి మాటలాడవు గానీ, భూమి మీద ప్రభు కొరకు మరియు ఆయన మహిమ



సువార్త నిమిత్తం నీవు చేసి వాటిని గూర్చి మాటలాడెదవు.

యేసు పరలోకమందునప్పుడు భాగ్యము, అధికారము, మరియు కీర్తి కలిగియుండెను. కానీ, ఆయన నిత్య రాజ్యములో ఆత్మలను కలిగియుండుట కొరకు సమస్తమును విడిచిపెట్టెను. నేడు నీవు భాగ్యము, అధికారము మరియు కీర్తి కలిగియుండుటకు ఆశింపక, ఇతర శిష్యులను తయారు చేయు జీవితమును జీవించి, పరమునకు నీతో పాటు ఆత్మలను తెచ్చుటకు తీర్మానించుకొనుము!!

సంఘము యొక్క ప్రాముఖ్యతను నీవు ఇంతకు ముందు నేర్చుకుంటివి గనుక ఇప్పుడు ఇతర శిష్యులను తయారుచేయు శిష్యునిగా నీ జీవితంలో దైవిక పిలుపును నెరవేర్చుటకు "స్తుతి పట్టణము'' యొక్క "దర్శనమును'' తెలిసికొందువు. రెండవదిగా, సంఘము యొక్క "వ్యూహరచన''లో ఉపదేశము నొందుదువు. మరియు చివరిగా శిష్యుల యొక్క గొప్ప సైన్యపు నిర్మాణములో నడిపించబడుదువు.

**స్తుతి పట్టణము యొక్క దర్శనము - "దేవుని మరియు ప్రజలను ప్రేమించుము"**

"దర్శనము'' అను పదమునకు అర్ధము "లక్ష్యము'' లేదా "ఉద్దేశ్యము'', "స్తుతి పట్టణము యొక్క లక్ష్యము మరియు ఉద్దేశ్యము "దేవుని మరియు ప్రజలను ప్రేమించుట'' సేవకునిగా మాటల దర్శనము పొందుకొంటిని. దేవుని ప్రేమించుట మరియు ప్రజలను ప్రేమించుట అనునవి దేవునిచే ఇవ్వబడిన గొప్ప ఆజ్ఞలని ఆయన చెప్పెను.

**లూకా 10:25-28**

25. ఇదిగో ఒకప్పుడు ధర్మశాస్త్రోపదేశకుడు లేచి - బోధకుడా, నిత్యజీవమునకు
వారసుడనగుటకు నేనేమి చేయవలెనని ఆయనను శోధించుచు అడిగెను. 26. అందుకాయన
- ధర్మ శాస్త్రమందేని వ్రాయబడియున్నది? నీవేమి చదువుచున్నావని అతనినడుగగా

27. అతడు నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణ
మనస్సుతోను, నీ పూర్ణ శక్తితోను, నీ పూర్ణ వివేకముతోను ప్రేమింపవలెననియు, నిన్నువలె
నీ పొరుగువాని ప్రేమింపవలెననియు, వ్రాయబడియున్నదని చెప్పెను. 28. అందుకాయన
నీవు సరిగా ఉత్తరమిచ్చితివి, అలాగు చేయుము అప్పుడు జీవించెదవని అతనితో చెప్పెను.

కాబట్టి, యేసు క్రీస్తు యొక్క శిష్యునిగా నీ పూర్ణ హృదయముతో దేవుని

మరియు నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమింపవలెనని ఆజ్ఞాపించబడితిరి. మనము చేయలేని పనిని దేవుడు మనలను ఎన్నడూ చేయనప్పుడు ఫలితముగా, ఆయన మనలను ఆసక్తితోకష్టపడి సాధించుమని ఆజ్ఞాపించెను. మరియు మనకు మనమే ఏమియు చేయలేము కాని, పరిశుద్ధాత్మ దేవుని సంతోషము అన్ని కార్యములు చేయుటకు శక్తిని, బలమును మరియు సామర్ధ్యమునిచ్చును!! (ఫిలిప్పీ 4:13) ఇప్పుడు మనం "దేవుని మరియు ప్రజలను ప్రేమించుట''కు అర్ధము చూచెదము.

**దేవుని ప్రేమించుము : తీవ్ర వాంఛతో దేవుని ఆరాధించుటకు మరియు పూజించుటకు**

దేవుని కొరకు నిజమైన ప్రేమ అనగా విశ్వములో ఏ ఒక్కరికంటే ఎక్కువగా ఆయనను ఆశించి, నీలో ఉన్న శరీరం, ప్రాణం మరియు ఆత్మ మొదలగు సమస్తమంతటితోను ఆయనను ప్రేమించి, పూజించి, నీ సమృద్ధి అంతటిని ఆయనకు అప్పగించివేయుము. నీవు దేవుని ఆరాధించుటకు నిర్మింపబడితివి. ఆయన సన్నిధిలో నవ్వుటకు, ఏడ్చుటకు, నాట్యమాడుటకు మరియు బిగ్గరగ మొఱ్ఱ పెట్టుటకు తయారుచేయబడితివి. నిన్ను గూర్చిన ప్రతీ విషయము దేవుని ఆరాధించుటకు తయారుచేయబడెను. నీ భావావేశములు, నీ మనస్సు, నీ తలంపులు, నీ ఆత్మ, నీ చిత్తం, నీవు ఎవరో తెలియజయు సమస్తమును, అద్భుతమైన సన్నిహిత ఆరాధనలో దేవునికి వెనుకకు తిరిగి చెల్లించవలెను.

చాలా కాలం తర్వాత నీవు చనిపోయి, పరలోకం వెళ్ళినప్పటికీ, నీవు దేవుని స్తుతించుదువు. వీటన్నిటికంటే యోహాను దేవుని మహిమ సన్నిధిలో, తన సృష్టియంతటితోను దేవుని తీవ్ర వాంఛతో ఆరాధించుటను వర్ణించు శక్తివంతమైన దృశ్యములు పరలోకములో చూచెను.

**ప్రకటన 5:11-14**

11. మరియు నేను చూడగా సింహాసనమును, జీవులును, పెద్దలను ఆవరించియున్న అనేక దూతల స్వరము వినబడెను. వారి లెక్క కోట్ల కొలదిగా ఉండెను. 12. వారు వధింపబడిన గొఱ్ఱె పిల్ల, శక్తియు ఐశ్వర్యమును, జ్ఞానమును, బలమును, ఘనతయు, మహిమయు, స్తోత్రమును పొందనర్హుడని గొప్ప స్వరముతో చెప్పుచుండిరి. 13. అంతట పరలోకమందును, భూలోకమందును భూమిక్రిందను, సముద్రములోను ఉన్న ప్రతి సృష్టము, అనగా వాటిలోనున్న స్వరమును - సింహాసనసీనుడైన యున్నవానికిని, గొఱ్ఱెపిల్లకును స్తోత్రమును, ఘనతయు, మహిమయు, ప్రభావమును యుగయుగములు



కలుగునుగాకని చెప్పుట వింటిని. 14. ఆ నాలుగు జీవులు ఆమెన్ అని చెప్పగా ఆ పెద్దలు సాగిలపడి నమస్కారము చేసిరి.

దావీదు జీవితములో కూడా హృదయ తీవ్రతతో కూడిన ఆరాధనను ఉదాహారణగా చూడవచ్చును. దావీదు దేవుని మందసమును యెరూషలేమునకు తీసుకొని వచ్చినప్పుడు, దేవుని స్తుతించుచుండగా, తన బలమంతటితో నాట్యము చేసెను మరియు జనులందరి కనుల యెదుట, దావీదు సయితము తన దృష్టికి మూర్ఖునివలె ప్రవర్తించెను. ఎందుకని? ఎందుకనగా అతడు దేవునిని ఎంతగానో ప్రేమించెను కావున ఇతరులు తనను గూర్చి ఏమనుకుంటున్నారన్నది పట్టించుకొనక, అతడు తన బలమంతటితోను, శక్తియంతటితోను స్తుతించి, ఆరాధించుటకు కోరుకొనెను.

2 సమూయేలు 6:5, 14-15

5. దావీదును ఇశ్రాయేలీయులందరును సరళవృక్షపు కఱ్ఱతో చేయబడిన నానావిధములైన సితారాలను, స్వరమండలములను, తంబురలను, మృదంగములను, పెద్ద తాళములను వాయించుచు యెహోవా సన్నిధిని నాట్యమాడుచుండిరి.

14. దావీదు నారతో చేయబడిన ఏఫోదును ధరించినవాడైన శక్తి కొలది యెహోవా సన్నిధిని నాట్యమాడుచుండెను. 15. ఈ లాగున దావీదును ఇశ్రాయేలీయులందరును ఆర్భాటముతోను బాకా నాదములతోను యెహోవా మందసమును తీసికొని వచ్చిరి.

అతడు లేవీయులందరిని, నూతన దేవాలయములో ఆరాధించు నాయకులు మరియు వాయిద్యములు వాయించువారిగాను నియమించెను. సంగీత విద్వాంసుని రాత్రింబగళ్ళు వాయిద్యములు వాయించుటకు వారికి అప్పగించెను. ప్రజలను దేవుని స్తుతి ఆరాధనలో నడిపించుటకు మరియు పాటలను వ్రాయుటకు శిక్షణ నొందిరి. ఈ 24/7 రీతి ఆరాధన, దావీదు ఆరాధనగా చెప్పబడింది.

## 1 దిన వృత్తాంతములు 25 : 6-7

1. మరియు దావీదును సైన్యాధిపతులును ఆసాపు, హేమాను, యెదూతును అను వారికి కుమారులతో కొందరిని సేవ నిమిత్తమై ప్రత్యేకపరిచి, సితారాలు, స్వరమండలములను తాళములను వాయించుచు ప్రకటించుచున్నట్లుగా నియమించిరి.

6. వీరందరు ఆసాపునకు యెదూతూనునకును హేమానునకును రాజు చేసియున్న కట్టడ ప్రకారము యెహోవా ఇంటిలో తాళము, స్వర మండలములు, సితారాలు

వాయించుచుచు, గానము చేయుచు, తమ తండ్రి చేతి క్రింద దేవుని మందిరపు సేవ జరిగించుచుండిరి.

7. యెహోవాకు గానము చేయుటలో నేర్పు పొందిన తమ సహోదరులతో కూడనున్న ప్రవీణులైన పాటకుల లెక్క రెండువందల ఎనుబది యెనిమిది.

ఆరాధించు మనస్సు దావీదుతో ఆగిపోలేదు కాని నేటి వరకు కొనసాగుతూనే యున్నది. యేసు భూమి మీద ఉన్నప్పుడు బావినొద్ద స్త్రీతో, ఆమె యెరూషలేములో (దావీదు యొక్క ఆలయము) దేవుని ఆరాధంచనక్కరలేదు గానీ ఆమె కావాలనుకున్నప్పుడు దేవుని ఆరాధించవచ్చునని చెప్పెను. ఎందుకనకగా ఆయనను కట్టడములో కాక ఆత్మతోను, సత్యముతోను ఆరాధించు వారి కొరకు ఆయన వెదకుచున్నాడు.

కేవలం ఆదివారాలలో సంఘాలలో మాత్రమే దేవుని ఆరాధించనక్కరలేదు గానీ, నీవు నీ ఇంటిలో, ఆరులో, నీవు ఆశించిన చోట దేవుని ఆరాధించవచ్చును!! దేవుని సన్నిధికి వచ్చి వారి జీవితము ఆయనను ప్రేమించి, పూజించు గడుపు వారి కొరకు ఆయన వెదకుచున్నాడు.

**యోహాను 4:23-24.**

23. అయితే యదార్థముగా ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది. అది ఇప్పుడును వచ్చేయున్నది. తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు.

24. దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మలోను, సత్యముతోను ఆరాధింపవలెనెను.

దేవుడు నిన్ను ఎంతగానో ప్రేమించెను. మనసారా ఆయనను ఆరాధించుటకు ప్రేమించుటకు ఎన్నుకొనుము. నీ జీవితమును గూర్చి ఆలోచించి, నీకు, ఆయనకు, మధ్య ప్రేమగాథ ఉన్నట్లు యోచించుము. నీవు దూరముగా తొలగి ఆయనను మోసము చేసితివి. కానీ, ఆయన నిన్ను విడిచిపెట్టలేదు. ఆయన నీవెంటపడి, నిన్ను వెనుకకు తీసికొని వచ్చెను, ఎందుకు? ఎందుకనగా, ఆయన నిన్ను ఎంతో గొప్పగా ప్రేమించుచున్నాడు. ఆయన ప్రేమ సమృద్ధిగా కృప మరియు కరుణతో ప్రవహించుచున్నది.

నేడు ప్రతీదినం ఆయన యొక్క ప్రతిపాదనకు నీ ప్రతిస్పందన మరియు ప్రేమతో కూడిన కార్యములు ప్రేమ కథ యొక్క ముగింపు సంతోషము లేదా విచారము



అనునది తీర్మానించును. నీవు దేవుని తిరస్కరించి, జీవితంలో ఉన్న వాటిని ఆయనకంటే ఎక్కువగా ప్రేమించినచో ఆయన ప్రేమ నుండి వేరుచేయబడి, నిత్య నరకములో గడుపుదువు. కాని ఆయనను ఎన్నుకొన్నట్లయితే, ఆయనతో ఇంకను లోతైన మునిగి, నిత్యము ఆయన సన్నిధిలో గడుపుదువు. కాబట్టి దేవుని ప్రేమ నుండి దేనినీ నిన్ను వేరుచేయనియ్యకుము.

దయచేసి, పరమగీతములోని ఈ వాక్య భాగమును చదివి, దేవుని ఎన్నుకొనుటకు మరియు ఆయనతో ప్రేమలో మునిగి, ఆయన సన్నిధిలో గడుపుటకు సమయం వెచ్చింపుము.

**పరమగీతము 5:2-8 "యేసు కొరకు ప్రేమ రోగము"**

2. నేను నిద్రించిన గాని నా మనస్సు మేలుకొనియున్నది. నా సహోదరీ, నా ప్రియురాలా, నా పావురమా నిష్కళంకురాలా, ఆలకింపుము, నా తల మంచుకు తడిసినది. నా వెండ్రుకలు రాత్రి కురియు చినుకులకు తడిసినవి, నాకు తలుపుతీయుమనుచు నా ప్రియుడు వాకిలి తట్టుచున్నాడు.

3. నేను వస్త్రము తీసివేసితిని నేను మరల దాని ధరింపనేల? నా పాదములు కడుగుకొంటిని నేను మరల వాటికి మురికిచేయనేల? 4. తలుపుసందులో నా ప్రియుడు చెయ్యియుంచగా, నా అంతరంగము అతనియెడల జాలిగొనెను.

5. నా ప్రియునికి తలుపు తీయ లేచితిని. నా చేతులనుండియు. నా వ్రేళ్ళనుండియు జటామాంసి గడియాల మీద స్రవించెను. 6. నా ప్రియునికి నేను తలుపు తీయునంతలో అతడు వెళ్ళిపోయెను. అతని మాట వినుటతోనే నా ప్రాణము సొమ్మసిల్లెను. నేనతని వెదకినను అతడు కనబడకపోయెను. నేను పిలిచినను అతడు పలుకలేదు.

7. పట్టణములో తిరుగు కావలివారు నాకెదురుపడి నన్నుకొట్టి గాయపరచిరి. ప్రాకారము మీది కావలివారు నాపైన వస్త్రమును దొంగిలించిరి. 8. యెరూషలేము కుమార్తెలారా, నా ప్రియుడు మీకు కనబడిన యెడల ప్రేమాతిశయముచేత నీ ప్రియురాలు మూర్ఛిల్లెనని మీరతనికి తెలియజేయునట్లు నేను మీ చేత ప్రమాణము చేయించుకొందును.

**దేవుని ప్రేమించుము** : దేవుని కొరకు నిజమైన ప్రేమ అనగా ఆయన ఆజ్ఞలను గైకొనుట.

దేవుని ప్రేమించుట అనునది ఒకసారి నీ హృదయములో స్థిరపరచుట వాడుకతో చేసే పని కాక ఇష్టం లేని పనిగా కాక నీవు దానిని చేయుటకు తయారయిన యెడల యేసుతో ప్రేమ భాషతో సౌలభ్యముగా మాటలాడుదువు. ప్రతీ వ్యక్తి ప్రేమ భాషను కలిగియుండెను. ఇది మాటలాడుటకు లేదా ప్రేమను పొందుటకు గల పద్ధతి కొంత మంది ప్రజలు బహుమతులు కొనుట ద్వారా మరియు మంచి కార్యములు చేయుట ద్వారా వారి ప్రేమను కనపరుచుదురు. ఇతరులు వారి శ్రేష్టమైన సమయమునిచ్చి లక్ష్యము చూపుట ద్వారా ఉత్తమ ప్రేమను పొందుకొందురు.

యేసు దేనికంటెను ఎక్కువగా మాటలాడు ప్రేమ భాష విధేయత. ఒక వ్యక్తి నిజముగా, వారు తీవ్ర వాంఛతో ఆయనతో ఉన్న ప్రేమను కనపరచుకొనుటకు ఉత్తమైన మార్గం ఆయన(యేసుతో) ఆజ్ఞలను గైకొనుట లేక విధేయుత చూపవలెను.

దేవుని ప్రేమించుట - అనగా ఆయన ఆజ్ఞలను గైకొనుట అనె బోధించు లేఖనముల జాబితా ఇచ్చుట ఇవ్వబడినది.

1. ద్వితీయోపదేశకాండము 11:1 "కాబట్టి నీవు నీ దేవుడైన యెహోవాను ప్రేమించి, ఆయన విధించిన వాటిని అనుసరించి, ఆయన కట్టడలను, విధులను, ఆజ్ఞలను ఎల్లప్పుడు గైకొనవలెను.

2. ద్వితీయోపదేశకాండము 30:15-16

15. "చూడుము, నేడు నేను జీవమును, మేలును, మరణమును, కీడును నీ యెదుట ఉంచియున్నాను"

16. నీవు ఆయన ఆజ్ఞలను, కట్టడలను, విధులను ఆచరించమని నేడు నేను నీ కాజ్ఞాపించుచున్నాను. అట్లు చేసిన యెడల నీవు స్వాధీనపరచుకొనుటకు ప్రవేశించు దేశములో నీ దేవుడైన యెహోవా నిన్ను ఆశీర్వదించును".

3. యెహోను 14:15, "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు".

4. యెహోను 14:28, "యేసు - ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడు నా మాట గైకొనును, అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును, మేము వాని యెద్దకు వచ్చి, వాని యొద్ద నివాసము చేతుము".



5. 1 యోహాను 2:3-4

3. మరియు మనమాయన ఆజ్ఞలను గైకొనినయెడల, దీని వలననే ఆయనను ఎరిగియున్నామని తెలిసి కొందుము. 4. ఆయనను ఎరిగియున్నానని చెప్పుకొనుచు, ఆయన ఆజ్ఞలను గైకొననివాడు అబద్ధీకుడు, వానిలో సత్యము లేదు".

6. 1 యెహాను 5:3 "మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట, ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు".



కొందరు యేసు ఇచ్చిన ఆజ్ఞలు "దొంగిల వద్దు మరియు నరహత్య చేయవద్దు" అని అనుకొందురు. వీధులలో వారిని, వారు దేవుని ఆజ్ఞలను అనుసరించుచున్నరో, లేరోఅని అడిగిన యెడల వారు మేమువరినీ చంపలేదు లేదా ఎటువంటి నేరము చేయలేదని చెప్పుదురు. కేవలం ఇదియే చేయవద్దని దేవుడు చెప్పినట్లు చేయుదురు.

ఇది సత్యమైనప్పటికీ దొంగిలవద్దు, నరహత్య చేయవద్దు అను వీటికంటే ఎక్కువ ఆజ్ఞలు ఉన్నవి. అవి 'దేవుడు ఆశించనవి"గా కూర్చినప్పటికీ, వందల కొద్ది ఆజ్ఞలు "దేవుడు ఆశించినవి"గా వర్గీకరించబడ్డాయి. శిష్యుడు చేయనిదాని మీద కంటే, చేయుదాని మీద దేవుడు ఎక్కువ శ్రద్ధ కలిగియున్నాడు.

ఉదాహరణకు, నీవు న్యాయవాది యొద్ద సహాయకునిగా క్రొత్త ఉద్యోగమును పొందినట్లు ఊహించుము. మొదటి దినమున నీ అధికారి నీ యొద్దకు వచ్చి, నిన్ను అనేక వందలకొద్ది కాగితపు చుట్టలు ఉన్న ఐదు అరల బీరువా యొద్దకు తీసుకవెళ్ళి ఈ (కాగితపు వస్త్రం) ఫైళ్ళన్నిటిని అక్షరమాలగా వరుసగా క్రమంలో నుంచుమని చెప్పెను.

కొద్ది గంటలలోనే అతడు నీ యొద్దకు వచ్చి, నిన్నుచూసి, కుర్చిలో కూర్చొని, నీవు మంచిగా పని జరిగించితిననే నిశ్చింతతో అతడు చూచి, "కాగితపు దొంతరలన్నియు తిరిగి క్రమములో అనుర్చుటను ముగించితినా? అని అడిగినయెడల నీ సమాధానం "లేదు" అని ఊహించుకొనుము. అతడు వెనుకకు తిరిగి చెప్పునదేమనగా - "నీ సమయుమంతటితో నీవేమి చేసితివి? "అప్పుడు నీవు "మంచిని, నేను ఎవరినీ

హత్యచేయలేదు, దేనిని గూర్చి అబద్ధమాడలేదు. నేను ధనం దొంగిలించుటను గూర్చి ఆలోచించుచున్నాను. కాని వాటిలో నేనేమియు చేయలేదు'' అని చెప్పిన యెడల ఆ సమయములో నీవు బహుశా కోపాగ్ని గురగుదువు. ఎందుకనగా, కంపెనీ నుండి హత్య చేయుట, దొంగిలించుట కంటే ఎక్కువ పని చేయుటకు కేటాయించబడితివి. ఇప్పుడు ఈ పాఠము యేసుని శిష్యునిగా ఆయన కొరకు పని చేయుటకు ఎవరినీ హత్యచేయుట గాక అంతకంటే ఎక్కువ ఆజ్ఞలు చేయటకు ఆయన నిన్ను అడిగెను.

ఆయన నిన్ను ప్రార్ధించుటకు, బైబిలు చదువుటకు, నూతన శిష్యులను తయారుచేయుటకు దయ్యములను వెళ్ళిగొట్టుటకు, నీ ఉద్దేశ్యమును నెరవేర్చుటకు మరియు ఎంతో ఎక్కువ చేయుటకు ఆజ్ఞాపించెను. కాబట్టి, తీర్పు దినమున ఆయన "జీవితములో నీవేమి చేసితివని'' అగిడినప్పుడు నీవు నేనెవరినీ చంపలేదు'' అని చెప్పిన యెడల యేసు యొక్క ప్రతిచర్య ఏ విధంగా ఉంటుంది అనుకొచున్నావు?

శిష్యుని జీవితములో అన్వయించుకొనుటకు నాలుగు వివిధ వర్గములైన ఆజ్ఞల జాబితా ఇచ్చుట ఇవ్వబడినది.

## క్రైస్తవ ధర్మ శాస్త్రము యొక్క నాలుగు వర్ణములు

**1. దేవునికి సంబంధించిన ధర్మశాస్త్రము**

ఎ. నీ కుటుంబముమరియు నీ స్వంత జీవితం కంటే ఎక్కువగా దేవుని ప్రేమించుము.

బి. నీవు చేయునదంతటిలో దేవునికి ప్రథమ స్ధానమునీయుము.

సి. దేవుని ఎగతాళి చేయకుము లేదా ఆయన నామమును వ్యర్ధముగా నుచ్చరింపరాదు.

డి. ప్రభువునకు భయపడుము మరియు గౌరవించుము.

ఇ. ఆయన నామమును స్తుతించి, ఆరాధించుటకు సమయం గడుపుము.

**2. క్రైస్తవ భక్తికి సంబంధించిన ధర్మశాస్త్రము**

ఎ. పశ్చాత్తాపపడి, రక్షణ పొందుము/ తిరిగి జన్మింపుము.

బి. క్రీస్తు కొరకు సమస్తమును విడిచిపెట్టుము.

సి. ప్రార్ధనా జీవితమును జీవింపుము మరియు దేవుని వాక్యమును ధ్యానించుము.



డి. సూచిక క్రియలతో సాక్షిగా ఉండుము.

ఇ. ఆరాధకునిగా ఉండుము.

ఎఫ్. శిష్యునిగా మరియు నాయకునిగా ఉండుము

జి. సంఘములో సభ్యునిగా ఉండుము.

హెచ్. దేవుని కొరకు ప్రత్యేకతను కలిగియుండుము.

ఐ. సేవకునిగా ఉండుము మరియు ఇతరులకు సహాయము చేయుము.

**3. నీతిగల నడవడికకు సంబంధించిన ధర్మశాస్త్రము**

ఎ. పది ఆజ్ఞలను అనురించుము.

బి. నీ మాటలను కనిపెట్టుకొనుము.

సి. ప్రజలను దీవించి, ఇతరులకు ఆశీర్వాదకముగా ఉండుము.

డి. దశమభాగము ఇచ్చువానిగాను మరియు దాతృత్వము కలిగిన వ్యక్తిగా నుండుము.

ఇ. లైంగికంగా స్వచ్ఛముగా నుండుము.

ఎఫ్. లోకమును ప్రేమింపక, తండ్రిని ప్రేమించును.

జి. మద్యముతో మత్తుగా నుండక, స్వస్తబుద్ధి గలవానిగా నుండుము.

హెచ్. త్వరగా కోపపడక సహనము కలిగియుండుము.

ఐ. కఠినమైన మనస్సుకాక, క్షమాపణ కలిగి జీవించుము.

జె. నూతనపరచబడిన మనస్సును మరియు స్వచ్ఛమైన ఆలోచనలను కలిగియుండుము.

**4. ప్రజలను ప్రేమించుటకు సంబంధించిన ధర్మశాస్త్రము**

ఎ. ఇతరుల పాపమును క్షమించుము.

బి. ప్రజల యొక్క అవసరతలో సహాయము చేయుము

సి. ప్రజలందరూ ఆశీర్వదించబడాలని ప్రార్ధించుము.

డి. వారు (ఇతరులకు) నీకు ఏమీ చేయవలెనని కోరుకుందురో(కోరుదువో) అలాగే నీవును వారికి (ఇతరులకు) చేయుము.

ఇది అలసిన (సుదీర్ఘ) జాబితా వలె ఉన్నప్పటికీ నూతన నిబంధనలో క్రైస్తవుడు తప్పక

అనుసరించు ప్రథమ కట్టడలు సంక్షిప్తముగా ఇందు పొందుపర్చబడినవి.

పరిశుద్ధ గ్రంథమంతటిలో కనుగొనబడిన మూడు ఆజ్ఞభాగములు గల వచనములు ఇచ్చుట ఇవ్వబడినవి.

1. పది ఆజ్ఞలు : (ద్వితీయోపదేశకాండము -5)

2. కొండమీది ప్రసంగము: (మత్తయి 5-7)

3. యేసుని వివిధ రకాల బోధనలు : (మార్కు 1:5, యోహాను3, లూకా 9:23, 16:13, 22:6.)

4. శరీర కార్యములు (గలతి 5: 19-21)

5. క్రైస్తవ నడవడికను గూర్చి పౌలు యొక్క హెచ్చైన జాబితా వివరములు : (రోమా 1, ఎఫెసీ 4:23-5:6, కొలస్సీ 3:1-10, 1 కొరింథి 6:9 మరియు 2 తిమోతి 3:1-5)

“ఆజ్ఞలను గైకొనుటకు దేవుని ప్రేమించుట’’ అను ప్రధాన సత్యమును ఇప్పుడు నీవు తెలుసుకొంటివి. ఆయన ఆజ్ఞలు తన శిష్యులను పనిచేయుటకు పిలుచుచున్నది. నేడే అది జీవితమును మార్చు గొప్ప ప్రభావమని లోకమునకు చూపుము.

ప్రజలను ప్రేమించుము : ప్రజలను ప్రేమించుట అనగా నిజముగా వారి అవసరతలో సహాయపడుట.

యేసుని పరిచర్య “దయతో (సానుభూతితో) గుర్తింబడినది. యేసు వెళ్ళు ప్రతి చోట ఆయన ఎల్లప్పుడూ ప్రజల అవసరతలలో సహాయపడెను. వారు అనారోగ్యముగా ఉన్నట్లయితే, వారిని స్వస్థపరచెను. వారు ఆకలిగొనినట్లయితే ఆయన వారిని పోషించెను. వారు పాపభారముతో నుండెనట్లయితే, వారిని క్షమించెను. యేసు ఎల్లప్పుడు బాధనొందిన ప్రజల అవసరతలను తీర్చెను.

ఆయన చేసినవాటినే నీవును చేయవలెనని యేసు ఆజ్ఞాపించుచున్నాడు. “ప్రజలను ప్రేమించుట’’ అనునది రెండవ గొప్ప ఆజ్ఞ మరియు అవసరతలతో వారికి సహాయము చేయుటయే ప్రజలను ప్రేమించుట.

ఈ క్రింద లేఖన భాగము చదివి, యేసు మన గొప్ప అవసరతయైన రక్షణ కోసం (నిమిత్తం) సిలువలో చనిపోయి, ఏ విధంగా మనలను ప్రేమించెనో, అలాగే శిష్యులు ప్రజలను ప్రేమింపవలెనని అర్థం చేసుకొనుము.

1. యోహాను 3:16-18



2. ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను గనుక దీని వలన ప్రేమ యెట్టిదని తెలిసికొను చున్నాము. మనము కూడా సహోదరుల నిమిత్తం మన ప్రాణములను పెట్ట బద్ధులమైయున్నాము.

17. ఈ లోకపు జీవనోపాధి గలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతని యెడల ఎంతమాత్రమును కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును?

18. చిన్న పిల్లలారా, మాటతోను, నాలుకతోను కాక క్రియతోను, సత్యముతోను ప్రేమింతము.

నిజ శిష్యుడు అతని లేదా ఆమె పొరుగువారికి నిజముగా ఏ విధంగా ప్రేమించవలెనో చూచితివా? మన క్రియలతో మనము ప్రేమింపవలెను. వారి అవసరతలను తీర్చుట ద్వారా మన ప్రేమను కనపరచవచ్చును.

కొంతమంది మన దాతృత్వమును అనుకూలముగ చేసుకొనుటకు ప్రయత్నించవచ్చు. కానీ, కృతజ్ఞతలేని వారు, అత్యాశ కలిగిన వారు, నేర్పు కలిగిన ప్రజలు సిలువ వొద్దకు వెళ్ళకుండ యేసును ఆపలేరు. నిజముగా కృతజ్ఞత కలిగి, ఆయన త్యాగమును అభినందించువారు ఉందురని ఆయనకు తెలుసు. మరియు వారికి యేసు తనకు కలిగినదంతయు ఇచ్చెను.

నీవు ప్రజలకు ఇచ్చునప్పుడు తప్పక నీ జ్ఞానమును ఉపయోగించుకొనవలెను. నేను ఇళ్ళు లేని వారికి ధనమును ఇవ్వను గానీ, వారు ఆహారం పొందుకొని లేదా క్రైస్తవ వసతి గృహములో చేరుటకు ధనమును వెచ్చించెదను. మరియు ప్రజలు సంఘములో నా యొద్దకు వచ్చి, వారి బిల్లులు చెల్లించమన్నప్పుడు వారి చెడు అలవాట్లను కొనసాగించుటకు వ్యయపరచుటకు సంఘం యొక్క సొమ్మును తీసివేయును గానీ, వారితో సమయం గడిపి రాబోవు సంవత్సరమునకు సుమారైన రాబడి ఖర్చుల మదింపు లెక్క సరిచూపి, సరిగా ఖర్చు ప్రారంభించుటకు బోధించెదను.

మరియు యేసు ఒకే వ్యక్తిని ప్రపంచములో ఉన్నవారందరి అవసరములు, తీర్చమని అడుగలేదు. ఆయన కేవలం మన వంతు మాత్రమే చేయమని అడిగెను. ఉదాహారణకు, మా సంఘంలో మూడు రకాలైన వివిధ పరిచర్యలు కలవు. మంచి ఫలము చూచునట్లు ప్రజలు తమ కానుకలను ఇవ్వవచ్చును. ఇక్కడ మా యొక్క మంచి ధృఢమైన పరిచర్యలు జాబితా ఇవ్వబడినది.

1. ఆఫ్రికాకు మిషెనరిగా వెళ్ళిన (‘తైనా మిల్లర్’) : తైసా పోషింపబడుటకు మరియు మోజాంబిక్ ఆఫ్రికాలో ఉన్న 500 మందికి సరఫరా చేయుటకు ఒక వ్యక్తి ఆర్థికముగా సహాయము చేయవచ్చును.

2. దత్తత తీసికొను కూటమి : ఈ పరిచర్య ఇరుగు పొరుగు వారి యొద్దకు వెళ్ళి పేదలకు సేవ చేయుట, గృహములు లేని వారికి సహాయము చేయుట మరియు సమాజపు కార్యక్రమములు ప్రారంభించుట.

3. యౌవనస్థుల పరిచర్యను ఉన్నతము చేయుము : విద్యార్థులు మా వ్యాన్‌లో సంఘమునకు వచ్చుటకు, పరిచర్య నిమిత్తం యాత్రకు వెళ్ళుటకు మరియు ఉచిత పరిశుద్ధ గ్రంథములు పొందుటకును, ప్రజలు యౌవనస్థుల పరిచర్యకు ఇవ్వవచ్చును.


శిష్యులముగా, ఇతర అవసరతలను తీర్చుటకు కొన్ని రకాల పద్ధతులు కలవు. నీవు ప్రార్థించి, ఏ పరిచర్యకు సహాయము చేయవలెనో దేవుని అడిగి, అవసరతలో ఉన్న వారికి సహాయం చేయమని సవాలు చేయుచున్నాడు.

లోకములో ఉన్న వారందరి అవసరతలు నీవు తీర్చలేకపోయినప్పటికీ, ఎవరైనా ఒకరి అవసరతలు తీర్చవచ్చును. అది వారికి లోకమంతయు ఉన్న భావన ఏర్పడును. నీ ధనము మాత్రమే ఇచ్చుట ప్రాముఖ్యము కాదు. గానీ నీ సమయమును కూడా ఇయ్యవలెనని గుర్తుంచుకొనుము. యేసు మనకు ఆశీర్వాదములను మాత్రమే ఇవ్వలేదు గానీ, మన కొరకు తన ప్రాణమునిచ్చెను.

దయచేసి, సమయం తీసుకొని లూకా 10:25-37లో కనుగొనబడిన "మంచి సమరయుడు" కథనమును చదువుము.

**లూకా 10:25-37**

25. ఇదిగో ఒకప్పుడు ధర్మశాస్త్రోపదేశకుడు లేచి - బోధకుడా, నిత్య జీవమునకు
వారసుడనగుటకు నేనేమి చేయవలెనని
ఆయనను శోధించుచు అడిగెను. 26.
అందుకాయన - ధర్మశాస్త్రమందేమి
వ్రాయబడియున్నది? నీవేమి
చదువుచున్నావని అతనినడుగగా, 27.
అతడు - నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణ
హృదయముతోను, నీ పూర్ణ మనస్సుతోను,
నీ పూర్ణ శక్తితోను, నీ పూర్ణ వివేకముతోను
ప్రేమింపవలెననియు, నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెననియు వ్రాయబడియున్నదని
చెప్పెను.





28. అందుకాయన - నీవు సరిగా ఉత్తరమిచ్చితి,ఇ అలాగు చేయుము అప్పుడు
జీవించెదనని అతనితో చెప్పెను. 29. అయితే తాను నీతిమంతుడైనట్లు
కనబరచుకొనిగోరి, అతడు - అవునుగాని నా పొరుగువాడెవని యేసునడిగెను.

30. అందుకు యేసు ఇట్లనెను - ఒక మనుష్యుడు యెరూషలేము నుండి యెరికో
పట్టణమునకు దిగి వెళ్ళుచు దొంగల చేతిలో చిక్కెను; వారు అతని బట్టలు దోచుకొని,
అతని కొట్టి కొర ప్రాణముతో విడిచిపోయిరి. 31. అప్పుడొక యాజకుడు ఆత్రోవను వెళ్ళుట
తటస్థించెను అతడు అతనిని చూచి ప్రక్కగా పోయెను. 32. అలాగుననే లేవీయుడొకడు
ఆ చోటికి వచ్చి చూచి ప్రక్కగా పోయెను.

33. అయితే ఒక సమరయుడు ప్రయాణమై పోవుచు, అతడు పడియున్న చోటికి వచ్చి 43.
అతనిని చూచి, అతనిమీద జాలిపడి, దగ్గరకు పోయి, నూనెయు, పూటకూళ్ళ వాటి యింటికి
తీసికొనిపోయి - అతని పరామర్శించెను. 35. మరునాడతడు రెండు దేనారములు తీసి ఆ
పూటకూళ్ళవానికిచ్చి - ఇతన పరామర్శించుము, నీవింకేమైనను ఖర్చు చేసిన ఎడల
నేను మరల వచ్చునప్పుడు అది నీకు తీర్చెదనని అతనితో చెప్పి పోయెను.

36. కాగా, దొంగల చేతిలో చిక్కిన వానికి ఈ ముగ్గురిలో ఎవడు పొరుగువాడెయెనని
నీకు తోచుచున్నది అని యేసు అడుగగా, అతడు - అతని మీద జాలిపడినవాడే అనెను.
37. అందుకు యేసు - నీవును వెళ్ళి ఆలాగు చేయమని అతనితో చెప్పను.

యేసు మానవుని, ధనం మాత్రమే ఇచ్చుట కాదు గానీ, వ్యక్తిగతంగా సమయం తీసికొని అవసరతలో ఉన్న మరొక వ్యక్తికి సహాయం చేయుమని సవాలు చేసెను. యూదులు మరియు సమరయులు ఒకరినొకరు అసహ్యించుకొనేవారు. కానీ యేసు ఈ కథలో ప్రజల శిఖరం యొక్క రంగు లేదా ఏ పట్టణములో నివసించుచున్నారు? లేదా స్వలింగ సంపర్కులు లేదా సరిగానున్నవారు ఎటువంటివారైనప్పటికీ, అవసరతలో ఉన్న వారిని చూచినప్పుడు, వారి దగ్గరకు వెళ్ళి, వారి అవసరతలు తీర్చుటకు ఆజ్ఞనొందితిమని నిరూపించుటకు వారిని ఎన్నుకొనెను.

ఇప్పుడు సమయం తీసుకొని, అది సంఘము ఒకరినొకరు మరియు వారు నివసించుచున్న సమాజములో ఏ విధముగా శ్రద్ధ చూపుకొనిరో చదువుము.

**అపో॥ కా॥ 2:44-45**

44. విశ్వసించిన వారందరు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమిష్టిగా
ఉంచుకొనిరి.

45. ఇదియుగాక వారు తమ చరాస్తులను అమ్మి, అందరికినీ వారి వారి అక్కర కొలది
పంచిపెట్టిరి.

**అపో॥కా॥ 4: 32-37**

32. విశ్వసించిన వారందరూను ఏకహృదయమును, ఏకాత్మయు గలవారైయుండిరి. ఎవడును తనకు కలిగిన వాటిలో ఏదియు తనదని అనుకోలేదు. వారికి కలిగినదంతయు వారికి సమిష్టిగా ఉండెను. 33. ఇదియుగాక అపోస్తలులు బహుబలముగా ప్రభువైన యేసు పునరుద్ధానమును గూర్చి సాక్ష్యమిచ్చిరి. దైవకృప అందరియందు అధికముగా ఉండెను.

34. భూములైనను ఇండ్లయినను కలిగినవారందరు వాటిని అమ్మి, అమ్మిన వాటి వెల తెచ్చి అపోస్తలుల పాదముల యొద్ద పెట్టుచు వచ్చిరి. 35. వారు ప్రతివానికి వాని వాని అక్కరకొలది పంచిపెట్టిరి. గనుక వారిలో ఎవనికి కొదువలేకపోయెను.

36. కుప్రలో పుట్టిన లేవీయుడగు యోసేపు అను ఒకడుండెను. ఇతనికి అపోస్తలులు, హెచ్చరిక పుత్రుడు అని అర్ధమిచ్చు బర్నబా అను పేరు పెట్టియుండెరి. 37. ఇతడు భూమిగల వాడైయుండి దానిని అమ్మి, దాని వెల తెచ్చి అపోస్తలుల పాదములయొద్ద పెట్టెను.

ఇతరుల అవసరతలు తీర్చుటలో వారెంత తీవ్రవాంఛ కలిగియుంటిరో చూచితివా? నాలుగవ అధ్యాయపు అంతమందు లూకా (అపో॥కా॥ రచయిత) "యోసేపు" అను పేరు గల వ్యక్తిని ప్రస్తావించి, అతడు భూమిగలవాడైయుండి దానిని అమ్మి దాని వెల తెచ్చి సంఘమునకిచ్చెను. ఇది ఆశ్చర్యము కాదా?

వాటివలె నేడు సంఘము ప్రజలను ప్రేమించవలెనని ప్రార్థించుచున్నాను. యేసు నిన్ను ప్రేమించినట్లు, మరియు సంఘము వారి సమాజమును ఏ విధంగా ప్రేమించెనో, ఆ విధముగా ఇతరులను ప్రేమించమని సవాలు చేయుచున్నాను. మాటలలో కాక క్రియలతో ప్రేమించుము బయటకు వెళ్ళి, అవసరతలోఉన్న వారి అవసరతను తీర్చుట ప్రారంభించుము (పేదలకు) దీనులకు ఇచ్చుటను గూర్చి బోధించు లేఖనములు ఇక్కడ కొన్ని ఇవ్వబడినవి. మత్తయి 25:31-46, సామెతలు 19:17 మరియు యాకోబు 1:27.

నేను ఈ భాగము చరిత్రలో యూదులను ప్రేమించి, నజీయొద్ద జరిగిన మారణహోమంలో అనేకుల జీవితాను రక్షించి మనుష్యుని యదార్ధ గాధతో ముగించుటకు ఇష్టపడుచున్నాను.

అతని పేరు ఆస్కార్ స్కిండ్లర్ (షిండ్లర్). అతడు రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో పోలాండ్‌లో నివసించెను. అతడు రహస్యముగా యూదా ప్రజలకు స్వాతంత్ర్యమును తీసికొని వచ్చి, జర్మన్ పట్టుకొన్న సారంవంతమైన భూములనుండి వారిని దూరముగా పంపివేయుటలో సహాయపడును. అతడు ధనికుడైనప్పటికీ, యుద్ధము ముగిసే సమయానికి అతడు బీదవాడెను. ఎందుకనగా, అతడు తనకు కలిగినదంతయు



(1000) వెయ్యి మందికి పైగా యూదులకు సహాయము చేసెను. మరియు నజీ మరణ విడిదిలను తొలగించెను.

"షిండ్లర్స్ లెస్ట్" అను కథలో యుద్ధము యొక్క అంతమందు అతడు కనబడి, చెప్పినదేమనగా - "ఇంకొకరు మాత్రమే!" ఇది చూచిన తరువాత నేనును ఇంకొక యూదా వ్యక్తికి స్వాతంత్ర్యమును ఇచ్చుటకు సహాయపడిన బావుండును అని యోచించితిని.

మారణహోమ సమయములో మూడు మిలియన్ల కంటే ఎక్కువ మంది తమ జీవితములను కోల్పోయిరి, మరియు అతడు కేవలం వెయ్యి మందిని మాత్రమే రక్షించగలిగెను. ఇతరులు అదే పనిని చేసినట్లయితే ఏమి జరిగేది? ఎంతో మంది మరణం నుండి తప్పించబడియుందురు. కాని ఎంత మంది ఇతరులు ఏమియు చేయక కూర్చునియున్నారు?

ఒక వ్యక్తి యొక్క నిత్యము ఉండే ఆత్మ ఎంత విలువైనది? ప్రస్తుతం నేడు లెక్కలేనన్ని మిలియన్ల ఆత్మలు నిత్యనరకానికి దారి తీస్తున్నాయి. ఇతరులు యేసును తెలుసుకొనునట్లు ఎంత సమయం ఇచ్చుటకు సిద్ధముగా ఉన్నావు? ప్రజల అవసరతలను తీర్చుట అనేది వారు సువార్తను అంగీకరించుటకు గొప్ప మార్గమైయున్నది.

ఈ భాగమును నేను ''ఇంకొక్కరు మాత్రమే'' అన్న ఆలోచనతో ముగించుచున్నాను.

ప్రజలను ప్రేమించుము: ప్రజలను ప్రేమించుట అనగా వారు రక్షణ పొందునట్లు వారికి సువార్తను ప్రకటించుము.

ప్రజలను ప్రేమించుట అనునది వారి శారీరక, భావావేశాల అవసరతల కంటే ఎక్కువ. యేసువలె ప్రజలను నిజముగా ప్రేమించుటకు, నీవు వారు రక్షణ పొందునట్లు వారికి సువార్త సందేశమును ప్రకటించుము.

**1. కొరింథి 9:16**

నేను సువార్తను ప్రకటించుచున్నను నాకు అతిశయ కారణము లేదు. సువార్తను ప్రకటింపవలసిన భారము నామీద మోపబడియున్నది. అయ్యో, నేను సువార్తను ప్రకటింపకపోయిన యెడల నాకు శ్రమ.

ఉదాహరణకు, నీవు అనారోగ్యముగా ఉండి, సహాయము కొరకు వైద్యుని వద్దకు వెళ్ళితిని. అతడు నిన్ను పరీక్షించిన తరువాత "నిన్ను ఒంటరిగా వదిలి, మూడు నెలల కంటే తక్కువ కాలంలో మరణమునకు నడిపించు (బ్రెయిన్ ట్యూమర్) మెదడు వాపు వ్యాధిని నీవు కలిగియున్నావని కనుగొనెను. కాని సరియైన సమయం మరియు మందులతో

నీవు జీవించి, స్వస్థత కొందగలవు.

ముగ్గురు వైద్యుల జాబితా నుండి ఎవరు నీకు వైద్యునిగా ఉండుటకు ఇష్టపడుచున్నావో ఎన్నుకొనుము.



**1. మంచిగా నుండు వైద్యుడు :** ఈ వైద్యుడు నిన్ను గూర్చి మంచిగా ఆలోచించువాడు. అతడు నీవు ట్యూమర్ కలిగియున్నావని చెప్పడు. ఎందుకనగా, నీవు మంచిగా నుండవు. కానీ నీవు విచారకరంగా,చింతాక్రంతుడవుగా నుందువు. కావున నీకు సత్యమును చెప్పుటకు బదులు నీకు శుభవార్త! నీవు బాగానే ఉన్నావని చెప్పును. నీలో తప్పేమియు లేదు. నీవు ఇంటికి వెళ్ళి సంతోషించుము. నీవు అనారోగ్యముగా ఉన్న యెడల, కొంత అస్పిరన్‌ను తీసుకొనుము. ఎందుకగా నిజముగా నీలో తప్పేమియు లేదు అని చెప్పెను.

కాబట్టి, మంచిగా అనిపించు వైద్యుడు నీ వ్యాధిని గూర్చిన సత్యము వినకముందే, అతని ఆఫీసును నిన్ను విడిచిపెట్టనిచ్చును మరియు నీవు ఆ వ్యాధిని పొందుకొనుటకు సహాయపడును. ఎందుకనగా, అతడు నిన్ను కష్టపెట్టుట ఇష్టము లేదు.

**2. కోపపడు వైద్యుడు :** ఇతడు చాలా కోపముగల వైద్యుడు, ఎందుకనగా, అనేక మంది ప్రజలు ఎల్లప్పుడు ఏదో ఒక సమస్యతో వచ్చెదరు. మరియు ఎవరో ఒకరు ఆయన దగ్గరకు వచ్చినప్పుడెల్ల అతడు వారిపై అరచి, కేకలు వేయును. కాబట్టి ఇతడు 'నీవు ట్యూమర్ కలిగియుంటివి అది నిన్ను చంపివేయును. ఆ తప్పంతయు నీదే! నీవు మూడు నెలలోగా చనిపోబోవుచున్నావు. గనుక నీవు శ్రమనొంది, భయంకరమైన మరణం మరణించుటకు సిద్ధముగ ఉండుము అని చెప్పెను.

ఎందుకనగ కోపం గల వైద్యుడు ఎక్కువ కలవరము నొందెను. గనుక అతడు పరీక్షలను గూర్చి సగభాగమును తెలియజేయడు. సరైన సహాయముతో నీవు స్వస్థత నొందగలవు అని చెప్పడు. అతడు కేవలం నీపై అరచి, కేకలు వేసి, నిన్ను తన ఆఫీసు నుండి వెళ్ళగొట్టును.

## 3. సత్యమైన దేవుడు

ఇతడు కేవలం సత్యముపై కేంద్రీకరించును. అతడు లోనికి వచ్చి నిజాయితీతో మరియు గౌరవముతో సత్యమును తెలియజేయును. నీవు అనారోగ్యముగా ఉండుటకు బ్రెయిన్ ట్యూమర్ కారణమని నీవు సరియైన సహాయము పొందని యెడల 3 నెలలోగా చనిపోవచ్చును. కాని నీవు చికిత్సను పొందిన యెడల కొద్దివారములలో ఆరోగ్యవంతునిగా ఉందువు. అని చెప్పును.

మరియు అతడు నీవు చేయించుకోవలసిన చికిత్సను గూర్చి వివరించి ట్యూమర్



వ్యాధి తగ్గుటకు గల ఉత్తమ మార్గములను తెలియజెప్పును. నిర్ణయించబడిన దినమందు సత్యమును తెలియ జేసి హామీనిచ్చి, నీవు కోలుకొనుటకు గల నిరీక్షణపై మనసు కేంద్రీకరించును.

ఏ వైద్యుని నీవు కలిగియుండుటకు ఇష్టపడుచున్నావు?

సత్యమైన దేవుడు ఎందుకు ?

ఎందుకనగా అతడు సులభముగా సత్యము చెప్పును మరియు నీవు కోలుకొనుటకు సహాయము చేయును. ఇప్పుడీ ఉదాహరణను సువార్తను ప్రకటించుటలో అన్వయించుకొనుము.

మొదటిగా కొంతమంది ప్రజలు "మంచిగా నుంచు వైద్యుని" ఇష్టపడుదురు. మరియు కేవలం మంచిగా అనిపించువాటినే ప్రజలకు బోధించెదరు. వారు దేవుని శిక్ష క్రింద ఉన్నారని మరియు ఒక వేళ వారు నిజమైన పశ్చాత్తాపం లేకుండా చనిపోయిన యెడల వారు నిత్యనరకాగ్నిలో గడుపుదురు. అని వారు ప్రజలకు తెలియ జెప్పరు. వారు చేయునదంతయు ప్రజలతో మంచిగా నుండుటకు ప్రయత్నించి వారు పరలోకమునకు వెళ్ళుచున్నారని నమ్మించెదరు. కాని వాస్తవానికి నశించిన ఆత్మను గొప్ప నిస్సేవ చేయుదురు. ఎందుకనగా వారు ప్రజలను చెడుగా తెలియజేసి మంచి మార్గమున నడిపించుట కంటే, మంచిగా ఉండి, మంచిని తెలియజేసి, నరకమునకు నడిపించుచున్నారు.

## యిర్మియా 8:11-12

11. సమాధానములేని సమయమున - సమాధానము, సమాధానము అని వారు చెప్పుచూ నా జనుల గాయమును పైపైన మాత్రమే బాగు చేయుదురు.

12. తాము హేయమైన క్రియలు చేయుచున్నందున సిగ్గుపడవలసి వచ్చును గాని వారు ఏమాత్రమును సిగ్గు పడరు. అవమానము నొందితిమని వారికి తోచలేదు గనుక, పడిపోవు వారిలో వారు పడిపోవుదురు. నేను వారిని విమర్శించు కాలమున వారు తొట్రిల్లుదురని యెహోవా సెలవిచ్చుచున్నారు.

నీవు బయటికి వెళ్ళి సువార్తను ప్రకటించు నపుడు వారి అభిప్రాయములపై కేంద్రీకరించలేదు. నీవు సత్యమునే తప్పక కేంద్రీకరించవలెను. నీ ప్రసంగము వినిన వ్యక్తికి కోపము పుట్టుట, పిచ్చి పట్టుట ఉత్తమమైనది. కాని వారు సత్యమును విని మంచిగా ఉన్నదని భావించి దూరముగా నడిచి వారు పరమునకు వెళ్ళుచున్నారని అనుకును చున్నారు. కాని వాస్తవానికి వారు నరకమునకు వెళ్ళుచున్నారు.

**లూకా - 6:26**

"మనుష్యులందరు మిమ్మును కొనియాడునప్పుడు మీకు శ్రమ; వారికి పితరులు అబద్ధ ప్రవక్తలకు అదే విధముగా చేసిరి"

**ఫిలిప్పీ 1:20**

"నేను మిగుల అపేక్షించుచు నిరీక్షించుచున్న ప్రకారముగా మీ ప్రార్ధనలనను, యేసుక్రీస్తు యొక్క ఆత్మ నాకు సమృద్ధిగా కలుగుట వలనను, ఆ ప్రకటన నాకు రక్షణార్ధముగా, పరిణమించునని నేనెరుగుదును".

**అపో॥ కా॥ 9:29**

"ప్రభువు నామమును బట్టి ధైర్యముగా బోధించుచు, గ్రీకు భాషను మాట్లాడు యూదులతోను మాటలాడుచు తర్కించుచుండెను".

**మత్తయి 4:17**

"అప్పటి నుండి యేసు - పరలోక రాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడని చెప్పుచు ప్రకటింప మొదలు పెట్టెను.

రెండవదిగా, కోపపడు వైద్యుడు కేవలం సమస్యపై దృష్టించెను గాని పరిష్కారము చూపలేదు. వీరు "విధులలోనికి వెళ్ళి ప్రతి ఒక్కరు నరకమునకు వెళ్ళుచున్నారు" అని కేకలు వేసి ప్రసంగించినటువంటి వారు నపుంసకులను చూచి "నపుంసకులందరును నరకమునకు వెళ్ళిపోవుదురు" అని బిగ్గరగా కేకలు వేసి చెప్పుదురు. వారు కేవలం ప్రజల పాపమును కేంద్రీకరించి, వారి పాపమునకు పరిష్కారము యేసు క్రీస్తేనని ఎన్నడూ చెప్పరు.

నీవు సువార్తను ప్రసంగించునప్పుడు నీ కఠినమైన మాటలు ప్రజలను అసహ్యించుకొనేలా ఉండి, నీ హృదయములో పాపమునకు దారితీయకూడదు. నీవు పాపమును అసహ్యించుకొనుటకు, పాపిని ప్రేమించుటకు, తప్పకనేర్చుకొనవలెను. యేసు ఈ లోకమునకు తీర్పు తీర్చుటకు రాలేదు గానీ, దానిని రక్షించుటకు వచ్చెనని పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నది. ప్రజలు వారి పాపములు గూర్చిన సత్యమును తెలుసుకొనవలెను. కానీ వారు దేవుని ప్రేమ మరియు సిలువపై యేసు మరణము ద్వారా క్షమాపణను గూర్చిన సత్యము ప్రజలు తెలుసుకొనవలెను.

**మత్తయి 9:35-38**

**35.** యేసు వారి సమాజమందిరములలో బోధించుచు రాజ్య సువార్త ప్రకటించుచు, ప్రతి విధమైన రోగమును ప్రతి విధమైన వ్యాధిని స్వస్థపరచుచు, సమస్త పట్టణములయందును గ్రామములయందును సంచారము చేసెను. **36.** ఆయన సమూహములను చూచి, వారు కాపరిలేని గొఱ్ఱెలవలె విసికి చెదరియున్నందున వారి మీద కనికరపడి

**37.** కోత విస్తారమే గాని పనివారు కొద్దిగా ఉన్నారు గనుక తన కోతకు పనివారిని పంపమని కోత యజమాని వేడుకొనుడని తన శిష్యులతో చెప్పెను.



**యూదా 1:22-23**

**22.** సందేహపడువారి మీద కనికరము చూపుడి, **23.** అగ్నిలోనుండి లాగినట్టు కొందరిని రక్షించుడి, శరీర సంబంధమైన వారి అపవిత్ర ప్రవర్తనకు ఏ మాత్రము నొప్పుకొనక దానిని అసహ్యించుకొనుచు భయముతో కొందరిని కరుణించుడి.

**యోహాను 3:16-17**

**16.** దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.

**17.** లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకు గాని, లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు.

మరియు చివరగా, సత్యమంతుడైన వైద్యుడు ఉత్తమ వైద్యుడు ఎందుకనగా, అతడు కేవలం సత్యముపై కేంద్రీకరించెను. అతడు రోగమును గూర్చి మాటలాడగల సమర్ధుడు మరియు అతడు నిజాయితిగా మరియు గౌరవముతో బాగుచేయును. ఎందుకనగా, అతడు మనోభావాల కంటే సత్యమును పట్టించుకొనెను. ఇతడు మంచిగా ఉంచు వైద్యుని కంటే ఉత్తముడు ఎందుకనగా, నీవు ఎందుకు అనారోగ్యముగా నుంటివో సత్యము తెలియజేసెను. కోపపడు వైద్యుని కంటే ఉత్తముడు ఎందుకనగా, కేవలం రోగమును మాత్రమే దృష్టించలేదు కాని, బాగు చేయుటపై దృష్టి ఉంచెను.

యేసు సత్యవంతుడైన వైద్యుడు, ఆయన ప్రజలకు మంచిగా తోచునట్లు తన ప్రసంగమునకు తీపిని పూయలేదు. అదే సమయములో వారు పాపమును కలిగియున్నారని ప్రజలపై ఎన్నడూ కోపగించు కొనలేదు. ప్రజలకు వారి పాపముల విషయమై నొచ్చుకొనునట్లు బలమైన మాటలతో (వారి పాపమును గూర్చి) ఏ విధముగా ప్రసంగించవలెనో యేసుకు తెలుసు మరియు అదే సమయములో ప్రేమ, దయ కలిగి, బాగుపడుగోరువారిని క్షమించుట కూడా ఆయనకు తెలుసు.

నేడు నీవు సువార్త ప్రకటించునపుడు సత్యవంతుడైన వైద్యునిగా ఉండుము. కేవలం ప్రజల పాపములను చూచువానిగా కాక యేసులో కనుగొను స్వస్థతను చూచు ప్రసంగీకునిగా ఉండుము. ప్రజలు నొచ్చుకొందురేమో, బాధపడుదురేమోనని భయపడవద్దు. ఎందుకనగా, నీవు వారి పాప స్వభావమును గూర్చి, నరకం మరియు పరలోకమును గూర్చి మాట్లాడుచున్నావు. జాలిగల వ్యక్తిగా నుండుము. యేసును నీ జీవితములోనే ఆహ్వానించక ముందు, నీవును ఒకప్పుడు నరకమునకు వెళ్ళు పాపివని జ్ఞాపకముంచుకొనుము.

నీవు సత్యమును ప్రసంగించునపుడు కూడా ప్రజలను ఏ విధముగా ప్రేమించవలెనో జ్ఞాపకము చేయు కొన్ని లేఖన భాగములు ఇక్కడ ఇవ్వబడినవి.

**యోహాను 1:14**

" ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను. తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి.

**గమనిక:** యేసు ఏ విధముగ కృప మరియు సత్యముతో వచ్చెనో గమనించుము. ఆయన కేవలం సత్యమును గూర్చి చెప్పలేదు. కానీ వారికి కృపను కూడా ఇచ్చెను.

**మత్తయి 10:5-8 మరియు 17-23**

5. యేసు ఆ పండ్రెండు మందిని పంపుచు, వారిని చూచి వారికాజ్ఞాపించినదేమనగా
- మీరు అన్యజనుల దారిలోనికి వెళ్ళకుడి, సమరయుల యే పట్టణములోనైనను
ప్రవేశింపకుడిగాని, 6. ఇశ్రాయేలు వంశములోని నశించిన గొఱ్ఱెల యొద్దకే వెళ్ళుడి.
7. వెళ్ళుచు - పరలోకరాజ్యము సమీపించియున్నదని ప్రకటించుడి. 8. రోగులను
స్వస్థపరచుడి, చనిపోయిన వారిని లేపుడి, కుష్ఠురోగులను శుద్ధులనుగా చేయుడి,
దయ్యములను వెళ్ళగొట్టుటడి. ఉచితముగా పొందితిరి, ఉచితముగా ఇయ్యుడి.

17. మనుష్యులను గూర్చి జాగ్రత్తపడుడి. వారు మిమ్మును మహాసభలకు అప్పగించి,
తమ సమాజమందిరములలో మిమ్మును కొరడాలతో కొట్టింతురు. 18. వీరికిని
అన్యజనులకును సాక్ష్యార్థమై నా నిమిత్తము మీరు అధిపతుల యొద్దకును,
రాజులయొద్దకును తేబడుదురు. 19. వారు మిమ్ములను అప్పగించునపుడు -
ఏలాగు మాటాడుదుము? ఏమీ చెప్పుదుము? అని చింతింపకుడి; మీరేమి
చెప్పవలెనో అది ఆ గడియలోనే మీకనుగ్రహించబడును. 20. మీ తండ్రి ఆత్మ
మీలో ఉండి మాటలాడుచున్నాడే గాని మాటలాడువారు మీరు కాదు.

21. సహోదరుడు సహోదరుని, తండ్రి కుమారుని, మరణముకు అప్పగించెదరు. పిల్లలు
తల్లిదండ్రుల మీదలేచి వారిని చంపించెదరు. 22. మీరు నా నామము నిమిత్తము
అందరిచేత ద్వేషించబడుదురు; అంతము వరకును సహించినవాడు
రక్షింపబడును.

23. వారు ఈ పట్టణములో మిమ్మును హింసించునప్పుడు మరియొక్క పట్టణమునకు
పారిపోవుడి; మనుష్యకుమారుడు వచ్చువరకు మీరు ఇశ్రాయేలు పట్టణములలో
సంచారము చేసియుండరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను.



**స్తుతి పట్టణపు వ్యూహరచన : సంధించు (కలుపు, చేర్చు), ఉపదేశించు, మరియు పంపుము.**

ఇప్పుడు మనం స్తుతి పట్టణం యొక్క మూడు రకాల వ్యూహరచనను గూర్చి చర్చించుదుము. ప్రేమ గల దేవుడు మరియు ప్రజల యొక్క దర్శనమును నెరవేర్చుటకును ఈ మూడు భాగములు కలిసి పనిచేయును. ఈ మూడు సులభమైన మెట్లను అనుసరించుట వలన స్తుతి పట్టణములో ప్రతి వ్యక్తి యేసు క్రీస్తు యొక్క నిజమైన శిష్యునిగా ఉండి పరిచర్యను జరిగించును.

వ్యూహరచనలో ప్రతీ మెట్టుకు తగిన ఉద్దేశ్యములు ఇక్కడ ఇవ్వబడినవి.

కలుపు (సంధించు) : ఈ మెట్టు ప్రజలను యేసుకు మరియు సంఘమునకు కలుపును. ఇచ్చట ప్రజలు రక్షణ పొంది, "ఆత్మీయ అభివృద్ధికి ఏడు మెట్లను" ఎక్కుట ప్రారంభించుదురు, ఈ తరగతిని "తరగతి 101" గాను పిలిచెదరు

ఉపదేశించు : ఈ మెట్టు నందు నూతన శిష్యులు దేవుని రాజ్యములో నాయకునిగా మరియు పరిచారకునిగా ఉండుటకు తగిన శిక్షణనొందుటకు సిద్ధపడియుందురు. ఇచ్చట వారు "తరగతి-201"గా పిలువబడిన "శిష్యులు శిష్యులను తయారుచేయుదురు" అన్న తరగతి తీసుకొందురు.

పంపుము:- ఈ మెట్టు నందు శిక్షణ నొందని శిష్యులు పరిచర్యలోఉండి, నూతన శిష్యులను తయారు చేయుటకు సిద్ధముగా ఉందురు. ఈ సమయమందు వారు చిన్న గుంపును, నూతన పరిచర్యను ప్రారంభించి, నశించుచున్నవారిని దేవుని కొరకు గెలిచి, నూతన శిష్యులను తయారుచేయుట ద్వారా సంఘమునకు సహాయకులుగా నుందురు.

చికాగోలోని 50 సంఘముల ద్వారా 100000 మంది ఆత్మలను చేరుట మరియు ప్రపంచ నలుమూలలా 500 సంఘములను స్థాపించుట మన లక్ష్యమైయున్నది.

పైన ఇవ్వబడిన స్తుతి పట్టణము యొక్క వ్యూహరచనను గమనించుము. మా "లక్ష్యము" ఏదనగా, చికాగోలోని 50 సఘములతో 10,000 మంది ఆత్మలను రక్షించుట మరియు లోకమంతట 500 సంఘములను స్థాపించుటయైయున్నది. ఈ గొప్ప లక్ష్యమును మూడు మెట్ల వ్యూహను అనుసరించుట ద్వారా నెరవేర్చుటకు ఆశించుచున్నాము.

ఇప్పుడు మూడు మెట్లలో ప్రతీ మెట్టు యొక్క ప్రాముఖ్యతను బోధించుట




ప్రారంభించుదును. ఈ వ్యూహము పరిశుద్ధ గ్రంథమంతటిలో కనుగొనబడి, దేవుని చేత అభిషేకించబడి, విస్తారమైన ఫలములు ఫలించుట నేర్చుకొందువు.

ఇది 1,2,3 అన్నంత సులభముగా ఉండును!!

ఎలిషా - ఎలియా, పేతురు - యేసు మరియు తిమోతి - పౌలు

ప్రజల జీవితాలలో వ్యూహము పనిచేయుటను చూపుటకు పరిశుద్ధ గ్రంథములోని మూడు ఉదాహరణలను ఎన్నుకొంటిని, పాత నిబంధనలో ఎలియాతో ఏలీషా, నూతన నిబంధనలో యేసుతో పేతురు మరియు పౌలుతో తిమోతిని నూతన నిబంధనలోని, ఆది సంఘ సమయములో చూడవచ్చు. ఈ ఉదాహరణలన్నియు "సంధించు, ఉపదేశించు, పంపించు'' అను పద్ధతిని దేవుడు ఏ విధమంగా వాడుకొనెనో చూపుచున్నవి.

ఉదాహరణగా ఉపయోగించడినవారందరు ఉపదేశకుని కలిగియుండిరి. దేవుడు ఉపదేశకుని వారు దేవుడు వాడుకొను సాధనములుగా ఉండుటకు, శిక్షణ నిచ్చి, వాడుకొని, బయటకు పంపుటకు వారిని పంపెను. కొంత మంది దేవుడు తమలో ఉన్నంతకాలము, తాము ఏదైనా తమంతట తామే చేయగలమనుకొందురు. కానీ అది పరిశుద్ధ గ్రంథం పద్ధతి కాదు.

దేవుడు తన ప్రజలను ఎల్లప్పుడు ఇతరులకు శిక్షణనిచ్చుటలో ఆయన యొక్క సాధనములుగా ఉపయోగించుకొనును.

దయచేసి, క్రింద ఇవ్వబడిన పటమును చూచి వ్యూహములో ప్రతి మెట్టునకు మరియు ప్రతీ వ్యక్తికి సంబంధించిన ప్రతీ లేఖమును చదువుము.



---

వ్యూహరచన ఏలీషా చే పేతురు యేసుచే
తిమోతి పౌలు చే

యొక్క ఉపదేశించబడెను
ఉపదేశించబడెను ఉపదేశించబడెను

మూడు మెట్లు

---

| | | | |
|---|---|---|---|
| సంధించు (కలుపు) | 1 రాజులు 19:19-21 | మత్తయి 4:13-20 | అపో॥కా॥ 16:1-3 |
| ఉపదేశించు | 2రాజులు 3:1 | మార్కు 3:14 | 1 కొరింథి 4:17 |
| పంపించు | 2రాజులు 2:13-14 | మార్కు 28:18-20 | 1 తిమోతి 1:3-5 |

సంధించు : దేవునితో సంధించబడుటకు, సంధిచబడియుండుటకు మరియు మంచి సంఘములో సంధించబడుటకు

సంధించుటకు అను పదమునకు "రెండు లేదా ఎక్కువ విషయాలను కలిపి ఒక్కటిగా తెచ్చుట'' పరిశుద్ధ గ్రంథ ప్రకారము సంధించుట అనునది మొదటి వ్యక్తిగత సంబంధము ద్వారా దేవునితో సంధించబడియుండుమని కోరుచున్నది. రెండవదిగా, పరిశుద్ధ గ్రంథం మనకు బోధించునదేమనగా, మనం ఎల్లప్పుడు సంధించబడియుండాలి. ఎందుకనగా, ఇది దిన దినం చేయు ప్రయత్నము, మరియు చివరిగా, క్రీస్తు శరీరమైన మంచి సంఘమునకు సంధించబడయుండాలి.

లేఖన పద్ధతిలో దేవునిలో సంధించబడుట యొక్క ప్రాముఖ్యతను బోధించు లేఖనముల జాబితా ఇచ్చుట జరిగినది.

1. దేవునితో అనుసంధానము కలిగియుండుము : కొలస్సీ 1:21-23
2. దేవునితో ఎల్లప్పుడు సంధించబడియుండుముః యోహాను 15:1-8
3. మంచి సంఘముతో సంధించబడుము : అపో॥కా॥ 2:42-47

ఉపదేశించు (ఉపదేశకుడు) : సంబంధం కలిగి యుండుటకు (గానూ) ఉపదేశకునిగాను, జవాబుదారిగాను,సేవకుడిగా మరియు దేవుని కొరకు ఆకలిగొనువానిగాను ఉండుము.

శిష్యునిగా ఉండుట అనగా "యేసు వలె జీవించుటకు శిక్షణనొందురు'' అని అర్ధము. శిక్షణ నొందుటకు గాను ఉపదేశించడవలెను. ప్రజలు తమంతట తామే శిష్యులు

కావాలని యేడు ఉద్దేశ్యము కాదు. ప్రతీ ఒక్క విశ్వాసి వ్యక్తిగతంగా ఉపదేశము నొందుటకు అవకాశం కలిగియుండుటకు ఆయన ప్రణాళిక వేసెను.

ఈ ప్రణాళికను కార్యాచరణలో చూచుటకు సులభమైన మార్గమేదనగా, యేసు భూమి మీద ఉన్నప్పుడు, ఆయన స్థాపించిన సంఘము యొక్క వ్యూహమును చూడుము యేసు లోకమంతటినీ ప్రేమించినప్పనటికీ, గొప్ప ప్రతిభావంతముగా లోకమును చేరుటకు, కేవలం కొద్ది మందితో అర్ధవంతమైన సంబంధములను కలిగియున్నయెడల వారు వెళ్ళి ఇతరులకు ప్రకటించుదురని యేసు యెరిగియుండెను. కాబట్టి యేసు 3 సం॥లు తనతో ప్రతీ చోటుకు వచ్చుటకు పండ్రెండు మందిని ఎన్నుకొనెను.

ఆ మూడు సం॥ల తరువాత తాను చేసిన విధముగానే చేయుటకు ఆయన వారిని పంపెను. ఆయన పరమునకు వెళ్ళిన తరువాత వంద సం॥ల లోపు ప్రపంచ మొత్తం యేసును గూర్చి తెలుసుకొనెను. వారు కార్లు, టెలివిజన్లు, ఇంటర్‌నెట్, సాటిలైట్లు, విమానములు వంటివి కలిగిలేరు. కాని, వారివలె ఇతరులను శిష్యులనుగా తయారుచేసి, ఫలించి, విస్తరించవలెనన్న కోరిక, ఉద్దేశ్యమును వారు కలిగియుండిరి. ఏదియూ వారిని ఆపలేదు. గనుక మొదటి 300 సం॥లలో క్రైస్తవ రోమా సామ్రాజ్యమును కలుపుకొని, ప్రతి పెద్ద దేశమును క్రైస్తవ దేశముగా మార్చివేసెను. కానీ, అది విలువకు వచ్చినప్పుడు, వారు తమ జీవితమలనిచ్చుటకు సిద్ధపడిరి. మొదటి మూడు దశాబ్దములలో అనేక మంది శిష్యులు హతసాక్షులైరి. అయినను వారు ఆగలేదు. ఏది ఏమైనప్పటికీ, నేడు అమెరికాలో క్రైస్తవ్యం చనిపోవుచున్న మతమాయెను ఎందుకనగా మొదటి శతాబ్దపు క్రైస్తవులవలె ప్రజలు తమ జీవితములను యేసు కొరకు మరియు సువార్త కొరకు సమర్పించకయుండిరి. నేడు 21వ శతాబ్దములోని అనేక మంది క్రైస్తవులని పిలువబడుచున్నవారు బద్ధకస్తులై కేవలం సౌఖ్యమును కోరి, ప్రతి విషయములో రాజీపడుచున్నారు. కాబట్టి, నీవు 21వ శతాబ్దములోని సంఘమువలె కాక మొదటి శతాబ్దపు సంఘము వలె జీవించుటకు తప్పక తీర్మానించుకొనుము.

నీవు మరియొక శిష్యుని యొద్ద ఉపదేశం పొందవలెనన్న మరియు ప్రపంచమును/లోకమును మార్చు వానిగా, చరిత్ర సృష్టించువానిగా ఉండవలెనన్న నీవు తప్పక ఈ నాలుగు గుణగణములను కలిగియుండవలెను.

1. బోధింపతగినవాడనైయుండవలెను . 2 తిమోతి 2:1-2
2. జవాబు దారీగా (లెక్క ఒప్పజెప్పవానిగా) ఉండవలెను. 1 కొరింథి 4:8-21
3. సేవకునిగా ఉండవలెను : ఫిలీప్పీ 2:19-22
4. దేవుని కొరకు ఎక్కువ ఆకలిగొని యుండవలెను (యోహాను6:66-69)

**గమనిక** : ప్రజలు ఎవ్వరూ సంపూర్ణులు కారు. మరియు నాయకుని క్రింద శిష్యత్వము చేయూనప్పుడు, నీ నాయకుడు కూడా సంపూర్ణుడు కాదు. కాని వారు తీవ్రతగలవారై,



గౌరవమునకు అర్హులై యుండవలెను. మరియు త్వరలో ఒక దినం నీవు శిష్యులను తయరుచేయదువు. ఆ సమయంలో వారు నిన్ను చూచెదరు. కాబట్టి, ఒకానొక దినము నీవు ఏ విధమగ ఆదరించబడగోరుచున్నావో,అదే రీతిగా నీ నాయకుని ఆదరించుము. (పాఠం-4 "విధేయత కలిగిన శిష్యులు" ను సమీక్షించుము).

**పంపించుట :** ప్రభువు యొక్క దర్శనము కలిగి పంపబడుటకు, కోత, అవసరత, మరియు నీ పరిచర్య.

నీవు దేవునితో మరియు సంఘములో సంధించబడి, బలమైన మరియొక శిష్యుని ద్వారా ఉపదేశము నొందిన తరువాత, ఇప్పుడు పరిచర్య చక్రము కొనసాగించబడునట్లు బయటకు పంపబడుటకు సిద్ధముగా ఉండవలెను. నీవు బయటకు వెళ్ళి, నూతన ప్రజలను కనుగొని, వారిని యేసుతో మరియు సంఘముతో అనుసంధానించి, వారు నీవలె యేసుకు నిజమైన శిష్యులుగా ఉండుటకు, ఉపదేశం చేయడం ప్రారంభించుటకు నీ పిలుపైయున్నది.

మరియు నీవు వెళ్ళునప్పుడు, ఎందుకు నీవు నాయకుడవైతివో మరియు మంచి ఫలములు ఫలించు నాయకునిగా ఉండుట ఎంత ప్రాముఖ్యమో తెలియజేయు దర్శనమును కలిగియుండవలెను.

నీవు పరిచర్యలో ప్రభువును సేవించునప్పుడు మరియు నూతన శిష్యులను తయారు చేయునప్పుడు నీవు ఎల్లప్పుడు తప్పక గుర్తించుకోవలసిన నాలుగు విషయముల జాబితాలో ఇక్కడ ఇవ్వబడినది.

**1. ఎల్లప్పుడు ప్రభువును దృష్టించుము :** మొదటిగా, ప్రభువు కొరకు పనిచేయుచున్నానని, ప్రజల కొరకు కాదని జ్ఞాపకముంచుకొనుము. అది ఎంత కష్టమైనను లేదా ప్రజలు ఏ విధంగా ఆదరించినను, ఎల్లప్పుడు ప్రభువును దృష్టించుటకు జ్ఞాపకముంచుకొనుము, యెషయా 6:1-9.

**2. ఎల్లప్పుడు కోతను దృష్టించుము :** లోకములో నశించిపోవుచున్నవారిని ఎల్లప్పుడూ దృష్టించుము. బహుశా, నీవు ప్రసంగించుచున్న వ్యక్తి ప్రసంగమును తృణీకరించవచ్చు. కానీ, ప్రసంగించడానికి ఇంకా మిలియన్ల మంది ఉన్నారని గుర్తుంచుకొనుము. ఒక వేళ నీవు శిక్షణనిచ్చుచున్న వ్యక్తి మధ్యలో విడిచిపెట్టి వెళ్ళినా, నీవు మధ్యలో వెళ్ళిపోకుండా చూచుకొనుము. ఎందుకనగా నీవు కాలక్రమేణా వదిలి వెళ్ళకుండా ఉన్నట్లయితే, ప్రజలు యేసువలె జీవించుటకు నీవు చూచెదవు. యోహాను 4:34-38.

**3. ఎల్లప్పుడు అవసరతను దృష్టించుము :** సువార్తను ప్రకటించుటను గూర్చిన ఆవశ్యకత నుండి నీ కన్నులను తిప్పివేయకుము. నీ చుట్టూ ఉన్న ప్రజలకు నీవు చెప్పని యెడల

ఎవరు చెప్పుదురు? సాతానుడు తనకు వీలైనన్ని ఆత్మలను తనతోపాటు నరకమునకు కొనిపోవుచున్నాడన్న విషయం జ్ఞాపకముంచుకొనుము. దేవుడు నిన్ను భిన్నముగా బేధమును సృష్టించుటకు వాడుకొనునని విశ్వసించుము. రోమా 10:14-15.

4. **ఎల్లప్పుడు పరిచర్యను దృష్టించుము** : దేవుడు దేని నిమిత్తం నిన్ను పిలచుకొనెనో జ్ఞాపకముంచుకొని దానిని చేయుము. ఎన్నడూ మధ్యలో విడిచిపెట్టకుము, పూర్తిగా వదిలివేయకుము. నమ్మకముగా ఉండుము. ఆయన "చేయుదును" అని చెప్పిన దానిని నిశ్చయముగా చేయునని విశ్వసించుము. నీవు ఆయన పిలుపు, పరిచర్య కలిగియున్నయెడల, ప్రతీదినం దానిని గుర్తు చేసుకొని, నిన్ను పిలచిన దేవుడు నీ ఉద్దేశ్యమును నెరవర్చుటకు (శక్తి) బలము నిచ్చునని గ్రహించుము. 1 కొరింథి 5:17-21. 2 తిమోతి 2:2.

"నీవు అనేక సాక్షుల యెదుట వినిన సంగతులను ఇతరులకు బోధించుటకు సామర్ధ్యము గల నమ్మకమైన మనుష్యులకు అప్పగించుము".

**నిర్మాణము : స్తుతి పట్టణము అపో॥కా॥ 2:42-47లో కనుగొనబడిన పదిరకాల పరిచర్య నిర్మాణము ఉపయోగించును.**

స్తుతి పట్టణము యొక్క దర్శనము, వ్యూహరచన నేర్చుకొంటివి మరియు ఇప్పుడు నీవు సంఘము యొక్క నిర్మాణమును తెలుసుకొందువు. అన్నింటినీ కలిపి పట్టుకొని, దర్శనము అందరికీ కనబడునట్లు చేయును. నిర్మాణము, వ్యూహరచన మరియు దర్శనము నెరవేర్చబడుటకు పద్ధతిని (సరఫరా చేయును) దయచేయును.

స్తుతి పట్టణంలో మేము పది ప్రధాన పరిచర్యలు ఉపయోగించి, సంఘము యొక్క నిర్మాణము కనబడునట్లు చేయుదుము. మా పరిచర్యలన్నిటికీ వచనములలో మేము కనుగొనిన మూలములు ఇచ్చట ఇవ్వబడినవి.

**అపో॥కా॥ 2:42-47**

42. "వీరు అపోస్తలు బోధయందును (శిష్యత్తం / బైబిలు కళాశాల)
సహవాసమందును(సహవాసం), రొట్టె విరుచుటయందును, ప్రార్ధన చేయుటయందును
(ప్రార్ధన సమావేశములు), ఎడతెగక యుండిరి.

43. అప్పుడు ప్రతి వానికిని భయము కలిగెను. మరియు అనేక మహాత్కార్యములు,
సూచకక్రియలును అపోస్తులుల ద్వారా జరిగెనను. 44. విశ్వసించిన వారందరు ఏకముగా
కూడి తమకు కలిగినదంతయు సమిష్టిగా ఉంచుకొనిరి.

45. ఇదియుగాక వారు తమ చరస్థిరాస్థులను అమ్మి, అందరికంటే వారి వారి అక్కర
కొలది పంచిపెట్టిరి. (సమాజ సేవ) 46. మరియు వారేకమనస్కులై ప్రతి దినము
దేవాలయములలో తప్పక కూడుకొనుచు (ఆరాధన కార్యక్రమాలు) ఇంటింట రొట్టె



విరుచుచు, దేవుని స్తుతించుచు (చిన్న సమూహము), ప్రజలందరి వలన దయపొందినవారై
47. ఆనందముతోను, నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి.
మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితోచేర్చుచుండెను (సువార్త
/ సంఘస్థాపన/మిషన్ యాత్రలు)"

నిర్మాణములోకనుగొకనబడిన ప్రతి పరిచర్యను గూర్చిన క్లుప్త వివరణ జాబితా దీని తరువాత ఇవ్వబడినది.

1. కార్యక్రమాలు : సహవాస సమయం, ప్రార్ధన, ఆరాధన, ప్రసంగం మరియు అద్భుతములు, సూచిక క్రియలు.
2. చిన్న సమావేశాలు: సహవాస సమయం మరియు గృహములో బైబిలు ధ్యానం.
3. సువార్తీకరణ : నశించువారికి దేవుని వాక్యం ప్రసంగించు సమయం
4. శిష్యత్వం : 101 మరియు 102 తరగతులలో యేసు వలె జీవించుటకు శిష్యరికం మరియు ఉపదేశం నొందు సమయమే.
5. సహవాసము : సహవాసం మరియు వినోదం కలిగియుండుటకు ఏకముగా కూడుకొను సమయం
6. సమాజసేవ : వివిధ రకాలైన కార్యక్రమాలతో "పాఠశాల అనంతరం జరుపుకార్యక్రమములు", "పెద్దలు నేర్చుకొను కేంద్రము", మరియు "ద్వితీయ భాషగా ఆంగ్లము" మొదలగు వాటిలో సమాజసేవ చేయు సమయం.
7. ప్రార్ధనాకూడికలు : ద్వారాములు ఎల్లప్పుడూ తెరువబడిన సంఘములో 24/7 దేవుని ఆరాధించు మరియు ప్రార్ధించు సమయం.
8. బైబిలు కళాశాల : ప్రభువు కొరకు పూర్వకాల సేవకునిగా ఉండుటకు శిక్షణనొందు సమయం.
9. సంఘ స్థాపన : ప్రపంచమంతటా మరియు అమెరికాలో నూతన సంఘములు స్థాపించు సమయం
10. మిషన్యాత్రలు : ఇతర దేశములు వెళ్ళి, సువార్త ప్రకటించు సమయం.

స్తుతి పట్టణములో జరుగు కార్యములన్నియు, ఈ పది ప్రధాన వర్ణములలో సరిపోవును. ఈ నిర్మాణమును అభివృద్ధి చేయు వంద వివిధ రకాలైన పరిచర్యలు కలిగియుండాలని ఆశించుచున్నాము. ఈ నిర్మాణములో మేము చేయగల కార్యముల

ఉదాహారణ ఇక్కడ ఇవ్వబడెను.

1. క్వయర్ పరిచర్య
2. ఆరాధన బృంద పరిచర్య.
3. ఆహారపు నిధి మరియు వస్త్రములు పరిచర్య.
4. బస్సు పరిచర్య
5. శిబిరపు సమాజము (సంఘములు)
6. వ్యాయమశాల మరియు సమాజ కేంద్రము
7. నిరాశ్రయుల (ఇళ్ళు లేనివారు) పరిచర్య
8. ఉద్యానవన సువార్తలు
9. ప్రత్యేక సమయ సువార్తలు
10. రిట్రిట్స్ మరియు నేర్చుకొను సెమినారీలు
11. బైబిలు కళాశాల
12. క్రైస్తవ పాఠశాల (కిడ్స్, ఎల్.కె.జి. నుండి 12 వరకు)
13. టెలివిజన్ పరిచర్య
14. చాలా సాంస్కృతిక / భాషలసంఘములు
15. ముస్లిం ఔట్‌రిచెస్
16. నీవు ప్రారంభించు పరిచర్య

వెళ్ళు !!! భూలోకమును తలక్రిందులు చేయుటకు ఇది నీ వంతు!!

ప్రభువునకు స్తోత్రము!!! నీవు దీని చేసితివి!! నీవు దేని నిమిత్తం శిక్షణ నొందితివో దానిని చేయుము!! బయటకు వెళ్ళి నూతన శిష్యులను తయారు చేయుము! నశించిన వారిని గెలుపుము!! ప్రార్ధించి, దేశములను ప్రభువు కొరకు గెలుపుము!! కార్యక్రమ సమయములో పరిచర్యలో పాల్గొని, ప్రజలు బంధకములు నుండి విడుదల నొంది, స్వాతంత్ర్యము కలిగిన జీవితమును జీవించుట చూడుము!! నీ గృహమును తెరచి, చిన్న సమావేశములను ప్రారంభించుము. నీవు నివసించుచున్న సమాజములో, నీ జీవితం మార్చబడునట్లు దేవుని కొరకు కనిపెట్టుము!!

క్రీస్తు శరీరంలో నీ స్ధానమును కనుగొని, నీవు నివసించు లోకమును రూపాంతరం పొందించుము! దేవుడు నీలో ఉన్నాడు!! నీవు చేయగలవు!! ముందుకు వెళ్ళు!! నీవు నూతన శిష్యులను తయారుచేయు శిష్యుడవు!! ప్రభువైన యేసూ రమ్ము!!!



**మత్తయి 28:18-20**

18. అయితే యేసు వారి యొద్దకు వచ్చి - పరలోకమును, భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. 19. కాబట్టి మీరు వెళ్ళి సమస్త, జనులను శిష్యులుగాచేయుడి; తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు 20 నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటినీ గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను.

## ప్రశ్నలు :

1. దర్శనము అను పదమునకు అర్ధమేమి?
2. స్తుతి పట్టణము యొక్క దర్శనమేమిటి? లేఖ భాగమునీయుము?
3. దేవుని ఏ విధంగా తీవ్ర వాంఛతో ప్రేమింపవలెనో, ఆరాధించి, పూజించవలెనో వివరించుము?
4. "ఆయన ఆజ్ఞలను గైకొనుటయే, దేవుని నిజముగా ప్రేమించుట" అని బోధించు రెండు వచనముల నీయుము?
5. "దేవుడు చేయనివి (ఆశింపనివి)" మరియు "దేవుడు చేయునది (ఆశించునవి)" ఈ రెంటి మధ్య వ్యత్యాసమును వివరింపుము?
6. వ్యూహము లేక వ్యూహరచన అను పదమునకు అర్ధనేమి?
7. స్తుతి పట్టణము యొక్క మూడు రకాలైన వ్యూహరచన ఏమిటి?
8. మూడు రకాలైన వ్యూహరచనలో ఉదాహారణంగా ఉపయోగింపబడిన ముగ్గురి పేర్లను తెలుపుము?
9. బైబిలులో కనుగొనబడిన సంధించబడుటలో మూడు ప్రాముఖ్యమైన భాగముల పేర్లను తెలుపుము?
10. శిష్యులకు ఉపదేశించుటకు దేవుడు ఎందుకు ప్రజలను వాడుకొనినో వివరించుము?
11. సరిగా ఉపదేశించబడుటకు శిష్యుడు తప్పక కలిగియుండాల్సిన నాలుగు విషయములేవి?
12. నీవు పరిచర్యకు పంపబడినప్పుడు నీవు తప్పక దృష్టిసారించాల్సిన నాలుగు విషయములేవి?
13. స్తుతి పట్టణపు నిర్మాణము యొక్క పది భాగములు జాబితాను వర్ణింపుము?
14. నీవు ఎప్పుడు చిన్న సమావేశమును ప్రారంభించెదవు? మరియు ఏ పరిచర్యలో పనిచేయుదువు? ప్రణాళిక చేయుట ప్రారంభించుము?